epaper.vaartha.com
WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
29-11-2025
శనివారం సంపుటి: 31 సంచిక: 298
పేజీలు: 16 వెల: 6.50
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



## గోవాలో 77 అడుగుల రాముడి కాంస్య విగ్రహం

ఆవిష్కరించిన ప్రధాని మోడీ, పాల్గొన్న గవర్నర్ అశోక్ గజపతిరాజు, సీఎం ప్రమోద్ సావంత్ 5లో

# మన 'సుదర్శనం' శత్రు సంహారకం

## నయా భారత్ ఎవరికీ తలవంచదు..

### ఉడుపిలో శ్రీకృష్ణ మందిరాన్ని సందర్శించి లక్షగళ గీతాపారాయణంలో పాల్గొన్న ప్రధాని మోడీ

### ప్రధానికి 'భారత భాగ్యవిధాత' బిరుదు ప్రదానం

**ఉడుపి, నవంబరు 28:** నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. 'ఆపరేషన్ సుదర్శన్ చక్ర' దేశానికి భద్రత వలయాన్ని అందిస్తుందని, ఎవరైనా శత్రువులు భారత్‌పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందన్నారు. శుక్రవారం కర్ణాటకలోని ఉడిపిలో ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠంలో నిర్వహించిన లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. "శ్రీకృష్ణుడు యుద్ధభూమిలో గీతా ప్రబోధం చేశాడు. శాంతి, సత్యాన్ని పునరుద్ధరించడానికి దుర్మార్గులైన శత్రువులను అంతం చేయడం ముఖ్యమని భగవద్గీత మనకు బోధిస్తుంది. ఇది జాతీయ భద్రత విధానానికి చెందిన సారాంశం. మనం వసుదైవ కుటుంబం అని నమ్ముతాం. ధర్మో రక్షతి రక్షితః అనే మంత్రాన్ని పఠిస్తాం. అందుకే ఎర్రకోట నుంచి తాము శ్రీకృష్ణుని సందేశంతో మిషన్ సుదర్శన చక్రను ప్రకటించాం. >>2



శుక్రవారం ఉడుపిలోని శ్రీకృష్ణ మఠంలో ప్రధాని మోడీకి 'భారత భాగ్య విధాత' బిరుదు ప్రదానం చేస్తున్న దృశ్యం

# రైతుకు బాసటగా బ్యాంకులు



శుక్రవారం అమరావతిలో బ్యాంకులు, బీమా సంస్థలకు శంకుస్థాపన చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి పెమ్మసాని, డి.సీఎం పవన్, లోకేష్ తదితరులు

### అమరావతిలో 15పైగా బ్యాంకులు, బీమా సంస్థలకు శంకుస్థాపన చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

### రాష్ట్ర ప్రభుత్వంతో ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ ఒప్పందం

### అమరావతిలాంటి రాజధాని అసాధారణం

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి, విశ్వవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ అవతరించబోతున్నాయని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. భవిష్యత్తు రాజధాని అమరావతి నిర్మాణాన్ని భుజాలపై మోస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి అంతా గర్వపడాలని కేంద్ర మంత్రి తెలిపారు. అనుకున్నట్లే అమరావతి అభి వృద్ధి చెందాలని ఆకాంక్షి స్తున్నానని అన్నారు. భూ త్యాగాలు చేసిన రైతులకు ఎలాంటి బ్యాంకింగ్ ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. బ్యాంకు రీజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయటం కాదని, రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని సూచించారు. బ్యాంకుల ఏర్పాటు ద్వారా ఎన్నో సమస్యలు వేగంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా బ్యాంకర్లు కృషి చేయాలని వెల్లడించారు. అమరావతిలో 15కుపైగా బ్యాంకులు, ప్రభుత్వ రంగ బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, నారాయణ, పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఆయా బ్యాంకుల చైర్మన్లు, సీఎండీలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాజధానిలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, నాబార్డ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఐడీబీఐ, ఎల్ఐసీ, న్యూ ఇండియా అసురెన్స్ లిమిటెడ్ కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు. అనంతరం జరిగిన సభలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషమన్నారు. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదని ప్రశంసించారు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోడీ కూడా సహకరిస్తున్నారన్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటిదన్నారు. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలువస్తున్నాయన్నారు. 15 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తు >>2



శుక్రవారం కేబినెట్ సమావేశ వివరాలు మీడియాకు వెల్లడిస్తున్న మంత్రి పార్థసారధి

అమరావతికి ప్రపంచగుర్తింపు తేవాలి

మార్క్‌ఫెడ్ ద్వారా రూ.5వేలకోట్ల రుణానికి కేబినెట్ ఆమోదం

ఎస్వీ వర్శిటీలో పశుసంపద పరిశోధనా కేంద్రం ఏర్పాటు

### రెండో విడత భూసేకరణకు

# కేబినెట్ ఆమోదం

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిని తమ ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఏపీ చంద్రబాబునాయుడు అన్నారు. ఎక్కడా అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పం సడలిపోకూడదని ఆయన స్పష్టం చేసారు. రాయలసీమ అభివృద్ధి పట్ల రైతులులో సంతోషకర వాతావరణం ఉండాలన్నారు. రెవెన్యూ వ్యవస్థను మార్చుకోవాలన్నారు. 26 అంశాలకు కీలక అజెండా ఏపీ మంత్రి మండలి సమావేశం సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ బేటీలో కీలకంగా రాజధాని అమరావతి పరిధిలో 2వ దశ భూసమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. 7గ్రామాల పరిధిలో మరో 16,666.57 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది మంత్రి వర్గ సమావేశం అనంతరం కేబినెట్ ఆమోదించిన అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియా సమావేశం నిర్వహించి వివరించారు. ప్రతి ఇంటిపై రూఫ్ టాప్ ఏర్పాటు చేసేందుకు ఏపీ డిస్కంలు రూ.3762.26 కోట్లు రుణం పొందేందుకు ఆమోదం తెలిపింది. భారత్ నెట్ ప్రోగ్రాం అమలు కోసం కొత్త ఎస్పీవీ ఏర్పాటు కోసం త్వరితగతిన టెండర్లు పిలిచే ప్రతిపాదనకు అనుమతిచ్చింది, భారత్ నెట్, ఏపీ ఎస్ఎఫ్ ఎల్‌లు కలిపి అత్యుత్తమ సేవలతో హైస్పీడ్ >>2

## జోగి బ్రదర్స్ కస్టడీ 30 దాకా పొడిగింపు

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం తయారీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైకాపానేత, మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రాములను సిట్ అధికారులు నిన్న విచారించారు. నాలుగు రోజుల కస్టడీలో భాగంగా విజయవాడలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వీరిని సుదీర్ఘంగా ప్రశ్నించారు. అధికారుల ప్రశ్నలకు జోగి సోదరులు ఉక్కిరిబిక్కిరి అయినట్లు సమాచారం. సిట్ అధికారులు ఇద్దరికీ కలిపి సుమారు 100 ప్రశ్నలు సంధించగా, జోగి రమేశ్ కొన్నింటికి మాత్రమే సమాధానమిచ్చినట్టు తెలుస్తోంది. మరికొన్ని ప్రశ్నలకు డొంకతిరుగుడుగా బదులివ్వగా, ఇంకొన్నింటికి పూర్తిగా మౌనం వహించినట్టు సమాచారం. ముఖ్యంగా ఈ కేసులోని ఇతర నిందితులైన అద్దేపల్లి జనార్ధనరావు, జగన్మోహనరావులతో జరిపిన ఫోన్‌కాల్స్‌పై అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. గత మూడు నెలల్లో జోగి, >>2



## డిసెంబర్ 4న పుతిన్ రాక

### రష్యా అధ్యక్షునితో ద్వైపాక్షిక చర్చలు జరుపనున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 28:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే నెల 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. 23వ ఇండో-రష్యా వార్షిక సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌లో పర్యటించనున్నారు. రష్యా ఇంధనాన్ని దిగు >>2

## కౌన్సిల్ చైర్మన్ చర్య

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

### ఎమ్మెల్సీ జయమంగళ రాజీనామా ఆమోదంలో జాప్యంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

### కోర్టుకు రూ.10వేలు చెల్లించిన చైర్మన్ మోషేనురాజు

**విజయవాడ.నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా లేఖని ఆమోదించడంలో ఏపీ శాసనమండలి చైర్మన్ వైఖరిని రాష్ట్రహైకోర్టు తప్పుబట్టింది. తన పదవికి రాజీనామా చేస్తూ శాసనమండలి చైర్మన్ మోషేనురాజుకు లేఖ రాశారు. అయితే ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఏడాదిపాటు పెండింగ్‌లో ఉంచడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. ఆయన చర్యలు చట్ట విరుద్ధమని తేల్చి చెప్పింది. విచక్షణాధికారం పేరుతో సహేతుక సమయంలో సరైన నిర్ణయం వెల్లడించకపోవడం విచారణ ప్రక్రియను దుర్వినియోగం చేయడంతో పాటు వెడ్నెస్‌బరీ సూత్రానికి, అధికరణ 14కు విరుద్ధమని పేర్కొంది. జయమంగళ వెంకటరమణ 2024 నవంబర్ 23న చైర్మన్‌కు రాజీనామా సమర్పించారని గుర్తు చేసింది. విచారణ నిమిత్తం 2025 నవంబర్ 28న తన ముందు హాజరు కావాలని చైర్మన్ ఆయనకు సెప్టెంబర్ 8ననోటీసు జారీ చేయడాన్ని >>2



### ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట

### ప్రభుత్వరంగ సంస్థల కార్యకలాపాలతో ఆర్థిక వృద్ధి: డిసిఎం పవన్

## రాష్ట్ర పునర్నిర్మాణానికి

# కేంద్రం ఎనలేని సాయం

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర పురోగతి కోసం వేస్తున్న ప్రతి అడుగులో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు మరువలేనిదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్రం అందిస్తోన్న ప్రోత్సాహం ఎంతో విలువైనదనికేంద్రం నుంచి వస్తున్న ఆర్థిక సాయం కాగితాల లెక్కల్లో కరిగిపోకుండా, జరుగుతున్న అభివృద్ధి ప్రతి ఒక్కరికీ కనబడేలా జవాబుదారీతనంతో మా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అమరావతిలో 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలు నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ, ఎల్ఐసీ లాంటి 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలు ఒకేసారి, ఒకే చోట కొలువుదీరనుండటం చాలా అరుదు ఆర్థిక కేంద్రంగా అమరావతి అవతరిస్తుంది. **నేడు పునాది వేసిన బ్యాంకింగ్ స్ట్రీట్:** అమరావతి నగరానికి ఆర్థిక శక్తినిచ్చే అతిపెద్ద అడుగు అన్నారు. ప్రధాన బ్యాంకుల కార్యాలయాలు, ఆర్థిక సంస్థలు ఒకే చోట కొలువుదీరడం వల్ల ఆర్థిక కార్యకలాపాలు, వ్యాపార లావాదేవీలు వేగం పుంజుకుంటాయి అన్నారు, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతుంది. ఆ విశ్వాసం అమరావతిని ఆర్థిక కేంద్రంగా నిలబెడుతుంది. ఈ ఆర్థిక సంస్థల ఏర్పాటు ద్వారా రాజధానికి రూ.1,328 కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు >>2

## పంచాయతీల విభజన, పునర్నిర్మాణంపై

# నిషేధం ఎత్తివేత

తదుపరి ఆదేశాలు వెలువడే దాకా అమలు

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ పంచాయతీల విభజన, పునర్నిర్మాణంపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకూ ఇవే అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌ను ఆదేశించింది. పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఇందుకు సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల ప్రస్తుత పదవీ కాలం 2026 మార్చి నాటికి ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు గాను రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ప్రభుత్వానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ లేఖ సైతం రాశారు. ఈ క్రమంలోనే రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ పంచాయతీల విభజన, పునర్నిర్మాణంపై ఉన్న నిషేధాన్ని తొలగించాలని ప్రభుత్వానికి ఈ ఏడాది అక్టోబరు 22న లేఖ రాశారు. స్థానిక ఎన్నికలకు ముందు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తుంటారు. కమిషనర్ లేఖపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. ప్రభుత్వ తాజా ఉత్తర్వుల ప్రకారం ఒక పంచాయతీని రెండుగా చేయడం, ఒక పంచాయతీలో గ్రామాలను మరో పంచాయతీలో కలపడం, రెండు పంచాయతీలను విలీనం చేయడం, పంచాయతీలను సమీప పుర, నగరపాలక సంస్థల్లో కలపడం వంటివి చేస్తారు. ఇందుకోసం పాలకవర్గ సభ్యులు తీర్మానాలు చేయాలి. ప్రస్తుత మున్న లోపభూయిష్టమైన పరిపాలన వ్యవస్థలు పంచాయతీల >>2



## ఉత్తరవాయవ్య దిశగా

# 'దిత్వా' తుఫాన్

### పుదుచ్చేరికి 410కి.మీదూరంలో కేంద్రీకృతం

### దక్షిణకోస్తా వెంబడి గంటకు 70 కి.మీ వేగంతో ఈదురుగాలులు

### రేపు నెల్లూరు, కడప, అన్నయ్య, చిత్తూరు జిల్లాలకు భారీ వర్ష సూచన

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాను ఉత్తరవాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి ఇది పుదుచ్చేరికి 410 కి.మీ., చెన్నైకి 510 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. తుపాన్ గడిచిన 6గంటల్లో 3కి.మీ వేగంతో కదిలిందని వెల్లడించారు. ఎల్లుండి తెల్లవారుజామునకు తీవ్రవాయుగుండంగా తమిళ >>2

29-11pg2exHMNWJQE.qxd:29-11pg2exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1





గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో మొదటి బహుమతి పొందిన రాష్ట్ర శకటం

### గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో

# రాష్ట్ర శకటానికి ప్రథమ బహుమతి

### రాష్ట్ర చలన చిత్ర టి.వి.,నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** గోవాలో ఈ నెల 20 నుండి 28 వరకునిర్వహించిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం2025 లో ప్రదర్శించిన రాష్ట్ర శకటం మొదటి బహుమతిని కైవసం చేసుకుందని రాష్ట్ర చలన చిత్ర టి.వి, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 20 శకటాలు ఈ ప్రదర్శించడం జరిగిందన్నారు. ఉత్సవాలు ముగింపు రోజైన శుక్రవారం శకటాలకు ప్రద ర్శనల ఆధారంగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటిం చారన్నారు. ఇందులో మొదటి బహుమతి పొందిన మన రాష్ట్ర శకటం ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృధి సంస్థ నుండి మొట్టమొదటిసారిగా హార్ట్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా ఇతి వృత్తం తో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీ, నటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసినందుకు రాష్ట్ర శకటానికి మొదటి బహుమతి లభించగా, రెండో బహుమతి కర్నాటకకు చెందిన హోంబుల్ మూవీ మేకర్స్ కు, మూడవ బహుమతి గోవాకు చెందిన వేవ్స్ ఓటీటీ శకటాలకు లభించిందన్నారు. మన శకటంలో ముఖ్యంగా రాష్ట్రంలోని సినిమా షూటింగ్ లొకేషన్లకు సంబంధించిన గండికోట, అరకు, బొర్రా గుహలు, పాపికొండలు, లేపాక్షి నంది, క్యాపిటల్ సిటీ ఆఫ్ అమరావతి, ఎర్రమట్టి దిబ్బలు తదితర అందమైన అటవీ పర్యాటక ప్రాంతాలను శకటంలో ప్రదర్శించారన్నారు. రాష్ట్ర శకటం మొదటి బహుమతికి ఎంపిక కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజర్ ఎం. శ్రీనివాస్ నాయక్, సిబ్బంది, శకట రూపకర్త శిరీష అడ్వర్టైజ్ మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ పి. గురుబాబు లను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ అభినందించారు.

## 'దిత్వా' తుఫాన్

>> నాడు, పుదుచ్చేరి, దక్షి ణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని పేర్కొ న్నారు. మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. దీని ప్రభావంతో రేపు, ఎల్లుండి దక్షి ణకోస్తా, రాయలసీమ ప్రాంతంలో అక్కడక్కడ భారీ వర్షాలు, కొన్నిచోట్ల అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. దిత్వా తుపాను ప్రభావం చూపే అవకాశం ఉన్న ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. సహాయక చర్యలకోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచామని ప్రఖర్ జైన్ తెలిపారు. దక్షి ణకోస్తా తీరం వెంబడి గంటకు 50 నుంచి 70కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదన్నారు. ప్రజలు అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని టోల్ ఫ్రీ నెంబర్లు 1070, 112, 18004250101 నెంబర్లు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న రెండు రోజులు వాతావరణ వివరాలు క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు..ఈ నెల 29న చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు; ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 30నప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

## నిషేధం ఎత్తివేత

>> ప్రగతికి తీవ్ర అవరోధాలుగా మారాయి. ఫలితంగా 48 సంవత్సరాల క్రితం ఉన్న సిబ్బంది నమూనాయే ఇప్పటికీ అమల్లో ఉంది. గతంలో అమలు చేసిన క్లస్టర్ విధానంలోనూ ఇబ్బందులు ఉన్నాయి. పంచాయతీల గ్రేడ్ల నిర్ణయానికి గతంలో ఆదాయాన్ని ప్రాతిపదికగా చేసుకున్నారు.పంచాయతీల్లో పట్టణ స్థాయి సౌకర్యాల కల్పనే ప్రధాన లక్ష్యంగా వ్యవస్థలో మార్పులను చేస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. పంచాయతీ కార్యాలయా ల్లోనూ పౌర సేవలు సత్వరం అందేలా పునర్ వ్యవస్థీకరిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్య దర్శి శశిభూషణ్‌కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ తదితరులుతో ఆయన సమావేశం

## డిసెంబర్ 4న పుతిన్ రాక

>> మతి చేస్తున్న నేపథ్యంలో భారత్‌పై అమెరికా వాణిజ్య ఆంక్షలు విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంలో పుతిన్ రాక ప్రత్యేకత సంతరించుకోనున్నది. భారత్ పర్యటనలో మోడీ, పుతిన్ మధ్య చర్చలు జరగనున్నాయి. రాష్ట్రపతి భవన్ వద్ద రాష్ట్రపతి ముర్ము రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్వాగతం పలకనున్నారు. పుతిన్ రాకతో ద్వైపాక్షిక కార్యకలాపాలు మెరుగుపడతాయన్నారు.జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌తో ఆగస్టులో జరిగిన సమావేశంలో పుతిన్ పర్యటన గురించి ప్రకటన చేశారు. సెప్టెంబరులో చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ భేటీలో మోడీ, పుతిన్ చర్చలు జరిపారు.

## అమరావతిని ఆపడానికి లైట్ స్విచ్ కాదు: మంత్రి లోకేష్

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిని ఆపడానికి అది ఎవరి ఇంట్లోనో లైట్ స్విచ్ కాదని.. పవర్ ఫుల్ ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన రాజధాని అని మంత్రి లోకేష్ అన్నారు. శుక్రవారం రాజధానిలో బ్యాం కులు, భీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు.

# రైతుకు బాసటగా బ్యాంకులు

>> న్నాయన్నారు.ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయమన్నారు. రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదన్నారు.బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలన్నారు.25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారు. మధ్యతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయన్నారు.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి.అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి అన్నారు.ఏపీలోని రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్‌లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి అన్నారు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని అన్నారు. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి అన్నారు.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి అన్నారు. ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు అన్నారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది అన్నారు.ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం అన్నారు. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ప్లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా అన్నారు. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఏపీఅన్నారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రూ.256 కోట్లతో నిర్మిస్తుండగా 1,000 ఉద్యోగాలు రానున్నాయి అన్నాసె సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.40కోట్లతో నిర్మిస్తుండగా 300 ఉద్యోగాలు లభించనున్నాయి అన్నారు. ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) రూ.200కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 400 ఉద్యోగాలు వస్తాయి అన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.40 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా రూ.200 ఉద్యోగాలు రానున్నాయి అన్నారు.కెనరా బ్యాంక్ రూ.50 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 300 ఉద్యోగాలు లభిస్తాయిఅన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.300 కోట్లతో నిర్మిస్తుండగా 2,000 ఉద్యోగాలు లభిస్తాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.50 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 160 ఉద్యోగాలు రానున్నాయి అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.60 కోట్లతో నిర్మిస్తుండగా 300 ఉద్యోగాలు లభిస్తాయి అన్నారు. ఇండియన్ బ్యాంక్ రూ.40 కోట్లతో నిర్మిస్తుండగా 105 ఉద్యోగాలు వస్తాయి అన్నారు. నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్) రూ.90 కోట్లతో నిర్మిస్తుండగా 160 ఉద్యోగాలు రానున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.15 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 150 ఉద్యోగాలు రానున్నాయి. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్) రూ.4 కోట్లతో నిర్మిస్తుండగా 65 ఉద్యోగాలు లభిస్తాయి.

ఐడీబీఐ బ్యాంక్ రూ.50 కోట్లతో నిర్మిస్తుండగా 215 ఉద్యోగాలు రానున్నాయి. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) రూ.22 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 1,036 ఉద్యోగాలు వస్తాయి. న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రూ.93 కోట్లతో నిర్మిస్తుండగా దీని ద్వారా 150 ఉద్యోగాలు రానున్నాయి అన్నారు. ఏపీలో పూర్వోదయ పథకం కింద 9 జిల్లాల అభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పూర్వోదయ పథకం కింద ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు రూ.39 వేల కోట్ల మేర ప్రణాళికలు ఏపీ ప్రభుత్వం రూపొందించింది.9 జిల్లాల్లోని ఉద్యాన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించేందుకు వీలుగా బ్యాంకులు సహకరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి సూచించారు.

## కేబినెట్ ఆమోదం

>> ఇంటర్నెట్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి వెల్లడించారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో 16 మంది సిబ్బంది నియామకానికి అలానే పోలవరం ప్రాజెక్టు పరిధిలో పలు పనులు పూర్తి కోసం రూ.524.85 కోట్ల మంజూరుకు క్యాబినెట్ అనుమతి లభించిందని మంత్రి కొలుసు వివరించారు. చిత్తూరు మంగసముద్రంలో 8.8 ఎకరాల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు భూమిని ఉచితంగా బదిలీకి నిర్ణయం తీసుకుంది. భూ యజమాని చనిపోతే వారి భూమిని వారసులకు పంపకాలు చేసేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వెసులుబాటు ఇంకా వారసులు కేవలం 100 రూపాయలో రిజిస్ట్రార్ డ్యాక్యుమెంట్ తో వారసత్వ భూములు రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతి లభించింది. పీపీపీ విధానంలో నిర్మించే మెడికల్ కళాశాలల్లో రాష్ట్రంలోని తెలుగు విద్యార్థులకు గతంలో 35 శాతం సీట్లు మాత్రమే అందుబాటులో ఉండగా ప్రస్తుతం మార్పులు చేసి 50 శాతం సీట్లు రిజర్వు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలోని బోధనాసుపత్రుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం 70:30 ఉంచాలని మంత్రివర్గం నిర్ణయించింది. పీపీపీ విధానంలోని బోధనాసుపత్రుల్లో ఓపీ 100 శాతం మెడిసిన్ సహా వైద్యం ఉచితంగా అందించాలని, 625 పడకల బోధనా ఆస్పత్రుల్లో 70 శాతం బెడ్లు పేదలకు ఉచితంగా అందుబాటులో ఉంచాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆస్పత్రుల్లోని 30 శాతం పీపీపీ విధానంలో నిర్మించిన వారు ఫీజులు వసూలు చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. పీపీపీ విధానంలో నిర్మించే మెడికల్ కళాశాలలకు ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఆస్పత్రిగా పేరు పెట్టాలని నిర్ణయించింది. ఆయుష్ హెల్త్ కేర్‌ను అలోపతి హెల్త్ కేర్‌కు సమానంగా అభివృద్ధి చేయాలని అలానే ఆయుష్ మం దులను లీగల్ గా విస్తృతంగా అందుబాటులోకి తెచ్చేందుకు చట్ట సవరణకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని మంత్రి కొలుసు వివరించారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

>> ఆక్షేపించింది. జయమంగళ రాజీనామాపై నాలుగు వారాల్లో విచారణ ముగించాలి. అలాగే దీనిపై సరైన నిర్ణయం ప్రకటించాలని ఛైర్మన్‌ను ఆదేశించింది. వైఎస్సార్సీపీ తరఫున ఎమ్మెల్సీగా వెంకటరమణ గెలుపొందారు. 2024 నవంబర్‌లో తాను ఇచ్చిన రాజీనామా లేఖపై శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు నిర్ణయం తీసుకోలేదంటూ హైకోర్టును ఆయన ఆశ్రయించారు. ఇటీవల ఈ వ్యాజ్యంపై వాదనలు ముగియడంతో న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తీర్పును రిజర్వు చేశారు. నిన్న (గురువారం) నిర్ణయాన్ని వెల్లడించారు. సభ్యులు సమర్పించిన రాజీనామాలపై స్పీకర్ లేదా ఛైర్మన్ సభ్యులు నుంచి వివరణ తీసుకోవాలి. తర్వాత 15 రోజుల్లో, గరిష్ఠంగా నెలలో ఏదో ఒక నిర్ణయం వెల్లడించాలి. మండలి ఛైర్మన్ చర్య పార్లమెంట్‌లో జరిగిన చర్చల ఆధారంగా తీసుకు వచ్చిన 33వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి ఇది విరుద్ధం. చట్టం కంటే చట్టాలు చేసే వాళ్లు ఎక్కువేమి కాదు. చట్టసభల్లో స్పీకర్, ఛైర్మన్ నిష్పాక్షి కంగా వ్యవహరిస్తారని రాజ్యాంగం వారి పై అపారమైన నమ్మకాన్ని ఉంచింది. ఈ నేపథ్యంలో వారి తీసుకునే నిర్ణయం అనేది విచక్షణాధికారంగా ఏకపక్ష మార్గంగా ఉండకూడదు. రాజీనామాపై ఏపీ మండలి ఛైర్మన్ సకాలంలో నిర్ణయం తీసుకోకపోవడం సహేతుకం, సమర్థనీయం కాదు అని హైకోర్టు తేల్చి చెప్పింది. రాజీనామా స్వచ్ఛందంగా చేశారా లేదా అని విచారణ చేసే అధికార పరిధి మాత్రమే ఛైర్మన్‌కు ఉంది. అంతేగానీ దాన్ని కోర్టు నిరోధించలేదని న్యాయమూర్తి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఎమ్మెల్సీ జయమంగళ వ్యాజ్యంలో కౌంటర్ వేయడంలో మోషేనురాజు జాప్యం చేయడంపై హైకోర్టు గతంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రూ.10 వేలు ఖర్చులు చెల్లించాలనే షరతుతో కౌంటర్ దాఖలుకు అనుమతి ఇచ్చింది. ఏపీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడి పేరు మీద ఆ సొమ్ము జమ చేయాలని అప్పట్లో స్పష్టం చేసింది. ఆ సొమ్ముతో సంఘం గ్రంథాలయంలో న్యాయ గ్రంథాలు కొని ఉంచాలని అధ్యక్షుడిని ఆదేశిస్తూ సెప్టెంబర్ 16న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఛైర్మన్ రూ.10,000 న్యాయవాదుల సంఘానికి చెల్లించారు.


లక్ష గళ గీతా పారాయణంలో పాల్గొన్న భక్తులు


శుక్రవారం ఉడుపిలోని శ్రీకృష్ణ మఠంలో లక్ష గళ గీతా పారాయణంలో పాల్గొన్న ప్రధాని మోడీ

## మన 'సుదర్శనం' శత్రు సంహారకం

>> దీని ద్వారా శత్రువులు మన దేశంలో చొరబడకుండా భద్రతా వలయాన్ని నిర్మించాం. ఒకవేళ శత్రువు దాడి చేయడానికి ధైర్యం చేస్తే, మన సుదర్శన చక్రం వారిని నాశనం చేస్తుంది" అని ప్రధాని మోడీ అన్నారు. **లక్ష కంఠ భగవద్గీత పారాయణం:** అంతకు ముందు ఉడుపిలో ప్రధాని మోడీ రోడ్ షో నిర్వహించారు. దారిపొడవునా స్థానికులు మోడీపై పూలవర్షం కురిపించి ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణ మఠంలో నిర్వహించిన లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు. లక్ష కంఠ భగవద్గీత పారాయణలో ప్రధాని తన గొంతు కలిపారు. గీతలోని 10 శ్లోకాలను మోడీ అలవోకగా పఠించారు. లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో విద్యార్థులు, సాధువులు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులు సహా లక్ష మందికి పైగా పాల్గొన్నారు. వీరందరూ భగవద్గీతను పారాయణం చేశారు. ఈ సందర్భంగా మఠాధిపతి సుగుణేంద్ర తీర్థ మాట్లాడుతూ, ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించారు. మోడీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ "భారత భాగ్య విధాత" అనే బిరుదును ప్రదానం చేశారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, ఉడిపి రావడం తనకు ఎంతో ప్రత్యేకమైనదిగా భావిస్తున్నానని అన్నారు. విశ్వేశ తీర్థ స్వామీజీ అయోధ్య ఆలయ ఉద్యమానికి మార్గదర్శకం చేశారని చెప్పారు. అది ఈరోజు అయోధ్యలో పతాక ఆవిష్కరణ దారితీసిందని అన్నారు.

**కనక మండప దర్శనం**

ప్రధాని తన పర్యటనలో చారిత్రక కనక మండపాన్ని దర్శించారు. 14 15వ శతాబ్దం నాటి ప్రఖ్యాత సంకీర్తనాచార్యులు కనకదాసుకు ప్రధాని పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ కృష్ణమందిరం ముందున్న సువర్ణ తీర్థ మండపాన్ని ప్రారంభించారు. పవిత్రమైన కనకన కిండి (కిటికీ) కోసం బంగారు కవచాన్ని అంకితం చేశారు. వాస్తవానికి ఈ కిటికీ ద్వారానే కనకదాసు నేరుగా శ్రీకృష్ణుని దివ్యదర్శనం చూశాడని భక్తులు నమ్మకం. అనంతరం శ్రీకృష్ణ టెంపుల్ కాంప్లెక్స్‌కు వెళ్లారు. పర్యాయ పుతిగే మఠాధిపతి సుగుణేంద్ర తీర్థ, మఠం దివాన్, సీనియర్ అధికారులు ప్రధానికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. వెండి పొదిగిన తులసీమాల, ముద్రలను ప్రధానికి అందజేశారు.

# ఎపి బలోపేతానికి సహకరించండి

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ఆర్థికాభివృద్ధిని బలోపేతానికి ఉద్దేశించిన ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు.సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సతారామన్‌తో సిఎం చంద్రబాబు బేటీ అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్,నారాయణ,పయ్యావుల హాజరయ్యారు. ఈ సమావేశంలో అమరావతిలో జరుగుతున్న ప్రాజెక్టులపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో సమావేశానికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు లోకేశ్ , నారాయణ, పయ్యావుల హాజరయ్యారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులపై సీఎం ప్రజెంటేషన్‌లో వెల్లడించారు. ఏపీ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్‌కు వివరించారు. రాజధాని అమరావతికి మరింత ఆర్థికసాయం అందించాలని కోరారు. అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రానికి అన్ని విధాలా సహరించాలని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి అభివృద్ధిపై, పలు ప్రాజెక్టుల గురించి చర్చించారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్రఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతా రామన్‌తో ఏపీఛాంబరు ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మర్యాదపూ ర్వకంగా సమావేశమయ్యారు.

## సీనియర్ కమాండర్ సహా 11 మంది మావోయిస్టులు లొంగుబాటు

### వారిపై రూ.89లక్షల రివార్డు

**రాయ్‌పూర్, నవంబరు 28:** మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసి) జోన్ సీనియర్ కమాండర్ సహా 11 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. శుక్రవారం గడ్చిరోలి డిఐజి అంకిత్ గోయెల్ ఎదుట లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. స్పెషల్ జోనల్ కమిటీ (ఎస్‌జెడ్‌సి) సభ్యుడు అనంత్ అలియాస్ వికాస్, అనిల్, నవ్‌జోత్ నాగ్‌పురె, ఉన్నారు. రమేష్ సాయన్న, భాస్కర్ లింగవ్వ, రామస్వామి వంటి బహుళ మారుపేర్లతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. అతని అసలు పేరు వినోద్ సాయన్న అని, ఇటీవల కాలంలో ఎంఎంసి జోన్ నుండి లొంగిపోయిన అత్యంత ముఖ్యమైన వ్యక్తులతో ఒకరు అని గడ్చిరోలి పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో జరిగిన ప్రత్యేక శిబిరంలో గడ్చిరోలి రేంజ్ డిఐజి అంకిత్ గోయల్ సమక్షంలో లొంగిపోయారని తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మహారాష్ట్ర ప్రభుత్వం మొత్తం 11 మంది మావోయిస్టులకు కలిపి రూ.89లక్షల రివార్డును ప్రకటించింది.లొంగిపోయిన మావోయిస్టులలో డివిజనల్ కమిటీ సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు, అనంత్ స్క్వాడ్ సభ్యులు ఉన్నారని తెలిపారు.

వారు అనేక ఏళ్లుగా దరేకాసా అడవులు, గోండియా– బాలఘాట్ –రాజ్‌నందగావ్ బెల్ట్ పరిసర ప్రాంతాలలో చురుకుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయి స్టులు ఏకే'47 రైఫిల్, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, మ్యాగ్‌జైన్‌లు, రౌండ్లతో కూడిన ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, 303 రైఫిల్,సింగిల్–షాట్ తుపాకులు,డిటోనేటర్లు తదితరమారణాయుధాలను పోలీ సులకు అందజేశారు. ఆయుధాలనుఫోరెన్సిక్ విశ్లేషణకోసం పంపనున్నట్లు గడ్చిరోలి పోలీసులు తెలిపారు.

## జంట హత్యల కేసు..పిన్నెల్లి సోదరులకు సుప్రీంలో ఎదురుదెబ్బ

**విజయవాడ,నవంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జంట హత్యల కేసులో వైకాపా మాజీ ఎంఎల్ఏ పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వారు దాఖలు చేసిన రెండు పిటీషన్లను కొట్టివేసింది. అంతేకాకుండా మధ్యంతర బెయిలును మంజూరు చేస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్‌నాథ్,జస్టిస్ సందీప్ మెహతా ఆదేశాలు జారీ చేశారు. హత్య కేసులో పిన్నెల్లి సోదరుకలు ముందస్తు బెయిల్‌కు అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విచారణకు సహకరించాలని సుప్రీం కోర్టు చెప్పినా సహకరించలేదని, సాక్షులను బెదిరించారని, సాక్ష్యాలను ట్యాంపరింగ్ చేసే ప్రయత్నం చేశారని రాష్ట్ర ప్రభుత్వ తరపున్యాయవాదులకు కోర్టుకు వివరించారు.

## వారం - వర్జ్యం

**29-11-2025, శనివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, మార్గశిరమాసం, దక్షిణాయణం**
**శరద్ ఋతువు, శుక్లపక్షం**
నవమి రా.11.10
పూర్వాభాద్ర రా.2.19,అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.8.54-10.28
దు.ఉ.6.20-7.53
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:**వ్యాపారస్థులకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. ఉద్యోగస్తులకు బదిలీల సూచన. మిత్రుల కలయిక.

**వృషభం:** రాజకీయ రంగ ప్రవేశం చేయాలను కునే మీ ఆలోచనలు బలపడతాయి. ఆహ్వానాలు అందుకుంటాయి.

**మిథునం:** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటాయి.

**కర్కాటకం:**ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**సింహం:**దీర్ఘకాలిక ఋణాలు కొంతవరకు తీరుస్తారు. ఆదాయ, వ్యయాలు సరి సమానంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**కన్య :**ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. కార్యాలయంలో ప్రతికూలం. వాతావరణం నెలకొంటుంది,

**తుల :** వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** క్రమశిక్షణకు ప్రాధాన్యత నిస్తారు. సంతానంలో వస్తున్న మార్పులు ఆలోచింప చేస్తాయి. వ్యాపారంలో అనుకూలత.

**ధనుస్సు:** సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలకువ అవసరం. ఆర్థికపరమైన లావాదేవీలు సంతృప్తికరంగా సాగుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం :** జీవితభాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**కుంభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరపు బంధువులను కలిసి ఆనందగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 30 దాకా పొడిగింపు

>> అద్దేపల్లి సోదరుల మధ్య వందలాది ఫోన్ కాల్స్ జరిగినట్టు గుర్తించిన ఎక్సైజ్ పోలీసులు, ఆ కాల్ డేటాను వారి ముందుంచి ప్రశ్నించారు. అయితే, ఒకే వీధిలో ఉంటాం కాబట్టి యోగక్షేమాలు కనుక్కోవడానికే ఫోన్లు చేసుకున్నామని వారు చెప్పినట్టు తెలిసింది. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం వ్యవహారం బయటపడటానికి ముందు తాను జోగి రమేశ్‌ను కలిశానని అద్దేపల్లి జనార్దనరావు విచారణలో వెల్లడించారు. ఈ అంశంపై ప్రశ్నించగా వారు ఖండించినట్లు తెలుస్తోంది. అలాగే, ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద జోగి రాము తీసుకున్న రూ.9 లక్షల విషయంపై ప్రశ్నించగా తాను చాలా ఏళ్లుగా అటువైపే వెళ్లలేదని రాము చెప్పినట్టు తెలిసింది. విచారణ అనంతరం ఇద్దరికీ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, జిల్లా జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా, జోగి సోదరుల కస్టడీని విజయవాడ కోర్టు మరో రోజు పొడిగించింది. వీరిని నెల్లూరు జైలు నుంచి విజయవాడకు తీసుకురావడానికి తొలిరోజు సమయం మొత్తం ప్రయాణానికే సరిపోయిందని, విచారణకు మరో రోజు గడువు కావాలని ఎక్సైజ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా కోర్టు అంగీకరించింది. దీంతో వీరి కస్టడీ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనుంది.

## కేంద్రం ఎనలేని సాయం

>> సుమారు 6,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. మాటకు కట్టుబడి 34,915 ఎకరాల భూములు రాష్ట్ర భవిష్యత్తు కోసం ఇచ్చిన రైతుల నమ్మకమే అమరావతికి నగరానికి పునాది. నేడు పునాది వేసింది కేవలం భవనాలకు కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు పడిన పునాది ఇది. అమరావతి ఒక ఆర్థిక కేన్ద్రం, విద్యా కేంద్రం, ఒక పరిశోధన కేంద్రం, ఒక మంచి పరిపాలనా కేంద్రంగా ఎదగడానికి నేటి పునాది ఎంతో బలం చేకూరుస్తుంది అన్నారు. రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తోంది. ఎన్నో ప్రధాన ప్రాజెక్టులకు కేంద్రం అండగా నిలుస్తోంది. ఈ ఏడాది జనవరిలో విశాఖలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వీటి ద్వారా దాదాపు 7.5లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అమరావతి పునర్నిర్మాణ పనులు రూ. 1.7 లక్షల కోట్లతో ప్రారంభమయ్యాయి. కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలోప్రధాన మంత్రి రూ. 13,429కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా కొప్పర్తి ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ల ద్వారా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ రూ.11వేల కోట్ల ఆర్థిక సహాయ ప్యాకేజీకి కేంద్రం ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరానికి రూ. 12,500కోట్లు, అమరావతి రాజధాని నిర్మాణానికి రూ. 15వేల కోట్లు ఆర్థిక సాయాన్ని సమకూర్చిరారు. రాష్ట్రానికి నిధులు కేటాయిస్తున్న పీఎంమోడీ,ఆర్థిక మంత్రి నిర్మ లా సీతారామన్ ప్రత్యేకధన్యవాదాలు" అన్నారు.

29-11Pg3exHMNWJQEP.qxd ok:29-11Pg3exHMNWJQEP.qxd 1/1/02 6:10 AM Page 1



# స్లీప్‌వెల్ అగరొత్తులతో శ్వాసకోశ వ్యాధులు

**- వ్యవసాయ శాఖ తనిఖీల్లో వెల్లడి**

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** దోమల నివారణకు వెలిగించే స్లీప్‌వెల్ బ్రాండ్ అగరొత్తుల్లో ప్రాణాంతకమైన మేపర్‌ప్లూత్రిన్ అనే పురుగుమందు బయటపడింది. వ్యవసాయ శాఖకు అందిన సమాచారం మేరకు విజయవాడ గుణదల లోని సాయిహనుమాన్ ఏజెన్సీలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ అధికారులు ఇటీవల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగుళూరు లోని అషికాస్ కంపెనీ తయారు చేసిన స్లీప్‌వెల్ అగరొత్తుల నమూనాలు సేకరించారు. వాటిని హైదరాబాద్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపీహెచ్ఎం)కు పంపగా...మేపర్‌ప్లూత్రిన్ అనే రసాయనం ఉన్నట్లు నిర్ధారణ అయింది. అదొక రిజిస్టర్ కాని పురుగుల మందు.ఈ అగరొత్తుల నుంచి వెలువడే పొగ పీలిస్తే శ్వాసకోస వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. దీంతో విజయవాడ లోని రాధాకృష్ణమూర్తి అనే వ్యక్తికి చెందిన నిల్వ కేంద్రంలో రూ.69.24 లక్షల విలువైన సరుకునను స్వాధీనం చేసుకుని అమ్మకాల నిలుపుదలకు ఉత్తర్వులిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన ప్రాంతాల్లోనూ వ్యవసాయ శాఖ తనిఖీలకు ఆదేశించింది. ఎక్కడైనా నిల్వలుంటే క్రిమిసంహారక చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్లీప్‌వెల్ అగరొత్తుల కొనుగోలుపై అప్రమత్తంగా ఉండాలని ఒక ప్రకనటలో వినియోగదారులకు సూచించింది.

# మాది బిసి పక్షపాత ప్రభుత్వం : మంత్రి సవిత



జ్యోతిరావు పూలేకి నివాళులర్పిస్తున్న మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో బిసి పక్షపాత ప్రభుత్వం అధికారంలో ఉందని ఏపీ మంత్రి సవిత అన్నారు.బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహ్మాత్మా జ్యోతిరావు పూలే వర్థంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపట్టానికి పూలమాల వేసి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఘన నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారు ఏపీ మంత్రి సవిత అన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలేఎపీ మంత్రి సవిత అన్నారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడు అన్నారు.,తొలి బాలికలకు పాఠశాల స్థాపించిన విద్యావేత్త జ్యోతిరావు పూలే అన్నారు ఈ పాఠశాలలో అన్ని కులాలకూ ప్రవేశం కల్పించారని అన్నారు. వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు అన్నారుజన్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు అన్నారు.స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించారు అన్నారు, సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమ సమాజాన్ని కాంక్షి ంచారు అన్నారు, బాల హత్య ప్రతిబంధక్ గృహం స్థాపించి.. వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడని అన్నారు. వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవా సదనం ప్రారంభించాడన్నారు.. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో అన్న ఎన్టీఆర్...బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని టీడీపీ స్థాపించారు అన్నారు ఎన్టీఆర్ మాదిరిగానే బీసీలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తుత క్యాబినెట్ లో తనతో సహా బీసీ నాయకులకు 8 మంది మంత్రులకు అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబు అన్నారు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాంఅన్నారు ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్ లో బీసీలకు అత్యధిక నిధులు 48,750 వేల కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు బీసీ పక్షపాతాన్ని గమనించాలని అన్నారు,

# తిరుమల సమాచారం

## వసంతమండపంలో షోడశ దిన సుందరకాండ పారాయణం ఆరంభం



**తిరుమల, నవంబర్28ప్రభాత వార్త ప్రతినిధి:** ప్రపంచశాంతి, లోకక్షేమం ఆకాంక్షిస్తూ కలియుగవైకుంఠం తిరుమలలోని వసంతమండపంలో షోడశదిన సుందరకాండ పారాయణం ఆరంభమైంది. శుక్రవారం ఉదయం ఆలయానికి వెనుకవైపు వసంతమండపంలో శాస్త్రోక్తంగా పారాయణం చేపట్టారు. వేదపండితులు వైఖానస ఆగమోక్తంగా సుందరకాండ పారాయణం చేపట్టి భక్తిభావాన్ని చాటుతున్నారు. ఇదే సమయంలో ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో తొలిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆరాధన, అభిషేకం,హోమం ,అనుష్టానం నిర్వహించారు. వేదపాఠశాల ప్రిన్సిపాల్ శివసుబ్రమణ్యఅవధాని పర్యవేక్షణలో వేదపండితులు ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు.

## టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



**తిరుమల,నవంబర్28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు తమవంతుగా భారీవిరాళాలందిస్తున్నారు. శుక్రవారం తెనాలికి చెందిన రామకృష్ణ కిలారి కుటుంబసభ్యులు కోటిరూపాయలు విరాళాల డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. పద్మావతి అతిధి గృహంలో దాత విరాళాలను అందించి స్వామివారి భక్తివిశ్వాసాలు చాటుకున్నారు.

## సప్తగిరుల్లో పర్యావరణ పరిరక్షణకు పూర్తి స్థాయిలో విద్యుత్ వాహనాలు

**- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల, నవంబర్ 28ప్రభాతవార ప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా పూర్తిస్థాయిలో విద్యుత్ వాహనాలు నడిపేలా చర్యలు తీసుకోనున్నట్లు టిటిడిఅదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఇప్పటికే 50వరకు ఆర్టీసి విద్యుత్ బస్సులు ఘాట్‌లో తిరుగుతున్నాయని, టిటిడి అధికారుల వాహనాలు విద్యుత్‌తో నడిచేవి వినియోగిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లోడీజిల్‌తో నడుస్తున్న ఆర్టీసి బస్సులస్థానంలో పూర్తిగా విద్యుత్‌తో నడిచే బస్సులు ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. తిరుమలలో నడిచే ట్యాక్సీలు, ఇతర అద్దె వాహనాలను దశలవారీగా విద్యుత్‌తో నడిచేవి తిప్పేలా చూస్తామన్నారు. విద్యుత్ వాహనాల వినియోగంపై శుక్రవారం తిరుమలపద్మావతి అతిథిగృహంలో కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ (కొత్తఢిల్లీ)సీనియర్ కన్సల్టెంట్ ప్రతినిధులు కునాల్‌జోష్, టిటిడి డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుపతి జిల్లా రవాణాఅధికారి కొర్రపాటి మురళీమోహన్, విఎస్ఒ సురేంద్ర, ఐటి డిప్యూటీ జిఎం వెంకటేశ్వర్లునాయుడు,ఆర్టీసి అధికారులు,రవాణా శాఖ అధికారులతో సమీక్షించారు.విద్యుత్ వాహనాలను తిప్పాల్సిన అవసరంపై కేంద్ర బృందం వివిధ అంశాలపై నివేదిక ఇచ్చారు. దీనిపై ఆర్టీసి,రవాణాశాఖలు కూడా పూర్తిస్థాయి నివేదికలు సమర్పించాలని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సూచించారు.

# దిత్వా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

**: హోంమంత్రి అనిత**

రైతాంగం వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



**విజయవాడ,నవంబర్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుపాను ప్రభావం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్రమత్తమైంది. తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అక్కడి కలెక్టర్లు, ఎస్పీలకు తక్షణ చర్యలు తీసుకోవాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు జారీ చేశారు.రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు, ఈదురుగాలులు విస్తారంగా వచ్చే అవకాశముండటంతో అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి స్పష్టం చేశారు.కోస్తా తీరం వెంట బలమైన ఈదురుగాలులు వీచే అవకాశాలున్నందున ప్రమాదకర హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని గుర్తించి సురక్షి త ప్రాంతాలకు తరలించాలి అని ఆమె ఆదేశించారు. అత్యవసర సమయాల్లో తక్షణ సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి, సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. వర్షాల నేపథ్యంలో రైతాంగం వ్యవసాయ కార్యకలాపాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత సూచించారు.

# జాస్తి కృష్ణకిషోర్‌పై తదుపరి చర్యల ఉపసంహారణ

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి మండలి(ఏపీఈడీబీ) సీఈఓగా గతంలో పనిచేసిన విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్‌పై సిఐడీ కేసుకు సంబంధించిన తదుపరి చర్యలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఏపీఈడీబీ సీఈవోగా పనిచేసిన సమయంలో కృష్ణకిషోర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చేలా నిర్ణయాలు తీసుకున్నారంటూ వైకాంగ్రెస్ పార్టీ హయాంలో 2019 డిసెంబరు 15న సిఐడీ కేసు నమోదు చేసింది. దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో తగిన ఆధారాలు లేవని, కృష్ణకిషోర్ నేరానికి పాల్పడ్డారనేందుకు సాక్ష్యాలు లేవని పేర్కొంటూ 2022 జులై 13న హైకోర్టు ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ఆ కేసుకు సంబంధించి ఆయనపై తదుపరి చర్యలన్నింటినీ ఉపసంహరించు కుంటూ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మహాత్మా జ్యోతిరావ్ పూలేకు జగన్ నివాళి

**విజయవాడ,నవంబరు** 28,ప్రభాతవార్తప్రతినిధి: మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతిని పురస్కరించుకొని వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ ఆయనకు నివాళులర్పించారు. " మహిళా విద్యను నేరంగా చూసిన రోజుల్లోనే మహిళలకు విద్యా ద్వారాలు తెరిచిన విప్లవకారుడు జ్యోతిరావుపూలే గారు. తన సతీమణి సావిత్రి బాయిని చదివించి ఈ దేశపు మొదటి మహిళా టీచర్‌గా నిలబెట్టిన దార్శనికుడు ఆయన. నేడు ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు " అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే విగ్రహానికి పార్టీ నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, విజయవాడ మేయర్ రాయని భాగ్యలక్ష్మి ్మ, మంగళగిరి ఇన్‌ఛార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి, పార్టీ నేతలు హాజరయ్యారు.



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను , అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు వీరితోపాటు పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం బిజెపి అధ్యక్షులు బొలిశెట్టి వాసు కృష్ణారావు లు కూడా మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో అమరావతి ఫైనాన్షియల్ సిటీ దేశంలో అగ్రగామిగా నిలుస్తుంది అన్నారు కూటమి ప్రభుత్వం వినూత్నమైన నగరాన్ని నిర్మిస్తుందన్నారు రూ.1,334 కోట్లతో 15 బ్యాంకులు, బీమా సంస్థలకు శంకుస్థాపనలు జరిగాయి. బ్యాంక్ కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండటంతో భవిష్యత్తులో ఇక్కడ ప్రజలకు వేల మందికి ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు

# ఒకే చోట చేనేత, హస్త కళారూపాల అమ్మకాలు

**- చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత**

**సచివాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త :** ఒకే చోట ఆప్కో,లేపాక్షి,జీసీసి ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.దీనిలో భాగంగా ఆప్కో,లేపాక్షి, అరకు కాఫీతో కూడిన జిసిసి ఉత్పత్తుల వాణిజ్య సముదాయాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇలాంటి వాణిజ్య సముదాయాలకు తొలి విడతగా దేశంలోని 5ప్రధాన నగరాల్లో ఏర్పాటు చేయనున్నామన్నారు.ఏపిలో మూడు చోట్ల నెలకొల్పనున్నట్లు వెల్లడించారు.రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తిరుపతిలో వచ్చే నెల 20నుంచి చేనేత,ఎ ్తస్తకళల ఎగ్జిబిషన్ నిర్వహించనున్నా మన్నారు. దేశవ్యాప్త లేపాక్షి వారోత్సవాల్లో భాగంగా ఏపిలో వచ్చే నెల 8నుంచి 14వ తేది వరకు విజయవాడలో ఏపి చేనేత,హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా,రాష్ట్ర చేనేత,జౌళిశాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా,కమీషనర్ రేఖారాణి,లేపాక్షి ఎండి విశ్వతో రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత శుక్రవారం సమీక్షా సమావేశం నిర ్వహించారు.చేనేతలకు,హస్త కళాకారులకు, గిరిజనులకు ఆర్థిక భరోసా తో కూడిన జీవనం అందించడమే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి లక్ష్యమన్నారు. తొలివిడతగా దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ,హైదరాబాద్,విజయవాడ, విశాఖపట్న ం, తిరుపతిలో వాణిజ్య సముదా యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నట్లు వెల్లడించారు 20 నుంచి తిరుపతిలో చేనేత,హస్తకళల ఎగ్జిబిషన్ రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తిరుపతిలో చేనేత,హస్తకళల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.ఇప్పటికే విజయవాడ,గుంటూరు,రాజమండ్రి ల్లో చేనేత,హస్త కళల ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశామన్నారు.వాటికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు.ఈ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే నెల 20నుంచి జనవరి 10వ తేది వరకు 22రోజులపాటు చేనేత,హస్తకళల ఎగ్జిబిషన్ నిర్వహించనున్నామని ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటినుంచే చేపట్టాలని చేనేత,లేపాక్షి అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. వచ్చే నెల 8నుంచి లేపాక్షి వారోత్సవాలు వచ్చే నెల 8నుంచి దేశవ్యాప్తంగా లేపాక్షి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.కడపలో జరిగే లేపాక్షి ఉత్సవాల్లో వచ్చే నెల 11వ తేదిన మంత్రి పాల్గొనబోతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో చేనేత,లేపాక్షి అధికారులు పాల్గొన్నారు.

# ఎర్రచందనంస్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు

**తిరుపతి,నవంబర్28ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతం నుండి ఎర్రచందనం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన స్మగ్లర్లలో ఒకడికి ఐదేళ్ళు జైలుశిక్ష, ఆరులక్షలురూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జస్టీస్ నరసింహమర్తి తీర్పునిచ్చారు.తిరుపతి ఎర్రచందనం అక్రమరవాణా నిరోదకవిభాగం ఆధ్వర్యంలో 2019లో తమిళనాడు విల్లుపురంకు చెందిన ముట్టియన్ ఆండీ నాగపట్ల తూర్పుబీట్ చామలారేంజ్‌లో పట్టుబడ్డారు. అతడిని అప్పట్లోనే కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌లో ఉన్నారు. అతనిపై ఎర్రచందనం అక్రమరవాణా నిరోధకవిభాగం చీఫ్ లంకెల సుబ్బరాయుడు,ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలోని టీమ్ పటిష్టంగా ఆధారాలు కోర్టుకు సమర్పించారు. ఈ కేసును విచారణ చేసిన న్యాయమూర్తి శుక్రవారం ముద్దాయికి ఐదేళ్లజైలు, 6లక్షలురూపాయలు జరిమానా విధించారని టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయికి శిక్షపడేలా అన్ని రికార్డులు సమర్పించారు.

# ఇక అన్న క్యాంటీన్లకు సలహా కమిటీలు

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టీడీపీ బ్రాండ్ అన్న క్యాంటీన్లలో సేవల్ని మరింత మెరుగుపర్చేందుకు వీలుగా కూటమి సర్కార్ ఇవాళ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 200 అన్న క్యాంటీన్లను నిర్వహిస్తున్నారు. అయితే వీటిలో పలు చోట్ల ఆహార నాణ్యత, ఇతర నిర్వహణ అంశాలపై ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రభుత్వం వీటిని సరిదిద్దే దిశగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లకు సలహా కమిటీలు ఏర్పాటు చేస్తూ ఇవాళ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ప్రకారం రాష్ట్ర స్థాయిలో ఓ సలహా కమిటీ, అలాగే ప్రతీ క్యాంటీన్ కు ఓ కమిటీ ఏర్పాటు చేయబోతున్నారు. ఇందులో ఎవరెవరు సభ్యులుగా ఉంటారు, వారి బాధ్యతలు ఏ విధంగా ఉంటాయన్న అంశాలపై ప్రభుత్వం జారీ చేసిన జీవోలో వివరాలు ఇచ్చారు. త్వరలోనే ఈ కమిటీలు ఏర్పాటు కాబోతున్నాయి.ప్రతీ అన్న క్యాంటీన్ కమిటీకి ఛైర్మన్ గా మున్సిపల్ ఛైర్‌పర్సన్ లేదా కార్పొరేటర్ ఉంటారు. శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ వార్డు సెక్రటరీ, వార్డు ఉమెన్ వీకర్స్ సెక్షన్ సెక్రటరీ, స్థానిక ఎన్జీవో ప్రతినిధి, డ్వాక్రా గ్రూపుల ప్రతినిధి సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు సంబంధిత అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్ కన్వీనర్ గా ఉంటారు. ఈ కమిటీలు ఆహార నాణ్యత, పరిశుభ్రతపై కఠిన పర్యవేక్షణ చేస్తాయి. అలాగే రతి భోజనానికి "డైలీ ఫుడ్ టేస్ట్ టెస్ట్" నమోదు చేస్తారు.ఈ కమిటీ అన్న క్యాంటీన్ ఆపరేషన్లపై రోజువారీవారపు రికార్డులు నిర్వహిస్తుంది. సీసీటీవీ, ఎఫ్ఆర్ఎస్ వంటి టెక్నాలజీ పరికరాల పరిశీలన కూడా చేస్తారు. లబ్దిదారుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తారు. సేవల్లో లోపాలు ఉంటే వెంటనే పరిష్కరిస్తారు. కమ్యూనిటీ భాగస్వామ్యం, వాలంటీర్ల సమన్వయంతో ప్రభుత్వ ఆమోదిత వారపు మెనూ అమలును పరిశీలిస్తారు. అన్న క్యాంటీన్లు మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత దగ్గరగా పనిచేయాలనే లక్ష ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు జీవోలో పేర్కొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజోలు పర్యటనలో అపరిచిత వ్యక్తి కదలికలు

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లిన ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 26వ తేదీన రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో అపరిచిత వ్యక్తి ఉప ముఖ్యమంత్రికి చేరువగా సంచరించారు. ఆ రోజు శంకరగుప్తం డ్రయిన్ మూలంగా దెబ్బ తిన్న కొబ్బరి తోటలు పరిశీలిస్తున్న సమయంలోనూ, అధికారులతో సంభాషిస్తున్న సందర్భంలో, ఆ తరవాతి కార్యక్రమాల్లో సదరు వ్యక్తి ఉప ముఖ్యమంత్రివర్యులకు సమీపంలో సంచరించారు. ఇతను రాజోలు నియోజక వర్గంలోని వైసీపీకి చెందిన కార్యకర్తగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం చేరింది. అతని వ్యవహార శైలి, కదలికలపై అనుమానం వ్యక్తమయింది. ఈ విషయాన్ని డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ దృష్టికి ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు తీసుకువెళ్లారు. అతని కదలికలు, కార్యక్రమానికి జారీ చేసిన పాస్ అతను చేరడంపై ఉన్న సందేహాలను జిల్లా ఎస్పీకి వివరించారు. తగిన విచారణ చేపట్టాలన్నారు.

# అమరావతి కోసం రూ.7,500 కోట్ల రుణం

**విజయవాడ,నవంబరు** 28,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అమరావతి కోసం రూ.7,500 కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎన్ఏబీఎఫ్ఐడీ నుంచి ఈ రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదించింది. తీసుకోనున్న రూ.7,500 కోట్ల రుణానికి హామీ ఇస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. రాజధాని నిర్మాణం కోసం సీఆర్డీఏ కమిషనర్ పంపిన ప్రతిపాదనలను ఆమో దించింది.

# జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**సచివాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.విజయవాడ గాంధీనగర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపియుడబ్ల్యూజె అనుబంధం)రాష్ట్రస్థాయి విస్తృత సమావేశానికి మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...సమాజంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న జర్నలిస్టులు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పనిచేసు ్తన్నారని ప్రశంసించారు.జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉన్నారని,అర్హులైన జర్నలిస్టులు అందరికి అక్రిడేషన్ కార్డులు త్వరలోనే అందజేస్తామన్నారు.ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషిచేస్తున్న జర్నలిస్టులను ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్రాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్,విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా,సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉద్రిక్తంగా మారిన విద్యార్థుల చలో విజయవాడ కార్యక్రమం

విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:ఎఐఎస్ఎఫ్ చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తంగా మారింది. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ .. శుక్రవారం ఎఐఎస్ఎఫ్ చలో విజయవాడకి పిలుపునిచ్చింది. మంత్రి లోకేష్‌తో జరిగిన సమావేశం అసంపూర్తిగా ముగిసిందని, ఏ అంశం మీదా స్పష్టమైన హామీ రాలేదని విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యారంగంలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.


**ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్**

**61వ బెటాలియన్**

**// షో కాజ్ నోటీస్ //**

**7923 తేదీ 01/11/25**

Regtl. నెం. నిల్, రోల్ నెం. 8012013845 కానిస్టేబుల్/GD (Rect.) రెడ్డి నారాయణ రావు S/o శ్రీ రెడ్డి గోవింద గ్రామం- రణస్థలం, PO- రణస్థలం మండలం, PS- రణస్థలం MD, జిల్లా- శ్రీకాకుళం, రాష్ట్రం- ఆంధ్రప్రదేశ్ (532407) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మీరు సమర్థ ప్రాధికారి యొక్క అనుమతి/సమాచారం లేకుండా 11.03.2025 (AN) నుండి బేసిక్ శిక్షణలో (శివగంగై) RTC నుండి మీ అంతటా గైర్హాజరవుతున్నారు.

02. RTC (శివగంగై) నమోదిత మెమో నం.626-29 తేదీ 19.06.2025 మరియు 907-10 తేదీ 10.07.2025 ప్రకారం శిక్షణా కేంద్రంలో రిపోర్టుకు మీకు ఆదేశం ఇవ్వడమైనది. కానీ మీరు ఇంకా రిపోర్ట్ కాలేదు. RTC (శివగంగై) DIG చే ఒక కోర్ట్ ఆఫ్ ఇన్క్వైరీ ఉత్తర్వు ఈ విషయంలో విచారణకు జారీ అయినది మరియు C.O.I. యొక్క సిఫార్సు ప్రాతిపదికన, 61వ Bn ఆర్డర్ నం.7770-89 తేదీ 23.10.2025 ప్రకారం, 11.03.2025 (AN) నుండి ఫోర్స్ నుండి మిమ్మల్ని "DESERTER" గా ప్రకటించడమైనది. మీ ఇంటి చిరునామా వద్దకు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా సదరు ఉత్తర్వు యొక్క ఒక కాపీ కూడా పంపడమైనది.

03. ఈ ప్రకటన యొక్క ప్రచురణ ద్వారా, ఈ నోటీస్ ప్రచురణ నుండి 30 రోజులలోపుగా RTC శివగంగై (ITBP), PO-పడమత్తూర్, జిల్లా-శివగంగై, రాష్ట్రం-తమిళనాడు (630562) వద్ద రిపోర్ట్‌కు మళ్లీ మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించడమైనది, లేనిపక్షంలో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ చట్టం 1992 మరియు ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ నిబంధన-1994 యొక్క ఏర్పాట్లు క్రింద తదుపరి ఎటువంటి సమాచారం మరియు మీకు నోటీస్ ఇవ్వకుండా మిమ్మల్ని సర్వీస్ నుండి **తొలగించడం** కొరకు చర్య ఉపక్రమించబడుతుందని మీకు తెలియజేయడమైనది.

సం/- కమాండెంట్
61వ Bn I.T.B. పోలీస్ ఫోర్స్

CBC 19112/11/0180/2526



**KAKINADA URBAN DEVELOPMENT AUTHORITY**

**EXPRESSION OF INTEREST**

EoI Notice no. KAUDA/ENG/2025-26/08 Dated:28.11.2025

KAUDA invites proposals from interested parties for development of prime lands at two strategic locations within its jurisdiction under Public – Private Partnership (PPP) model / joint development / any other revenue generating model. For more details visit https://dtcp.ap.gov.in/ and https://cdma.ap.gov.in/ Contact Cell: 91212 20997.

Sd/- Sagili Shan Mohan I.A.S.
Vice-Chairperson,
KAUDA, Kakinada

వార్త

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలప్‌మాసింగర్

# దీదీ శపథం!


ఎన్నికలొచ్చే వేళ ఎవరి సత్తావారు చాటుకునేందుకు ఎన్నో ట్రిక్కులు టక్కుటమార గోకర్ణ విద్యలు ప్రదర్శిస్తుంటారు. కొందరైతే తమ వాక్చాతుర్యంతో ఆకట్టుకోవాలని చూస్తుంటారు. మరి కొందరైతే అవతలి పక్షాన్ని ఒక ఊపు ఊపేస్తామంటూ దంబాలు పలుకుతుంటారు. అది సాధ్యమా! అసాధ్యమా అనే వివేచనను పక్కన పెట్టేస్తారు. ఇప్పుడలాంటిదే పశ్చిమ బెంగాల్ అధినేత్రి మమతా బెనర్జీ ఉన్నట్టుండి భారతీయ జనతాపార్టీ మీద చెణుకులు విసిరారు. ఆడబెబ్బులిలా విజృంభించారు. పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) చేపట్టిన నాటి నుంచి ఆమె ఆడపాదడపా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ నాయకత్వాన్ని కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యుల్ని దుయ్యబడుతూనే ఉన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత కూడా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, మమతాబెనర్జీ, రాహుల్ గాంధీలు, ఎన్నికల వ్యవస్థపై కేంద్ర పాలకులపై అభ్యంతరకరవిమర్శలు చేస్తూనే ఉన్నారు. మంగళవారం మమతా బెనర్జీ బనగావ్‌లో నిర్వహించిన ర్యాలీలో లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. తనతో పెట్టుకుంటే దేశంలో భారతీయ జనతాపార్టీపునాదులు కదిలిస్తానంటూ సవాల్ విసిరారు. రాజకీయంగా బిజెపి తనతో పోరాడలేదని, తనను ఓడించడం ఆపార్టీవారికి అసాధ్యమన్నారు. బెంగాల్‌లో తనకు సవాల్ విసిరే బిజెపికి పునాదులను కదిలిస్తానన్నారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. అదొక బిజెపి కమిషన్‌గా మారిందని తీవ్రస్థాయిలోనే దుయ్యబట్టారు. బెంగాల్‌లో గెలవాలంటే గుజరాత్‌లో ఓడిపోవాల్సి ఉంటుందని భయపెట్టజూసారు. బీహార్‌లో ఎన్నికలకు ముందు రోజుల్లోనే మహిళలకు 10వేల రూపాయలు పంచిపెట్టిన వ్యవహారంపై ఎన్నికల కమిషన్ నోరు మెదపకపోవడాన్ని బట్టి ఏమని అర్థంచేసుకోవాలో తెలియడం లేదని నర్మగర్భంగా మాట్లాడారు. రేపటిఎన్నికల్లో ప్రధాని మోడీ స్వస్థలం గుజరాత్‌లో బిజెపి ఓడిపోనున్నదని జోస్యం చెప్పారు. నిజంగా అక్రమంగా బెంగాల్‌లో తలదాచుకున్న బంగ్లాదేశీయులను తొలగించ దమే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణల లక్ష్యం అనుకుంటే బిజెపియేతర పార్టీలుఅధికారంలో ఉన్న 4 రాష్ట్రాల్లోనే ఈ ప్రక్రియను ఎందుకు నిర్వహిస్తున్నారని నిలదీశారు. డబుల్ ఇంజిన్ సర్కారున్నరాష్ట్రాలలో చొరబాటు దారులు ఉన్నారని బిజెపి అంగీకరిస్తున్నట్లేనా అని ప్రశ్నించారు. సరిహద్దు జిల్లాల్లో అక్రమ వలసదారులను ఇండియాలోకి రాకుండా చేసే బాధ్యత, ఇంటర్నేషనల్ బోర్డర్‌ను కాపాడే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా! అని ఘాటుగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో ఉండే విమానాశ్రయాలు, సరిహద్దుల్లో ఆర్మీ కంచెలు, కస్టమ్స్ అన్నీ కేంద్రం అధీనంలోనే ఉంటాయి. అలాంటిది ఇంత మంది అక్రమ వలసదారుల రాకను కట్టడిచేయకపోవడం ఎలా జరిగిందని ఆమె ధ్వజమెత్తారు. ఎస్ఐఆర్ ముగిసి పశ్చిమ బెంగాల్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా వెలువడ్డాక ఈసి, బిజెపి గందరగోళాన్ని సృష్టించారని మండిపడుతోంది. ఎన్నికలయ్యాక దేశ వ్యాప్తంగా పర్యటించి భారతీయ జనతాపార్టీకి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఏకం చేస్తానని శపథం పట్టినట్లే ఉంది. ఒకవేళ ఎన్నికలయ్యాక మళ్లీ ఆమె నెగ్గితే ముఖ్యమంత్రి పీఠమేగా! ఖాళీగా ఉంటే మాత్రం దేశమంతటా తిరగడం సాధ్యమవుతుంది. కానీ తలవని తలంపుగా ఆవేశంగా ఏదోమాట్లాడారని అనుకుని సరిపెట్టుకునేందుకు లేదు. ఎందుకంటే కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటూ ఆపార్టీ నాయకత్వం మీద తిరుగుబాటుబావుటా ఎగరేసిముఖ్యమంత్రి పీఠం మీద అధిష్ఠించిన మమతా బెనర్జీ శక్తియుక్తుల మీద ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవు. కానీఏదో మాటవరుసకి అన్నట్లు అంతపెద్దఛాలెంజి విసరటం సబబుగా లేదు. యావద్దేశాన్ని గడగడలాడిస్తా అనే మాటలు ఆమె హోదాకు తగినట్లులేవు. మతువాల ప్రాబల్య మున్న ప్రాంతంలో ఆమె ప్రసంగం వారిని ఆకట్టుకునే ఉద్దేశ్యంతోనే అయి ఉండవచ్చు కానీ, ఆలోచించ దగినదే. 'సర్' ప్రక్రియకు తాను వ్యతిరేకం కాదంటూనే ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఏ ఒక్క ఓటరనూ తొలగించరాదని ఆమె ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నారు. అంతేకాదు మతువా కమ్యూనిటీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనే ఆమె స్వరం పెంచారు. ఓటర్లను 'పౌరసత్వ సవరణ' (సిఎఎ) చట్టం కింద తమను తాము ఒకవేళ విదేశీయులుగా ముద్రపడితే వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుత్సితమైన వ్యూహాన్ని కేంద్రం తెరతీస్తుందనే ఆందోళన లో ఉన్నారని మమతా చెబుతున్నారు. ఓటర్ల జాబితాను పౌరసత్వానికీ, సిఎఎ నిబంధనలకు లింకుపెట్టి ప్రాణా ధారం కోసం వచ్చినవారిని కేంద్రం గెంటివేయ చూస్తోందన్నది ఆరోపణ. 'నాతో ఆటలాడాలని అనుకోవద్దు. నాతో పోరాడటం మీ వల్ల కాదు. నేను ఆడటం మొదలెడితే మీ పునాదుల్ని కదిలిస్తా'నంటూ అపరకాళికలా హుంకరిం చారు. తాను ముందుగా ఏర్పాటు చేసుకున్నట్లు బెంగాల్ నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఠాకూర్ నగర్ వరకు యాంటీ ఎస్ఐఆర్ పాదయాత్రకు కేంద్రం ఆటంకం కల్పించిందన్న అనుమానమే ఆమె ఆగ్రహానికి కారణం. ఎవరెన్ని కారణాలు చెప్పినా ఆమెకు కలిగిన భంగపాటుకే సవాళ్లు విసిరారని అర్థమౌతోంది. అప్పుడే బెంగాల్‌లో ఎన్నికల జ్వరం మొదలైందనడానికి తార్కారణం తమ పాకుతో నువ్వా కటంటే తలుపు చెక్కతో నేరెండంటా అన్న మాదిరి బిజెపి శ్రేణులేవీ మమతతో తలపడకపోవడం విశేషం.

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

తమలో తమకు అభిప్రాయ బేధాలున్నాయనుకోండి! ఆ ఇంట్లో వాళ్లు ఒకటిగా ఉండలేరు.



అబ్రహం లింకన్

## ప్రజావాక్కు



### ప్రశ్నకు స్థానమెక్కడ?

ఎట్టకేలకు ఊర్లలోఎన్నికల జాతరకు సుముహూర్తం ఖరారైంది. సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో ఆశావహుల నామినేషన్ల పర్వంకూడా మొదలైంది. ఇక ఇప్పుడుఅసలుతంతు షురూకానుంది. ప్రచారాలు, ప్రలోభాలు, వాగ్దానాలు, దావతులు, మద్యం ఏరులై పారే కార్యక్రమాలు అతిత్వరలో అందరూ నోరెళ్లబెట్టి చూసే పరిస్థితులు ఏర్పడనున్నాయి. ఈ క్రమంలో ప్రజలు విజ్ఞతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైంది. సుమారుగా 23 నెలలుగా పట్టించుకునే నాథుడే లేక పల్లెల పరిస్థితి అతి దారుణంగా తయారయింది. ఈ నేపథ్యంలో 24/7 అందుబాటులో ఉండే నేతకే ప్రజలు పట్టం కట్టాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. అభ్యర్థి గుణగణాలే గ్రామ ప్రథమ పౌరుడిని ఎన్నుకోవడంలో కీలకమని గుర్తెరగాలి.

\- కె.బాపురావు, హైదరాబాద్

### పవిత్ర బంధం

వాటికన్‌తాజాగా విడుదలచేసిన ప్రకటనలోఒక పురుషుడు–ఒక స్త్రీ మధ్య ఉన్న బంధమే అసలైన వివాహమని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా విలువలు మారుతున్న ఈ కాలంలో, సంప్రదాయ కుటుంబ వ్యవస్థను కాపాడే దిశగా ఈ వ్యాఖ్య అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. సమాజంలో వ్యక్తిగతస్వేచ్ఛలు విస్తరిస్తున్నప్పటికీ, బాధ్యత, నిబద్ధత, పరస్పర గౌరవం ఉన్న స్థిరమైన కుటుంబ నిర్మాణమే సమాజ సుస్థిరతను నిర్ధారిస్తుందని ఈసందేశం గుర్తుచేస్తోంది. ఈ రోజుల్లో వివిధ సంస్కృతులు, ఆధునిక జీవన విధానాలు, చట్టపరమైన మార్పులు కొత్త రకాల కుటుంబ నమూనాలను తెరపైకి తీసుకువస్తున్నాయి.

\- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### కుక్కలను రక్షణ కేంద్రాలకు తరలించాలి

గ్రామాలలో మున్సిపల్ కార్పొరేషన్ వీధులలో కుక్కలే మనుషుల ప్రాణాలు తోడేస్తున్నాయి. రక్తం రుచి మరిగినట్టుగా మనుషులపై దాడిచేసి కరుస్తున్నాయి. ఈ మధ్య కాలంలో వీధికుక్కలు సృష్టిస్తున్న బీభత్సంఅంతా ఇంతా కాదు. చిన్నపిల్లలపై అవి క్రూరంగా దాడి చేస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. మొన్నమూడేండ్ల బాలుణ్ణి రాకాసి శునకాలు మూకుమ్మడిగా చుట్టుముట్టి చంపేశాయి. ఒకేరోజు పాతికమంది గ్రామసింహాల భారీన పడ్డారు.

\- సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

### మారుతున్న వ్యవస్థలు

మనుషులంతా ఒకటే సాధారణంగా అవయాలు కూడా అందరకు ఒకేలా ఉంటాయి. అయితే అగ్రకులాలు, నిమ్న కులాలు అన్నతేడాలు వేదాలలో కాని, భగవద్గీతలో కాని చెప్పబడలేదు. మానవ మనుగడకు, సమాజ హితం కోసం వృత్తులు ఏర్పడ్డాయి. వృత్తులపరంగా నిర్ణయం చేయబడింది. ఇందులో ఎవరూ ఎక్కువ కాదు, తక్కువా కాదు. ఏఒక్కరు తమకు కేటాయించిన వృత్తిని వదిలిపెడితే జనజీవనం కుంటుపడుతుంది. దురదృష్ట వశాత్తు ఈ వర్ణాశ్రమాలను అన్యాయంగా, అక్రమంగా హెచ్చు తగ్గులు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. కులాల పేరుతో మనుషులను విడగొట్టడంఆపాలి. కులంకేవలం వృత్తికి చెందినదని తెలుసుకోవాలి. ఇకపోతే ఆచారవ్యవహారాలు, ఆహార నియమాల విషయంలో విభిన్నమైన పద్ధతులుంటాయి. అందుచేతనే వివాహాలు ఏ కులంవారు ఆ కులంవారిని మాత్రమే చేసుకోవాలి. ఈ కాలంలో వ్యవస్థలన్నీ శాస్త్ర వ్యతిరేకంగా జరుగుతున్నాయి. ఇది మంచి పద్ధతి కాదు.

\-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### టెట్ నుండి మినహాయింపు

2010కి ముందు నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన టెట్ అర్హత విధానం నుంచి మినహాయింపునివ్వాలి. 2010కిముందు నియమితులైన టీచర్లకు టెట్‌నుంచి ఉన్న మినహాయింపును ఇటీవల సుప్రీం కోర్టుతీర్పుతో కోల్పోయారు. 2010కి ముందు నియమితులైన వారికి ఈ నిబంధన వర్తించదని ఆచట్టంలో ఉంది. అయినప్పటికీ, వివిధకోర్టు తీర్పులు, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు కూడా టెట్ అర్హత పరీక్షను తప్పనిసరి చేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి, గురవుతున్నారు.

\- కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

### భగ్గుమంటున్న నిత్యావసర సరుకుల ధరలు

నిత్యావసర సరుకుల ధరలు ఇటీవలి కాలంలో ఏకకాలంలో పెరగడంసామాన్య, మధ్యతరగతి కుటుంబాలపైతీవ్రమైన భారాన్నిమోపుతోంది. ఒకప్పుడు ఐదువందలరూపాయలకు సరిపోయే సరుకులు, ఇప్పుడు వెయ్యి రూపాయలకూ అందడం లేదు. సాధారణంగా నవంబర్–డిసెంబర్ నెలల్లో కూరగాయల ధరలు తగ్గాలి. కానీ ఈ ఏడాదివరుస వర్షాలు, తుఫానులు, వాతావరణ అస్థిరత పంటలను భారీగా దెబ్బతీసి దిగుబడిని తగ్గించింది.

\- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జలదోపిడీపై జగ'న్నాటకం'!

**కేవలం రాజకీయాల అవసరాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. ఇదంతా గత చరిత్రే కావచ్చు. ఇప్పుడు అదే దారిలో జలదోపిడీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. అక్రమ నిర్మాణాల ప్రతిపాదనల గూర్చి కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశాం, న్యాయస్థానం స్టే ఇచ్చిందని చేతులు దులుపుకొని కూర్చుంటే గతంలో లాగానే ఒర్లి ఒర్లి వారు పోతారు వండకతిని మనం పోదాం అన్నట్లు కన్నడిగులు, మరాఠీలు ఎక్కడికక్కడ అడ్డుకట్టలు నిర్మించుకొంటారు. ప్రస్తుతం కన్నడిగులు తలపెట్టిన ఆల్మట్టి వారు అనుకొన్నట్లుగా పెంచుకొంటే తెలుగు రాష్ట్రాల్లోనే కృష్ణా ఆయకట్టు ఏడారిగా మారక తప్పదు. పార్టీలు, ఎల్లలు పక్కనపెట్టి అందరూ సమైక్యంగా పోరాడాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

ఒకసారి మోసపోతే మోసం చేసిన వారి తప్పు, రెండోసారి, మూడోసారి అలా వరుసగా మోసపోతుంటే మోసపోయినవారి తప్పు అంటారు. కృష్ణా, గోదావరి జీవ నదులకు సంబంధించి సాగునీటి విషయంలో అనాదిగా తెలుగు రాష్ట్రాలు మోసపోతూనే ఉన్నాయి. ఇప్పటికే తెలుగు ప్రజలు భారీ మూల్యం చెల్లిస్తున్నారు. ఇందుకు కారకులు, కారణాలు సామాన్య ప్రజలకు అంతగా తెలియకపోయినా రాజకీయ నాయకులకు, ఇంజినీరింగ్ నిపుణులకు, మేధావులకు తెలియని విషయాలు ఏమీకావు. సుప్రీంకోర్టు ముందు తెలుగు ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని రుజువులతో వినిపించలేకపోవడంలో దాగి ఉన్న రాజకీయ ప్రయోజనాలు ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాలకు ఎగువనున్న ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలుతమ రాష్ట్రప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా అడుగులు వేస్తుంటే తమ కుర్చీకిందకు నీళ్లు రాకపోతే చాలు, ఆ నీరు ఎటుపోతే ఏంటీ అన్నట్లు కొన్ని కీలక సందర్భాలలో గతంలో మన నేతలు కొందరు వ్యవహరించారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఏదో మొక్కుబడిగా న్యాయస్థానాలను ఆశ్రయించారు. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇప్పుడు తాజాగా కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడానికి అవసరమైన భూసేకరణకు, పునరావాసానికి దాదాపు లక్ష కోట్లు వ్యయం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వస్తున్న వార్తలు తెలుగు ప్రజల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. ముంపు ప్రాంతాలతోపాటు పునరావాస కేంద్రాలు, కాలువలు, డిస్ట్రిబ్యూటర్లు, నెట్‌వర్క్‌లు కలిపి లక్షా ముప్పైమూడువేల ఎకరాల భూమిని ఒకేసారి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ముంపు ప్రాంతాల్లో భూమిని ఒకేదశలో సేకరించాలని నిర్ణయించారు. ఆల్మట్టి ఎత్తు పెంపునకు అనుమతిస్తూ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2013లో తుది తీర్పు ఇచ్చింది. ఆ తీర్పుపై ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో అమలు చేయకుండా స్టేవిధించింది. అప్పటి నుంచి దేశసర్వోన్నత న్యాయస్థానంలో ఆకేసు కొనసాగుతూ పెండింగ్‌లో ఉంది. ఆ కేసు అలా ఉండగానే కర్ణాటక ప్రభుత్వం భూసేకరణకు సమాయత్తం అవుతున్నది. ప్రస్తుతం ఆల్మట్టి ఎత్తు 519.6 మీటర్లు కాగా నీటినిల్వ సామర్థ్యం 129.72 టిఎంసిలు ఉంది. ఈ ప్రాజెక్టుకింద ఇప్పటికే 173 టిఎంసిల వినియోగానికి కేటాయింపులు ఉన్నాయి. దీనిని 524.256మీటర్లు ఎత్తు పెంచడానికి కర్ణాటక గత రెండు దశాబ్దాల నుండి ప్రయత్నాలు చేస్తుంది. 2004లో ఏర్పాటైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2010లో మధ్యంతర తీర్పు, 2013లో తుదితీర్పు ఇస్తూ 524.256 మీటర్లు ఎత్తు పెంచుకోవడం తో పాటు మరో 130 టిఎంసిల నీరు కేటాయించింది. ఈ ఎత్తు పెరిగితే నీటినిల్వ సామర్థ్యం కూడా మరో తొంభై టిఎంసిలకు పెరిగే అవకాశాలున్నాయి. దీంతో జూరాల, శ్రీశైలంలోకి నీరు రావడం ఆలస్యమవుతుంది. కరవుకాలంలో అయితే పరిస్థితి చెప్పలేం. గతంలో ఆల్మట్టి డ్యామ్ నిర్మాణ సమయంలో కూడా ఎలాంటి హడావుడి, శంకుస్థాపనవంటి కార్యక్రమాలు లేకుండా నిశ్శబ్దంగా నిరాడంబరంగా ప్రాజెక్టును ప్రారంభించడమే కాదు పూర్తి చేశారు. ఆనాటి పాలకులకు తెలిసే సమయానికి దాదాపు అది పూర్తయిపోయింది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందాం, ప్రపంచమంతా ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిపోయి ఎక్కడ ఏ మూలన ఏం జరిగినా క్షణాల్లో తెలుసుకోగల సాంకేతిక సామర్థ్యం సంపాదించుకున్నామని చెప్పుకుంటున్నాం. కానీ పొరుగు రాష్ట్రాల్లో ఏం జరుగుతు

ఒక్క మాట

న్నదో తెలుసుకోలేకపోతున్నాం. ఒప్పందాలకు విరుద్ధంగా ఎవరు ఎప్పుడు ఏ రూపంలో అడ్డుకుంటున్నారనేది తెలుసుకోలేకపోవడం ఆనాటి పాలకుల చేతకాని తనం అనాలో, నిర్లక్ష్యమనాలో లేక ఈ రెండింటిని మించి రాజకీయపర మార్థం ఏదైనా దాగి ఉందనుకోవాలో బోధపడడం లేదు. వాస్తవంగా ఆనకట్టలు మూడో కంటికి తెలియకుండా రాత్రికి రాత్రే నిర్మాణం అయ్యేవి కావు. దాచి పెట్టడానికి అసలే వీలయ్యేవికావు. నెలలతరబడి సంవత్సరాలపాటు వందలాది కూలీలుశ్రమించి నిర్మించే ప్రాజెక్టుల గురించి ఆనకట్టల గురించి పాలకులు తెలుసుకోలేకపోవడం దురదృష్టకరం. వాస్తవంగా చూస్తే అటు గోదావరిలో కానీ, ఇటు కృష్ణాలో కానీ అపారమైన జలసంపద ఉంది. గోదావరి లో ఇప్పటికి కోట్లాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు ఏటా సముద్రంపాలౌతున్నది. కానీ కృష్ణ పరిస్థితివేరు. ఈ నదుల్లో ఏయే ప్రాంతాల్లో ఎంతెంత మేర నీరుఉంది? ఎలా, ఎవరు, ఎంత ఉపయోగించుకోవాలి అనే విషయంలో స్పష్టమైన జలవడంబడికలున్నాయి. అయినా వాటిని పాటించకుండా ఎగువనున్న రాష్ట్రాలు ఇష్టానుసారం గా ఆనకట్టలు కడుతున్నాయి. మొన్న ఆ మధ్య కృష్ణా, బీమా నదులపై కర్ణాటక ప్రభుత్వం కడుతున్న ఆనకట్టల గురించి వెలుగు చూసింది. మహబూబ్‌నగర్‌జిల్లాకు చెందిన కొందరు రాజకీయ నాయకులు అక్కడికి వెళ్లే ప్రయత్నం చేస్తే పోలీసులు అడ్డుకున్నారు. ఏమిటి ఈ పరిస్థితి? బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులని చూడకుండా ఎందుకుఅడ్డుకుంటున్నారు? అవి అక్రమంగా నిర్మించకపోతే ఈఅడ్డంకులు ఎందుకు? ఇప్పటికే ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచడంతో 170 ఏళ్ల చరిత్రలో కృష్ణాడెల్టాలోని చివరి భూముల రైతులు సాగునీటి కోసమే కాదు తాగునీటి కోసం కూడా అల్లాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ ప్రాంత రైతుల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైపోయింది. ఆనాడు అధికారంలో ఉన్ననేతలు సమర్థవంతంగా వ్యవహరించి తగిన ఆధారాలు సేకరించి ఢిల్లీ పెద్దలకు వివరించి న్యాయస్థానం ముందు ఉంచగలిగితే ఈ పరిస్థితులు దాపురించేవి కావని ఇంజినీరింగ్ నిపుణుల అభిప్రాయం. ఇక తెలంగాణ ప్రజల కలలపంటశ్రీరాంసాగర్ ప్రాజెక్టు గర్భంలో ఏకంగా బాబ్లీ ప్రాజెక్టు నిర్మించడం దిగ్భ్రాంతి కలిగిస్తుంది. మరొకపక్క వంశ ధార, బహుదా, మహేంద్రతనయ తదితర నదులపై ఒడిస్సా ప్రభుత్వం ఉన్న ప్రాజెక్టుల ఎత్తు పెంచడమో లేక కొత్తవినిర్మించడమో ప్రతిపాదనలు చేస్తున్నట్లువార్తలు అందుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నదీజలాల పంపకంపై ఎన్నో ట్రిబ్యునళ్లు, కమిటీలనునియమించారు. మరెంతో అధ్యయనం జరిగింది. వారి సూచనల మేరకే రాష్ట్రాలమధ్య ఒప్పందాలు కుదిరాయి. అప్పుడప్పుడు వివాదాలు ఉత్పన్న మైనప్పుడు అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పులు ఇచ్చింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సంబంధించి చాలాస్పష్టమైన ఒప్పందం కుదిరింది. 1975 అక్టోబరు ఆరో తేదీన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్‌బి చౌహాన్, ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. గోదావరిపై పైథాన్ డ్యామ్ వరకు ఉన్న నీటిని, అలాగే పూర్ణా ఉపనదిపై సిద్దేశ్వరం డ్యామ్ వరకు ఉన్న నీటిని మంజీర ఉపనదిపై నిజాంసాగర్ వరకు ఉన్న నీటిలో ఇరవైరెండు టిఎంసిలు, మొత్తం అరవై టిఎంసిలు మించకుండా ఉపయోగించుకోవచ్చు. ఈమేరకు మాజిల్‌గావ్ 12.4 టిఎంసిలు, దూద్నా 14టిఎంసిలు, మంజీర 11.2 టిఎంసిలు, టెర్నా 11టిఎంసిలు, విష్ణుపూరి 14.4 టిఎంసి లతో మొత్తం అరవై టిఎంసిల సామర్థ్యంతో కూడిన ఐదు ప్రాజెక్టులు నిర్మించుకున్నారు. ఆమేరకు నీటిని ఏనాటినుంచో ఉపయోగించుకుంటున్నారు. అవిపోను మళ్లీ మరో 11 ప్రా జెక్టులకు శ్రీకారం చుట్టారు. అప్పట్లో అందుకు వారు చెప్పిన వాదన విష్ణుపురికి కేటాయించిన 14.4 టిఎంసిల నీటిని వాడుకోవడంలేదని, అందులో మిగిలిననీటితో చిన్నచిన్న ప్రాజెక్టులు కట్టుకుంటున్నట్లు ఆనాడువాదించారు. కేవలం రాజకీయాల అవసరాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టారనే వాదననుకూడాతోసిపుచ్చలేం. ఇదంతా గతచరిత్రే కావచ్చు. ఇప్పుడు అదేదారిలో జలదోపిడీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. అక్రమ నిర్మాణాల ప్రతిపాదనల గూర్చి కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం, న్యాయస్థానం స్టేఇచ్చిందని చేతులు దులుపుకొని కూర్చుంటే గతంలో లాగానే ఒర్లిఒర్లి వారుపోతారు వండక తిని మనం పోదాంఅన్నట్లు కన్నడిగులు, మరాఠీలు ఎక్కడికక్కడఅడ్డుకట్టలు నిర్మించుకొంటారు. ప్రస్తుతం కన్నడిగులు తలపెట్టిన ఆల్మట్టివారు అనుకొన్నట్లుగా పెంచుకొంటేతెలుగు రాష్ట్రాల్లోనే కృష్ణా ఆయకట్టు ఎడారిగా మారక తప్పదు. పార్టీలు, ఎల్లలు పక్కనపెట్టి అందరూసమైక్యంగా పోరాడాల్సినతరుణమిది. ●

# శవాల దిబ్బలుగా మారిన పాలస్తీనా!

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

నవంబర్ 29, 1947 రోజు ఐరాస చేసిన పాలస్తీనా విభజనపై తీర్మానం ఆమోదించిన సందర్భానికిగుర్తుగా ప్రతి ఏటా 29 నవంబర్ రోజు ప్రపంచ దేశాలు పాలస్తీనా ప్రజల పట్ల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం పాటించాలని 1978లో సూచించింది. పాలస్తీనా భూభాగంపై చట్ట విరుద్ధమైన ఆక్రమణలను ముగించాలని కోరడంతో పాటు పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలవాలని కోరడం జరిగింది. గత ఏడుదశాబ్దాలుగా పలు ప్రయత్నాలు జరిగినప్పటికీ మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతి అస్పష్టంగానే ఉన్నదని, తక్షణ పరిష్కారం జరగాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పాలస్తీనియన్ల హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఇజ్రాయిల్ దాడులతో గాజాలో నేడు మానవతా సంక్షోభం ఏర్పడింది. 1947లో పాలస్తీనాను యూదు, అరబ్ దేశాలుగా విభజించాలని ఐరాస ప్రతిపాదించింది. పాలస్తీనా స్వయం నిర్ణయాధికారం, హక్కుల పరిరక్షణ, న్యాయం, గౌరవం కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. 07అక్టోబర్ 2023 రోజు హమాస్ దాడులతో ప్రారంభమైన ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధం నేడుతీవ్ర రూపం దాల్చి గాజును నేలమట్టం చేయడం, ప్రజలు దీనంగా ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని వలసలు వెళ్లడం జరుగుతోంది. ఈ యుద్ధంలో దాదాపు 80 శాతం పాలస్తీనియన్ పౌరులు (మహిళలు, పిల్లలతోసహా) మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత 25 మాసాలుగా జరుగుతున్న దాడులతో 72,500లకు పైగా (70,525 పాలస్తీనా పౌరులు, 2,109 ఇజ్రాయిల్ పౌరులు) ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు స్పష్టం అవుతోంది. చనిపోయిన




అభాగ్యుల్లో దాదాపు 33 శాతం మంది 18 ఏండ్ల లోపు వారే ఉండడం విచారకరం. దీనికి తోడుగా దాదాపు 2.3 మిలియన్ల వలసలు కూడా జరిగినట్లు తెలుస్తున్నది. వలస దారుల ఆకలి కేకలు వినే నాథుడే కరువైన దుస్థితి ఏర్పడింది. ఇజ్రాయిలీ బాంబు దాడులకు గాజా గజగజ వణుకుతోంది. శాశ్వత యుద్ధ విరమణ చర్యలు ముందుకుసాగడం లేదు. 2025 తొలి రోజుల్లో 32,000 మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఇంట్లోంచి గెంటేసి తిరిగి రాకుండా అడ్డుకట్ట వేయడం ప్రపంచం చూస్తూ నివ్వెరపోయిందే కాని ఏ సంస్థ లేదా దేశం కూడా అడ్డుపడలేదు. ఇజ్రాయిలీ ప్రధాని నేతన్యాహూ దాహానికి సమాధానం లేదు. ఇజ్రాయిలీ బాంబులకు విశ్రాంతి లేదు. పాలస్తీనా ప్రజలకు కంటి మీద కునుకు లేదు. గాజాలో నేల మట్టంకాని భవనాలు లేవు. వలసదారులకు ఆకలితీర్చే హస్తాలు లేవు. మానవ హక్కుల పరిరక్షణ చర్యలు అసలే లేవు. ఇజ్రాయిల్ రక్త దాహం తీరడం లేదు. ప్రాణాలంటే లెక్కల లేదు. మానవత్వం మరణించింది. రాక్షస దాడులు ఆగడం లేదు. పాలస్తీనా నామరూపాలు లేకుండాపోయింది. శరణార్థులకు చేయూత నిచ్చెన చేతులను సైతం తెగకోసే దారుణాలు జరుగుతున్నాయి. ప్రాణాలున్న పాలస్తీనాప్రజలు పలుచబడ్డారు. శవాల కుప్పలను చూసిన నాథుడే లేడు. ట్రంప్ మధ్యవర్తిత్వ మాటలకు అర్థాలు వేరుగా కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణ వాగ్దానాలు క్షణాల్లో ఆవిరవుతున్నది. ప్రపంచ మానవాళి సంఘీభావంతో పాలస్తీనాకు ఒరిగిందేమీ లేదు. సానుభూతి వరదలు ఏరులై పారినా, పాలస్తీనా ప్రజలకు గుక్కెడు నీళ్లు కూడా అందడం లేదు. నేడు మానవాళి సంఘీభావ శక్తిఇజ్రాయిల్ ఆగడాలకుఅడ్డుకట్టవేయాలి. ఐరాస తన సత్తాచాటాలి. శాశ్వత శాంతిస్థాపనకు ఐరాసతో పాటు అగ్రరాజ్యాలు కూడా నడుం బిగించాలి. ●

# రాజ్యాంగ విద్యే జాతి పునర్నిర్మాణానికి మార్గం

డి జయరాం

మనదేశం, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సూత్రంపై ఆధారపడి ఏడున్నర దశాబ్దాల ప్రయాణంలో అద్భుతమైన విజయాన్ని సాధించింది. మన రాజ్యాంగం ఈ ప్రయాణంలో ఎదురైన లెక్కలేనన్ని సవాళ్లను తట్టుకుని నిలబడటానికి ప్రాథమిక కారణం అయినప్పటికీ ఒక బాధాకరమైన వాస్తవం మన కళ్ల ముందు ఉంది. మన భావి పౌరులైన విద్యార్థులు, తమ జీవితాలను పాలించే రాజ్యాంగంపై అవగాహన లేమితో, నిర్లక్ష్యంతో ఉన్నారు. రాజ్యాంగం అనేది న్యాయవాదులకు, చట్టసభల ప్రతినిధులకు మాత్రమే పరిమితమైన గ్రంథం కాదు. అది ప్రతి సాధారణ భారతీయుడి ప్రాథమిక స్వేచ్ఛలను, బాధ్యతలను నిర్దేశించే జీవన పత్రం. అయినప్పటికీ, ప్రస్తుత విద్యా వ్యవస్థ ఈ మహత్తర గ్రంథాన్ని సామాజిక శాస్త్రంలో ఒక ఉప అంశంగా, కేవలంమార్కుల కోసం కంఠస్థం చేసే అంశంగా మార్చేసింది. ఫలితంగా, తమ హక్కుల పట్ల స్పృహ కలిగిన, కానీ బాధ్యతల పట్ల తీవ్రమైన విముఖత కలిగిన ఒక తరం తయారవుతోంది. ఈ వ్యవస్థాగతలోపం ప్రజాస్వామ్య మూలాల్లోనే లోటునుసృష్టిస్తోంది. రాజ్యాంగ బోధన పలుచన కావడం తక్షణమే ఆగిపోవాలని విద్యావేత్తలు, రాజ్యాంగ నిపుణులు ఏకగ్రీవంగా వాదిస్తున్నారు. గణితం, సైన్స్ వంటి సబ్జెక్టులపై చూపించే శ్రద్ధను, పౌరులుగా వారి ఉనికిని నిర్వచించే రాజ్యాంగ సూత్రాలపై చూపకపోవడాన్ని మనం ఎంతమాత్రం సహించలేం. ప్రస్తుతం, ప్రధాన విద్యా బోర్డులలో పౌర శాస్త్రం, రాజ్యాంగ అధ్యయనం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు సామాజిక శాస్త్రంలో కేవలం ఒక భాగంగా ఉంది. దీనికి కేటాయించే అతి తక్కువ సమయం విద్యార్థులు దీనిని చివరి నిమిషంలో చదివే సబ్జెక్టుగా పరిగణించేలా చేస్తోంది. ఈ పరిమిత జ్ఞానం వలన న్యాయ సమీక్ష, సమాఖ్య వ్యవస్థ, లౌకికవాదం వంటి లోతైన అంశాలు సరిగా అర్థం కావడం లేదు. విద్యార్థులు అధికరణల సంఖ్యలను బట్టీ పడుతున్నారు. ఆర్టికల్ 17 అంటరానితనాన్ని రద్దు చేస్తుంది అని చదువుతున్నారు. కానీ ఆ అధికరణ వెనుక ఉన్న తీవ్ర సామాజిక పోరాటాన్ని, మానవ గౌరవాన్ని వారు అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ బట్టీ పట్టే సంస్కృతి ప్రజాస్వామ్య విద్య లక్ష్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తోంది. మన లక్ష్యం వాస్తవాలను వల్లించే యంత్రాలను తయారు చేయడంకాదు, విమర్శనాత్మక ఆలోచన కలిగిన, సామాజిక స్పృహ ఉన్న పౌరులను సృష్టించడం. రాజ్యాంగ ప్రధాన నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, "రాజ్యాంగ నైతికత అనేది సహజ సిద్ధమైన భావన కాదు, దానిని తప్పనిసరిగా పెంపొందించుకోవాలి' అని శక్తివంతంగా హెచ్చరించారు. ఆయన విద్య




ను కేవలం ఉపాధి సాధనంగా కాకుండా, సామాజిక విముక్తికి మార్గంగా చూశారు. ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యం అనేది కేవలం ప్రభుత్వ ఏర్పాటు విధానం కాదు, అది మానవ గౌరవంపై నిర్మించిన 'సహజీవన విధానం' రాజ్యాంగాన్ని విడిగా బోధించకపోవడం వల్ల, విద్యార్థులు ఈ కీలకమైన సామాజిక కోణాన్ని కోల్పోతున్నారు. రిజర్వేషన్లు, సామాజిక న్యాయం వంటి సంక్లిష్ట సమస్యలపై సరైన అవగాహన లేకపోవడం సమాజంలో అపోహలు, విద్వేషాలకు ఆజ్యం పోస్తోంది. పాఠశాలల్లోనే ఈ అంశాల వెనుక ఉన్నరాజ్యాంగ స్ఫూర్తిని బోధించడం ద్వారా, అంబేద్కర్ ఆశించిన సమ్మిళిత సమాజానికి మనం పునాది వేయగలం. మనం ప్రేరణ కోసం ప్రపంచ దేశాల వైపు చూడాలి. అత్యుత్తమ విద్యావ్యవస్థలు కలిగిన ఫిన్లాండ్ వంటి దేశాలు, పౌరసత్వ విద్యకుఅత్యంత ప్రాధాన్యత ఇస్తాయి. అక్కడ విద్యార్థులు చిన్న వయస్సు నుంచే పాఠశాల బడ్జెట్, కార్యకలాపాలపై ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియల్లో చురుకుగా పాల్గొంటారు. ఈ ఆచరణాత్మక విధానం ప్రజాస్వామ్య ప్రక్రియపై వారిలో తిరుగులేని నమ్మకాన్ని పెంచుతుంది. నూతన జాతీయ విద్యా విధానం 2020 చెప్పినట్లు 'భారతీయ వారసత్వం పట్ల గర్వం, రాజ్యాంగ విలువలను నాటడం నెరవేరాలంటే, రాజ్యాంగాన్ని ఒక స్వతంత్ర, తప్పనిసరి సబ్జెక్టుగా ఉన్నతీకరించాలి. లేకపోతే ఈ గొప్పలక్ష్యాలు కేవలం విధాన పత్రాల్లోనే మిగిలిపోతాయి, తరగతి గదికి దూరంగా ఉంటాయి. ఆధునిక తెలుగు కవిత్వ పితామహుడు గురజాడ అప్పారావు గారు చెప్పిన 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అనేమాటలు, రాజ్యాంగ ప్రవేశికలోని 'సౌభ్రాతృత్వం' స్ఫూర్తిని సంపూర్ణంగా తెలియజేస్తాయి. నిజమైన దేశభక్తి అంటే కేవలం జెండా ఊపడం, సరిహద్దు భద్రతకు మాత్రమే పరిమితం కాదని విద్యార్థులకు నేర్పించాలి. నిజమైన దేశ భక్తి అంటే తోటి పౌరుడి హక్కులను గౌరవించడం, చట్టాన్ని పాటించడం, పన్నులు కట్టడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం. అంతేకాకుండా, రాజ్యాంగ పరిషత్తు సభ్యురాలు దుర్గాబాయి దేశ్‌ముఖ్ వంటి మహిళల కృషిని కూడా పాఠ్యాంశాల్లో చేర్చాలి. పౌరులు తమ హక్కులను ఆశిస్తున్నప్పుడు, తమ వంతు బాధ్యతలను కూడా నెరవేర్చాలనిఆమె చేసిన వాదన అత్యంత కీలకమైన పాఠం. హక్కుల గురించి చర్చించినంత పట్టుదలతో విధులను గురించి కూడాచర్చించే పాఠ్య ప్రణాళిక మనకు తక్షణ అవసరం. రాజ్యాంగ పీఠిక శక్తివంతమైన పదాలతో మొదలవుతుంది. 'భారతదేశ ప్రజలమైన మేము లో ఈ 'మేము' అనే భావన బలంగా ఉండాలంటే, ప్రతి పౌరుడు రాజ్యాంగపరంగా అక్షరాస్యుడై ఉండాలి. సెకండరీ విద్య పూర్తి చేసే లోపు రాజ్యాంగ అధ్యయనాన్ని ఒక ప్రత్యేకమైన, తప్పనిసరి సబ్జెక్టుగా మార్చడం కేవలం విద్యా సంస్కరణ మాత్రమే కాదు. ఇది జాతీయ పునర్నిర్మాణానికి అత్యవసరం. అంబేద్కర్ ఆశించిన సామాజిక ప్రజాస్వామ్యాన్ని, సుప్రీం కోర్టు నిర్దేశించిన బాధ్యతాయుత పౌరసత్వాన్ని సాకారం చేయడానికి ఇది ఏకైక మార్గం. ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, పౌర సమాజం కలిసికట్టుగా కృషి చేయాల్సిన సమయం ఇది. రాజ్యాంగ విలువల వెలుగుతో భావితరాన్ని ప్రకాశింపజేయడం ద్వారానే, భారతదేశం నిజంగా గొప్ప గణతంత్రంగా తన గమ్యాన్ని చేరుకోగలదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●


# వలసలకు అమెరికా అడ్డుకట్ట

## వైట్‌హౌస్ వద్ద కాల్పుల ఘటనతో ట్రంప్ తీవ్ర చర్యలు



**వాషింగ్టన్, నవంబరు 28:** అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, వలసదారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. 'మనం (అమెరికా) సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ మన ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోంది. అందుకే అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నా. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దుచేయనున్నాం. అమెరికా ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తాం. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం (అమెరికా కాలమానం ప్రకారం) కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా, మరొకరు గాయపడ్డారు. నిందితుడిని అఫ్ఘాన్‌కు చెందిన రెహ్మానుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సిఐఎ మద్దతు ఉన్న అఫ్ఘాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు అఫ్ఘాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్‌కార్డ్ హోల్డర్స్‌ను అధికారులు సమీక్షించనున్నారు. పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాలు ఈజాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వీటిని తక్కువ ఆదాయం కలిగిన దేశాలుగా పేర్కొంటున్నారు. దక్షిణ సూడాన్, సోమాలియా, నైగర్, బుర్కినా ఫాసో, బురుండి, అఫ్ఘానిస్థాన్, మడగాస్కర్, ఇథియోపియా, లైబీరియా, పాకిస్థాన్, సరియా, ఉగాండా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి.

# ఢిల్లీ కాలుష్యంపై పార్లమెంటులో చర్చ జరగాల్సిందే: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. తాను కలిసిన ప్రతి ఒక్కరూ కూడా ఢిల్లీ పొల్యూషన్ గురించే చెబుతున్నారని గుర్తుచేశారు. తమ బిడ్డలు విషపూరిత గాలి పీల్చుకుంటూ పెరుగుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ప్రధాని గారు మనదేశంలోని పిల్లలు మన ముందే ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు అంటూ మోడీని ఉద్దేశిస్తూ వీడియోలో చెప్పారు. మీరు దీనిపై ఎలా మౌనంగా ఉండగలరు అని ప్రధాని మోడీని ప్రశ్నించారు. ఢిల్లీ పొల్యూషన్‌పై మోడీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఢిల్లీ కాలుష్యంపై మోడీ ప్రభుత్వానికి ఓ ప్రణాళిక లేదని జవాబుదారీతనం అసలు లేదని విమర్శలు గుప్పించారు. ఢిల్లీ వాయు కాలుష్యంపై తక్షణ, వివరణాత్మకంగా పార్లమెంట్‌లో చర్చ జరిగేలా చూడాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ కాలుష్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. మన పిల్లలకు స్వచ్ఛమైన గాలి అవసరమని ఇప్పటికైనా ఢిల్లీ కాలుష్యంపై ప్రతిపక్షాలపై చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని మోడీ ప్రభుత్వానికి రాహుల్‌గాంధీ సూచించారు.

# 'తేజస్'కు సమస్యలు లేవు..



## ప్రపంచానికి హెచ్‌సిఎల్ చీఫ్ సందేశం

**న్యూఢిల్లీ, నవంబరు 28:** తాజాగా నిర్వహించిన జాతీయ భద్రతా సదస్సులో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డికె సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబాయ్ ఎయిర్‌షో చివరి రోజున భారత యుద్ధ విమానం కూలిపోవడాన్ని దురదృష్టకర సంఘటనగా అభివర్ణించారు. ఈ సంఘటన తేజస్ కార్యక్రమం భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపదని ఆయన స్పష్టం చేశారు. తేజస్ యుద్ధ విమానంలో ఎటువంటి లోపాలు లేవని ఆయన వెల్లడించారు.

**తేజస్ సమస్య లేదు:** జాతీయ భద్రతా సదస్సులో ఆయన మాట్లాడుతూ 'తేజస్‌లో ఎటువంటి సమస్యలు లేవు. ఈ వేదిక నుంచి ఇది అద్భుతమైన యుద్ధ విమానం అని నేను ప్రకటిస్తున్నాను. ఇది పూర్తిగా సురక్షితమైనది. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రతా రికార్డును కలిగి ఉంది' అని ఆయన వెల్లడించారు. దుబాయ్‌లో తేజస్ విమానం కూలిపోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదం తేజస్ భవిష్యతుపై ఎటువంటి ప్రభావం చూపదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. తేజస్ యుద్ధ విమానం విదేశీ గడ్డపై కూలిపోవడం ఇదే తొలిసారి. అయితే ఈ ఫైటర్ జెట్ ఇప్పటివరకు రెండుసార్లు మాత్రమే కూలిపోయింది. ఒక దేశం ముందుకు సాగుతూ దాని సొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినప్పుడు, అది అనేక దశలను దాటవలసి ఉంటుందని ఆయన అన్నారు. నేడు మేము ఈ 4.5 తరం విమానాన్ని కొత్త సామర్థ్యాలతో అభివృద్ధి చేశామని, ఇది భారీ విషయం అని వెల్లడించారు. 'ప్రస్తుతం మా దగ్గర 180 తేజస్ విమానాలు ఉన్నాయి. భవిష్యత్తులో ఈ సంఖ్య పెరుగుతుంది. ఈ విమానానికి ప్రపంచ వ్యాప్తంగా రక్షణ రంగంలో పెద్ద ఎగుమతి మార్కెట్ కూడా ఉంటుంది' అని ఆయన అన్నారు. ఇకపోతే హెచ్‌ఎల్ భవిష్యత్తు ఆర్డర్ల గురించి ఆయన మాట్లాడుతూ అన్‌మ్యాన్డ్ కంబాట్ ఏరియల్ వెహికల్ క్యాట్ వారియర్ – త్వరలో పూర్తవుతుందని అన్నారు. ఇది 2026 నాటికి సిద్ధంగా ఉంటాయని, 2027 నాటికి ఆకాశంలో ఎగురుతాయని వెల్లడించారు. అదేవిధంగా హెచ్‌ఎల్-2027లో ఎగురుతున్న యుటి లిటీ హెలికాప్టర్ మారిటైమ్‌పై కూడా పని చేస్తోందని ఆయన తెలిపారు.

# భారత్ న్యాయనిపుణుడికి అరుదైన గౌరవం

## 'ఇజ్రాయెల్-పాలస్తీనా' కమిషన్‌కు నేతృత్వం



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఒడిశా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంలో మానవ హక్కుల ఉల్లంఘనపై విచారణ జరిపేందుకు ఏర్పాటు చేసిన కీలక ప్యానెల్‌కు ఆయన నేతృత్వం వహించనున్నారు. ఇజ్రాయెల్-గాజా ఉద్రిక్తతలను ప్రపంచం మొత్తం ఆసక్తిగా చూస్తున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన ఒక మానవ హక్కుల బృందానికి భారతీయ న్యాయమూర్తి నేతృత్వం వహించడం విశేషం. ఇజ్రాయెల్, 'ఆక్రమిత పాలస్తీనా ప్రాంతం'లో మానవ హక్కుల ఉల్లంఘనలపై విచారణ జరపడం ఈ ప్యానెల్ ప్రధాన బాధ్యత. ఈ స్వతంత్ర అంతర్జాతీయ విచారణా కమిషన్‌కు గతంలో బ్రెజిల్ న్యాయనిపుణుడు పాలో సెర్గియో పిన్హీరో నేతృత్వం వహించారు. ఇజ్రాయెల్-పాలస్తీనా సంఘర్షణ ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న వేళ జస్టిస్ మురళీధర్ ఇవ్వబోయే నివేదికలకు చాలా ప్రాధాన్యం ఉండనుంది.

**ఎవరీ జస్టిస్ ఎస్.మురళీధర్?:** కీలక తీర్పులు, ప్రగతిశీల ఆలోచనలతో జస్టిస్ మురళీధర్ గుర్తింపు పొందారు. 1984లో మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తర్వాత ఢిల్లీ హైకోర్టుకు మారారు. దాదాపు రెండు దశాబ్దాలపాటు సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేశారు. జాతీయ మానవ హక్కుల కమిషన్‌లోనూ సేవలు అందించారు. 2006లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021లో ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. స్వలింగ సంపర్కం నేరం కాదని ప్రకటించడం ఆయన ఇచ్చిన తీర్పుల్లో ముఖ్యమైంది. అయితే, 2013లో సుప్రీంకోర్టు దీన్ని రద్దు చేసింది. 2023లో పదవీ విరమణ చేసిన తర్వాత మురళీధర్ మళ్లీ న్యాయవాద వృత్తిని చేపట్టారు.

## ఆధార్‌తో బర్త్ సర్టిఫికెట్లు ఇవ్వం

### యుపి, మహారాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టీకరణ

**ముంబై, నవంబరు 28:** బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ఆమోదించబోమని ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు పేర్కొన్నాయి. జనన, మరణ రిజిస్ట్రేషన్ సవరణ చట్టం 2023 తర్వాత ఆధార్ కార్డు ఆధారంగా నమోదు అయిన బర్త్ సర్టిఫికెట్లను రద్దు చేయనున్నట్లు వెల్లడించాయి. బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ప్రూఫ్‌గా ఆమోదించబోమని ఆ రాష్ట్రాలు పేర్కొన్నాయి. ఆధార్ కార్డుకు బర్త్ సర్టిఫికెట్‌ను జోడించడం లేదని, దాన్ని జన్మ ధ్రువీకరణ పత్రంగా భావించడం లేదని యుపిప్లానింగ్ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఆధార్ కార్డును జనన ధ్రువీకరణ పత్రంగా లేదా, డేట్ ఆఫ్ బర్త్‌కు ప్రూఫ్‌గా ఆమోదించడం లేదని ప్లానింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ అమిత్ సింగ్ బన్సాల్ తెలిపారు. మహారాష్ట్ర సర్కారు కూడా ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది. అక్రమంగా జరుగుతున్న నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీని అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర రెవన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే తెలిపారు. ఇప్పటి వరకు నకిలీ జనన పత్రాలు జారీ చేసిన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# 77 అడుగుల రాముడి కాంస్య విగ్రహం

## గోవాలో ఆవిష్కరించిన ప్రధాని మోడీ



**పనాజీ, నవంబరు 28:** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ఆవిష్కరించారు. దక్షిణ గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాలీ జీవోత్తమ్ మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా అక్కడ పర్యటించిన ప్రధాని మోడీ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. సాధువులు, సంతులతో తనకున్న ఆధాత్మిత అనుబంధాన్ని ప్రధాని మోడీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. 'భారత్ అద్భుతమైనసాంస్కృతిక పునరుజ్జీవనాన్ని చూస్తోంది. అయోధ్యలో రామమందిర నిర్మాణంతో పాటు వారణాసిలో కాశీ విశ్వనాథ్ ధామ్, ఉజ్జయిన్ మహాకాల్ పునర్ అభివృద్ధితో భారత ఆధ్యాత్మిక వారసత్వానికి బలం చేకూరింది. కొత్త సంకల్పాలు, విశ్వాసంతో భారత్ సాంస్కృతిక గుర్తింపును ముందుకు తీసుకువెళుతోంది. యుగాలు మారాయి. కాలాలు గడిచాయి. దేశం, సమాజం ఎన్నో మార్పులను చూసింది. కానీ ఎన్ని యుగాలు, కాలాలు మారినా ఈ మఠం మాత్రం తన లక్ష్యాన్ని మర్చిపోలేదు. ఇది ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచే గొప్ప కేంద్రంగా మారింది. ఐక్యతతోనే వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటాం. సమాజం, ప్రాంతం, అన్ని వర్గాల ప్రజల కలిసి వచ్చి ఐక్యంగా ఉన్నప్పుడు దేశం ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. అభివృద్ధి చెందిన భారత్‌లో మఠం పాత్ర చాలా కీలకమైనది' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మఠం 550వ వార్షికోత్సవంపై ఆర్గనైజేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్ ముకుంద్ కామత్, రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతిరాజు, సిఎం ప్రమోద్ సావంత్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోడీ ఈ మఠంలో ఉన్న ఆలయాన్ని కూడా దర్శించారు. దీంతో పాటు మఠం అభివృద్ధి చేసిన రామాయణ థీమ్ పార్క్ గార్డెన్‌ను కూడా మోడీ ప్రారంభించారు. ప్రత్యేక పోస్టల్ స్టాంపు, స్మారక నాణెంను కూడా ఆయన విడుదల చేశారు. ఈ మఠం భారతదేశంలోనే అతి పురాతన మత సంస్థల్లో ఒకటిగా ప్రాచుర్యం పొందింది. ఇది 13వ శతాబ్దంలో జగద్గురు మధ్వాచార్య స్థాపించిన ద్వైతాన్ని అనుసరిస్తుంది. కాగా, గుజరాత్‌లో ఉన్న స్టాచ్యూ ఆఫ్ యూనిటీని తీర్చిదిద్దిన శిల్పి రామ్ సుతార్ ఈ 77 అడుగుల శ్రీరాముడి విగ్రహాన్ని కూడా తయారుచేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేపై పోక్సో కేసు

**తిరువనంతపురం, నవంబరు 28:** కేరళ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కుటత్తిల్ పై అత్యాచారం కేసు నమోదైంది. పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, అనంతరం గర్భాన్ని తొలగించుకోవాలని బెదిరించాడని ఓ యువతి ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఫిర్యాదు చేశారు. సిఎం అదేశాల మేరకు పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేశారు. సిఎం పినరయి విజ యన్ సూచన మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాము కొంతకాలం కలిసు న్నామని, తనకు బిడ్డ కావాలని అతను బలవంతం చేశాడని, గర్భం దాల్చిన తర్వాత అబార్షన్ చేయించుకోవాలని బెదిరింపులకు పాల్పడ్డాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఆ మేరకు ఇద్దరి మధ్య జరిగిన సంభాషణలకు సంబంధించిన ఆడియో రికార్డులను, వాట్సప్ స్క్రీన్‌షాట్‌లను సమర్పించింది. వాటి ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కుటత్తిల్ స్పందిస్తూ తాను ఏ తప్పూ చేయలేదన్నారు. కుట్రపూరితంగా తనపై కేసు నమోదు చేశారని, ప్రజల ముందు,న్యాయస్థానం ముందు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానని అన్నారు.

## బహుభార్యాత్వం నేరం.. పదేళ్ల జైలుశిక్ష: అసోంలో కొత్త చట్టం

**గువహటి, నవంబరు 28:** బహుభార్యాత్వంను నేరంగా పరిగణిస్తూ అసోం ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం బహుభార్యత్వ నేరానికి పాల్పడిన వ్యక్తికి పదేళ్ల కారాగార శిక్ష విధించవచ్చు. అయితే ఈ చట్టానికి కొన్ని మినహాయింపులు కూడా కల్పించారు ఆరో షెడ్యూల్ పరిధిలోని ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగలకు ఈ చట్టం వర్తించదు. అసోం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ అసెంబ్లీలో మాట్లాడుతూ బహుభార్యత్వ నిషేధచట్టం అన్ని మతవర్గాలకు వర్తిస్తుందన్నారు. ఇది కేవలం ఇస్లాంకు వ్యతిరేకంగా తెచ్చింది కాదని స్పష్టం చేశారు.

# లోక్‌సభ, అసెంబ్లీ పదవీకాలం మార్పు అధికారం పార్లమెంట్‌దే

## జమిలి ఎన్నికల కోసం మార్చొచ్చు

### జెపిసికి న్యాయ కమిషన్ అధ్యయన నివేదిక

**న్యూఢిల్లీ, నవంబరు 28:** జమిలి ఎన్నికల కోసం లోక్‌సభ, అసెంబ్లీ పదవీ కాలాన్ని మార్చడానికి పార్లమెంట్‌కు రాజ్యాంగ బద్ధంగా అధికారం ఉందని న్యాయ కమిషన్ అభిప్రాయం వ్యక్తం చేసింది. దేశ ప్రయోజనాల కోసం ఈ పదవీకాలాన్ని మార్చవచ్చని, రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 83, 172లలో పేర్కొన్న కాలపరిమితి శాశ్వతం కాదని స్పష్టం చేసింది. ఈ ఆర్టికల్స్ ప్రకారం లోక్‌సభ లేదా రాష్ట్రాల శాసనసభల పదవీకాలాన్ని సాధారణ చట్టాల ద్వారా తగ్గించలేం కానీ ప్రజా సంక్షేమం కోసం రాజ్యాంగ సవరణ ద్వారా మార్చగలమని కమిషన్ అభిప్రాయపడింది. అత్యవసర పరిస్థితుల్లో శాసనసభలను రద్దు చేయడం, పదవీకాలాన్ని పొడిగించడం వంటి నిబంధనలు రాజ్యాంగంలోనే ఉన్నాయని, ఇది ఐదేళ్ల పదవీకాలం స్థిరమైంది కాదని సూచిస్తుందని లా కమిషన్ తెలిపింది. "రాజ్యాంగం స్వయంగా అసెంబ్లీల పదవీకాలంలో మార్పులకు అవకాశం కల్పిస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో ముందుగానే రద్దు చేయడం, పొడిగించడం వంటివి దీనికి ఉదాహరణలు. దీనిని బట్టి ఐదేళ్ల పదవీకాలం మార్పులేనిది కాదని తెలుస్తుంది" అని కమిషన్ వివరించింది. ఈ మేరకు జమిలీ ఎన్నికల బిల్లుపై అధ్యయనానికి వేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి లా కమిషన్ నివేదిక అందజేసింది. జమిలీ ఎన్నికల వల్ల దేశానికి మేలు జరుగుతుందని, దీనికోసం ప్రస్తుత పదవీ కాలాన్ని మార్చడం లేదా తగ్గించడం వంటివి దేశ ప్రయోజనాలకు ఉపయోగపడతాయని లా కమిషన్ పేర్కొంది. "ఐదేళ్ల పూర్తి పదవీకాలాన్ని తగ్గించి ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ జవాబుదారీతనంతో వృథాను అరికట్టి ఎక్కువ జాతీయ ప్రయోజనాలను సాధించవచ్చు' అని కమిషన్ తననివేదికలో తెలిపింది. డిసెంబర్ 4న జెపిసి సమావేశం జరుగనున్న నేపథ్యంలో లాకమిషన్ నివేదికకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, జమిలీ ఎన్నికల బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తోన్న సంగతి తెలిసిందే.

# సంక్షిప్తంగా..

## శ్రీలంకలో దిత్వా తుఫాను బీభత్సం, 56 మంది మృతి



**కొలంబియా, నవంబరు 28:** దిత్వా తుఫాను శ్రీలంకలో పెను విధ్వంసం సృష్టిస్తోంది. ఎడతెరిపి లేకుం డా కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా శుక్రవారం ఉదయం నాటికి మృతుల సంఖ్య 56కు చేరింది. ఈ తుఫాను ప్రస్తుతం ఉత్తర, వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరం వైపు వస్తుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలతో శ్రీలంక అతలాకుతలమవుతోంది. దేశంలోని 25 జిల్లాలకుగాను 20 జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, శ్రీలంకలో రెడ్అలర్ట్ ప్రకటించామని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. సుమారు 12,000 కుటుంబాలకు చెందిన 43,000 మందికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమయ్యారు. తూర్పు తీరంలోని అంపారా, బట్టికలోవా, ట్రింకోమలీతో పాటు సెంట్రల్ ప్రావిన్స్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన క్యాండీ, నువారా ఏలియాలో పరిస్థితి తీవ్రంగా ఉంది.

## హాంకాంగ్ అగ్నిప్రమాదంలో 128కి పెరిగిన మృతులు



**హాంకాంగ్, నవంబరు 28:** హాంకాంగ్‌లోని ఏడు బహుళ అంతస్తుల భవనాల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 128 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఇంకా 200 మందికి పైగా ఆచూకీ దొరకడంలేదు. ఈ భవంతుల్లో చెలరేగిన అగ్నికీలలను అధికారులు కొన్ని గంటలపాటు శ్రమించి ఆర్పివేశారు. చివరి ప్రయత్నంగా అగ్నిమాపక సిబ్బంది ఒక్కో అపార్ట్‌మెంట్‌లో వరుసగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక భవన సముదాయంలో చెలరేగిన మంటలు క్షణాల్లో పక్కనే ఉన్న మిగతా టవర్లకు వ్యాపించాయి. సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు 1000కి మందికిపైగా అగ్నిమాపక సిబ్బంది 24గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.

## రూ.5కోట్లు ఇవ్వాలంటూ గోల్డ్‌మ్యాన్‌కు బెదిరింపులు



**జైపూర్, నవంబరు 28:** రాజస్థాన్‌లోని చిత్తోర్ గఢ్‌లో 'గోల్డ్‌మ్యాన్'గా పేరుగాంచిన పండ్ల వ్యాపారి కన్హయ్య లాల్ ఖటిక్‌కు గ్యాంగ్‌స్టర్ల నుంచి బెదిరింపులు వచ్చాయి. రూ.5 కోట్లు ఇవ్వాలి లేదంటే హతమారుస్తామని దుండగులు హెచ్చరించారు. బాధితుడు కన్హయ్య లాల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ వ్యక్తి ఫోన్ చేయగా, కొత్త నంబర్ అని దాన్ని ఎత్తలేదు. వాయిస్ మెసేజ్ పెట్టారు. తనకు గ్యాంగ్‌స్టర్ రోహిత్ గోదారా ముఠాతో సంబంధం ఉందని చెప్పుకున్న ఓ వ్యక్తి, రూ.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు కన్హయ్య లాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డబ్బు చెల్లించకపోతే 'బంగారం ధరించే స్థితిలో ఉండవు' అని హెచ్చరించినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాహుల్ మాటలు నమ్మడం లేదు: రామ్‌మాధవ్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాటలను ఎవరూ నమ్మడం లేదని బిజెపి నేత రామ్ మాధవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీని దేశంలో ఎవరూ సీరియస్ తీసుకోరని, ఆయన చేసిన 'ఓట్ చోర్' ఆరోపణలను కూడా బీహార్ ప్రజలు పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. ఒకవేళ ప్రజలు ఆయన మాటలు నమ్మి ఉంటే ఎన్నికల ఫలితాలు మరోలా ఉండేవని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై మాట్లాడుతూ ఇది పూర్తిగా ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశమని, ప్రభుత్వానికి కాదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా బీహార్‌లో 65 లక్షలనకిలీ, బోగస్ ఓట్లను గుర్తించి తొలగించామని తెలిపారు. దీనివల్ల నిజమైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగదని భరోసా ఇచ్చారు. జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్‌పైనా రామ్ మాధవ్ విమర్శలు గుప్పించారు. యుద్ధ భూమి నుంచి తప్పుకునే ఏపార్టీకి రాజకీయంగా మనుగడ ఉండదని ఆయన అన్నారు.

# డికె, సిద్దరామయ్య 'టిఫిన్' భేటీ!



## సిఎం మార్పుపై ఇంకా కీచులాట

### ఇద్దరూ చర్చించుకొని పరిష్కరించుకోవాలని అధిష్ఠానం సూచన

**బెంగళూరు, నవంబరు 28:** కర్ణాటక కాంగ్రెస్ సర్కార్‌లో పదవుల పోరు కొనసాగుతోంది. ముఖ్యమంత్రి పదవిపై వివాదం మరింత ముదిరింది. సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం నడుస్తోంది. ఒకరిపై మరొకరు పరోక్ష విమర్శలు చేసుకున్నారు. దాంతో వారి మధ్య నిగూఢంగా సాగిన విభేదాలు బహిర్గతమయ్యాయి. డికె శివకుమార్, సిద్ధరామయ్య వర్గాలు రెండు విడిపోయి తమ తమ వాదనలను వినిపిస్తున్నాయి. అధిష్ఠానం చెప్పిందే తమకు అంగీకారమని ఇద్దరు నాయకులు చెబుతున్నారు. ఫలితంగా కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు మొదలుపెట్టింది. కర్ణాటకలో తాజా పరిణామాలపై కాంగ్రెస్ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకోవాలని, సమస్యకు పరిష్కారం కనుగొనాలని సూచించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే సిఎం, డిప్యూటీ సిఎంలకు కాంగ్రెస్ పెద్దలు ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. దాంతోనే ఆగమేఘాల మీద డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌ను శనివారం ఉదయం అల్పాహారం (టిఫిన్)కు రావాలని ఆహ్వానించారు. ఇదే విషయాన్ని మీడియా సమావేశంలో వెల్లడించారు. "అధిష్ఠానం మా ఇద్దరికి ఫోన్ చేసి కలవమని కోరింది. కాబట్టి అతడిని అల్పాహారానికి పిలిచాను. అతను వచ్చినప్పుడు తాము చర్చిస్తాం. నా వైఖరిలో ఎటువంటి మార్పు లేదు. హైకమాండ్ చెప్పిన దానికి కట్టుబడి ఉంటాను. ఇప్పుడు చెబుతున్నా, రేపు కూడా అదే చెబుతాను" అని సిద్ధరామయ్య తెలిపారు. ఈ అంశంపై చర్చించడానికి హైకమాండ్ ఆదివారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇద్దరినీ ఢిల్లీకి ఆహ్వానించవచ్చని భావిస్తున్న తరుణంలో సిద్ధరామయ్య వాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

ఇదిలా ఉండగా, కర్ణాటక రాజకీయాల్లో సిద్దు, డికె వర్గాలలో ఎవరి బలం ఎక్కువ అనే దానిపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతానికి సీఎం సిద్ధరామయ్య పదవికి ఎలాంటి ముప్పు లేదని తెలుస్తోంది. కర్ణాటక రాష్ట్రంలో ఓబిసిలదే రాజ్యమని కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలుసని నివేదికలు చెబుతున్నాయి. ఆయనకు అహింద వర్గంతో పాటు పార్టీలోని 100 మందికి పైగా ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో మొత్తం 137 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య అంగీకారం లేకుండా ముఖ్యమంత్రిని మార్చడం అనేది చాలా కష్టం. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమాఖ్య (కెఎస్‌ఎఫ్‌బిసిసి) కాంగ్రెస్‌ను హెచ్చరించింది. రాష్ట్ర యూనిట్‌లో అంతర్గత కలహాల నేపథ్యంలో సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి తొలగించడానికి ఏ ప్రయత్నం చేసినా అది పార్టీపై ప్రభావం చూపుతుందని హెచ్చరించింది. మరోవైపు కర్ణాటక రాష్ట్ర వొక్కలిగ సంఘం కూడా ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్న ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు అన్యాయం జరిగితే.. వారు దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించింది.

**తెరపైకి జి.పరమేశ్వర్ పేరు:** ముఖ్యమంత్రిని మార్చాలని సిద్ధరామయ్య వర్గంపై ఒత్తిడి తెస్తే వారు అధిష్ఠానానికి పేర్ల జాబితాను సమర్పిస్తారని గత కొద్ది రోజులుగా మీడియా నివేదికలలో వెల్లడైంది. ఇందులో ఓ ప్రత్యామ్నాయంగా హోంమంత్రి జి.పరమేశ్వర్ పేరు ఉండవచ్చు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. సిద్ధరామయ్య వర్గం ఏ పరిస్థితులలోనూ డికె శివకుమార్‌ను తమ బాస్‌గా అంగీకరించడానికి సిద్ధంగా లేదు.

వొక్కలిగ మఠం నుంచి డికె శివకుమార్‌ను సిఎం చేయాలనే డిమాండ్ వీటన్నింటి మధ్య వొక్కలిగ వర్గానికి చెందిన ప్రముఖ మఠం ఆదిచుంచనగిరి మఠం రంగంలోకి దిగింది. ఆదిచుంచనగిరి మఠం ప్రధాన పూజారి నిర్మలానంద నాథ స్వామి మాట్లాడుతూ.. డికె శివకుమార్‌ను ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. రాష్ట్ర అత్యున్నత పదవిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వానికి ఆయన అల్టిమేటం కూడా ఇచ్చారు. టీవీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను తాను నిరంతరం చూస్తున్నానని ఆయన అన్నారు.

**దేనికీ తొందరపడను: డికె:** "దేనికీ తొందరపడకూడదు. ముఖ్యమంత్రి అంశంపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది" అని తాజాగా డికె శివకుమార్ అన్నారు. తనది ఏ వర్గమూ కాదని, కాంగ్రెస్ పార్టీయే తన వర్గమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను సమానంగా చూస్తానని చెప్పారు. తనకు ఏమీ వద్దని, దేనికీ తొందరపడబోనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోనియా గాంధీ అంశాన్ని ప్రస్తావించారు. 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వం విజయం సాధించినప్పటికీ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని సోనియా గాంధీ వదులుకున్నారని గుర్తు చేశారు. తనకు వచ్చిన అవకాశాన్ని మన్మోహన్ సింగ్‌కు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, తమ మధ్య ఐక్యత ఉందని సూచిస్తూ ఇద్దరు కలిసి ఉన్న ఫొటోను శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని నిన్న డికె శివకుమార్ పోస్టు చేయగా, ప్రజలు ఐదేళ్లు పాలించేందుకు తీర్పు ఇచ్చారని సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో కాంగ్రెస్ వర్గాల్లో అయోమయం నెలకొంది.

# ఎఐని వినియోగించుకుని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ (గన్నవరం), నవంబర్ 28, ప్రభాతవార్త :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించుకుని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ అంత్రపెన్యూర్స్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విజయవాడలోని ఓహోటల్‌లో బ్రైడిజిటల్ 5.0 సదస్సును కలెక్టర్ ప్రారంభించారు. విద్యాసంస్థలు, స్టార్టప్స్, పరిశ్రమల మధ్య సహకారాన్ని ప్రోత్సహించటమే సదస్సు ముఖ్యఉద్ధేశ్యమన్నారు. ఇండియా ఏఐ మిషన్, కేంద్రయ ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ హబ్ లక్ష్యాలను చేరకునేందుకు ఇలాంటి సదస్సులు దోహదం చేస్తాయన్నారు. బిజినెస్ టు బిజినెస్(బి2బి), బిజినెస్ టు గవర్నమెంట్(బి2జి), నెట్‌వర్కింగ్‌కు ఈకార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. సదస్సు సందర్భంగా లబ్దిదారులైన 40 స్టార్టప్‌లు తమ వ్యాపార నమూనాలు, ఉత్పత్తులు, ఆవిష్కరణలను ప్రదర్శించాయి.

ఈకార్యక్రమంలో ఎలీప్ అధ్యక్షులు సి.రమాదేవి, ఉపాధ్యక్షులు స్వరూపరాణి, ఎస్‌టిఐ డైరెక్టర్‌కవిత, వివిధ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, స్టార్టప్‌ల యువబృందాలు, విద్యార్థులు పాల్గొన్నారు.



బ్రైడిజిటల్ ఏఐ 5.0 సదస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా


మీడియాతో మాట్లాడుతున్న దర్శకుడు దిలీప్‌రాజా తదితరులు

# 'మా-ఎపి' 500 సభ్యుల రెన్యువల్ తప్పనిసరి : దిలీప్‌రాజా

**గుంటూరు, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ (మా ఎపి)లో రెండు సంవత్సరాల సమయం పూర్తయిన సభ్యులందరూతప్పనిసరిగా రెన్యువల్ చేపించుకోవాలని ఖిమాఏపీఖి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా చెప్పారు. తెనాలి మండలం పెదరావూరు ఫిలిం స్టూడియోస్ లో శుక్ర వారం మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు 500 సభ్యులు తమ సభ్యత్వాలను రెన్యువల్ చేయించోకోవాల్సి ఉందన్నారు.జీవితం కాల సభ్యత్వం ఉన్న సభ్యులకు మినహాయింపు ఉందన్నారు.కాగ నూత్ననంగా 'మా ఏపి' లో సభ్యత్వం తీసుకున్నా, రెన్యువల్ చేపించుకున్నా ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని ఉచితంగా చేస్తామని దిలీప్ రాజా స్పష్టం చేశారు. 2026 మార్చి 31 లోగా రెన్యువల్ చేయించని సభ్యుల సభ్యత్వాలు సంస్థ నియమ నిబంధన మేరకు రద్దు అవుతాయని ఆయన పేర్కొన్నారు. సంస్థ సభ్యులు పినపాటి సురేష్ బాబు,ఇంటూరి విజయ భాస్కర్,హరిబాబు పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎం ఇలాకాలో అవినీతి అధికారులపై కొరడా

## చర్యలకు జిఒ విడుదల చేసిన ప్రభుత్వం

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, నవంబరు28** (ప్రభాతవార్త): ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో అవినీతి అధికారులపై కొరడా ఝులిపించారు, చేసిన పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడం, పనులు చేయకుండానే బిల్లులు చెల్లించడం ద్వారా పిఠాపురం పురపాలక సంఘంలో ఇంజనీరింగ్ అధికారులు నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు విజిలెన్స్ విచారణలో నిర్ధారణ కావడంతో చర్యలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 201920 ఆర్థిక సంవత్సరంలో పిఠాపురం మునిసిపాలిటీకి 14వ ఆర్థిక సంఘం ద్వారా 55 పనుల నిర్వహణకు రూ. 7.73 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో 36 పనులకు సాంకేతిక ఆమోదం లభించాయి. 30 పనులకు వర్క్ అగ్రిమెంట్లు జరిగాయి. ఇందులో రూ. 3.19 కోట్లు విలువైన 28 పనులను పూర్తి చేశారు. రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్ లైన్ వంటి తదితర పనులు ఉన్నాయి. పలు పనులు చేయకుండానే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేయడం, పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని ఆరోపణలు అప్పట్లోనే వెల్లువెత్తాయి. కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కయి భారీగా నిధులను పక్కదారి పట్టించినట్లు విమర్శలు వినిపించాయి. దీనిపై సుమరు కోటి రూపాయిలు పైన నిధులు దుర్వినియోగమయ్యాయని గుర్తించారు. పనులు చేయకుండానే చేసినట్లు ఎంబుక్ రికార్డు చేసి తమకు అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్లుకు ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు చెల్లించారని, అంచనాలను కూడా అధికంగా రూపొందించారని, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత పాటించలేదని, నాసిరకం మెటీరియల్ వినియోగించారని తదితర విషయాలపై అందిన ఫిర్యాదులతో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంటు అధికారులు పిఠాపురం పట్టణ పరిధిలో చేసిన పనులను తనిఖీ చేయడంతో పాటు వాటికి సంబంధించిన రికార్డులు కూడా పరిశీలించారు. చేసిన పనుల్లో పలు లోపాలు, పనులు చేయకుండానే బిల్లులు చెల్లించినట్లు, చేసిన పలు పనుల్లో నాణ్యత లేనట్లు విజిలెన్స్ విచారణలో వెల్లడైంది. దీనిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా పిఠాపురం పురపాలక సంఘంలో గతంలో ఏ.ఈ లుగా పనిచేసిన పి. వంశీ అభిషేక్. కె.రత్నవల్లి, డీ.ఈ.ఈ ఎస్.భవానీశంకర్, ఎం.టీ హుస్సేన్, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ నరసింహారావు లపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాత్రి జీవో నెంబరు 1339 జారీ చేసింది. ఈ నివేధిక ఆధారంగా వారిపై తదుపరి చర్యలు తీసుకొనున్నట్లు సమాచారం .

# బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 14 నుంచి ఉచిత సివిల్స్ కోచింగ్: మంత్రి సవిత

**ప్రభాతవార్త నవంబర్ నవంబర్ 28 విజయవాడ :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవి.. 100 మందికి ఉచిత శిక్షణతో పాటు వసతి.. వచ్చే నెల 3 వరకూ దరఖాస్తుల స్వీకర.. 7న అర్హత పరీక్ష నిర్వహణ .... 11న ఫలితాలు వెల్లడి.. గతేడాది శిక్షణ పొందిన వారూ అర్హులే : మంత్రి సవివిజయవాడ/అమరావతి : బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్న లక్ష ్యంతో, బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వచ్చే నెల 14వ తేదీ నుంచి ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ అందజేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కోసం తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బీసీ బిడ్డల ఉన్నత స్థానాల్లో నిలవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష ్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండో విడత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వంద మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా గొల్లపూడి బీసీ భవన్ లో ఏర్పాట్లు చేయిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకూ దరఖాస్తుల స్వీరించనున్నామని, ఏడో తేదీన అర్హత పరీక్ష నిర్వహించనున్నామని తెలిపారు. 11వ తేదీన అర్హత పరీక్ష ఉత్తీర్ణతా ఫలితాలు ప్రకటించి, 14వ తేదీ నుంచి ఉచిత శిక్షణ ప్రారంభిచనున్నట్లు వెల్లడించారు. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు12 వ తేదీన గొల్లపూడిలోని బీసీ భవన్ లో రిపోర్టు చేయాలని తెలిపారు. తెలుపు రంగు రేషన్ కార్డు కలిగిన బీసీ అభ్యర్థులు ఉచిత సివిల్స్ శిక్షణకు అర్హులన్నారు. గతేడాది ఉచిత శిక్షణ పొందిన వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవొచ్చునని తెలిపారు. ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. స్త్రీ, పురుషులకు వేర్వేరుగా వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధికి - ప్రజాప్రయోజనాలే అజెండా: సిఎం

**సచివాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త :** అత్యధిక యువ పార్లమెంటేరియన్లు కలిగిన పార్టీ టిడిపి అని,ఈ యువ శక్తి పార్లమెంట్ వేదికగా రాష్ట్ర సమస్యలను స్పష్టంగా వినిపించాల్సిన అవసరం ఉందని,టిడిపి జాతీయ అద్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టిడిపి ఎంపీలకు దిశానిర్ధేశం చేశారు.ప్రజలకు సేవ చేయడమే టిడిపి ఐడియాలజీ గా ముఖ్య మంత్రి...రాష్ట్రాభివృద్ధి,ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఎంపీలు అంతా సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. కృష్ణా-గోదావరి జిల్లాల్లో రాష్ట్ర వాటా,గోదావరి ట్రిబ్యూనల్ సాగునీటి ప్రాజెక్టుల అనుమతులపై కేంద్రాన్ని ఒప్పించేలా పార్లమెంట్‌లో రాష్ట్ర గొంతుకను వినిపించాలని ఎంపీలకు సూచించారు. పత్తి,మొక్కజొన్న,అరటి ధరల పతనం,సిసిఐ నియమాల కారణంగా వచ్చిన సమస్యలను కేంద్రానికి వివరించి రైతులకు ఉపశమనం కల్పించేలా చూడాలని ఎంపీలకు సీఎం స్పష్టం చేశారు.సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్,డేటా సెంటర్లకు అవసరమైన శక్తి వసతులపై కేంద్ర సహాయం సాధించాలి.ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు,4జి-5జి కనెక్టివిటీ, క్వాంటం వ్యాలీ,ఇనో వేషన్ ఏకో సిస్టమ్‌కు మద్దతు సాధించేలా ఎంపీలు కృషి చేయాలి.విశాఖ-విజయవాడ మెట్రో రైలు, విశాఖ- తిరుపతి-అమరావతి ఎకనామిక్ రీజియన్ ్స,భోగాపురం ఎయిర్‌పోర్టు,విశాఖ రైలే ్వ జోన్ తదితర అంశాలపై కేంద్రంతో చురుకైన చర్చలు జరపాలి.ఆయా అంశాలపై ఎంపీల సహకారం అవసరం అని అన్నారు.

# పన్నులు చెల్లించని విదేశీ సిగరెట్లు విజయవాడలో పట్టివేత!

**విజయవాడ, నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** పన్నులు చెల్లించని విదేశీ సిగరెట్లు విజయవాడ, సమీప ప్రాంతాలకు భారీగా చెలామణిలోకి వస్తున్నాయి.. పారిస్, గోల్డ్ స్టాగ్, గోల్డ్ లేబుల్ తదితర పేర్లతో ఉన్న రూ.1.75 కోట్ల విలువైన అక్రమ విదేశీ సిగరెట్లను తాజాగా వాణిజ్య పన్నులశాఖ సిబ్బంది పట్టుకున్నారు.విజయవాడ డివిజన్ ఒకటి,రెండుల సిబ్బంది ఆధ్వర్యంలో భవానీపురం పార్శిల్ కార్యాలయం, గొల్లపూడిలో ఉన్న ఐదు ట్రాన్స్‌పోర్టు కార్యాలయాల్లో స్వాధీనం చేసుకున్నారు. వన్‌టౌన్ అట్కిన్‌సన్ పాఠశాల సమీపంలోని ఓ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో ఏకంగా 23 పెద్ద కార్టన్లను పట్టుకున్నారు. మూడో డివిజన్‌లో మచిలీపట్నం సర్కిల్ ఆధ్వర్యంలోని దాడులు చేసి తోట్లవల్లూరు రోడ్డులోని గోదాముల్లో మరో 90 కార్టన్ల సరకును గుర్తించారు. నేపాల్, బిహార్ నుంచి ఈ సరకును రోడ్డు మార్గంలో కంటైనర్లు, లారీల్లో ఇక్కడికి తెచ్చినట్లు అధికారులు గుర్తించారు. సరకు తమదేనని కొందరు యజమానులు వచ్చినట్లు సమాచారం. సిగరెట్ ప్యాకెట్ రూ.20 అని అయితే ఎమ్మార్పీ మాత్రం రూ.50 గా ముద్రించినట్లు చెబుతున్నట్టు తెలిసింది. ఈ సరకును వేలం వేయాలని నిర్ణయించారు. వీటిని తెచ్చిన కంటైనర్ అధికారుల ఆధీనంలోనే ఉంది. విజయవాడ పరిధిలోని డివిజన్ 01, 02 సహా అందరినీ వారి కార్యాలయ పరిధిలో కాకుండా పక్కనున్న ప్రాంతాలకు తనిఖీలకు పంపిస్తున్నారు. ఎవరి డివిజన్‌పై వాళ్లకే అవగాహన, పూర్తి పట్టు ఉంటుంది. పక్కనున్న డివిజన్ వాళ్లు ఇక్కడికొచ్చి తనిఖీలను చేస్తుంటే వీళ్లు సహకరించడం లేదు.

అలాగే వీళ్లు వేరేచోటకు వెళ్లినా అదేతీరు. దీంతో అక్రమంగా దిగుమతి అయ్యే సరకులో అధికారులు పట్టుకుంటున్నది నాలుగో వంతు కూడా ఉండదనే విమర్శలు వస్తున్నాయి. పంచనామా ద్వారా మొత్తం ప్యాకెట్లు రూ.1.75 కోట్ల సరకుగా అధికారులు తేల్చారు. పన్ను, దానికి సమానంగా జరిమానా చెల్లించాలి. ఈ లెక్కన చూస్తే 28 శాతం చొప్పున రూ.50 లక్షల పన్ను, మరో రూ.50 లక్షల జరిమానా కలిపి రూ.కోటి వరకూ సర్కారు ఖజానాకు రావాలి. ఎవరి డివిజన్ పరిధిలో వాళ్లు విధులు నిర్వహించకపోవడంతో అక్రమార్కులకు వరంగా మారుతోంది.

# దుర్గమ్మ ఆలయం అభివృద్ధికి కృషి: ఎంపి కేశినేని

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 28, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని రాబోయే పుష్కరాల సమయానికి పూర్తిస్తాయిలో శ్రీ అమ్మవారి ఆలయం అభివృద్ధి చేస్తామని ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. శుక్రవారం వారు ఇఓ వికె శీనా నాయక్, పాలకమండలితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ పార్కింగ్, భక్తులు వేచివుండే గదులు, ఇతర వసతులు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. -వేదపాఠశాలలో గోశాలకు శంకుస్థాపన: వేదపాఠశాలలో గోశాల నిర్మాణానికి శుక్రవారం వేదోక్తంగా శంకుస్థాపన చేశారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాదాకృష్ణలు , పాలకమండలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ పోరంకి వేదపాఠశాలను గ్రీన్‌బెల్ట్ బ్యూటీ ప్రాజెక్టు గా అభివృద్ది చేస్తామన్నారు. - నిత్యాన్నదాన పథకానికి విరాళాలు: నిత్యాన్నదాన పథకానికి సారంపాటి మణి రాజేశ్వరి పేరిట హైదరాబాద్‌కు చెందిన వారి కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం శుక్రవారం అందించారు. అలాగే తణుకుకు చెందిన శీతల రవి, వారి కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.


క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, ఇఓ, చైర్మన్లు

# పిపిపి వైద్య కళాశాలల భూముల్లో వాణిజ్య కార్యక్రమాలు నిషిద్ధం

## - నాలుగు కళాశాలలకు కేటాయించిన భూముల్లో 60 ఎకరాల మేరకు తగ్గింపు - వీటికి ప్రభుత్వ వైద్య కళాశాల, బోధన ఆసుపత్రి అని పేరు పెట్టాలి - ఇక నుండి ప్రైవేట్ ఆయుష్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** పి వైద్య కళాశాలల భూముల్లో వాణిజ్య కార్యక్రమాల నిషిద్ధమని,ఈ పద్దతిలో నాలుగు కళాశాలకు కేటాయించిన భూముల్లో 60 ఎకరాలు తగ్గించామని వివరించారు. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వైద్యారోగ్య శాఖకు సంబంధించి రాష్ట్ర కేబినెట్ కొన్ని ప్రధాన నిర్ణయాలను తీసుకుంది. పిపిపి విధానంలో చేపట్టనున్న ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణ, ప్రైవేట్ ఆయుష్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ మరియు నియంత్రణకు సంబంధించి వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పిపిపి విధానంలో చేపట్టనున్న ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర కేబినెట్ 6 ప్రధానమైన నిర్ణయాలను తీసుకుంది. ఈ కళాశాలలకు కేటాయించిన భూములను ఎటువంటి వాణిజ్యపరమైన, వైద్యేతర కార్యక్రమాలకు వినియోగించరాదని కేబినెట్ స్పష్టం చేసింది. ఈ భూముల్లో 625 పడకల ఆసుపత్రి, 150 యుజి మరియు 24 పీజీ సీట్లతో కూడిన కాలేజీ నిర్మాణం, వసతి గృహాలు, బోధన మరియు ఇతర సిబ్బంది నివాసాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని క్యాబినెట్ తెలిపింది. వీటితో పాటు భవిష్యత్తు అవసరాల మేరకు దంత వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, టెలీమెడిసిన్ కేంద్రాలు, శిక్షణ కేంద్రాలు, ఆయుష్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చని కేబినెట్ నిర్ణయించింది. ఈ అదనపు అభివృద్ధి చర్యల ద్వారా వచ్చే ఆదాయంలో 3 శాతం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. మొదటి దశలో పిపిపి విధానంలో చేపట్టనున్న మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల వైద్య కళాశాలలకు గత ప్రభుత్వం మొత్తం 257.50 ఎకరాలను కేటాయించగా తగు సమీక్ష అనంతరం వైద్యారోగ్య శాఖ దానిని 197.71 ఎకరాలకు కుదిస్తూ చేసిన సిఫారసును రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. వెరసి ఆ 4 కాలేజీలకు అదనంగా కేటాయించబడిన 59.79 ఎకరాలు ప్రభుత్వాధీనంలోకొస్తాయి. ఇందులో ప్రధానంగా మదనపల్లి కాలేజీ భూములను 97 ఎకరాల నుంచి 52.47 ఎకరాలకు తగ్గించడం జరిగింది. పిపిపి విధానంలో ఆయా ఆసుపత్రుల నిర్వహణ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఆయా కాలేజీలకు సంబంధించిన బోధనాసుపత్రుల్లో ప్రస్తుతం పనిచేస్తున్న వైద్య మరియు ఇతర సిబ్బంది జీతాలను రెండేళ్ల పాటు ప్రభుత్వమే భరిస్తుందని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. పిపిపి భాగస్వాములు సొంత ఆసుపత్రులను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి పట్టే సమయాన్ని దృష్టిలో ఉంచుకుని కేబినెట్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పిపిపి విధానం కింద కొత్త ఆసుపత్రుల నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రస్తుతం నడుస్తున్న బోధనాసుపత్రులు తిరిగి ప్రభుత్వ పరిధిలోకొస్తాయి. పిపిపి విధానంలో అభివృద్ధి చేయబడుతున్న కళాశాలలకు ప్రభుత్వ వైద్య కళాశాల మరియు ఆసుపత్రి అని నామకరణం చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పేరుతో పాటు కళాశాల ఉండే ప్రదేశం పేరును జోడించాలి. ఉదాహరణకు...ప్రభుత్వ వైద్య కళాశాల మరియు ఆసుపత్రి, మార్కాపురం. దీని కింద పిపిపి భాగస్వామి పేరును కూడా ప్రస్తావించవచ్చు.

# అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## - జీవసంబంధమైన జన్యుపనితీరు సదస్సులో వక్తలు



**తిరుపతి,నవంబర్28ప్రభాతవార్తప్రతినిధి:** అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని జీవసంబంధమైన డేటాబేస్‌లలో ఉన్న సమాచారంలో జన్యుపనితీరు,నిర్మాణంపై అవగాహన పెంచుకోవాలని వక్తలు తెలిపారు. జన్యువులు, ప్రోటీన్లు, సూక్ష్మజీవులను అధునాతన సాంకేతికతలతో అధ్యయనం చేసే విధానంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడానికి ఈ సదస్సు సమాయపడుతుందని తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఫార్మశీ విభాగం ఆచార్య ఎ.శ్రీదేవి, అప్లయిడ్ మైక్రోబయాలజీ విభాగం ఆచార్య పి.ఉమామహేశ్వరిదేవి, ఆచార్య జయమాధురి, ఆచార్య పి.జోష్ణ, ఆచార్య పి.ఉషా మార్గదర్శకంలో స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ఆచార్య టి.సుధా పలు అంశాలపై కీలక ఉపన్యాసం చేశారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో డిబిటి బిల్డర్ ప్రాజెక్ట్ లెవల్ 1 టీమ్ 2ఆధ్వర్యంలో బయోలాజికల్ డేటాబేసిస్ ,ఓమిక్స్ టూల్స్‌పై ఐదురోజుల నైపుణ్యత సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. డిజిజిఇ బయోరెమిడేషియన్‌లో క్యాన్సర్ యొక్క ప్రారంభదశలో గుర్తించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. పిసిఆర్ ,డిజిజిఇ అధునాతన సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా పాల్గొనేవారు బయోటెక్నాలజీ ,పర్యావరణసైన్స్,ఆరోగ్యసంరక్షణలో పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరచుకుంటారన్నారు. ఈ సదస్సుల్లోని సెషన్లు శాస్త్రీయ అవగాహనను పెంపొందించడానికి ,ప్రపంచ సవాళ్ళను ఎదుర్కొనేందుకు పరిశోధకులను సిద్ధంచేస్తాయన్నారు. సుమారు 140మంది వివిధ విభాగాలకు చెందిన పరిశోధన పండితులు, పిజి విద్యార్థులు పాల్గొన్నారు.

# కుర్లపల్లి పాఠశాల అభివృద్ధికి నారా బ్రాహ్మణి రూ.15 లక్షలు మంజూరు

**లేపాక్షి, నవంబర్ 28 ప్రభాతవార్త** మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామ పాఠశాల అభివృద్ధికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కుమార్తె, హెరిటేజ్ సంస్థ నిర్వాహకురాలు నారా బ్రాహ్మణి 15 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఆమె కుర్లపల్లి ప్రాథమిక పాఠశాలతో పాటు లేపాక్షి జవహార్ నవోదయ విద్యాలయంను సందర్శించారు. కుర్లపల్లి పాఠశాల భవన మరమ్మతులు కాంపౌండ్ వాల్, రంగులు వేసేందుకు 15 లక్షల రూపాయలను మంజూరు చేశారు. అనంతరం లేపాక్షి జవహార్ నవోదయ విద్యాలయంను ఆమె సందర్శించారు. విద్యాలయంలో 8 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్యానల్‌ను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలో నాగరాజు, కుళ్లాయప్ప జెఎన్‌వి ప్రిన్సిపాల్ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులు గాల్లో తిరగడం మానేసి రైతుల హృదయాల్లోకి చూడండి

## - మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్

**బుక్కరాయసముద్రం నవంబర్ 28 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ గాల్లో తిరగకుండా పరదాలు కట్టుకొని తిరగకుండా భూమి మీద తిరిగి రైతులవద్దకు వస్తే రైతుల భాధలు అర్థమవుతాయని మాజీ మంత్రి నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ వ్యాఖ్యానించారు. నియోజక వర్గంలోని బుక్కరాయసముద్రం, శింగనమల, నార్పల,పుట్లూరు,యల్లనూరు,తాడిపత్రి తదితిర ప్రాంతాల్లో అరటి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు గుండెకోతకు గురవుతున్నారు.శుక్రవారం బుక్కరాయసముద్రం మండలంలోని నీలారెడ్డిపల్లి, చెదుళ్ళ గ్రామాల్లో వైఎస్సార్సీపీ శ్రేణులతో కలసి శైలజనాథ్ నేరుగా అరటి తోటలను పరిశీలించి రైతులతో మాట్లడి పంట నష్ట వివరాలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ అరటి పంట వేసిన రైతులకు కొనుగోలు దారులు లేక పండ్లను గొర్రెలకు ఇస్తున్న పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వంలో వచ్చిందన్నారు.గ్రామ సచివాలయాల్లో కూర్చోకుండా రైతు తోటల్లోకి వచ్చి రైతు బాధను కళ్లారా చూస్తే పరిస్థితి అర్థమ వుతుం దని వ్యాఖ్యా నించారు. గిట్టుబాటు ధర లేక అరటి పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పంట పండించిన రైతులకు దలారుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వ అధికారులు ఏడున్నర వేలకే కొనుగోలు చేస్తాం అని చెప్పారని మేమే పండిన పంటను అందిస్తాం ఆ డబ్బులు నేరుగాఈ రైతుల ఖాతాల్లోకి ఇవ్వండి అని విన్నవించారు.గిట్టు బాటు ధరలేక మొక్కజొన్న రోడ్ల మీద పడేసే దుస్థితి కనిపిస్తుంది.డీల్లీ వాళ్లతో మాట్లాడాం అక్కడ మాట్లడాం అంటూ మాటలు కాకుండ చేతలతో చేసి రైతు కష్టాలని తీర్చాలని ప్రభుత్వన్ని డిమాండ్‌చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోన్‌రెడ్డి రైతుల పై భారం మోపకుండా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి డీల్లీ మార్కెట్లో అమ్మకాలు జరిపి రైతులకు లాభం చేకూర్చరని వారిని చూసి కూటమి నాయ కులు బుది తెచ్చు కోవాలన్నారు. కూటమి ప్రభుత్వం దిక్కుమాలిన పనులు మానేసి రైతులకు లాభాలు చేకూరే విధంగా పనిచేస్తే రైతులు మరో పంట వేసుకోనే ధైర్యం వస్తుందన్నారు.రైతుల బాద విమానాల్లో తిరిగేవారికి,రివ్యూ మీటింగ్‌లో కూర్చునే వారికి అర్థం కాదని విమర్శించారు.


అరటి పంటను పరిశీలిస్తున్న శైలజనాథ్

# సామాజిక విప్లవ యోధుడు పూలె

## రచయిత తంగిరాల సోని

**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం కంచికచర్ల అంబేద్కర్ విగ్రహం ,కవి రచయిత, తంగిరాల సోని ఆధ్వర్యంలో జరిగింది నిర్వాహకులు సోని మాట్లాడుతూ జ్యోతి రావు పూలే స్త్రీల హక్కులకై, నిరంతరం పోరాడుతూ, వారి హక్కుల కోసం, వారి అభివృద్ధి కోసం పెనుగులాడుతూ, శూద్ర, అతిసూద్రులకై పోరాటం చేసిన గొప్ప మహనీయుడని, వితంతువులు వివాహం జరిపి వారి పిల్లలను పెంచి ,వారికి విద్యాబుద్ధులు నేర్పించి ,ఒక తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అందుకే పూలే దంపతులు యొక్క స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని తెలియజేశారు.

బుద్ధిస్ట్ మహామంత్ర కర్ల రవికుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే , జీవితం ప్రతి ఒక్కరు ఆదర్శనీయమని ,అందరూ అలాంటి అడుగుజాడల్లో నడవాలని మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలని ఆ రోజుల్లో విద్య కోసం పోరాడిన గొప్ప మానవతావాది సామాజిక యోధుడు ఫూలేని అని పేర్కొన్నారు.

బర్రె శంకర్రావు మాట్లాడుతూ పూలే దంపతుల జీవితాలను గురించి వారు పోరాటం గురించి త్యాగాల గురించి తెలుసుకోవటం చాలా అవసరమని పేర్కొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 28, ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా, ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌లు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని పిఏసిఎస్ ఆవరణలో శుక్రవారం ఉదయం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన కలెక్టర్ లక్ష్మీశా, ఎమ్మెల్యే వెంకట్రావ్‌లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వాటిని నిర్ధిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో వచ్చిన అర్జీలు అన్ని అన్‌లైన్ చేస్తున్నామని, వీటి పరిష్కారానికి ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజల అర్జీలు పరిష్కరించటంలో గన్నవరం నియోజకవర్గంలో రాష్ట్రంలో మొదటి రెండు స్థానాల్లో ఉందన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేస్తే సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని యార్లగడ్డ పేర్కొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు నున్న గ్రామంలో రహదారుల విస్తరణ చేపట్టే యోచనలో ఉన్నట్టు చెప్పారు. పి.నైనవరంలో కృష్ణాయూనివర్శిటీ పిజి సెంటర్ ఏర్పాటుకు స్థలం కేటాయించామని చెప్పారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో విలీనం చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ కావూరి చైతన్య, గన్నవరం ఎఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం శారదనగర్‌లో విషాదం

**- తల్లి, కొడుకు మృతి - గొంతు కోయడంతో మృతి చెందిన కుమారుడు - ఉరివేసుకుని చనిపోయిన తల్లి - కూతురు మృతికి అల్లుడే కారణం అంటున్న బంధువులు**



**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరం శారద నగర్‌లో తల్లి అమూల్య(30) కుమారుడు సహస్ర(4) మృతి రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది. ఇవి హత్యలా..ఆత్మహత్యలా అన్నది అంతుపట్టక పోవడంతో వివిధ కోణాల్లో అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులు నేతృత్వంలో వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి డిప్యూటీ తహాశీల్దారుగా పని చేసే రవికుమార్ సతీమణి అమూల్య, కుమారుడు సహస్ర చనిపోవడం చర్చనీయాంశంగా మారింది. కుమారుడు సమస్రను గొంతుకోసి చంపివేసి ఆ బాలుడి తల్లి అమూల్య ఉరివేసుకుని చనిపోయిందని ప్రాథమికంగా పోలీసులకు ఫిర్యాదు అందింది. కుమారున్ని చంపివేసి తల్లి ఎందుకు ఆత్మహత్య చేసుకుంది..? ఇది వరకట్నపు వేదింపులా, భార్యభర్తల మధ్య గొడవలా, లేక మానసిక కారణాలా అన్నది అంతుపట్టడం లేదు. ఈ సంఘటనలో భాగంగా రామగిరి డిప్యూటీ తహాశీల్దారు రవికుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వివిధ కోణాల్లో విచారణ చేస్తున్నారు. తన మనవడు సమ్రస, కుమార్తె అమూల్య మృతికి తన అల్లుడు రవికుమార్ కారణమంటూ అమూల్య తల్లిదండ్రులు, ఇతర బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో రవికుమార్ పెళ్లి అయినప్పటి నుంచి తన కుమార్తెను ఇబ్బంది పెడుతూ వచ్చాడని, ఇందుకు రవికుమార్ కారణమంటూ అమూల్య బంధువులు డిమాండ్ చేస్తున్నారు. అమూల్య, సహస్ర మృతదేహాలను అల్లుడు బంధువులకు అప్పగించకుండా అమూల్య తల్లిదండ్రులు కర్నూలుకు తీసుకెళ్లినట్లు సమాచారం. అనంతపురం నగరంలోని శారద నగర్‌లో గురువారం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనంతపురం నగరంలోని శారద నగర్‌లో ఒక అపార్ట్‌మెంట్ 303 ఫ్లాట్‌లో రామగిరి డిప్యూటీ తహాశీల్దారు రవికుమార్ నివాసం ఉంటున్నాడు. గురువారం ఉదయం రవికుమార్ డ్యూటీ నిమిత్తం అనంతపురం నుంచి రామగిరికి వెళ్లారు. గురువారం డ్యూటీ నుంచి రాత్రి అనంతపురంకు వచ్చినప్పుడు ఇంటి తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చి చుట్టుపక్కల వారిని, పోలీసులను పిలిచి తలుపులు బద్దలు కొట్టారు. ఇంటిలోపలికి వెళ్లి చూస్తే అమూల్య ఉరివేసుకుని చనిపోవడం, బాలుడు గొంతుకోయడం వల్ల చనిపోయినట్లు కనిపించింది. ఈ విషాధ సంఘటన తెలుసుకున్న అమూల్య తల్లిదండ్రులు, ఇతర బంధువులు కర్నూలు నుంచి అనంతపురంకు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కూతురు అమూల్య, మనవడు సహస్ర మృతికి కారకులైన రామగిరి డిప్యూటీ తహాశీల్దారు రవికుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రవికుమార్ అమూల్య పెళ్లి ఐదేళ్ల క్రితం జరిగిందని పెళ్లి సమయంలో 50 తులాల బంగారు, 50లక్షల డబ్బును వరకట్నంగా ఇచ్చామని, ఇంకా డబ్బులు కావాలని తరచూ డిమాండ్ చేస్తూ వచ్చాడని, ఈ వరకట్న వేదింపులే ఇందుకు కారణమని అమూల్య తల్లిదండ్రులు చెబుతున్నారు. అదే సమయంలో అమూల్య మానసిక కారణాలతోనే ఈ ఉదంతానికి ఒడిగట్టిందని ఇందులో రవికుమార్‌ది తప్పేమి లేదని రవికుమార్ బంధువులు చెబుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈ సంఘటనపై అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులు నేతృత్వంలో వన్‌టౌన్ పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# పరకామణి చోరీలో కొలిక్కి రాని లబ్ధిదారుల గుట్టు!

**- కేసులో అసలు దోషులెవరో తేల్చేదెప్పుడు? - డిసెంబర్ 2తరువాత సంచలనాలేనా!**





**తిరుపతి,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్‌లో అమెరికన్ డాలర్లు చోరీచేసి విజిలెన్స్‌కు పట్టుబడిన నిందితుడు రవికుమార్‌ను చట్టప్రకారం అరెస్ట్ గాకుండా తప్పించడమేగాక, లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి కేసు రాజీచేయడం వెనుక లబ్ధిపొందిన వారెవరనేది ఇప్పుడు సిఐడి అధికారులు తేల్చాల్సి ఉంది. ఈ కేసులో అన్ని విధాలా అక్రమాలకు పాల్పడి నిందితుడికివత్తాసు పలికిన అసలు దోషులెవరనేది తేల్చేపనిలో సిఐడి బృందం విచారణ వేగవంతంచేసింది. ఏప్రిల్‌లో కేసు నమోదు చేసిన తిరుమల పోలీసులు ఆ తరువాత ఐదునెలలకే సెప్టెంబర్‌లో లోక్‌అదాలత్‌లో పూర్వ ఏవిఎస్ఒ దివంగత సతీశ్‌కుమార్‌చేత దొంగతనంపై ఫిర్యాదును వెనక్కుతీసుకునేలా ఒత్తిడి చేసినవారెవరనేది తేల్చాల్సి ఉంది. ఇప్పటికే ఈ కేసులోమాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని, మాజీ ఇఒ ఏవిధర్మారెడ్డిని, మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్‌ను ,పూర్వ విజిఒ గిరిధర్‌ను సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ పలు ఆధారాలతో విచారణ చేశారు. తమ పరిధిలో ఉన్నంతవరకు కేసులో ఎలా వ్యవహరించారనేది వివరాలు వెల్లడించారు. వారందరి సమాచారాన్ని సిఐడి రికార్డుచేసింది. దీనికంటే ముందే నిందితుడు రవికుమార్‌ను సిఐడి అధికారులు రెండురోజులపాటు తిరుపతిలో పలు కీలక అంశాలపై ప్రశ్నించడం, జరిగిన నేరంపై వివరాలు సేకరించారు. ఇంకా ఆయనకు పరకామణిలో అన్ని విధాలా సహకరించిన వారి వివరాలు రాబట్టారనేది తెలుస్తోంది. శుక్రవారం విజయవాడలోని సిఐడి కార్యాలయానికి హాజరైన మాజీ ఛైర్మన్ వైవిసుబ్బారెడ్డిని రవిశంకర్‌అయ్యన్నార్ బృందం పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టినట్లు తెలుస్తోంది.. రెండుగంటలపాటు ఆయన విచారణ సాగిందని, ఛైర్మన్‌గా ఉన్న మీ హయాంలో పరకామణిలో చోరీ జరిగితే ఎందుకు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ చోరీ కేసు నమోదైనా ఆ తరువాత పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోకుండా ఎవరు అడ్డుకున్నారని ఆరా తీశారు. వీటన్నిటికీ తన హయాంలో జరిగినా తనకు సమాచారం లేదని, తనకు తెలియదని సుబ్బారెడ్డి సమాధానం చెప్పినట్లు తెలిసింది. అయితే దేవునికి కానుకలుగా భక్తులు సమర్పించే నగదును చోరీచేయడం, తదుపరి పరిణామాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి అసలైన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన సూచించడం సిఐడి అధికారులను కొంత విస్మయానికి గురిచేసింది. తన పదవీకాలం ముగిశాకే పరకామణి చోరీ విషయం వెలుగులోకి వచ్చిందని సుబ్బారెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. దర్యాప్తుకు తన పూర్తిసహకారం ఉంటుందని అధికారులకు హామీ ఇచ్చినట్లు ఆయన స్వయంగా వెల్లడించడం విశేషం. అయితే ఆయన ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే చివరి బోర్డు సమావేశంలో నిందితుడు రవికుమార్ నుండి 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులు శ్రీవారికి కానుకగా స్వీకరిస్తూ బోర్డు సమావేశంలో రికార్డుల్లో నమోదు చేశారు. ఆ తరువాత చేతులు దులుపుకున్నారనేది సిఐడి వద్ద ఉన్న కీలక సమాచారం. తిరుమలపరాకమణి చోరీ కేసులో నిందితుడు రవికుమార్‌ను అక్కడికక్కడే పట్టుకున్న పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ ఆ పై తిరుమల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదుచేసి అప్పగించారు. దీనిపై 24/2023 కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేశారు. ఆ తరువాత చట్టప్రకారం పోలీసులు అతనిని విచారణ చేసి అరెస్ట్ చేయాల్సి ఉండగా ఇవన్నీ ఏమీ లేకుండా మూడునెలలకే కేసునురాజీచేసుకునే స్థాయికి తీసుకువచ్చిన ప్రముఖులు ఎవరనేది తిరుమల గత పోలీసుఅధికారులు వెల్లడించాల్సి ఉంది. ఇప్పటికే ఈ చోరీ కేసు రాజీవ్యవహారంలో మాజీ ఇఒ ధర్మారెడ్డి అంతా బోర్డు నిర్ణయం మేరకే చేసిఉంటామని సిఐడికి సమాచారం ఇచ్చారు. పూర్వ సివిఎస్ఒ నరసింహకిశోర్ టిటిడిలో విజిలెన్స్ పాత్ర ఎంతవరకుఅనే వివరాలను తెలియజేశారు. ఇద్దరు మాజీ ఛైర్మన్లు చోరీకేసులో తమకు ఎలాంటి సంబంధంలేదని, తమకు తెలియదని చెప్పడం జరిగింది. ఇక మిగిలింది కీలకంగా తిరుమల పోలీసులు, నిందితుడు రవికుమార్.

ఇప్పటికే ఆ కోణంలో సిఐడి అధికారులు కూడా రవికుమార్ ఫోన్‌కాల్స్,వాట్సాప్ చాటింగ్స్, ఆస్తుల వివరాలు, అనేక చోట్ల ఆస్తులు అమ్మకాలు, కొనుగోళ్ళ విషయంలో రికార్డులు సేకరించారనేది తెలుస్తోంది. మరో నాలుగురోజుల్లో డిసెంబర్ 2వతేదీకి హైకోర్టుకు సమర్పించనున్న నివేదికల్లో ఎవరి బాగోతం ,ఎవరి పాత్ర ఏంటనేది వెల్లడించనున్నారు. డిసెంబర్ 2తరువాత హైకోర్టు ధర్మాసనం ఇచ్చే ఆదేశాలపై ఎవరెవరు అరెస్ట్‌లు కానున్నారనేది సంచలనం కానుంది.

# పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవి రెండోరోజు కస్టడీ

## శనివారం జైలుకు తరలింపు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక భాషల సిని మాలు, ఓటిటి కంటెంట్లను పైరసీ చేసి, బెట్టింగ్ యాప్‌లతో జతకట్టి కోట్ల రూపాయలు సంపాదించిన పైరసీ కూటుగాడు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మంది రవిని సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం నాడు రెండవ రోజు కస్టడీలో సుధీర్ఘంగా విచారించారు. రవిని రెండవ దఫాగా మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం నాడు రవిని చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు మొదటి రోజు ఆరు గ ంటలు విచారించగా రెండవ రోజు శుక్రవారం నాడు మరో ఆరు గంటల పాటు విచారించారు. రెండవ రోజు విచారణలో డేటా క్లౌడ్‌కు సంబంధిం చిన కీలక సమాచారాన్ని రాబట్టారు. సైబర్ నిపుణులు ఈ విచారణలో పాల్గొని రవి నుంచి సమాచారం రాబట్టారు. రవి ఇచ్చిన యూజర్ ఐడిలు, పాస్ వర్డ్‌లతో వున్న క్లౌడ్ సర్వర్‌ను తెరిచి చూడగా అందులో మొత్తం వివిదరకాల ఓటిటి కంటెంట్లతో పాటు 21 వేల సినిమాలు వెలుగు చూశాయి. దీంతో పాటు సినిమాలను పైరసీ చేయడానికి వాడే టెక్నాలజికి సంబంధించిన సమాచారం, విదేశాల్లో ఆర్థిక లావాదేవీల వ్యవహారం కూడా బట్టబయల య్యింది. శనివారం ఇతని రెండవ దఫా కస్టడీ ముగియనుంది. సాయంత్రం ఇతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. అనం తరం రవి వ్యవహారంపై పోలీసులు కోర్టుకు ఒక నివేదికను అందజేసే వీలుంది. రవి మొదటి దఫా ఐదు రోజుల కస్టడీ విచారణలో అనేక సంచలన విషయాలు వెలుగు చూడడం తెలిసిందే. రవి గోల్‌మాల్ వ్యాపారంలో విదేశాలో జరిగిన లావాదేవీలతో పాటు అక్కడ ఇతనితో పనిచేసిన వ్యక్తులు, బెట్టింగ్ యాప్‌ల యజమానుల గురించి పోలీసులు సమాచారం సేకరించారు. ఐదేళ్లుగా రవి సినీమాలను, ఓటిటి కంటెంట్లను పైరసీ చేస్తున్నట్లు, ఈ క్రమంలో 20 కోట్ల రూపాయలను సంపాదించినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్కడే ఈ నేరానికి పాల్పడినట్లు, టెలిగ్రాప్ యాప్ ద్వారా సిని మాలను అధునాతన ఉపకరణాలను వాడి డౌన్‌లోడ్ చేసుకుని తన వెబ్‌సైట్‌ల ద్వారా ఉచితంగా చూపిస్తున్నట్లు పోలీసులు తేల్చారు.

ఇందుకోసం ఐ బొమ్మతో పాటు బప్పం టీవీలను ఏర్పాటుచేసి, వీటిని బెట్టింగ్ యాప్‌లు, మ్యాట్రమోనియల్ ఫ్రాడ్ యాప్‌లతో అనుసంధా నించి అక్రమంగా డబ్బులు సంపాదించాడని పోలీ సులు తేల్చారు. కాగా రవి వ్యవహారంలో మరి కొందరిని అరెస్టు చేసే వీలుందని సమాచారం.

# సిటీ పోలీసుల చలాన్లపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ట్రాఫిక్ చలాన్ల విషయమై శుక్రవారం నాడు హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సిటీ ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధిస్తున్న తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసులు తమ సెల్‌ఫోన్లను వాడుతూ వాటి ద్వారా వాహన దారులకు చలాన్లు విధిస్తున్నారని, ఇది నిబంధనలకు విరుద్ధమని రాఘవేంద్ర చారి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. దీనిపై స్పందించిన హైకోర్టు ట్రాఫిక్ చలాన్ల విధి విధానాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసు అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. ఈ విషయమై తదుపరి విచారణను డిసెంబర్ తొమ్మిదవ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు ట్రాఫిక్ చలాన్లు విధిస్తూ, ఆ తరువాత ఇందులో రాయితీలు ఇవ్వడం,

చట్టంపై వున్న భయాన్ని బలహీనపరచడమేనని హైకోర్టు రెండురోజుల క్రితం వ్యాఖ్య నించడం తెలిసిందే. ఇలాంటి రాయితీలు ఇవ్వడం ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని పెంచుతుందని హైకోర్టు పేర్కొంది.

## ఉరి వేసుకుని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ (బాచుపల్లి), నవంబరు 27, ప్రభాతవార్త:** వారం రోజులుగా మాన సిక వేదనకు గురైన ఇంటర్ విద్యార్థిని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక డబుల్‌బెడ్ ఇంటిలో నివసించే సాత్విక (17) కొంతకాలంగా మానసిక వేదనకు గురయ్యేది. ఈ విషయమై ఇంట్లో వారికి కూడా ఎలాంటి విషయం తెలపలేదు. సాత్విక కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీ డియట్ సెకండ్‌ఇయర్ చదువు తున్నది. వీరి తల్లిదండ్రులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారు. గురువారం సాత్విక తల్లి డ్యూటీకి వెళ్లింది. అనంతరం సాత్విక ఒక్కటే ఇంట్లో ఉండిపోయింది. సాయంత్రం సాత్విక తల్లి పనికివెళ్లి సాయంత్రం తిరిగి వచ్చి చూసేసరికి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని చనిపోయి ఉంది. సాత్విక ఆత్మహత్యకు కారణాలు తనకు కూడా తెలియదని సాత్విక తల్లి పోలీసులకు స్పష్టంచేసింది. వారం రోజులుగా సాత్విక తీవ్రమైన డిప్రెషన్‌తో కనిపించిందని కారణాలు మాత్రం తెలపలేదని ఆమె పోలీసులకు వివరిం చింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం

**- మార్చి2028 నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి**

**- రాష్ట్రంలోని 7 కీలక జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం**

**- అమరావతి రైతుల త్యాగాన్ని మరువలేం: సిఎం చంద్రబాబు**



**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారతదేశం గర్వపడేలా రాజధాని రూపుదిద్దుకుంటుందని స్పష్టం చేశారు. అమరావతిలో 15 బ్యాంకులకు, ప్రభుత్వరంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఏ అత్యాధునిక సాంకేతికత వచ్చినా దానిని అందిపుచ్చుకునే హబ్ గా అమరావతి తయారవుతుందని వెల్లడించారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 7 జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం అవుతాయని సీఎం వెల్లడించారు. 2028కి అమరావతిలో నిర్మాణాలన్నీ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించామని వెల్లడించారు. పదవీ విరమణ తర్వాత ఎవరైనా స్థిరపడాలనుకుంటే వారికి సరైన గమ్యస్థానంగా అమరావతి ఉంటుందని అన్నారు. వచ్చే 5 ఏళ్లు కేంద్రం రాష్ట్రానికి సహకరిస్తే నిలదొక్కుకోవటంతో పాటు దేశ ఆర్థిక ప్రగతికి వెన్నుముకగా నిలుస్తామని సీఎం స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే మిగులు జలాలు వాడుకుని దేశానికి ఆర్థిక తోడ్పాటు ఇచ్చే పోలవరం అనుసంధాన ప్రాజెక్టుకు సహకరించాలని నిర్మలాసీతారామన్ ను సీఎం కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని అడిగారు. రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛంధంగా ముందుకొచ్చారని సిఎం చంద్రబాబు అన్నారు. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతిలో 15 బ్యాంకులకు,ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంఖుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ప్రపంచంలోనే స్ఫూర్తిదాయక ల్యాండ్‌పూలింగ్ జరిగిన ఏకైక ప్రాంతం అమరావతి అని అన్నారు. 'ప్రధాని మోడీ రాజధాని పనులను పున:రపారంభం చేశారు. 2028 మార్చి నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. అందుకు ముఖ్య కారణం నిర్మలా సీతారామన్.రాజధాని నిర్మాణానికి మాకంటే వేగంగా రూ.15వేల కోట్ల నిధులిచ్చారు. రూ.1,334 కోట్లతో వివిధ బ్యాంకులు,భీమా సంస్థల భవనాలకు శంఖుస్థాపనలు జరిగాయి. ఒకేచోట అన్ని కార్యాలయాలు ఏర్పాటు చేయడం ముఖ్యమైన అంశం.దీనివల్ల 6,756 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. నిర్మలా సీతారామన్ చాలా త్వరగా నిర్ణయాలు తీసుకుంటారు. జీఎస్టీ సంస్కరణలు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సూపర్ జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వృద్ధి జరిగేందుకు సీతారామన్ ఎంతో కృషి చేశారు. అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో ప్రభుత్వం పడిపోయింది. వైకాపా ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బయటకు తీసుకొచ్చిన ఘనత కేంద్రానిదే. రాష్ట్ర ఆర్థిక స్థితి ఇంకా ఎంతో కోలుకోవాల్సి ఉంది. అందుకనుగుణంగా వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. అమరావతిని నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్ళేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. భారతదేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం. సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి తయారవుతుంది. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే ప్రక్రియలో ఏపీ కీలకపాత్ర పోషిస్తుంది. ఏడు జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానమవుతాయి' అని చంద్రబాబు అన్నారు. పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉన్నందున తగిన తోడ్పాటు ఇవ్వాలని సీఎం కోరారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు మరో 2 ఏళ్లు పొడిగించాలని విజ్ఞప్తి చేసారు. అమరావతి అన్ స్థాపబుల్ గా దూసుకెళ్లేందుకు కేంద్రం అన్ని విధాలా సహకరించాలని అన్నారు.

రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని అన్నారు. 34,000 ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

# రైల్వేల ఆధునీకరణ, పునరుద్ధరణ పనులు వేగవంతం

## హైటెక్ సిటీ స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 28, ప్రభాతవార్త:** హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను శుక్రవారం కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి పరిశీలిం చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడు తూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధి వేగవంతమైందన్నారు. రైల్వే లైన్ల నిర్మాణం, స్టేషన్ల ఆధునీకరణసహా రాష్ట్రంలో ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ జరుగుతోందన్నారు. చర్లపల్లి న్యూ టర్మినల్‌ను ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించారని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరంలో సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లిలో మూడు టర్మినల్స్ ఉన్నాయని, వీటికి తోడుగా చర్లపల్లిలో అదనంగా మరో టర్మినల్ ఏర్పాటు చేసారన్నారు. రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ జరుగుతోందని, వచ్చే సంవత్సరం ముగింపు లోగా రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేసే లక్ష ్యంతో [illegible] న్నామన్నారు. కాచిగూడ స్టేషన్‌లో రూ. 424 కోట్లతో ఆధునీకరణ పనులు కొనసాగుతు న్నాయని తెలిపారు. ఎంఎంటీఎస్ వంటి ఇతర సబర్బన్ ట్రైన్లు ఇక్కడ ఆగేలా, ఆధునికంగా పోటీ పడేలా హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను రూ. 26 కోట్లతో ఫస్ట్ ఫేజ్‌లో, అలాగే సెకండ్ ఫేజ్‌లో రూ. 10 కోట్లతో అప్రోచ్ రోడ్లు, కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మొత్తం రూ. 35 కోట్లతో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలి పారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో ప్రతి రోజు 62 సబర్బన్ ట్రైన్లు, ఎంఎంటి ఎస్ ట్రైన్లు ఆగుతు న్నాయని, హైదరాబాద్, నాంపల్లి, సికింద్రాబాద్, బోరబండ, ఫలక్‌నుమా వంటి స్టేషన్లకు ఈ స్టేషన్ నుంచి కనెక్టివిటీ ఉందన్నారు. ఇప్పుడు మరింత కనెక్టివిటీ, మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని అన్నారు. ప్రతిరోజు ఈ స్టేషన్ ద్వారా సుమారు 5,400 మంది ప్రయాణికులు సేవలు వినియోగించు కుంటున్నారని అన్నారు. ఆధునీకరణ అనంతరం ప్రయాణికుల సంఖ్య మరింత పెరగనుందని, 4 లిఫ్టులు, 2 ఎస్కలేటర్లు, ఆధునిక వెయిటింగ్ రూమ్స్, దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యా లతో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేపడుతున్నామన్నారు.

ఈ పనులన్నీ వచ్చే సంవత్సరం ఫిబ్రవరి లోపల ఫస్ట్ ఫేజ్, వెస్ట్ సైడ్ పనులు పూర్తవుతా యన్నారు. ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, టూరిజం వంటి విభాగాల ప్రయాణాలకు ఈ రైల్వే సేవలు జంట నగరాల్లో ఎంతో ఉపయోగపడ తాయని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్ష అని తెలిపారు. హైటెక్ సిటీ నుంచి ముంబై, కాజీపేట, విశాఖపట్నం వంటి స్టేషన్లకు వెళ్లే రైళ్లు దసరా సమయంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఇక్కడ ఆపడం జరిగిందన్నారు. సంక్రాంతి పండుగ సమయంలో సుమారుగా 16 స్పెషల్ ట్రైన్లు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఇక్కడ ఆగబోతున్నాయని, మరిన్ని సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో ట్రయల్ బేసిస్‌లో ఇక్కడ మరిన్ని రైళ్లు ఆపబోతున్నామని తెలిపారు. తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లతో పాటు కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం దాదాపుగా పూర్తయిందన్నారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల నుంచి కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉండేలా త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌ను యాదాద్రి వరకు పొడిగించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకోసం టెండర్లు జరుగుతు న్నాయన్నారు. తెలంగాణలో ఇప్పటికే వందశాతం రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరిగిందని, వైఫైతో పాటు ఇతర ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో నిర్మిస్తున్న రైల్వే మల్టీ మ్యా న్యుఫాక్చరింగ్ యూనిట్ (ఆర్‌ఎంయు) నిర్మాణ

# ఢిల్లీలో రెండోరోజూ కొనసాగిన ఈగల్ దాడులు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఈగల్ (పూర్వపు టి.నాబ్) పోలీసు బృందం వరుసగా రెండవ రోజూ నైజీ రియన్ డ్రగ్స్ స్మగ్లర్లపై దాడులు కొనసాగించింది. ఈ సందర్భంగా భారత్‌లో అక్రమంగా వుంటూ డ్రగ్స్ దందాలు చేస్తున్న 59 మంది నైజీరియన్ స్మగ్లర్లను పట్టుకోవడంతో పాటు వారి వద్ద నుంచి మూడున్నర కోట్ల రూపాయల విలువచేసే పలు రకాల మాదకద్రవ్యాలను, కొంత నగదును జప్తు చేశారు. ఈ డ్రగ్స్ ముఠాకు దేశ వ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్ వుందని తేలింది. నగరంలోని మల్నాడు రెస్టారెంట్, మహేంద్ర యూరివర్శిటీలో కొ న్ని నెలల క్రితం వెలుగు చూసిన డ్రగ్స్ రాకెట్‌పై విచారణ చేబట్టిన ఈగల్ పోలీసులు అందులో వెల్లడైన సమాచారం ఆధారంగా ఢిల్లీలో నైజీరియన్ల డెన్‌ను బట్టబయలు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా శుక్రవారం మీడియాకు వెల్లడించారు.

తెలంగాణలో డ్రగ్స్ మాఫియాను రూపుమాపేందుకు ఏర్పాటైన ఈగల్ విభాగం తెలంగాణతో సంబంధం కలిగివున్న ఇతర రాష్ట్రాల డ్రగ్స్ స్మగ్లర్లపై మరోసారి దాడులు చేబట్టింది. ఇంతకు ముందు రాజస్తాన్, యుపి, ఢిల్లీలలో దాడులు చేసి పలువురు స్మగ్లర్లను అరెస్టు చేసిన ఈగల్ పోలీసులు తా జాగా ఢిల్లీలో మరోసారి ఇదే తరహా దాడులకు దిగింది. కొన్ని నెలల క్రితం మల్నాడు రెస్టారెంట్, మహేంద్ర వర్సిటీలో వెలుగు చూసిన డ్రగ్స్ రాకెట్ దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. దీని వెనుక నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ల హస్తం వుందని తేలడంతో దీనిపై రంగంలో దిగిన ఈగల్ పోలీసులు పెద్ద బృందంతో ఢిల్లీలో కొన్ని రోజుల పాటు మకాం వేశారు. వీరికి ఢిల్లీ పోలీసులతో పాటు నార్కోటిక్ విభాగం అధికారులు, నోయిడా పోలీసులు కూడా సహకరించారు. ఇలా నాలుగు విభాగాల పోలీసులు ఢిల్లీలో బలంగా వేళ్లానుకున్న నైజీరియన్ స్మగ్లర్ల అడ్డాలపై దాడులకు దిగారు.

మొత్తం 20 అడ్డాలపై పోలీసు దాడులు జరగగా 59 మంది స్మగ్లర్లు పోలీసులకు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి 5340 ఎక్స్టాటసీ పిల్స్‌తో పాటు 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథంపెటమైన్‌ను జప్తు చేశారు. వీటి విలువ మూడున్నర కోట్ల రూపాయలు వు ంటుంది. దీంతో పాటు స్మగర్ల కోసం వున్న 59 మ్యూల్ ఖాతాలలో వున్న భారీ నగదును జప్తు చేశారు. దీంతో పాటు స్మగ్లర్ల తరపున వున్న మరో 107 బ్యాంకు ఖాతాలను జప్తు చేశారు. ఈ డ్రగ్స్ రాకెట్‌కు దేశ వ్యాప్తంగా రెండు వేల మందికి పైగా నమ్మదగ్గ కస్టమర్లు వున్నట్లు వెల్లడయ్యింది. నై జీరియన్ ముఠా తమ కస్టమర్లకు కొరియర్ల ద్వారా డ్రగ్స్‌ను అందించడం లేదా ఎంపిక చేసిన ప్రాంతాలలో వాటిని జారవిడవడం చేస్తాయి. ఇందు కోసం శ్రీమారుతి కొరియర్స్, డిటిడిసి, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్‌రాకెట్, ఇండియా పోస్ట్, డెలివరి, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ కొరియర్ కంపెనీలను స్మగ్లర్లు వాడుకున్నారు. హైదరాబాద్‌లో ఈ ముఠాకు కస్టమర్లుగా వున్నవారు సాయిగోపాల్, డానిష్, దానేశ్వరరావు, పవన్ టంగుటూరి, శేష్ చౌదరి, శివశేషాద్రి రావు, మని, మణిశంకర్ బాబి, నాగవర ప్రసాద్, సైఫ్ ఇబ్రహీం, సూర్య అన్నమనేని, సాగిరాజు దినేష్, సాయి సత్య రాం భాస్కర్, సి ద్ధం శశాంక్ సాగర్, అలి అని తేలింది. కాగా ఈగల్ పోలీసులు ఇదే సమయంలో గ్వాలియర్, వైజాగ్‌లలోనూ దాడులు నిర్వహించి మరికొందరిని అరెస్టు చేశారు.

కాగా ఢిల్లీలో దాడుల సందర్భంగా చాలాచోట్ల స్మగ్లర్లు తమ ఇళ్ల తలుపులను తీయకుంటే పోలీసులు వాటిని బద్దలు కొట్టారు. ఈ దాడులకు సహకరించిన నార్కోటిక్ బ్యూరో డిజి అనురాగ్ గుప్తా, డిడిజి నీరజ్ కుమార్ గుప్తా, ఢిల్లీ క్రైం స్పెషల్ సిపి దివేష్ చంద్ర శ్రీవాస్తవ్ తది తరులకు ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా కృతజ్ఞతలు తెలిపారు, ఈ తరహా దాడులు మరిన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షలు వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 28:** నీట్‌సూపర్ స్పెషాలిటీ రాత పరీక్షలను కేంద్ర ప్రభు త్వం వాయిదా వేసింది. నవంబర్‌లో జరగాల్సిన పరీక్షలు డిసెంబరు 26, 27 తేదీలకు వాయిదా పడ్డాయి. కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్ల డించిన వివరాల ప్రకారం.. దక్షి ణాది రాష్ట్రాల్లో వైద్యవిద్య పీజీ కోర్సు పరీ క్షలు, నీట్‌సూపర్ స్పెషాలిటీ పరీక్షలు ఒకేసారి రావడం వల్లనే నీట్‌సూపర్ స్పెషాలిటీ పరీక్షలు డిసెంబరుకు వాయిదా పడ్డాయి. ఈ రెండు పరీక్షలకు సమాయత్తం కాలేక విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని అందువల్ల వీటిని నెలరోజులపాటు వాయిదా వేయాలని కోరుతూ నరస రావుపేట ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు సెప్టెంబరు 8న కేంద్ర మంత్రి జెపి నడ్డాకు లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఆయన నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్‌తో సంప్రదించి పరీక్షలను వాయిదా వేస్తు న్నట్లు ప్రకటన జారీ చేశారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఆయన తాజాగా కృష్ణదేవరాయలుకు లేఖ రాశారు.

29-11pg10.qxd:29-11pg10.qxd 1/1/02 6:00 AM Page 1



# మహిళా క్రికెటర్ల వేలంతో ముంబయి బలోపేతం





## అత్యంత బలహీనంగా బెంగళూరు

## మారిన సీన్

**న్యూఢిల్లీ:** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం మెగా వేలంలో వివిధ ఫ్రాంచైజీలు తమ జట్లను బలోపేతం చేసే దిశగా ప్లేయర్లను కొనుగోలు చేశాయి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ బలోపేతం కాగా, అత్యంత బలహీనంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఉన్నాయి. ప్రధానంగా ముంబై, బెంగళూరుతో పాటు, ఉత్తరప్రదేశ్ వారియర్స్, గుజరాత్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఈ వేలంలో పాల్గొని తమ జట్లను పునర్నిర్మించుకున్నాయి. 2 టైటిళ్లను గెలుచుకున్న ముంబై ఇండియన్ వేలంకు ముందు తమ స్టార్ ఆటగాళ్లను నిలుపుకుంది. స్కైవర్‌బ్రంట్, హర్మన్‌ప్రీత్ కౌర్, హేలీ మాథ్యూస్, అమంజోత్ కౌర్, జి. కమలినిని నిలుపుకొంది. రూ.5.75 కోట్లకు ముంబై న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కెర్‌ను రూ.3 కోట్లకు కొనుగోలు చేయడం ద్వారా వేలం ప్రారంభించింది. ఇక ముంబై షబ్నిమ్ ఇస్మాయిల్‌ను తిరిగి తీసుకుంది. ఢిల్లీ కోట దుర్భేద్యంగా ప్లాన్ చేసింది. మహిళల ఐపీఎల్ చరిత్రలో 3 ఫైనల్స్‌లోనూ ఆడిన ఢిల్లీ రూ.5.70 కోట్ల పర్స్‌తో వేలంలోకి వచ్చినా వారి కెప్టెన్ మెగ్ లానింగ్‌ను నిలుపుకోవడంలో విఫలమైంది. అయితే రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసిన దక్షి ణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ వచ్చే సిరీస్‌లో కెప్టెన్‌గా వ్యవహరించే వీలుంది. జెమిమా రోడ్రిగ్స్, షఫాలి వర్మ, అన్నా బెల్ సదర్లాండ్, మారిజాన్ కాప్, నిక్కీ ప్రసాద్‌లో ఒకరిని వైస్ కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉంది. లారాతో పాటు, ఢిల్లీ స్నేహ రానాను రూ.50 లక్షలు, హెన్రీని రూ.1.3 కోట్లకు, శ్రీచరణిని రూ.1.3 కోట్లకు కొనుగోలు చేసింది. యూపీ వారియర్స్ స్టార్ ఆటగాళ్లను కొనుగోలు చేసింది. ఢిల్లీ రూ.14.5 కోట్ల గరిష్ట బిడ్‌తో ప్రవేశించించి ఆల్ రౌండర్ దీప్తి శర్మతో ప్రారంభించింది. ఆర్టీఎం కింద దీప్తిని రూ.3.2 కోట్లకు, సోఫీ ఎక్లెస్టోన్‌ను సొంతం చేసుకుంది. ఈ రెండు పెద్ద కొనుగోళ్ల తర్వాత, మెగ్ లాన్నింగ్‌ను రూ.1.90 కోట్లకు దక్కించుకుని జట్టుకు ఒక ట్రంప్ కార్డ్‌ను జోడించింది. ఆస్ట్రేలియా ఫోబ్ లిచ్‌ఫీల్డ్‌ను ఉత్తరప్రదేశ్ రూ.1.2 కోట్లకు, కిరణ్ నవ్‌గిరేను రూ.40 లక్షల బేస్ ధరకు తన జట్టులోకి చేర్చుకుంది. ఆశా శోభనను కూడా రూ.1.1 కోట్లకు సొంతం చేసుకుంది. గుజరాత్ జెయింట్స్ రూ.9 కోట్లతో వేలంలోకి ప్రవేశించి ఆష్లీ గార్డ్నర్, బెత్ మూనీ, సోఫీ డివైన్, రేణుకా సింగ్, భారతి ఫుల్మాలి చుట్టూ తమ జట్టును నిర్మిస్తున్నారు. మెగా వేలానికి ముందే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ స్మృతి మంధాన, రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్, ఎల్లీస్ పెర్రీలను నిలుపుకుంది. రూ.6.15 కోట్ల తో మెగా వేలంలోకి ప్రవేశించిన అనేక మంది ఆటగాళ్లను తన జట్టులోకి చేర్చుకుంది. సోఫీ డివైన్‌పై ఆసక్తి చూపింది. కానీ గుజరాత్ జెయింట్స్ బిడ్‌ను గెలుచుకుంది.

## ఖేలో ఇండియాలో భవ్యకు ఏడవ స్వర్ణం



**న్యూఢిల్లీ:** ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్-2025లో జైన్ యూనివర్సిటీకి చెందిన స్విమ్మర్ భవ్య సచ్‌దేవా ఈత విభాగం వ్యక్తిగత ఈవెంట్లలో గోల్డెన్ డబుల్‌ను గెలుచుకుంది. మరియు మహిళల 4+100 మెడ్లీ రిలేలో ఒక స్వర్ణాన్ని జోడించింది. దీంతో ఆమె మొత్తం సంఖ్య ఏడుకు చేరుకుంది. పోటీలోని మొదటి రెండు రోజుల్లో ఒక వ్యక్తిగత, ఒక రిలే స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న భవ్య నేటి పోటీలో మహిళల 800 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో 9:37.41 సెకన్లతో తన బంగారు పతక మార్చ్‌ను ప్రారంభించింది. కొన్ని నిమిషాల తర్వాత పూల్‌కు తిరిగి వచ్చి 200 మీటర్ల ఫ్రీస్టైల్ ఈవెంట్‌ను 2:13.55 సెకన్ల సమయంతో గెలుచుకుంది. ఇక ఆర్చర్లు అన్షిక కుమారి మరియు దేవాంగ్ గుప్తా వరుసగా పురుషులు, మహిళల రికర్వ్ ఫైనల్స్‌ను గెలుచుకున్నారు. మహిళల రికర్వ్ ఫైనల్‌లో అన్షిక 6-2 తేడాతో పంజాబ్ విశ్వవిద్యాలయం యొక్క సృష్టి జైస్వాల్‌ను ఓడించగా, పురుషుల రికర్వ్‌ఫైనల్‌లో శివాజీ విశ్వవిద్యా లయం యొక్క సాహిల్ షెలార్‌ను 6-4 తేడాతో ఓడించింది. టీమ్ ఈవెంట్‌లో లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ బాలికలు కురుక్షేత్ర యూనివర్సిటీని 6-0 తేడాతో ఓడించగా, పురుషులు శివాజీ యూనివర్సిటీని 6-2 తేడాతో ఓడించారు. అయితే అన్షిక మరియు గుప్తా రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్‌లో రాణి దుర్గావతి విశ్వవిద్యాలయకు చెందిన కార్తిక బిచ్‌పురియా మరియు దీపాంశు నందాతో ట్రైబ్రేకర్‌లో పరాజయం పాలయ్యారు. అలాగే లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీకి చెందిన రాజ్‌కన్వర్ సింగ్ సంధు 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్‌లో 29 పాయింట్లతో స్వర్ణం సాధించాడు, పంజాబ్ యూనివర్సిటీకి చెందిన దేవాన్ష్ వశిష్ఠపై కేవలం ఒక పాయింట్ తేడాతో విజయం సాధించాడు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో, యష్ వర్ధన్ ఫైనల్‌లో రాజస్థాన్‌లోని మణిపాల్ విశ్వవిద్యాలయం తరపున 252.7 స్కోరుతో గేమ్స్‌లో మొదటి బంగారు పతకాన్ని సాధించాడు.

## సుల్తాన్ అజ్లాన్ షా కప్

# అగ్రస్థానంలో భారత్



**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్ పట్టికలో భారత్ న్యూజిలాండ్‌ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. ఇపోలో జరిగిన సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో న్యూజిలాండ్‌పై భారత్ 3-2 తేడాతో విజయం సాధించి, టోర్నమెంట్ పాయింట్లలో నెంబర్ 1గా అవతరించింది. అమిత్ రోహిదాస్ (4నిముషం), కెప్టెన్ సంజయ్ (32), సెల్వం కార్తీ (54) గోల్స్ చేయడంతో విజయం ఖాయమైంది, న్యూజిలాండ్ తరఫున జార్జ్ బేకర్ రెండుసార్లు (42,48) గోల్స్ చేశాడు. న్యూజిలాండ్ బలంగా ఆడింది, ఓపెనింగ్స్ కోసం ప్రారంభంలోనే పట్టుబట్టినా గోల్ చేయడానికి స్పష్టమైన ప్రయత్నాలను భారత్ అడ్డుకుంది. దీంతో పెనాల్టీ కార్నర్ లభించడంతో భారత్ తమ మొదటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. అమిత్ రోహిదాస్ 4వ నిమిషంలో శక్తివంతమైన డ్రాగ్‌ఫ్లిక్ ద్వారా భారత్‌ను ఆధిక్యంలో ఉంచాడు. ఆ తర్వాత కొద్దికాలానికే ఆధిక్యం దాదాపు రెట్టింపు చేసి మొదటి క్వార్టర్‌ను 1-0తో ముగించాడు. రెండవ క్వార్టర్‌లో న్యూజిలాండ్ స్కోరును సమం చేయడానికి కష్టపడింది. ఆట మధ్యలో వారికి పెనాల్టీ కార్నర్ లభించిని భారత్ డిఫెన్సివ్ యూనిట్ తమ ఆధిక్యాన్ని కాపాడుకుంది. రెండో అర్ధభాగాన్ని భారత్ జోరుగా ప్రారంభించి, ఆధిక్యాన్ని త్వరగా రెట్టింపు చేసుకుంది. కెప్టెన్ సంజయ్ 32వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి స్కోరును పెంచాడు. న్యూజిలాండ్ 42వ నిమిషంలో జార్జ్ బేకర్ గోల్ చేయడంతో స్కోరు 2-1తో ముగిసింది. బ్లాక్ స్టిక్స్ 48వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ నుండి బేకర్ మరో స్ట్రైక్‌తో స్కోరును 2-2తో సమం చేసింది. అయితే కార్తీకి 54వ నిమిషంలో క్లీన్‌గా ముగించి ఆధిక్యాన్ని 3-2 చేశాడు.

## అండర్ 19 ఆసియా కప్ టోర్నీకి..

# భారత్ జట్టు ఖరారు



### కెప్టెన్‌గా ఆయుశ్

### డిసెంబరు 14న భారత్-పాక్ పోరు

**న్యూఢిల్లీ:** అండర్ 19 ఆసియా కప్ టోర్నమెంట్‌కు భారత్ జట్టు ఖరారైంది. ఈ టీమ్‌కు ఆయుశ్ మాత్రేను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ మేరకు ఈ జట్టు వివరాలను శుక్రవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. డిసెంబరు 12 నుండి 21 వరకూ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా అండర్ 19 ఆసియా కప్ టోర్నీ నిర్వహించనున్నారు. వన్డే ఫార్మాట్లో నిర్వహించే ఈ ఈవెంట్లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ ఎ నుండి భారత్, పాకిస్తాన్, క్వాలిఫయర్ 1 విజేత, క్వాలిఫయర్ 3 విజేత పోటీపడనుండగా, గ్రూప్ బి నుండి బంగ్లాదేశ్; శ్రీలంక, అఫ్గనిస్తాన్, క్వాలిఫయర్ 2 విజేత రేసులో ఉన్నాయి. ఇక ఈ టోర్నీలో భారత్ డిసెంబరు 12న ఐసిసి అకాడమీ వేదికగా క్వాలిఫయర్ 1 విజేతతో తమ తొలి మ్యాచ్ ఆడుతుంది. ఇదే వేదికపై డిసెంబరు 14న దాయాది పాకిస్తాన్‌ను ఢీ కొట్టనుంది. అనంతరం అదే నెల 16న ది సెవెన్స్‌లో క్వాలిఫయర్ 3 విజేతతో తలపడనుంది. భారత్ జట్టులో ఆయుశ్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), వైభవ్ సూర్యవంశీ, యువరాజ్ గోహిల్, కనిష్క చౌహాన్, ఖిలాన్ ఎ పటేల్, నమన్ పుష్పక్, డి దిపేశ్, హెనిలన ఫటేల్, కిషషన్ కుమార్ సింగ్ (ఫిట్‌నెస్ ఆధారంగా), ఉద్ధవ్‌మోహన్, అరోన్ జార్జ్, స్టాండ్ బై ప్లేయర్లుగా రాహుల్ కుమార్, హేముంచుందేశన్, బీకే కిషోర్, ఆదిత్య రావత్ ఉన్నారు.

## సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్..

# సెమీఫైనల్లోకి తన్వీ, ఉన్నతి





**న్యూఢిల్లీ:** సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ 2025 టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన తన్వీ శర్మ, ఉన్నతి హుడా సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ట్రీసా జాలీ-అమ్సకరుణన్ కూడా చివరి నాలుగు స్థానాలకు చేరుకున్నారు. శుక్రవారం జరిగిన ఇంటర్నేషనల్ సూపర్ 300 టోర్నమెంట్‌లో టీనేజర్ తన్వి శర్మ తన మంచి ఫామ్‌ను కొనసాగించింది. 16 ఏళ్ల ఆమె హాంకాంగ్‌కు చెందిన సిన్ యాన్ హ్యాపీ లోపై 21-13, 21-19 తేడాతో వరుస గేమ్‌లలో విజయం సాధించి ఈ సంవత్సరంలో తన రెండవ సూపర్ 300 సెమీఫైనల్‌కు చేరుకుంది. అలాగే ఉన్నతి హుడా కూడా ఆల్ ఇండియా క్వార్టర్ ఫైనల్‌లో రక్షిత రామ్‌రాజ్‌పై 21-15, 13-21, 21-16 మూడు గేమ్‌లతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్‌లో, మాజీ ప్రపంచ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్, మిథున్ మంజునాథ్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. వీరు శనివారం ఒకరితో ఒకరు పోటీ పడతారు. ట్రీసా జాలీ రెండు విభాగాల్లో సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఈ టోర్నీలో భారత కొత్త మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ట్రీసా జాలీ-హరిహరన్ అంసకరుణన్‌కూడా సెమీఫైనల్‌కు చేరుకున్నారు. వారు ఆస్ట్రేలియా జంట అండికా రామదియన్స్యా-నోజోమి షిమిజులను వరుస గేమ్‌లలో 21-18, 21-14 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

# భారత్ జిడిపి భళా!



### ఈసారి వృద్ధి రేటు 8.2శాతం నమోదు

### అంచనాలను మించి మెరుగైన వృద్ధి

**ముంబై, నవంబరు 28:** భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి రాణించింది. భారతదేశ జిడిపి భారీ పెరుగుదలను నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారతదేశ వృద్ధి రేటు సాధించింది. శుక్రవారం విడుదలైన తాజా అధికారిక గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 ముగిసే రెండవ త్రైమాసికంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 8.2 శాతంగా పెరుగుదల నమోదు చేసింది. ఆరు త్రైమాసికాల గరిష్ఠానాకి చేరింది. 2024 సెప్టెంబర్ త్రైమాసికంలో 5.6శాతం వృద్ధి చెందింది. ఇది ఏడు త్రైమాసికాలలో అత్యల్ప రేటు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 7.8శాతం నుంచి కోలుకుంది.

ప్రైవేటు మూలధన వ్యయం అంతంతమాత్రంగానే ఉన్నా... గ్రామీణ స్థాయిలో వినియోగం పెరగడం, ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల జిడిపి వృద్ధిలో కీలక భూమిక పోషించాయి. పండగ సీజన్‌కు ముందు కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి హేతుబద్ధీకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. సెప్టెంబరు 22న తగ్గించిన జిఎస్‌టి రేట్లు అమల్లోకి వచ్చాయి. దీనికితోడు పండుగ సీజన్ కొనుగోళ్లు కలిసొచ్చి దేశీయంగా వినియోగం పెరిగి వృద్ధికి ఊతం లభిస్తుందని ఆర్థిక వేత్తలు అంచనా వేశారు. కానీ జిఎస్‌టి రేట్ల ప్రభావం పూర్తిగా కనిపించకముందే మెరుగైన జిడిపి గణాంకాలు నమోదుకావడం గమనార్హం.

ముఖ్యంగా జిడిపిలో 14శాతం వాటా కలిగిన తయారీ రంగం 9.1శాతం వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది ఈ వృద్ధి 2.2శాతంగా ఉంది. భారతదేశ జిడిపి (స్థూల దేశీయోత్పత్తి) డేటా అనేది ఒక నిర్దిష్ట కాలంలో భారతదేశ సరిహద్దులలో ఉత్పత్తి చేసిన అన్ని వస్తువులు, సేవల మొత్తం ద్రవ్య విలువను సూచిస్తుంది. జిడిపి త్రైమాసిక అంచనాలను బెంచ్‌మార్క్ సూచిక పద్ధతిని ఉపయోగించి గణాంకాలను నిర్ధారిస్తారు, అంటే, గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే త్రైమాసికానికి అందుబాటులో ఉన్న అంచనాలను రంగాల పనితీరును ప్రతిబింబించే సంబంధిత సూచికలను ఉపయోగించి సంకలనం చేస్తారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుండి సేకరించిన డేటా ఈ అంచనాల సంకలనంలో విలువైన ఇన్‌పుట్‌లుగా పనిచేస్తుంది.

శుక్రవారం మూడీస్ రేటింగ్స్ 2025లో 7 శాతం జిడిపి విస్తరణ, వచ్చే ఏడాది 6.4 శాతంతో భారతదేశం అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వృద్ధికి సూచిక అని తెలిపింది. సెప్టెంబర్ చివరలో జిఎస్‌టి రేటు తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలు జోరుగా సాగడంతో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో భారతదేశ జిడిపి వృద్ధి 7.5 శాతం, అంతకంటే ఎక్కువకు చేరుకుంటుందని ఎస్‌బిఐ పరిశోధన నివేదిక అంచనా వేసింది. ఎన్‌ఎస్‌ఒ విడుదల చేసిన డేటా ప్రకారం, ఒక నిర్దిష్ట కాలంలో ఒక దేశ భౌగోళిక సరిహద్దులలో ఉత్పత్తి చేసిన తుది వస్తువులు, సేవల మొత్తం విలువను జిడిపి సూచిస్తుంది. జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఒ) డేటా ప్రకారం, 2025-26 ఆర్థిక సంవ త్సరం మొత్తం దేశ జిడిపి 8.2 శాతం చొప్పున పెరిగింది.

# పసిడి ధరలు పైపైకి



### ఔన్స్ 5,000 డాలర్లకు పెరిగే చాన్స్


### వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా

### ఆర్థిక సంక్షోభం, ఫెడ్ రేట్ల కోతలే కారణాలు

### గోల్డ్‌మన్ శాక్స్, జెపి మోర్గాన్ అదేమాట

**ముంబై, నవంబరు 28:** దేశీయంగానే కాక, అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ధరలు రోజురోజుకు పైపైకి ఎగబాకుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే బంగారం ధర ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. పైగా వచ్చే ఏడాది మరింత పెరిగి కొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజిసి) అంచనా వేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 5,000 డాలర్ల స్థాయికి చేరవచ్చని డబ్ల్యూజిసి సిఇఒ డేవిడ్ టైట్ జోస్యం చెప్పారు. గత అక్టోబరులో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర 4,381 డాలర్ల వద్ద ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ప్రస్తుతం 4,150 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రానున్న రోజుల్లో ఈ పరుగు కొనసాగి, వచ్చే ఏడాదిలో 5,000 డాలర్ల మార్కును తాకవచ్చని డేవిడ్ టైట్ అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉండటం, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా సంక్షోభంలోకి జారుకుంటుండటం వంటి అంశాలు బంగారం ధరకు మద్దతుగా నిలుస్తాయని టైట్ వివరించారు. దీనికి తోడు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున పసిడిని కొనుగోలు చేయడం, జపాన్‌లో అధిక ద్రవ్యోల్బణం కూడా బులియన్ మార్కెట్‌కు కలిసొస్తాయని ఆయన పేర్కొన్నారు. కేవలం డబ్ల్యూజిసి మాత్రమే కాదు, గోల్డ్‌మన్ శాక్స్, జెపి మోర్గాన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు సైతం వచ్చే ఏడాది బంగారం ధర 5,000 డాలర్లకు చేరుతుందని గతంలోనే అంచనాలు విడుదల చేయడం గమనార్హం.

## స్విస్ బ్యాంక్ ఖాతాలపై ఐటీ నజర్




**న్యూఢిల్లీ, నవంబరు 28:** విదేశాల్లో ప్రధానంగా స్విస్‌బ్యాంకుల్లో బడాబాబులు దాచుకున్న సొమ్ముపై ఐటీశాఖ ఆరా తీస్తోంది. స్విట్జర్లాండ్‌తోసహా పలు దేశాలతో కుదిరిన సమాచార మార్పిడి ఒప్పందం (ఎఇఓఐ) ఆధారంగా విదేశాల్లో లెక్కచూపని ఆస్తులు కలిగిన 24,678 మందిని ఐటీశాఖ అధికారులు గుర్తించింది. వీరికి విదేశాల్లో సుమారు రూ.29,208 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఆస్తులతో పాటు వీరు దాదాపు రూ.1,089.88 కోట్ల విదేశీ ఆదాయాన్నికూడా తమ ఐటీ రిటర్న్‌లలో చూపలేదని అధికారులు గుర్తించారు. విదేశాల నుంచి అందిన సమాచారాన్ని, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైల్ చేసిన రిటర్న్‌లతో పోల్చి చూడటం ద్వారా ఈ బడాబాబుల గుట్టు రట్టయింది. ఈ జాబితాలో పలు ప్రముఖ కంపెనీల ఉన్నతోద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ లోగా సవరించిన ఐటీ రిటర్న్‌లు దాఖలు చేయాలంటూ త్వరలోనే వీరందరికీ నోటీసులు జారీ చేసింది.

# స్వల్ప నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

### పరిమిత శ్రేణిలోనే సాగిన ట్రేడింగ్



**ముంబై, నవంబరు 28:** ప్రపంచ దేశాల ఆర్థిక మందగమనం దేశీయ స్టాక్ మార్కెట్లపై పడింది. దీంతో శుక్రవారం ఫ్లాట్‌గా ముగిశాయి. మిశ్రమ అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో రోజంతా సూచీలు పరిమిత శ్రేణిలోనే కదలాడాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 13.71 పాయింట్లు స్వల్పంగా నష్టపోయి 85,706.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 12.6 పాయింట్లు క్షీణించి 26,202.95 వద్ద ముగిసింది. రోజంతా నిఫ్టీ 26,190 నుంచి 26,281 పాయింట్ల మధ్యే ట్రేడ్ అయింది. సెన్సెక్స్ షేర్లలో హిందుస్థాన్ యూనిలీవర్ (హెచ్‌యుఎల్), సన్ ఫార్మా, మహీంద్రా మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభపడి మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. మరోవైపు, పవర్ గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టపోయి సూచీలపై ఒత్తిడి పెంచాయి. రంగాల వారీగా మిశ్రమ స్పందన కనిపించింది. నిఫ్టీ ఐటీ, రియల్టీ, ఆయిల్ గ్యాస్ సూచీలు 0.69 శాతం వరకు నష్టపోయాయి. అయితే, నిఫ్టీ ఆటో 0.62 శాతం, నిఫ్టీ ఫార్మా 0.59 శాతం మేర లాభపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.11 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.27 శాతం చొప్పున నష్టపోయాయి. అమెరికా బాండ్ లాభాలు తగ్గడం, దేశీయ సంస్థాగత మదుపరుల నుంచి కొనుగోళ్ల మద్దతు కొనసాగడం సానుకూలంగా ఉన్నప్పటికీ, రూపాయి విలువలో అస్థిరత, కొన్ని బ్యాంకు కౌంటర్లలో లాభాల స్వీకరణ కారణంగా ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించారని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

## పాక్ పౌరులకు వీసాలు నిలిపివేసిన యుఎఇ

**లండన్, నవంబరు 28:** పాకిస్థాన్ పౌరులకు వీసాల జారీని నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ప్రకటించింది. యూఎఇకి వచ్చిన తర్వాత పాకిస్థానీలు భిక్షాటన, నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణాలతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం యుఎఇ కేవలం దౌత్య, బ్లూ పాస్‌పోర్ట్‌లు ఉన్నవారికి మాత్రమే వీసాలు మంజూరు చేస్తోంది. చాలా తక్కువ మందికి, అది కూడా ఎన్నో ఇబ్బందుల తర్వాత వీసాలు లభిస్తున్నాయని సెనేటర్ సమీనా ముంతాజ్ జెహ్రీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల కార్యదర్శి సల్మాన్ చౌదరి స్వయంగా ధ్రువీకరించారు. సెనేట్ మానవ హక్కుల కమిటీ సమావేశంలో సల్మాన్ చౌదరి మాట్లాడుతూ..యుఎఇ విధించిన ఈ నిషేధాన్ని తొలగించడం చాలా కష్టమని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాలు, ముఖ్యంగా దుబాయ్, అబుదాబి పాకిస్థానీ ఉద్యోగార్థులకు ప్రధాన గమ్యస్థానాలు. ఏటా 8 లక్షల మందికి పైగా పాకిస్థానీలు గల్ఫ్ దేశాలకు వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటారు.

# ఆసియాలో టాప్- 3



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఆసియాలో అత్యంత శక్తిమంతమైన దేశాల జాబితాలో భారత్ తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత థింక్‌ట్యాంక్ 'లోవీ ఇన్‌స్టిట్యూట్' విడుదల చేసిన 'ఆసియా పవర్ ఇండెక్స్ 2025' లో భారత్ మూడో ర్యాంకును కైవసం చేసుకుంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలోనిలవగా, చైనా రెండో స్థానంలో ఉంది. నాలుగు, ఐదు స్థానాల్లో జపాన్, రష్యాలున్నాయి. పాకిస్తాన్ 16వ స్థానంలో ఉంది. ఆసియాలోని 27 దేశాలు, ప్రాంతాల సమగ్ర శక్తిసామర్థ్యాలను అంచనావేస్తూ లోవీ ఇన్‌స్టిట్యూట్ ఏటా ఈ నివేదికను విడుదల చేస్తుంది. సైనిక సామర్థ్యం, ఆర్థిక సంబంధాలు, దౌత్యపరమైన పలుకుబడి, సాంస్కృతిక ప్రభావం వంటి 8 అంశాల పరిధిలోని 131 సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లను కేటాయించారు. ఈఏడాది భారత్ 40 పాయింట్ల స్కోరుతో తన ర్యాంకును పదిలం చేసుకోవడమే కాకుండా, తొలిసారిగా మేజర్ పవర్ హోదాను అందుకుంది. కరోనా మహమ్మారి తర్వాత బలమైన ఆర్థిక పునరుజ్జీవనం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ప్రాబల్యం, సైనిక సామర్థం మెరుగుపడటం వంటి కారణాలతో భారత్ శక్తి పెరిగిందని లోవీ ఇన్‌స్టిట్యూట్ తన నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ ముందున్నప్పటికీ, చైనాతో మాత్రం ఇంకా చాలా వ్యత్యాసం ఉందని నివేదిక స్పష్టంచేసింది. ఈ జాబితాలో 81.7 స్కోరుతో అమెరికా తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండగా, 73.7 స్కోరుతో చైనా రెండో స్థానంలో నిలిచి అమెరికాతో అంతరాన్ని తగ్గించుకుంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# కురసాలను కలిసిన పద్మావతి, మల్లేశ్వరి

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

విశాఖపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబుని వైఎస్ఆర్సిపి మహిళా రాష్ట్రప్రధాన కార్యదర్శి బెందాళం పద్మావతి వైఎస్ఆర్సిపి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి మంచా నాగమల్లేశ్వరిలు మర్యాదపూర్వకంగా కలిసారు.

# జాబ్ మేళాలను యువత [illegible] వాలి




జాబ్ మేళా ప్రారంభత్సవ కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్

## భక్తులతో కిటకిటలాడిన 'కనకమహాలక్ష్మి' ఆలయం

అమ్మవారికి పసుపు, కుంకుమ కానుకలు సమర్పించుకున్న అత్యధిక భక్తులు





విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త:

మార్గశిర మాసోత్సవాన్ని పురస్కరించుకుని బురుజు పేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి శుక్రవారం కూడా భక్తులు పోటెత్తారు. వేకువజామునుంచే ఆలయం వద్ద పెద్ద ఎత్తున క్యూ కట్టారు. అమ్మవారిని దర్శించుకుని విశేష పంచామృతాభిషేకం, పసుపు, కుంకుమ, పాలు, జలాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు. పూజ అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న మండపంలో ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ఈవో కె.శోభారాణి, ఏఈఓలు రాజేంద్రకుమార్, ఆనందకుమార్, ఈఈ రమణ తదితరుల పర్యవేక్షణలో చర్యలు చేపట్టారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉచిత దర్శనాలతో పాటు ప్రత్యేక 10వ పేజీలో

# వచ్చే నెల 23, 24న విశాఖలో పీసా మహోత్సవ్

**వేదికల గుర్తింపు, ప్రాథమిక అంశాలపై చర్చించిన కేంద్ర, రాష్ట్ర అధికారుల బృందం -పంచాయతీ రాజ్ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ కమిషనర్ కృష్ణతేజ హాజరు**




## పట్టణాలు అభివృద్ధి దిశగా..
# రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు

**రాష్ట్రంలో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) అమలుకు నిర్ణయం -ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

పట్టణాలు అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముఖ్య అడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూ సీ ఎఫ్) పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రభుత్వం శుక్రవారం కీలక ఉత్తర్వులు విడుదల చేసింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ అమలు కోసం ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ను రాష్ట్ర నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, నగరాలను గ్రోత్ హబ్లుగా అభివృద్ధి చేయడం, క్రియేటివ్ రీడెవలప్మెంట్ వంటి రంగాల్లో కొత్త ప్రాజెక్టులకు ఈ నిధి ఉపయోగపడుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టలలో 25% నిధులు, బ్యాంకులు /బాండ్లు /పీపీపీ మోడల్ ద్వారా 50%, రాష్ట్ర ప్రభుత్వం 25% నిధులు అందిస్తుంది. ఈ పథకం 'ఎస్ఎన్ఎ- స్పర్శ' ప్లాట్ఫారమ్ ద్వారా అమలు చేయబడుతుంది. ఈ పథకం కోసం ప్రత్యేకంగా కొత్త హెడ్ అఫ్ అకౌంట్ ను సృష్టిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని నగరాల అభివృద్ధికి కొత్త దిశగా దారితీస్తుందని ప్రభుత్వం వివరించింది.

# స్క్రబ్ టైఫస్ బ్యాక్టీరియా కలకలం

**26 జిల్లాలో పాజిటివ్ కేసులు నమోదు -స్క్రబ్ టైఫస్ అనేది నల్లిని పోలిన చిన్న కీటకం -ఈ కీటకం కుడితే శరీరంపై నల్లని మచ్చ, దద్దుర్లు**





విశాఖపట్నం ,నవంబర్28 ప్రభాతవార్త

స్క్రబ్ టైఫస్ జ్వరాల కేసులు రాష్ట్రంతో పాటు నగరంలో కూడా పెరుగుతున్నాయి. స్క్రబ్ టైఫస్ అనేది నల్లిని పోలిన చిన్న కీటకం. రికెట్సియా కుటుంబానికి చెందిన చెందిన ఓరియంటియా సట్సుగముషి అనే బ్యాక్టీరియా వల్ల ఈ జ్వరాలు వస్తున్నాయి. ఈ కీటకం కుడితే శరీరంపై నల్లని మచ్చ, దద్దుర్లు ఏర్పడతాయి. వారం పదిరోజుల తరువాత జ్వరం, వణుకు, తలనొప్పి, కండరాల నొప్పులు, జీర్ణసమస్యల రూపంలో ఇన్ ఫెక్షన్ బయటపడుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే తీవ్ర శ్వాస సంబంధిత సమస్యలు మెదడు, వెన్నుముక ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది. ఈ బ్యాక్టీరియా వలన విశాఖపట్నంలో వందమంది వరకూ కేసులు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ వ్యాధిన పడినవారికి సాధారణ యాంటీబయాటిక్స్తో వ్యాధి నయమయ్యే అవకాశం ఉంది. కానీ సకాలంలో గుర్తించకపోతే తీవ్ర పరినామాలు చూసే అవకాశం ఉంది. ఈ కీటకంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు తెలుపుతున్నారు.

## 9 మంది లబ్ధిదారులకు
# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎంపీ శ్రీభరత్

ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖ పార్లమెంట్ పరిధికి చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు శుక్రవారం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బత్తుల గౌతమ్ కు రూ.63,824లు, గుమ్మడి అనిల్ కుమార్కు రూ.73,541లు, ఈసారపు హన్సిక థెరిసాకు రూ.43,451లు, బెళగాం వర ప్రసాద్కు రూ.95,900లు, సయీద్ యాసిన్ కు రూ.50,205లు, కళ్ళా శ్రీనుకు రూ.10,000లు, ఉమ్మడి అమలాకు రూ.31,187లు, బీసపు సుజాత కు రూ.23,920లు, సబ్బిశెట్టి అనూషకు రూ.2.5 లక్షలు ఎంపీ శ్రీభరత్ అందజేశారు. ఎంపీ శ్రీభరత్ ప్రత్యేక చర్యల ఫలితంగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద సబ్బిశెట్టి అనూషకి రూ.2.5 లక్షలు మంజూరు చెయ్యడం విశేషం. విశాఖ ప్రజలకు అవసరమైన వైద్య సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తున్న మతుకుమిల్లి శ్రీభరత్ ప్రయత్నాలకు విశాఖ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## అత్యంత వైభవంగా
# సింహాద్రప్పన్న నిత్య కల్యాణం



సింహాచలం, నవంబర్ 28, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి నిత్య కల్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## జాబ్ మేళాలను యువత ..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (డిప్లాయిమెంట్ అఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్) ఆఫీసర్ టి.చాముండేశ్వర రావు ఆధ్వర్యంలో పాత జైలు రోడ్డు, విశాఖ గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్‌లో శుక్రవారం ఎంపీ ఎం.శ్రీభరత్, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ, ఈ జాబ్ మేళా ప్రారంభానికి రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించమని ఆదేశాలు ఇచ్చిందని వివరించారు. యువత వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఐటీ, ఆటో మొబైల్, కెమికల్ ఫార్మసీ కంపెనీలు ఉద్యోగాలు అవకాశాలు కల్పించనున్నాయన్నారు. అన్ని కంపెనీలు వారు మంచి జీతాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత 5,6 సంవత్సరాలుగా యువతకు ఉద్యోగ సాధనలో స్టేబిలిటీ కనబడటం లేదన్నారు. యువత జాయిన్ అయి మరల కంపెనీలు మారిపోతున్నారని వివరించారు. అందువలన కంపెనీలు వారి అవసరం మేరకు కావలసిన సంఖ్యలో మాత్రమే అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఎంపికైన వారికి కంపెనీలు మరలా డిస్కిల్, నైపుణ్యంలో ట్రైనింగ్ ఇస్తున్నారన్నారు. ప్రతి కంపెనీకి వచ్చి పని చేసే సామర్థ్యం కలిగినవారు అవసరమన్నారు.గత జాబ్ మేళాలో 700 మంది పాల్గొంటే 240 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన యువత ను కోరారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ నియోజకవర్గంలో రెండవ జాబ్ మేళా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే ధ్యేయంతో ఉందన్నారు. వచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని, అవకాశాన్ని ఎవరు వదులుకోవద్దు అని పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. వచ్చిన వారందరికి ఉద్యోగాలు లభించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారన్నారు. జాబ్ మేళాకు ఏర్పాట్లు చేసిన స్కిల్ డెవలప్మెంట్ అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ఉమెన్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి తదితరులతో పాటు జాబ్ మేళా లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ..

9వ పేజీ తరువాయి..

క్యూ లైన్లను ఏర్పాటు చేయడమే కాకుండా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ప్రసాద విక్రయ కౌంటర్లు ఏర్పాటు చేశారు. వీఐపీ, ప్రజాప్రతినిధులు సిఫార్సుల మేరకు వచ్చే భక్తుల కోసం సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి ప్రవేశాలు కల్పించారు. వివిధ సేవా గ్రూప్ కు చెందిన వాలంటీర్లు ఉచిత సేవలు అందించారు. దేవస్థానం కార్యాలయం, విక్టోరియా ఆసుపత్రి, రీడింగ్ రూమ్ వద్ద ఉచిత వైద్య శిబిరాలు అందుబాటులో వుంచారు. దాదాపు 600 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## వచ్చే నెల 23, 24న విశాఖలో పీసా మహోత్సవ్

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త:

పీసా (ది పంచాయతీస్ ఎక్స్టెన్షన్ టు షెడ్యూల్ ఏరియాస్) 1996 చట్టం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వచ్చే నెల 23, 24వ తేదీల్లో విశాఖ వేదికగా పీసా మహోత్సవ్ వేడుకను నిర్వహించనున్నట్లు కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ వెల్లడించారు. వారి నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర అధికారుల బృందం శుక్రవారం ఉదయం స్థానిక గ్రాండ్ బే హోటల్లో ప్రాథమికంగా భేటీ అయ్యింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జట్పీ సీఈవో, డీపీవో, క్రీడా అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు హాజరు కాగా ముక్తాశేఖర్, కృష్ణతేజలు పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పోర్టు స్టేడియంలో ప్రధాన కార్యక్రమాలు, 23న బీచ్ రోడ్లో 10కె మారథాన్**

పీసా మహోత్సవ్ రెండు రోజుల పాటు జరగనుందని, సుమారు 10 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు, కళాకారులు విచ్చేస్తున్నారని తెలిపారు. ఖేలో ఇండియా ఆధ్వర్యంలో పది మహిళా, పది పురుష జట్లు కబడ్డీ పోటీల్లో భాగస్వామ్యమవుతాయని, ఇతర క్రీడా పోటీలు కూడా ఉంటాయని చెప్పారు. పోర్టు స్టేడియంను వేదికగా నిర్ణయించామని, అక్కడ అన్ని రకాలుగా అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇండోర్, ఔట్ డోర్ స్టేడియాల్లో కార్యక్రమాలు కొనసాగుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, అధికార ప్రముఖులు హాజరవుతారని వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 23న గానీ, 24న గానీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతారని కృష్ణతేజ ఈ సందర్భంగా తెలిపారు. మహోత్సవ్ లో భాగంగా 23వ తేదీ ఉదయం 6 గంటలకు ఆర్కే బీచ్ నుంచి పది కిలో మీటర్ల మేర మారథాన్ నిర్వహించనున్నామని పేర్కొన్నారు. 22వ తేదీ నుంచే క్రీడా పోటీలు ప్రారంభమై కొనసాగుతాయని, 24వ తేదీ ఉదయం నుంచి గ్రామ స్వరాజ్య పేరుతో వర్క్ షాప్ లు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని వివరించారు. అదే రోజు ఈ-బుక్ లాంచింగ్ కూడా ఉంటుందని చెప్పారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ముక్తాశేఖర్, కృష్ణతేజలు సూచించారు. బ్రాండింగ్ కు సంబంధించిన చర్యలు తీసుకోవాలన్నారు. మారథాన్ లో పాల్గొనే వారికి ఇచ్చేలా టీ-షర్టులు రూపొందించాలని, విస్తృత ప్రచారం కల్పిస్తూ ఎక్కడికక్కడ హోర్డింగులు, ఎలక్ట్రానిక్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు, సంబంధిత అధికారులకు సూచించారు.

## ఘనంగా శ్రీ కాలభైరవాష్టమి పూజలు

విశాఖపట్నం నవంబర్ 28 ప్రభాతవార్త



జిల్లా కోర్టు సమీపాన భానోజీనగర్లో వేంచేసి ఉన్న శ్రీ కాలభైరవ స్వామి వారికి కాలభైరవాష్టమిని ఆలయ అర్చకులు గోపాలోపాధ్యాయ సత్య జగన్నాథ శర్మ వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలభైరవ స్వామివారి కి పంచామృత అభిషేకం, హరిద్ర, కుంకుమ, గంధ, భస్మ అభిషేకాలు నిర్వహించి తదుపరి విశేష అలంకరణ చేసి శాస్త్రోక్తంగా అష్ట భైరవ హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంతవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదాలు రక్షలను అందజేశారు.

## కోరమాండల్ సంస్థ సేవలు ప్రశంసనీయం


గాజువాక,నవంబర్ 28,ప్రభాతవార్త



కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సహకారంతో ఈ నెల నవంబర్ 16వ తేదీన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని జీవీఎంసీ 58వ వార్డు ములగాడ గ్రామ పరిధిలో నిర్వహించారు. సుమారు 330 కంటి రోగులకు ఉచిత కంటి పరీక్షలు, మందులు, కళ్ళద్దాలు అందజేశారు. అందులో భాగంగా సుమారు 21 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని డాక్టర్ల తెలుపగ వారికి వాసన్ కంటి ఆసుపత్రి ద్వారా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సహకారం ఏర్పాట్లు పూర్తి చేసి నేత్ర వైద్య చికిత్సకు తరలించారు. దీంతో తమకు అన్ని విధాలుగా కోరమాండల్ సంస్థ ఆదుకుంటుందని ములగాడ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియచేశారు.

## మాధవధార తోటలలో చెట్లకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

మాధవధార, నవంబర్ 28,ప్రభాతవార్త



మాధవధారలో గల జలధారకు వెళ్లే మార్గంలో మాధవధార నుంచి ఉడా కాలనీకి వెళ్లే దారిలో ఉన్న తోటలలో ఉన్న చెట్లకు, వృక్షాలకు శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియని కొందరు వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో దట్టమైన పొగ,పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. అదే సమయంలో అటుగా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ఓ రవి చూసి సంఘటన స్థలం చేరుకొని ప్రమాదం గ్రహించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలం చేరుకుని మంటలను అదుపులో తీసుకొని వచ్చారు. మంటలు అదుపులోకి రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమయానికి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు. అయితే జలధార వద్ద అల్లరి మూకలు మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు చేయడం జరుగుతుందని పోలీసులు బీట్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి

గాజువాక,నవంబర్ 28,ప్రభాతవార్త :



మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మెయిన్‌గేట్ సమీపంలోని పూలే విగ్రహానికి శుక్రవారం బీసీ కులాల నాయకులు, రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే. మహిళా విద్యా వ్యాప్తికి మార్గదర్శకుడైన ఆయన 1848లో పూణేలో దేశంలోని తొలి బాలికల పాఠశాలను స్థాపించి చరిత్ర సృష్టించారు. సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆ పాఠశాలలో సేవలందించారు. పూలే,అంబేద్కర్ ఆశయాలు నేటికీ ప్రజలకు ప్రేరణ" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ ఇంటక్ సెల్ నాయకులు గుంజా చింతయ్య, తుంగాం పద్మశాలి సంఘం నాయకులు నావాన సింహాచలం, కొల్లి కుంచారావు, అగనంపూడి పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు కోలిపాక అప్పారావు, నీలి రాంబాబు, పి.వి. రమణ, గండోలి పైడికొండ, గండోలి రామారావు, సెనెట్టి అప్పారావు, కట్ట రామారావు, డాక్టర్ రాజు, కాకి వీరాస్వామి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి ఆచార్య వెలమల సిమ్మన్న

### భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయులు -లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం తో మరింత ఖ్యాతి



విశాఖపట్నం, నవంబర్28, ప్రభాతవార్త

బహు గ్రంథకర్త....ప్రముఖ భాషా శాస్త్రవేత్త, సుప్రసిద్ధ విమర్శకులు.. విశిష్ట సాహితీవేత్త... ప్రఖ్యాత పరిశోధకులు.. ఉత్తమ అధ్యాపకులు, శతాధిక విమర్శనాత్మక వ్యాస రచయిత వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన గౌరవ ఆచార్యులు వెలమల సిమ్మన్న భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయులని.. ఎంతోమందికి మార్గదర్శకులని ఆంధ్ర విశ్వ కళా పరిషత్ తెలుగు విభాగం శాఖ అధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు.. నవ సాహితీ సంస్థ ఇంటర్నేషనల్ అధ్యక్షులు సూర్యప్రకాశ్ రావులు కొనియాడారు.. శుక్రవారం ఏయూ తెలుగు విభాగంలో వెలమల సిమ్మన్న ను వీరంతా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారము సిమ్మన్నకు ప్రకటించడం ఎంతో సంతోషదాయకమన్నారు.. ఇప్పటికే 250కు పైగా సంస్థలు ఆచార్య సిమ్మన్నను సత్కరించడం జరిగిందన్నారు.. భాషా బ్రహ్మగా భాషా విభూషణగా వెలమల సిమ్మన్న ఎనలేని ఖ్యాతి సాధించారన్నారు.. సిమ్మన్న రచించిన పుస్తకాలు ఎంతోమంది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటున్నట్లు చెప్పారు.. సిమ్మన్న పుస్తకాలు ఆచార్యులకు.. పరిశోధకులకు ..సాహితీ ప్రియులకు ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు.. అలాగే ఆంధ్ర విశ్వ కళా పరిషత్ లో తెలుగు విద్యార్థులకు తెలుగు భాషా చరిత్ర ..తెలుగు సాహిత్య చరిత్ర.. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు ఇలా ఎన్నో పుస్తకాలు ఉపయోగకరంగా ఉండటంతో పాటు గ్రూప్ వన్ ..గ్రూప్ టు.. పరీక్షలు రాసే అభ్యర్థులకు కూడా ఎంతగానో ఇవి దోహదం చేస్తున్న యన్నారు.. ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి వారసుడుగా సిమ్మన్న ఎంతో ఖ్యాతి అర్జించారన్నారు.. అటువంటి మహోన్నతమైన ఆచార్యులను సత్కరించుకోవడం ఎంతో ప్రశంసదాయకం అన్నారు... భాషా శాస్త్రవేత్తగా.. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయనకు ఎనలేని పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాయన్నారు... ఈ కార్యక్రమంలో.. ఏయూ పరిశోధక విద్యార్థి.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న నలుగురి అరెస్ట్.. 80 కిలోల గంజాయి స్వాధీనం



ఆనందపురం, నవంబర్ 28, ప్రభాతవార్త:

మండలంలోని వెల్లంకిలో నిషేధిత గంజాయిని తరలిస్తున్న నలుగురు వ్యక్తులను ఈగల్ టీమ్, ఆనందపురం పోలీసులు పట్టుకొని వారి వద్ద నుంచి 80 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆనందపురం పురం సిఐ వాసునాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెల్లంకి పంచాయితీ కంచరాపువారి కల్లాలు వద్ద గంజాయిని తరలిస్తున్న బోలెరో వ్యాన్ ఉన్నట్టు పోలీస్ ఈగల్ టీమ్‌కు సమాచారం అందింది. ఈ మేరకు వారు, ఆనందపురం పోలీస్‌లు వెళ్లి దాడి చేయగా అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరుకు చెందిన కొర్ర శ్రీను, జి.మాడుగుల మండలం నిర్మతి గ్రామానికి చెందిన దుఃఖరి రమణమూర్తి, గన్నారపుట్లకు చెందిన వంతల సూరిబాబు, తూర్పు గోదావరి జోళ్ల ప్రత్తిపాడు మండలం గ్రామానికి చెందిన సోమిశెట్టి లోవరాజు అనే నలుగురు వ్యక్తులు పట్టు బడ్డారు. వారిని విచారించగా ఒడిశా రాష్ట్రం మల్కాజ్ గిరి నుంచి బొలెరో వాహనంలో గంజాయిని అనకాపల్లి తరలిస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు వ్యాన్‌తో పాటు 80 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ నలుగురిని భీమిలి కోర్టుకు తరలించగా న్యాయమూర్తి వారికి 14 రోజులు రిమాండ్ విధించారు. కేసుని ఆనందపురం సిఐ వాసునాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

## పెద్ద అక్కిరెడ్డిపాలెం అభివృద్ధికి రూ.5.45 కోట్లు

### రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన



గాజువాక,నవంబర్ 28,ప్రభాతవార్త

జీవీఎంసీ68వ వార్డ్ పెద్ద అకిరెడ్డిపాలెం అభివృద్ధి దిశగా కీలకమైన ముందడుగు పడింది. మొత్తం రూ.5.45 కోట్ల వ్యయంతో చేపట్టబోయే రోడ్లు డ్రైన్ల అభివృద్ధి పనులకు శుక్రవారం ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌రావు,కార్పొరేటర్ గుడివాడ అనుష శంకుస్థాపన చేశారు. 68వ వార్డు పరిధిలో చేపట్టబోయే ప్రధాన పనులు రాంనగర్ వాటర్ బాడీ నుండి అక్కిరెడ్డిపాలెం వరకు డ్రెయిన్ నిర్మాణం,వివేకానంద కాలనీ నుండి గైల్ కంపౌండ్ వరకు రోడ్లు-డ్రైన్లు,గుడివాడ అప్పన్న కాలనీ అభివృద్ధి పనులు, కలికా నగర్ ప్రాంతంలో డ్రైన్లు, రోడ్ల నిర్మాణం ఈ ప్రాంతాల్లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ఈ పనులు కీలకమై నిలుస్తాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుడివాడ అనుష మాట్లాడుతూ "పెద్ద అకిరెడ్డిపాలెం నాలుగు దశాబ్దాలుగా తీవ్రమైన నేల కాలుష్యంతో నష్టపోయింది. గాజువాక ప్రాంతం నుండి వచ్చే కాలువనీరు, విశాఖ డెయిరీ వల్ల ఏర్పడిన కాలుష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు జివిఎంసి నిధులతో రూ.5.44 కోట్ల విలువైన కొత్త సీసీ డ్రెయిన్ నిర్మాణం ప్రారంభించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోంది" అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధే మా ప్రాధాన్యత. రోడ్లు, డ్రైన్లు, స్ట్రీట్‌లైట్లు, పార్కుల అభివృద్ధి వంటి మరిన్ని పనులను త్వరలో ప్రారంభించనున్నాం. ప్రజల సహకారంతో వార్డ్ ను పూర్తిగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తాము" అని అన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, పెద్దలు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ముగిసిన బిజేపి ఉత్తరాంధ్ర జోన్ మండల అధ్యక్షుల ప్రతిక్షణా తరగతులు

గాజువాక,నవంబర్ 28,ప్రభాతవార్త :



విశాఖపట్నం బోయపాలెం చిలుకూరి ఎస్టేట్ లో జిల్లా అధ్యక్షులు పరశురాంరాజు ఆధ్వర్యంలో జరిగిన బిజెపి ఉత్తరాంధ్ర జోన్ మండల అధ్యక్షుల ప్రశిక్ష తరగతులు రెండవ రోజు శుక్రవారం సాయంత్రంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, గౌరవ అతిథులుగా ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్.ఈశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి గాజువాక నుండి వెల్లిన రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు బృందం రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీకి సంబంధించిన పలు విషయాలు చర్చించామని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు,గాజువాక నియోజకవర్గం మండలం అధ్యక్షులు ఒమ్మి రంగనాయకులు,పేర్ల అప్పారావు,వరలక్ష్మి, పావని,అనిత,తాతారావు తదితరులు ఉన్నారు.

## ప్రోస్టేట్ క్యాన్సర్‌పై అవగాహన, నిర్ధారణ చికిత్స

ఆరిలోవ, నవంబర్ 28, ప్రభాతవార్త




మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టూట్ విశాఖలో ప్రోస్టేట్ క్యాన్సర్, అవగాహన, నిర్ధారణ చికిత్స పురుషులలో ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి వాటిపై కన్సల్టెంట్ రేడియేషన్ అంకాళ జిస్ట్ డాక్టర్ అభిలాష్ గవర్రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులలో ఈ సమస్య అధికంగా కనిపిస్తుందని, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు వంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటారని, ప్రోస్టేట్ క్యాన్సర్ లక్షణాలు బినైన్ ప్రోస్టాటిక్ హైపర్‌ప్లాసియా లక్షణాల మాదిరిగానే ఉంటాయన్నారు. ఈ రెండు సమస్యలు కూడా వృద్ధులలో కలిసి ఉండే అవకాశం ఉంది. రక్త పరీక్షలలో అధిక సీరం ప్రోస్టేట్-స్పెసిఫిక్ యాంటిజెన్ స్థాయిలు ఉన్నప్పుడు వైద్యులను సంప్రదిస్తారు. మూత్రాశయ నిరోధం, మూత్రంలో రక్తం, మెటాస్టాటిక్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించిన వ్యాధి లక్షణాలు ఎముకల నొప్పి, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పొత్తికడుపు నొప్పి వంటివి కనిపిస్తాయి. శస్త్ర చికిత్సకు అత్యంత సాధారణ పద్ధతుల్లో లాపరోస్కోపిక్ ఉపయోగించబడుతోంది. శిక్షణ పొందిన సిబ్బంది ద్వారా రోబోటిక్ అసిస్టెడ్ పెరుగుతున్న పద్ధతి. రేడియేషన్ థెరపీ, హార్మోన్ థెరపీతో కూడిన ఎక్స్‌టర్నల్ బీమ్ రేడియేషన్ థెరపీ ప్రోస్టేట్ క్యాన్సర్ లక్షణాలను కలిగి ఉంటే, ప్రారంభ నిర్ధారణ మెరుగైన ఫలితాలకు దారితీస్తుంది అని పేర్కొన్నారు.


## ఆరోగ్య రంగంలో 'అపోలో ఫార్మసీ' ముందంజ

ఆరిలోవ, నవంబర్ 28, ప్రభాతవార్త



ఆరోగ్య సేవలో నిబద్ధతకు నిదర్శనం 'అపోలో ఫార్మసీ'. దేశ నలుమూలలా విస్తరిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన అపోలో సరికొత్త మైలురాయికి చేరుకుని ముందంజలో నిలిచింది. అపోలో ఫార్మసీ నెట్‌వర్క్ ఇప్పుడు ఏడువేల దుకాణాలతో కొత్త అధ్యాయాన్ని సాధించింది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఏడు వేలవ దుకాణాన్ని ప్రారంభించడంతో ఇది సాకారం అయింది. ఈ సందర్భంగా అపోలో హెల్త్‌కో ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ శోభనా కామినేని, అపోలో ఫార్మసీ సీఈఓ పీ. జయకుమార్ మాట్లాడుతూ... భారతీయులలో ఎనభై శాతం మంది అపోలో ఫార్మసీకి నలభై నిమిషాల దూరంలోనే ఉంటున్నారని, రోజుకు పది లక్షలకు పైగా ఆర్డర్లు ఇస్తున్నామన్నారు. ఈ ఏడు వేలవ దుకాణం మైలురాయి ప్రజలు మా మీద ఉంచిన నమ్మకానికి ప్రతీక అన్నారు. యాక్సెస్‌ను మరింతగా పెంచడం, ఫార్మసీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంపై దృష్టి పెడతామన్నారు. అపోలోను మొదటి, అత్యంత నమ్మకమైన ఆరోగ్య భాగస్వామిగా నిలబెట్టడం మా లక్ష్యమన్నారు. అపోలో ఫార్మసీ దేశమంతటా 7,000 ఫార్మసీలతో అతిపెద్ద నెట్వర్క్ గా ఉందన్నారు. 50వేల పైగా ఉద్యోగులు, కోటికి పైగా 'అపోలో సర్కిల్' సభ్యులతో కూడి ఉందని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో మా కస్టమర్లను వంద మిలియన్లకు పెంచుతామన్నారు. అత్యుత్తమ నాణ్యత గల మందులు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడటం మా లక్ష్యమన్నారు.

## మహాత్మా జ్యోతిరావ్ పూలేకు జిల్లా కలెక్టర్ నివాళి



విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త:

మహాత్మా జ్యోతిరావ్ పూలేకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నివాళులర్పించారు. శుక్రవారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నౌరోజీ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జాతికి ఫూలే చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులని పేర్కొన్నారు. మహిళల కోసం, స్త్రీవిద్య కోసం విశేషంగా కృషి చేశారన్నారు. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించేందుకు తమవంతు ప్రయత్నాలు చేశారని, ఆయన అడుగుజాడలు అందరికీ ఆదర్శనీయమని, స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి, ఇతర అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలేకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## సేవాభావంతోనే నర్సింగ్ వృత్తిలో రాణింపు



విశాఖపట్నం, నవంబర్28, ప్రభాతవార్త

సహనం, సేవాభావంతో నర్సింగ్ వృత్తిని చేపట్టాలని అప్పుడే వృత్తిలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకో గలరని ఐఎన్‌హెచ్‌ఎస్ కళ్యాణి ప్రిన్సి పాల్ మాట్రాస్ కల్నల్ లలికుట్టిథా మస్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో బి.ఎస్సి.నర్సింగ్ (2025-2026) కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన నర్సింగ్ వృత్తి ప్రతిజ్ఞ మరియు లైటింగ్ ల్యాంప్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హజరయ్యారు. వైద్య ఆరోగ్య రంగం విస్తరిస్తున్న కొద్ది నర్సింగ్ వృత్తికి డిమాండ్ పెరుగుతోందని, ప్రపంచ వ్యాప్తంగా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. అబివృద్ధి చెందిన దేశాలలో నర్సింగ్ వృత్తికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ నర్సింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం గీతం లక్ష్యం అని పేర్కొన్నారు. రోగుల పట్ల సహనం ప్రేమతో వ్యవహరించేవారు నర్సింగ్ వృత్తిలో విజయం సాధిస్తారని తెలిపారు. రోగికి స్వస్తత చేకూరడంలో నర్సింగ్ సేవలూ ముఖ్యమైనవి అమె పేర్కొన్నారు. గీతం నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటే షన్ బాలు మాడ్లాడుతూ ఆంధ్ర, కేరళ, తమిళనాడు, ఒడిస్సా, మణిపూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచే కాక నేపాల్ వంటి దేశాల నుంచి వచ్చిన విద్యార్థినిలు తమ వద్ద నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారని వెల్లడిరచారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ అండ్ రీసెర్చి డీన్ డా.ఎస్.పి.రావు, జిమ్‌సర్ బయోకెమిస్ట్రి విభా గం అధిపతి డాక్టర్ విశ్వకళ్యాణ్, నర్సింగ్ సహాయ ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులు వృత్తిని అంకిత భావంతో చేపడతామని కొవ్వొత్తులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతల్కెన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## బిజినెస్ ఇన్నోవేషన్స్‌పై గీతం సదస్సు ముగింపు



విశాఖపట్నం, నవంబర్28, ప్రభాతవార్త

సుస్థిర సమాజ అభివృద్ధి కి సరికొత్త వాణిజ్య నమూ నాలు అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా ముగిసు సదస్సుకు ముఖ్యఅతిదిగా హజరై సర్టిఫికేట్‌లను అందజేశారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ప్రస్తుత కాంలంలో సరికొత్త వాణిజ్య నమూనాలు అందుబాటులోకి వస్తున్నామని తెలిపారు. స్టార్టప్ సంస్కృతి సహితం పెరుగుతోందని పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ మరియు నిర్వాహక కమిటి ఛైర్మన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు, అమెరికాలోని పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అనగప్ప గుణశేఖరన్, హంగ్‌కాంగ్ విశ్వవిద్యాలయం డిజిటెల్ ఇన్నోవేషన్ నిపుణుడు డాక్టర్ కె.ప్రసన్న, సదస్సు సహ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎన్.సాయి సుధాకర్ పాల్గొని ప్రసంగించారు. దేశ విదేశాల నుంచి నిపుణులు పెద్ద ఎత్తున ఈ సదస్సుకు హజరయ్యారు. ఈ సదస్సులో వాణిజ్యరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం, డిజిటల్ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం పై సహితం సదస్సులో చర్చించామని తెలిపారు.

## వచ్చే ఏడాదిలో అనకాపల్లి జిల్లాను బాల్యవివాహాల రహిత జిల్లాగా మార్చే లక్ష్యం

### సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్(సీడ్) సంకల్పం

అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త:



బాల్యవివాహాలను దేశవ్యాప్తంగా నిర్మూలించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విప్లవాత్మక 100 రోజుల తీవ్ర చర్య ప్రణాళికకు ప్రేరణగా, సీడ్ సంస్థ అన్ని విభాగాలతో చేయి కలిపి, కేవలం ఒక సంవత్సరంలోనే అనకాపల్లి జిల్లాను బాల్యవివాహాల రహిత జిల్లాగా ప్రకటించే సంకల్పాన్ని వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా 'బాల వివాహ ముక్త భారత్' ఒక సంవత్సరం పూర్తయ్యిన సందర్భంగా ప్రారంభించిన ఈ 100 రోజుల తీవ్ర అవగాహన ప్రచారం పాఠశాలలు, విద్యాసంస్థలు, వివాహాలు జరుగే ఆధ్యాత్మిక స్థలాలు, వివాహ సంబంధ సేవలందించే వారు, అలాగే పంచాయతీలు, మున్సిపల్ వార్డులను ముఖ్యంగా లక్ష్యం చేసుకుని, ఈ శతాబ్దాల నాటి బాల్యదోపిడీకి తెరదిద్దడమే రూపొందించబడింది. జిల్లా అంతటా ప్రతిజ్ఞా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అలాగే, బాల్యవివాహ నిషేధ చట్టం (ప్రోహిబిషన్ అఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్) గురించి సమాజానికి అవగాహన కల్పిస్తూ, బిడ్డల వివాహాల్లో పాలుపంచుకునే సేవలందిస్తున్నారు. గత కొన్నేళ్లుగా పోలీసు శాఖ, జిల్లా పరిపాలనతో కలిసి పనిచేస్తూ, సీడ్ ఎన్జీఓ సంస్థ గత ఏడాదిలోనే 155 బాల్యవివాహాలను అడ్డుకుందని సంస్థ డైరెక్టర్ వి. సన్యాసిరాజు అన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేడు విశాఖ రాక

### నేవీ డే ముందస్తు కార్యక్రమానికి హాజరుకానున్న పవన్

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త:



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలో నిర్వహించే నేవీ డే ముందస్తు కార్యక్రమాలకు హాజరు కానున్నారు. శనివారం సాయంత్రం సముద్రికలో ఈ కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. డిసెంబర్ 4న నేవీ డే. ఇందుకు సంబంధించి ముందస్తు కార్యక్రమాలు విశాఖలో చేపట్టారు. పవన్ కళ్యాణ్ శనివారం మధ్యాహ్నం 3 గం.కు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి షీలా నగర్, అటు నుంచి మారుతీ గ్రాండ్ మీదుగా ఈస్టర్న్ నావల్ కమాండ్ కు చేరుకుంటారు.


CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, POONAM BEN VINOD HALPANI W/O VINOD KUMAR MEGHJI HALPANI previously called POONAM R/O 12-13, SITARAM GARDENS, PHASE-5, SATTAVANIPALEM, STBL, PENDURTHI, VIZAG now changed my name from POONAM to POONAM BEN VINOD HALPANI. Henceforth I will be called as POONAM BEN VINOD HALPANI for all purposes. (Ro.No.32084)

★ I, PERICHARLA TEJASWINI D/O PERICHARLA SATCHIDANAND previously called PERICHARLA SRI SAI VENKATA DURGA TEJASWINI R/O D.NO. 37-11-10, PR GARDENS, INDUSTRIAL ESTATE, VIZAG now changed my name from PERICHARLA SRI SAI VENKATA DURGA TEJASWINI to PERICHARLA TEJASWINI Henceforth I will be called as PERICHARLA TEJASWINI for all purposes. (Ro.No.32202)

★ I, VINOD KUMAR MEGHJI HALPANI S/O MEGJI JETHA HALPANI, previously called VINOD PATEL R/O 12-13, SITARAM GARDENS, PHASE-5, SATTAVANIPALEM, STBL, PENDURTHI, VIZAG now changed my name from VINOD PATEL to VINOD KUMAR MEGHJI HALPANI. Henceforth I will be called as VINOD KUMAR MEGHJI HALPANI for all purposes. (Ro.No.32087)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/29/2025 12:10 AM Page 1






## ప్రముఖ వ్యాపారవేత్త సూరకాసుల నారాయణరావు మృతి

**ఎలమంచిలి ,నవంబర్ 28, ప్రభాతవార్త**



ప్రముఖ వ్యాపార వేత్త, వెంకటేశ్వర లాడ్జి యజమాని సూరకాసుల నారాయణరావు (82) గురువారం రాత్రి మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ధర్మవరం వీధి తమ స్వగృహములో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బ్రాందీ షాపులు, రొయ్యల చెరువులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో అభివృద్ధి సాధించి నారాయణరావు పేరు ప్రఖ్యాతులుగాంచారు. మాజీ ఎంపీపీ బోదెపు ఎర్రయ్య దొర, బోదెపు గోవింద్‌తో పాటు పలు వురు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.క్రింది స్థాయి నుంచి కష్టపడి ఉన్నత స్థానం లో నిలిచిన వారిలో నారాయణరావు ఒకరు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## 5లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, నవంబర్ 28, ప్రభాతవార్త:**



జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సోమలింగపాలెం గ్రామానికి చెందిన కోయిలాడ చిన అప్పలనాయుడు కరెంట్ షాక్ తో అకాల మరణం సంభవించడంతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతులమీదుగా మృతుని తండ్రి కోయిలాడ శ్రీరామ్ మూర్తికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కర్రి రూస్సీ, కర్రి తేజ, పాల్గొన్నారు.

## టిడిపి మండల మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఎస్ కె మీరా.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



టిడిపి మండల ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామానికి చెందిన ఎస్కే మీరాను ప్రకటించారు. ఈ సందర్భంగా మీరా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను విజయవాడ క్యాంపు కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, మండల మహిళా అధ్యక్షురాలు మునిషా బేగం లఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత అభినందించి మీలాంటి యువకులు పార్టీ లో కష్టపడి పనిచేయాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో తూము వెంకట్రావు లు ఉన్నారు.

## శ్రీ భోగలింగేశ్వర ఆలయంలో హుండీ లెక్కింపు

**అనకాపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త**



శ్రీ శ్రీ శ్రీ సర్వకామదంబ సమేత భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం కార్తీక మాసంలో భక్తులు వేసిన హుండీ లెక్కింపు జరిగింది. దేవస్థానం ధర్మకర్తల మండలి సమక్షంలో కార్యనిర్వహణ అధికారి ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో లెక్కింపు చేయగా హుండీ ఆదాయం 1,15,022, టికెట్ల ద్వారా 1,76,190 లు వచ్చినది, ఆర్జిత పూజ ద్వారా62,400 ఈ ఆదాయం 8 మాసాలకి వచ్చినది దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దాల నారాయణరావు, యలమంచిలి బంగారు రాజు, పెంటకోట ఆనాస గణేష్, రాపేటి లీలా నాగ సంతోష్ కుమార్, కొట్నా హరి, దూల్ల సత్యవతి, బాదంపూడి కొండమ్మ దేవస్థానం సిబ్బంది స్వామి వారి సేవకులు పాల్గొన్నారు.

## స్పందించిన హోం మంత్రి "అనిత"..

### మెరక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు పెట్టకండి.. సహకరించండి :టిడిపి నేత "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రైల్వే అధికారులు మండలంలోని గొడిచర్ల కొత్తూరు దగ్గర ఉన్న రైల్వే ట్రాక్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు నేపథ్యంలో మెరక గ్రామాలకు చెందిన ప్రజలకు రాకపోకల విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ రైల్వే అధికారులను కోరారు. ఈ మరమ్మత్తుల పనులు కారణంగా రాకపోకలు కొనసాగించకుండా ఎత్తుగా గ్రావెల్‌తోపాటు మిగతా మెటీరియల్ వేయడం వలన మెరక గ్రామాలైన దొండాడ, గొడిచర్ల ,జగన్నాథపురం, సిహెచ్ కొత్తూరు, బీడీకా, ముకుందరాజుపేట, దోశలపాడు అగ్రహారం గ్రామాల రాకపోకల విషయమై ఇబ్బందులు కలుగుతున్నాయని ఆ గ్రామాలకు చెందిన పలువురు కొప్పిశెట్టి వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన వెంకటేష్ శుక్రవారం మరమ్మతులు జరుగుతున్న ప్రదేశాన్ని ఆయా గ్రామాల నాయకులతో కలిసి పరిశీలించారు. స్పందించిన హోంమంత్రి తీరుపై ఆయా గ్రామాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైల్వే ట్రాక్ మీదుగా వెళ్లే విద్యుత్తు లైన్ విషయం కూడా వెంకటేష్ రైల్వే అధికారులతో మాట్లాడారు. గ్రామాలు ఎటువంటి విద్యుత్తు ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. వెంకటేష్ తో పాటు నక్కపల్లి మండల టీడీపీ అధ్యక్షులు గింజలలక్ష్మణరావు, పిఎసిఎస చైర్మన్ దార్లకృష్ణ, నానేపల్లి రాఘవ , వైబోయిన రమణ, ప్రగడ మాణిక్యం , ప్రగడ బుజ్జి ,దార్ల నాగరాజు ,వేదుళ్ళ రాజు ఇతర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

### శభాష్ శ్రీను.. బ్యాంకు అభివృద్ధి పదంలోకి నడిపించండి.. హోంమంత్రి అనిత

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు పీఏసీఎస్ అభివృద్ధి విషయమై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టి కి విజయవాడ క్యాంప్ కార్యాలయంలో పిఎసిఎస్ అధ్యక్షులు వెలగ శ్రీనివాసరావు పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వం లో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో పలు విషయాలను తీసుకెళ్లారు. 30 లక్షలు బ్యాంకు రికవరీ విషయం ఆమె అదృష్టం తీసుకెళ్లారు శభాష్ శ్రీను అంటూ అభినందించారు ఇచ్చారు. ఆ సందర్భంలో పలు రైతులకు సంబంధించిన విషయాలు ఆమె దృష్టికి తీసుకెళ్లి రానున్న కాలంలో లాభాల బాటలోకి పిఎసిఎస్ వచ్చేటట్లు మీ సహకారం కావాలని అందుకోసం బోర్డు సభ్యులంతా కష్టపడి పని చేస్తామని మాట్లాడారు.

## అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

**అనకాపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త**




స్థానిక రామచంద్ర థియేటర్ దగ్గర ఉన్న అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జికి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు అన్నారు. హెవీ వెహికల్స్ బైపాస్ లోంచి వెళ్లాలి కానీ ఊర్లో నుంచి వెళ్లే అనుమతులు ఉన్నాయా ఉంటే ఆ అనుమతులు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పటికే చాలాసార్లు రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర హెవీ వెహికల్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా రైల్వే అండర్ బ్రిడ్జికి ఒక అడుగు తగ్గించి గడ్డర్స్ వేయించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. కాగా శుక్రవారం సాయంత్రం సీపీఎం మండల కార్యదర్శి గంటా శ్రీరామ్, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కొణతాల హరనాథ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వి.వి. శ్రీనివాసరావు తదితరులు అండర్ బ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రతిసారీ ప్రమాదాలు జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు కానీ, రైల్వే అధికారులు కానీ సీరియస్ గా తీసుకోకపోవడం దారుణమని అన్నారు. స్పీడ్ బ్రేకర్స్ ఎత్తు పెంచడం, భారీ బండరాళ్లతో కూడిన హెవీ వెహికల్స్ పట్టణంలోకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా కనకమహాలక్ష్మి అమ్మవారి సారె ఊరేగింపు..

**ఎలమంచిలి నవంబర్ 28 ప్రభాతవార్త**

పట్టణములోని ధర్మవరంలో గల కనకమహాలక్ష్మి అమ్మవారి సారె ఊరేగింపు భక్తులు ఘనంగా నిర్వహించారు. మార్గశిర మాసం ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సారె ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. మహిళలు ఇంటి వద్ద పిండివంటలు తయారుచేసి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వాగ్దేవి కళాశాల యాజమాన్యం శేషగిరి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సారె ఊరేగింపు ప్రారంభించారు. అమ్మవారి ఆలయం నుంచి ఊరేగింపు ప్రారంభమై గాజువాక బైపాస్ ధర్మవరం కాకివాని వీధి సాలిపేట ఎస్సీ కాలనీ మెయిన్ రోడ్డు మీదగా ఊరేగింపు చేసి అమ్మవారి ఆలయం చేరుకున్నారు. అనంతరం భక్తులకు అన్న సమారాధనా



కార్యక్రమం నిర్వహించారు. సారే ఊరేగింపు కార్యక్రమం కోటి పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొటారు సాంబశివరావు. కోటారు కొండబాబు, కొటారు నరేష్,తాటిపాకల నాని,ఏబీ ఎల్ రాజు,పిల్లా



రాము, తాటిపాకల చిన్ని, కొసిరెడ్డి నాగు, కోటారు సూర్య ప్రకాష్ ,పుల్లా నాని,కొటారు శ్యామ్ కుమార్ , తాటిపాకల చిన్ని, అల్లరపు గోవింద్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు భక్తులు పాల్గొన్నారు.

## చోడవరంలో రహదారులు నిర్మాణానికి రూ.12 కోట్ల 40 లక్షలు మంజూరు.. ఎమ్మెల్యే రాజు

**చోడవరం,నవంబర్ 28, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గంలో ఐదు రహదారులు నిర్మాణానికి 12 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరైనట్టు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చెప్పారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చోడవరం మండలం గంగవరం నుంచి వెంకన్నపాలెం వరకు 2.55 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి కోటి 80లక్షల రూపాయలు, అలాగే గౌరీపట్నం జంక్షన్ నుంచి వితార్ఆర్ పేట వరకు 4.65 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి 3.50 కోట్లు, రోలుగుంట మండలం వెలం కాయలు పాలెం నుంచి చెట్టుపల్లి వరకు 1.80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి కోటి 20 లక్షల రూపాయలు, రావికమతం జంక్షన్ నుంచి గుడ్డిప వరకు ఆరు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు, చోడవరం కొత్తూరు జంక్షన్ నుంచి గవరవరం వరకు 9 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 90 లక్షల రూపాయలు మంజూరయ్య అని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. చోడవరం నియోజకవర్గంలో రహదారి నిర్మాణానికి 12 కోట్ల 40 లక్షలు రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాజుకి రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, చోడవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు చిన్న కృతజ్ఞతలు తెలిపారు.

## చోడవరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

**చోడవరం,నవంబర్ 28, ప్రభాతవార్త**



చోడవరం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నేర రికార్డులు, ఎఫ్.ఐ.ఆర్., పెండింగ్ కేసులు తదితర విషయలను ఎస్పీ పరిశీలన చేశారు. ఈ నేపద్యంలో స్టేషన్‌లో విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను పరిష్కరించామని తెలిపారు. గంజాయి, మాదక ద్రవ్యాలు నిర్మూలనకు అభ్యుదయ సైకిల్ యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని తెలియజేశారు. రౌడీ షీటర్ లు సత్ప్రవర్తన కలిగేందుకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. చోడవరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రభుత్వ స్థలాల్లో పార్కింగ్ ఏర్పాటు చేయవలసిందిగా సి.ఐ.ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ అప్పలరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హోంమంత్రి "అనిత" దృష్టికి పలు సమస్యలు.!


**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి మండలంలోని పెద్ద బోధిగలం గ్రామానికి సంబంధించిన పలు సమస్యలు ఆ గ్రామ సర్పంచ్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు మునిషా బేగం టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో తీసుకువెళ్లారు. శుక్రవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా బేగం హోంమంత్రి అనితను కలిశారు. ఆ సమయంలో రాష్ట్ర హోంమంత్రి అనిత పెద్ద బోధిగలం ఉన్నత పాఠశాల పరిస్థితులు విషయమై విద్యాశాఖ కమిషనర్ కు మాట్లాడటం జరిగిందని చెప్పడంతో మునిషా బేగం సంతృప్తి వ్యక్తం చేసి మా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు రుణపడి ఉంటారని చెప్పారు. ఆమెతోపాటు పాయకరావుపేట నియోజకవర్గం మహిళా కన్వీనర్ రమాకుమారి మంత్రి అనిత ను కలిసారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ "ఏఐ ఫర్ క్యూరియస్ మైండ్స్ అంతర్జాతీయ వెబ్నార్"


**చోడవరం,నవంబర్ 28, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ వెబ్నార్ ఆన్లైన్ " ఏఐ ఫర్ క్యూరియాస్ మైండ్స్ హౌ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇస్ రీడిఫైనింగ్ సైన్స్ అండ్ డిస్కవరీ అంతర్జాతీయ వెబ్నార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కళాశాల అధ్యక్షులు ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, కెమిస్ట్రీ హెచ్ ఓ డి డాక్టర్ లక్ష్మీ మంగమ్మ కార్యక్రమాన్ని ఈ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రాంప్రసాద్ బోరా ప్రఖ్యాత వక్తగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి శాస్త్రీయమైన సజీవమైన ఏఐ టూల్స్ ఉపయోగాన్ని, రసాయన శాస్త్రం లో ఏఐ, ప్రొసీజర్లను,ఇతర సైన్సులలో ఏ విధంగా ఉపయోగించవచ్చు అనే అంశంపై విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమ నిర్వహణ లో టెక్నికల్ కార్యక్రమాలు నిర్వహించిన కంప్యూటర్ అధ్యాపకులు హేమ గణేష్, కెమిస్ట్రీ డాక్టర్ సంతోష్, రహసాయన శాస్త్ర విభాగం వెంకటేష్ ఇతర అధ్యాపక బృందాన్ని విద్యార్థులను కళాశాల అధ్యక్షులు డాక్టర్ పి కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ.వి సత్యవతిగారు,జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి,బిచ్చమ్మ, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, సీనియర్ అధ్యాపకులు హెచ్ సుదీర్, వి అప్పలనాయుడు,డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ రాధాకృష్ణ ,వెంకటేష్, డాక్టర్ వాసు రాజు, డాక్టర్ జ్యోతి,డాక్టర్ సూర్యవతి, పొలిటికల్ సైన్స్ సరస్వతి,రామలక్ష్మి కోమల కామర్స్ శ్రీనివాసరావు,ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర

**నర్సీపట్నం,నవంబర్ 28,ప్రభాతవార్త**



నాతవరం మండలంలోని చెర్లోపాలెం గ్రామ మార్గంలో ఇటీవల మొంతా తుఫాన్ ప్రభావంతో రహదారి తీవ్రంగా దెబ్బతింది. రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతల కారణంగా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్కు వెళ్లే చిన్నారులు, రోగులు, ఉద్యోగస్తులు రోజువారీ ప్రయాణాల్లో అనేక కష్టాలు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్వయంగా గమనించిన నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రాజాన వీర సూర్యచంద్ర శుక్రవారం సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా ముందుకు వచ్చారు.తన సొంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి,చెర్లోపాలెం మార్గంలోని గండిని పూర్తిగా పూడ్చించి రాకపోకలను సవ్యంగా కొనసాగేలా చేశారు. ఇదే కాకుండా చెర్లోపాలెం,జిల్లెడుపూడి, లక్ష్మిపురం, పార్వతీపురం,వెంకయ్యపాలెం వంటి గ్రామాల ప్రజలు ప్రతిరోజూ ఉపయోగించే మార్గంలో ఉన్న గుంతలను కూడా పూడ్చించి స్థానిక ప్రజలకు ఊరట కలిగించారు. ప్రజలకు అవసరం ఉన్నప్పుడు వెంటనే స్పందించి సహాయం చేయడం నిజమైన ప్రజా సేవ అని ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

### విద్యార్థినీలకు మార్షల్ ఆర్ట్స్, కరాటే, ఉష్ణుపై శిక్షణలు

**నర్సీపట్నం,నవంబర్ 28,ప్రభాతవార్త**



నర్సీపట్నం ప్రభుత్వ హైస్కూల్లో మార్షల్ ఆర్ట్స్, కరాటే, ఉషూపై శిక్షణలు ప్రారంభమయ్యాయి. ఎంఇఒ తలుపులు, సీహెచ్.తలుపులు, ఇన్చార్జ్ హెచ్ఎం గంగాధర్ ఆధ్వర్యంలో మహిళా కోచ్ ప్రియాంక విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సెల్ఫ్ డిఫెన్స్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ఎనిమిది మంది కోచ్ లను ఏర్పాటు చేశారు. బాలికల ఆత్మరక్షణ కోసం ఇటువంటి శిక్షణలు దోహదపడతాయని ఎంఈఓ అన్నారు.

## ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్‌ఏర్పాటు చేయాలి..

### కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్..

**ఎలమంచిలి, నవంబర్ 28, ప్రభాతవార్త**



పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, మాజీ ఎంపీపీ బోదుపు గోవింద్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తుందని ఇందులో భాగంగా నక్కపల్లిలోని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంపై ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలు ఎంతో అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఏదైనా ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తే అందరికీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. నక్కపల్లి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం వలన మునగపాక నుండి అచ్యుతాపురం రాంబిల్లి ఎలమంచిలి నుండి ప్రజలు నక్కపల్లి వెళ్లాలంటే దూర ప్రాంతంగా ఉంటుందని అదే ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దీనిపై సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు కలెక్టర్ తో సమావేశం ఉన్నందున నియోజకవర్గం లోని ఉన్న నాయకులు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. నక్కపల్లి డివిజన్ ఏర్పాటు చేయడం వలన అక్కడ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని కానీ ఎలమంచిలి డివిజన్ అందులో కలిపితే ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్,దూది నరసింహమూర్తి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో అర్జీలను స్వీకరించిన పప్పల చలపతిరావు..

**ఎలమంచిలి, నవంబర్ 28, ప్రభాతవార్త**






పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోను మండల పరిధిలోను నెల ప్రజలు నాయకులు వద్ద నుండి అర్జీలను పప్పల చలపతిరావు స్వీకరించారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే ఈ ప్రజాదర్బార్లో అర్జీ పెట్టుకుంటే త్వరలోనే వాటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసి నాయుడు, పీలా తులసిరాం, లాలం శ్రీ భరత్, యువ నాయకులు ప్రగడ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, బోద్దపు శ్రీనివాసరావు, సేనాపతి రాజా మహేష్, దాడి రమేష్, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 14,29,122 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన పప్పల చలపతిరావు, బొండా జగన్నాథం... ఎలమంచిలి, నవంబర్ 28, ప్రభాతవార్త: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, ప్రగడ రాజు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 14,29,122 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 29 మంది లబ్ధిదారులు ఈ చెక్కులను అందుకున్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తులపై పోలీసుల దాడి

### ఐదుగురు అరెస్టు రూ.9530 నగదు రెండు బైకులు స్వాధీనం

**పాయకరావుపేట,నవంబర్ 28, ప్రభాతవార్త**



స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంటపల్లి గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న5 గురు వ్యక్తులపై దాడి చేసి నిందితుల నుంచి 9530 రూపాయల నగదు సహా 2 బైకులు,52 పేక ముక్కలు సీజ్ చేసినట్లు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న తెలిపారు.విశ్వసనీయ వర్గాల నుంచి తమకు అందిన నమ్మకమైన సమాచారం మేరకు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం తమ పోలీస్ సిబ్బందితో కలసి శుక్రవారం పేకాట శిబిరంపై దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ నేరంతో సంబంధం ఉన్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని నేరస్థల్లో ఉన్న 2 మోటార్ సైకిల్ ను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు.పేకాట ఆడుతున్న ఐదుగురి వ్యక్తులపై అనుమానిత షీట్ తెరువనున్నట్లు సిఐ అప్పన్న బాబు తెలిపారు.

## సీఐటీయూ కార్యాలయంలో జ్యోతిరావుపూలే వర్ధంతి

**నర్సీపట్నం,నవంబర్ 28,ప్రభాతవార్త**



నర్సీపట్నం సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సీఐటీయూ సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేశారని, బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. వెనుకబడిన వర్గాలు చదువుకోవాలని, మహిళలు చదువుకోవాలని పాఠశాలలను ఏర్పాటుచేసి జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే పేదలకు మహిళలకు విద్య నేర్పించేవారని అన్నారు. అటువంటి సంఘ సంస్కర్తలు ఆశయం కోసం అందరూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు ఎల్.గౌరీ, కేవి.సూర్యప్రభ, సీఐటీయూ నాయకులు అడిగర్ల రాజు, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, మిడ్డేమిల్ సంఘం నాయకులు ప్రసన్న, ముఠా సంఘం గోవిందు, నానాజీ, సత్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నక్కపల్లి ప్రభుత్వ వైద్యశాల ఐసీటీసీ అధికారిని రమణమ్మ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు, వ్యాది సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్ఐవి పాజిటివ్ అయినవారి పట్ల అనుసరించవలసిన విధానాలు, హెచ్ఐవి చికిత్స మొదలైన అంశాలపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లి శివయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/29/2025 12:11 AM Page 1






## తాసిల్దార్ కార్యాలయం ఎదుట సర్పంచుల ఘోరం ఆందోళన

**...తాసిల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్**

**ముంచంగిపుట్టు, నవంబర్ 28, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయానికి భూ సమస్యపై వెళ్లిన భూదారులు, సర్పంచుల పై ముంచంగిపుట్టు తాసిల్దార్ భాస్కర అప్పారావు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా కార్యాలయం నుండి బయటకు వెళ్లి పోవాలంటు అవమానపరిచారని, ప్రజా ప్రతినిధులైన తాము సర్పంచ్ అని కూడా చూడకుండా తాసిల్దార్ అవమానకరంగా మాట్లాడటం విచారకరమని ఏనుగు రాయి, వనబసింగి, సర్పంచులు, నరసింగరావు, లక్ష్మణ్ లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక విలేకరులకు పత్రికా ప్రకటనతో పాటు వారు విలేకరులతో మాట్లాడుతూ ఏనుగురాయి పంచాయతీ బొండాపుట్టు గ్రామానికి చెందిన గడుతుల. బలరాం, గడుతుల. సూర్యనారాయణ, గడుతుల. కేశవరావు, గడుతుల. రామారావు, వంపూరి. ముత్తి లకు చెందిన భూ సమస్యపై మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయానికి శుక్రవారం భూహక్కుదారులు, సర్పంచులు, గ్రామ పెద్దలతో కలిసి వెళ్లగా సర్పంచులను, గ్రామ పెద్దలను బయటకు వెళ్లి పోవాలంటే హుకుం జారీ చేసి తమను బయటకు పంపేసి భూదారులను మాత్రమే కార్యాలయం లోపలికి రప్పించి మీకు పట్టా ఎలా వచ్చింది? మీకు ఎవరు ఇచ్చారు అంటూ లేనిపోని ప్రశ్నలు వేస్తూ భూదారులను



లేనిపోని ప్రశ్నలు వేసి భూదారులను భయ పెట్టే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకొని తాము తాసిల్దార్ భాస్కర అప్పారావు, ఆర్ ఐ భాస్కర్, వీఆర్వో అనిల్‌లను సర్పంచులు పెద్దలు ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులు గిరిజన సర్పంచులు అని కూడా చూడకుండా నానా దుర్భాషలాడుతూ దురుసుగా ప్రవర్తించారని సర్పంచులు గ్రామ పెద్దలు ఆరోపించారు. బొండా పుట్టులో నెలకొన్న భూ సమస్యలను గతంలోని కోర్టులోనే పిటిషన్ డిస్మిస్ చేశారని తాసిల్దార్ కు చెప్పినా వినిపించుకోకుండా కొందరు వ్యక్తులకు కొమ్ముకాస్తూ సర్పంచులనే కనీస గౌరవం కూడా ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సర్పంచులంతా కలిసి కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. సర్పంచులపై దురుసుగా ప్రవర్తించి గతంలో పరిష్కారమైన భూ సమస్యను పెద్దది చేసి కొంతమందికి లబ్ది చేకూర్చే లా తాసిల్దార్, ఆర్ ఐ, వీఆర్వోలు ప్రయత్నాలు చేస్తున్నారని తక్షణమే భూదారులకు న్యాయం చేయాలని, తాసిల్దార్, ఆర్ఐ, వీఆర్వోలపై ప్రభుత్వం ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ. రమేష్, సర్పంచులు సిరగం. నరసింగరావు, వి. లక్ష్మణ్, పొర్తీమ, భాగ్యవతి, నొబీనా, నేతలు డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

## అఖిల భారత మహాసభలను జేయప్రదం చేయాలి

**హుకుంపేట, నవంబరు 28,ప్రభాతవార్త**



డిసెంబర్ 31నుండి జనవరి 4వ తేదివరకు జరిగే అఖిల భారత సీఐటీయూ మహాసభలను జేయప్రదం చేయాలని హుకుంపేట మండల సిఐటీయూ మండల కమిటీ నాయకులు గోడపత్రికలు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు వి లక్ష్మణ్రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు నిర్వీర్యం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు అని అన్నారు. స్కీమ్ వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలివేజ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు, విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు.కనీస పెన్షన్ నెలకు రూ 9000 ఇవ్వాలని, ఓపీస్ ను అమలు చేయాలని అన్నారు. కార్యక్రమానికి హైమావతి కె రామారావు, జి ఆనంద్ కౌసల్యా టి క్రిష్ణరావు పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**ఐద్వా జిల్లా నాయకురాలు : వి.వి జయ**

**అరకులోయ, నవంబర్ 28, ప్రభాతవార్త**



అరకులోయ ఏరియా ఆసుపత్రి లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందివ్వాలని ఐద్వా జిల్లా నాయకురాలు వి వి జయ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ స్థానిక ఏరియా ఆసుపత్రి కి ప్రజల ఆరోగ్య సమస్యలుతో ఎక్కువుగా వస్తుండడంతో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. వారం లో శుక్రవారం సంత రోజు కారణంగా దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఆటో రవాణా సదుపాయం ఉంటుందని, అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు వివిద కారణాలతో వైద్య సహాయం కోసం ఆసుపత్రికి వస్తూ ఉంటారని అన్నారు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సుమారు 20, 35 కిలోమీటర్ల దూరం నుండి అనారోగ్యం తో బాధపడే ప్రజలు ఆసుపత్రికి వస్తుంటారని, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోతే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన వలసి వస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో మందులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆమె విజ్ఞప్తి చేశారు.

## పోలవరంలేని పోలవరం జిల్లా..? భారత్ ఆదివాసీపార్టీ నేతల ఎద్దేవా

**కొయ్యూరు,నవంబర్ 28, ప్రభాతవార్త**



పోలవరం నియోజకవర్గం లేకుండా పోలవరం జిల్లా ఇవ్వడం విడ్డూరంగా ఉందని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఎద్దేవా చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ ప్రాజెక్ట్ యైన పోలవరం జిల్లా పేరు పెట్టి పోలవరం నియోజవర్గం లేదా, నియోజవర్గ పరిధిలోని కె.ఆర్.పురం డివిజన్ లో పోలవరం ప్రాజెక్ట్ ముంపు మండలాలతో పాటు షెడ్యూల్డ్ ప్రాంతం ఉండగా వాటిని విస్మరించడాన్ని ఆదివాసీలే కాకుండా రాష్ట్ర ప్రజలు కూడా నివ్వెర పోయారని,గతంలో చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చి పోలవరం జిల్లా ఇస్తానని హామీ ఇచ్చారని,హామీలివ్వడమే తప్పా అమలు చేయడంలో చంద్రబాబు డొల్లతనం మరొక్కసారి రుజువైందని,జిఓ నెంబర్ 3ని ఇస్తానని ఆదివాసీలకు ఇచ్చినహామీ నెరవేర్చని చంద్రబాబు మరొక్కసారి పోలవరం జిల్లా విషయంలో ఆదివాసీల ఆశలు అడియాసలు చేసారని,ఇప్పటికీ సమయముంది కనుక మరొక్కసారి పునరాలోచన చేసి పోలవరం జిల్లాలోకి కెఆర్ పురం డివిజన్ని కూడా కలిపాలని,పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గట్టిగా కృషి చేస్తే పెద్ద కష్టం కాదని,కృషి చేయకపోతే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరిస్తూ,పోలవరం నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ తో పాటు పోలవరం ప్రాంత కూటమి నాయకులు కూడా గట్టిగా కృషి చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీపార్టీ నాయకులు మద్దేటి అంజిరెడ్డి,పండా కృష్ణమూర్తి, కురసం సత్యనారాయణ దొర, బలిజే చిన్నారెడ్డి, కుంజం తమ్మన్న దొర,నక్కెల శ్రీనివాస్ రావు, కట్రం రామదాసు దొర, మడకం వెంకన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## థీమ్.5 క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమం..

**ఏటపాక, నవంబర్ 28, ప్రభాతవార్త**




స్థానిక మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్ నందు శుక్రవారం థీమ్ ..5 క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ విజయ దత్ మాట్లాడుతూ...అన్ని గ్రామాల్లో మొక్కలు నాటి పల్లెల ప్రకృతిని అభివృద్ధి చేయాలి అని సూచించారు. పల్లె పచ్చదనానికి ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపిడిఓ యం.శ్రీనివాస్, యం.ఓ.టి ఎస్‌లు అలాగే 21 గ్రామ పంచాయతీ జువీతి లు శీబీబి గ్రూప్ మెంబెర్స్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులందరికీ జియో టాకింగ్ తప్పనిసరి: కూటమి నాయకులు

**గూడెం కొత్తవీధి, నవంబర్ 28, ప్రభాతవార్త**



మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో గృహ లబ్ధిదారులు, అర్హత కలిగియున్న లబ్దిదారులందరు జియోటగింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులు మరియు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అధికారుల తెలిపారు. నూతన మంజూరు గృహాలకు జియో టాకింగ్ చేపించుకోవాలని రింతాడ పంచాయతీ ప్రజలకు కూటమి నాయకులు, రింతాడ పంచాయతీ జనసేన కోశాధికారి సాగిన బ్రహ్మాజీ పడాల్,మరియు తెదేపా నాయకులు,పిసా కమిటీ అధ్యక్షులు సాగిన భీమేశ్వర్ పడాల్ పంచాయతీ పరిధిలోని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ విఆర్‌ఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 66వ విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలు ప్రారంభం

**పాడేరు,నవంబర్28, ప్రభాతవార్త**



66వ విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలను స్థానిక తలారిసింగి మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఏ.జగన్ మోహనరావు,గ్తలసిసింగి ఆశ్రమ పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ సిహెచ్ చిట్టిపడాల్, కార్యదర్శి పీ. సురిబాబు,పీ ఇ టి పిడి ల అసోసియేషన్ అధ్యక్షుడు పీ.. సింహాచలం పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రధానంగా నిర్వహించిన క్రీడలు: చెస్,రన్నింగ్, షాట్‌పుట్, బ్యాడ్మింటన్ పోటీలలో 40 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో బ్యాడ్మింటన్ విభాగంలో విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరగుతుందనీ సింహాచలం పేర్కొన్నారు.

## పోలవరం నిర్వాసితుల కోసం భూముల పరిశీలన

**రాజవొమ్మంగి, నవంబర్ 28, ప్రభాతవార్త**

పోలవరం ముంపు నిర్వాసితుల కోసం ప్రభుత్వ ధరలకే భూములను అమ్మడానికి ముందుకు వచ్చిన పొలాలను ఆ రైతులు సమక్షంలో శుక్రవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బాలకృష్ణ పరిశీలించారు. జడ్డంగి చిన్నయపాలెం గ్రామంలో 40 మంది రైతులకు చెందిన 150 ఎకరాల సాగుభూములను చూశారు. ఆ పొలాల్లో ఇప్పటికే వరి, పొగాకు, ప్రత్తి పంటలను చూడటం జరిగింది. సాగు భూమి ఇంకా అమ్మడానికి ముందుకు వచ్చే రైతుల భూములను ఆర్జీలపై పరిశీలిస్తామని బాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బాలకృష్ణ, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఆర్. ఐ శాంతకుమారి, వీఆర్వో సీతారపు నానాజి, సర్వేయర్లు అప్పన్నరెడ్డి రాంబాబు, దుర్గాదేవి, రైతులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఎమ్మెల్యే ప్రజాదర్బారుకు అనూహ్య స్పందన

**రాజవొమ్మంగి, నవంబర్ 28, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి నిర్వహించిన ప్రజాదర్బార్ కు అనూహ్యస్పందన వచ్చింది. విద్యుత్, రహదారులు, త్రాగునీరు, స్మశాన వాటిక అభివృద్ధి, పెన్షన్లు, అంగన్వాడీ భవనాలపై ఆర్జీలను ఎమ్మెల్యేకు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని ఆర్జీదారుల కోరారు. శాఖల వారీగా అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యలపై తీసుకున్న చర్యలను తెలపాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం రంపచోడవరం రాకుండా తానే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు ప్రకారం ప్రత్యేక జిల్లా, గుర్తేడు ప్రత్యేక మండలం ఏర్పాటు జరిగిందన్నారు. మండల, జిల్లా ఏర్పాటుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాజవొమ్మంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ యం ఆదిలక్ష్మి, విద్యాకమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ల్యాబ్ తరగతుల అదనపు గదులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. రాజవొమ్మంగి శివాలయ నూతన రహదారిని ప్రారంభించారు.కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో విజయ్ కుమార్, తహసిల్దారు అల్లు సత్యనారాయణ, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం రామాంజనేయులు, సిడిపిఓ సుజాత, పశు వైద్యాధికారి డాక్టర్ తరుణ్ కుమార్, యం.ఇ.ఓ సత్యనారాయణ దొర, మండల వ్యవసాయ అధికారి చక్రధర్, హౌసింగ్ ఏఇ శ్రీకాంత్, సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపిపి గోము వెంకట లక్ష్మీ, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, ఎంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, నల్లా సత్యనారాయణ, మీనవల్లి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వాసం శెట్టి గంగాధర్, ఉపాధ్యక్షులు జెట్టి మధు, బీసీ సెల్ కార్యదర్శి పల్లి నానాజీ, సీనియర్ నాయకులు గణజాల తాతారావు, బారంగి అనుదీప్, ముప్పన సావిత్రి, గట్టు మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే అభివృద్ధి పనులు ప్రారంభం

**రాజవొమ్మంగి, నవంబరు 28, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం అభివృద్ధి పనులు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి చేతులు మీదుగా ప్రారంభం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 69.3 లక్షలు వ్యయంతో నిర్మించనున్న ల్యాబ్ భవన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన పూజలను చేశారు. రాజవొమ్మంగి మండల పరిషత్ నిధులతో శివాలయానికి సీసీ రహదారి నిర్మాణం పూర్తి కావడం జరిగింది. ఈ రహదారిని ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపిపి గోము వెంకట లక్ష్మీ, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, మండల జనసేన అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, కొచ్చా లోకేష్, ఎంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, నల్లా సత్యనారాయణ, మీనవల్లి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, ఉపాధ్యక్షులు జెట్టి మధు, బీసీ సెల్ కార్యదర్శి పల్లి నానాజీ, సీనియర్ నాయకులు గణజాల తాతారావు, బారంగి అనుదీప్, ముప్పన సావిత్రి, గట్టు మాణిక్యం, ఎస్. బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు,అధికారులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సి. ఐ గౌరీశంకర్ ఆధ్వర్యంలో ఎస్. ఐ చినబాబు, పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## రైతును రాజు చేయటమే ప్రభుత్వ ప్రధానం: కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,నవంబర్28, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలోని పాడేరు మండలం గుత్తుల పుట్టు పంచాయతీలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలన్నదే చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని విశ్వసించే చంద్రబాబు రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. 'రైతన్న మీకోసం' కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి పంటల ప్రయోజనాలు, రైతు ఆర్థిక అభివృద్ధికి చేయాల్సిన చర్యలను వివరించుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో నీటి భద్రత కోసం ప్రాజెక్టుల్లో నీటిని నింపే కార్యక్రమాలను వేగవంతం చేశామని, డిమాండ్ ఆధారిత పంటలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా చేపట్టేందుకు రైతులకు తరిపి పంపిణీ జరుగుతోందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీ పెట్టుబడులు రాబడుతున్నాయని, ఇప్పటికే సిఐఐ సదస్సులో 13 వేల కోట్ల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఎంఓయూలు కుదిరాయని చెప్పారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ ఎంఈలను ఏర్పాటు చేసి వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెంచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి ..14,000 చొప్పున మొత్తం ..63.10 కోట్ల సహాయం కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, స్థానిక అధికారులతో పాటు సర్పంచులు, పార్టీ నాయకులు, మహిళలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బడి బయట పిల్లల్లో ఎక్కువగా బాల్య వివాహాలు: సూపర్ వైజర్లు

**రాజవొమ్మంగి, నవంబర్ 28, ప్రభాతవార్త**



బడిబయట విద్యార్థుల్లో ఎక్కువ బాల్యవివాహాలు జరుగుతున్నాయని అంగన్వాడీ సూపర్వైజర్లు వీరయ్య మ్మ, అమ్మిరాజు గిరిజన విద్యార్థినులకు అవగాహన కల్పించారు. శుక్రవారం జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో కిషోర్ వికాసం కార్యక్రమం ఇన్ ఛార్జ్ హెచ్ఎం బి.లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వీరయ్యమ్మ మాట్లాడుతూ లైంగిక వేధింపులకు గురైతే ఎవరికి చెప్పాలనే అంశంపై వివరించారు. గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ పై సూపర్ వైజర్ అమ్మిరాజు విశదీకరించారు. విద్యార్థినులు, అంగన్వాడీ వర్కర్స్, ఉపాధ్యాయులు కలిసి మానవహారాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మమ్మ, సూపర్వైజర్లు వీరయ్యమ్మ, అమ్మిరాజు, ఉపాధ్యాయులు వెంకటరత్నం, శ్రీదేవి, ఆశ, హైమా,పద్మ, దుర్గాదేవి, వార్డెన్ సత్యనారాయణమ్మ, అంగన్వాడీ వర్కర్లు చిన్నమ్ములు, కనకరత్నం, జానకమ్మ, 182 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. అమినాబాద్ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు ఋతుక్రమణలో ఐదు రోజులు పాటు పాటించాల్సిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన పోషకాహారం పై సూపర్ వైజర్లు వీరయ్యమ్మ, అమ్మిరాజు వివరించారు.

## కాఫీ కార్మికుల కూలీ రేట్లు, పండ్ల సకరణ రేట్లు పెంచాలి

**: ఏపీఎఫ్ డిసి ఎండి,డా,యస్, యస్, శ్రీధర్ కార్మికులు వినతి**

**పాడేరు, నవంబర్ 28, ప్రభాతవార్త**



కాఫీ కార్మికుల సంస్థ రక్షణ సాధనకై సానుకూలంగా స్పందించిన ఎండి శ్రీధర్, కాఫీ తోటల విభాగం చైర్మన్,ఏ పీ ఎఫ్ డి సి ఎండి,డా, యస్, యస్, శ్రీధర్, కాఫీ కార్మిక సంఘం సిఐటియు ప్రతినిధులు ఏజెన్సీ పర్యటనలో భాగంగా శుక్రవారం చింతపల్లి, పాడేరు పర్యటించిన సందర్భంగా, పాడేరు డివిజన్ మినుములూరు లో కాఫీ కార్మిక సంఘం,ఎండి శ్రీధర్ సమావేశమయ్యారు, కార్మిక ప్రతినిధులు ఎల్ సుందర్రావు, కార్మికులతో మాట్లాడిన ఆయన ఇప్పటికే కూలీ రేట్లు, పండ్ల సకరణ రేట్లు పెంచామని ప్రదంగా 2024 నవంబర్ లో జరిగిన చర్చల ఒప్పందం 35 హెల్పర్స్ ను నియామకం చేయాలని కోరగా, సంస్థ రక్షణ కోసం కింద స్థాయి సిబ్బందిని నియమించడానికి మేము సంసిద్ధంగా ఉన్నామని, ఆ సంఖ్యను కూడా మీకు తెలియజేస్తున్నామని అన్నారు, సంస్థ రక్షణ కోసం మేము కట్టుబడి ఉన్నామని సిఐటియు ప్రతినిధులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అర్ ఎం .జ్యోతి, డిఏం కృష్ణబాబు,రత్నదీపికా,ఏ ఈ ఏం లు మరియు కార్మికులు వసంత కుమారి,వరలక్ష్మి, దేవి,పద్మ,లక్ష్మీ,,మణి కార్మికులు పాల్గొన్నారు. అనంతరం కాఫీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎండి కి విశాఖ ఎ పీ ఎఫ్ డి సి కాఫీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.సత్యాంజనేయ వినతి పత్రం అందజేశారు.

## గోమంగి నూతన మండలం నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలి

**పాడేరు,నవంబర్28, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలాన్ని విభజించి గోమంగిని ప్రత్యేక మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రులు కమిటీ ఈనెల 5వ తేదీన గోమంగిని మండల కేంద్రంగా ఆమోదం తెలిపిన విషయం అందరికీ తెలిసిందే. మంత్రుల కమిటీ నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలని గోమంగి మండల సాధన సమితి నాయకులు పెదబయలు జెడ్పిటిసి సభ్యులు కూడ బొంజుబాబు,కుడా రాధాకృష్ణ, కొమ్మ అనంత పద్మనాభం, పేర్కొన్నారు. గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని 40 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని, గోమంగి మండలం గా ఏర్పాటు చేస్తే మారుమూల 13 పంచాయతీల అభివృద్ధి ఆదివాసీల సమస్యలు పరిష్కరించుకోవటం సౌలభ్యం అవుతుందని వారన్నారు. వారం రోజుల్లో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని మంత్రుల కమిటీ తెలిపిందని, అందుకే మరొకసారి కలెక్టర్ కి గోమంగి మండలం ఏర్పాటు కొరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి నాయకులు గల్లీలు రమేష్ బాబు, గంపరాయి రవి వర్మ, కే యువరాజు, కర్జ వై కుమార్, బి సుధాకర్, ఏ నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**పిజిఆర్ఎస్‌కు 112 అర్జీలు: జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్**

**పాడేరు,నవంబర్28, ప్రభాతవార్త**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 112 వినతులు వచ్చాయి. శుక్రవారం ఉదయం ఐ టీ డి ఏ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు ఐ టీ డి ఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు వచ్చిన అర్జీదారులు. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ తో పాటు ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ , అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ , పాడేరు సబ్ కలెక్టర్ (ఇన్ ఛార్జ్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి సేవా అభ్యర్థనకు ప్రతిస్పందన ఎంత సమయం పడుతుందో ఆ గడువు లోపు పూర్తి చేయాలని, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## అరకులోయ గ్రీవెన్స్ లో 37 వినతులు

**అరకు రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త:**



అరకులోయలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో అరకు వ్యాలీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 37 వినతి పత్రాలు ను అందించారు. ముఖ్యంగా తాగునీరు, సిసి రోడ్లు వంటి సమస్యల పరిష్కరించాలని గ్రీవెన్స్ లో చైర్మన్ సియ్యారి దొన్ను దొర కు వెనకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డుంబ్రిగూడ మండల అధ్యక్షులు కిల్లో ఆనందరావు అరకులోయ పి ఏ సి ఎస్ చైర్మన్ పెట్టేలీ రాము, అనంతగిరి మండల అధ్యక్షులు సోవేరి సుబ్బారావు, హుకుంపేట మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, సుందర్ ఉపాధ్యక్షులు లకే నాగేశ్వర రావు, మజ్జి భీమరాజు, బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, క్లస్టర్ ఇన్చార్జి పాంగి సందీప్, సిరిగాం గ్రామ కమిటీ అధ్యక్షులు మాణిక్యం, చొంపి గ్రామ కమిటీ అధ్యక్షులు గుండు బాబు, రామకృష్ణ, వెంకటరావు, గుమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు పాడి నాగేశ్వర రావు, పాతకోట గ్రామ కమిటీ అధ్యక్షులు. కొర్రా నర్సింగ్, చినలబుడు గ్రామ కమిటీ అధ్యక్షులు భగత్ రామ్, బస్కి గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కొర్రా బాలరాజు, క్లస్టర్ ఇన్చార్జి కిల్లో మోహన్ దాస్ , బస్కి పంచాయితీ నాయకులు లైచోన్, బి సి సెల్ నాయకులు పాడి చందు, టి ఎన్ ఎస్ ఎఫ్ అరకువేలి నియోజకవర్గ అధ్యక్షులు పెట్టేలి బాలు దొర, ప్రధాన కార్యదర్శి కిల్లో సిద్దేశ్వర రావు, తెలుగుయువత కార్యదర్శి దినేష్, మడగడ గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర సుబ్బారావు, శేఖర్, సిరిగాం పంచాయితీ బూత్ ఇంచార్జి అప్పలస్వామి, తెలుగు మహిళా అరకు నియోజకవర్గ కార్యదర్శి ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**కొయ్యూరు నవంబర్ 28 ప్రభాతవార్త**

ఈనెల 29 శనివారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు బడుగు రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపిటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సర్వసభ్య సమావేశంలో మండలంలోని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వహించనున్నట్టు ఆయన వివరించారు.

29-11-8exHMNWJQE.qxd0/P:29-11-8exHMNWJQE.qxd 1/1/02 7:47 AM Page 1



# రైతుల పరిహారం చట్టంలో ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### కేంద్ర ప్రభుత్వ ముసాయిదా విత్తనబిల్లుపై

### రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సమావేశం

### రైతు ప్రయోజనాలు, రాష్ట్రాల అధికారాలను దృష్టిలో ఉంచుకొని సవరణలు ప్రతిపాదిద్దాం: మంత్రి తుమ్మల

**హైదరాబాద్ (అత్తాపూర్) నవంబరు28,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా కేంద్ర ముసాయిదా విత్తన బిల్లు2025పై శుక్రవారం రాజేంద్ర నగర్‌లో రాష్ట్రస్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించాయి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యవసాయంపై రాష్ట్రాలకే అధికారం ఉందని కానీ ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అధికారాలని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్నదని మంత్రి అభిప్రాయపడ్డారు. అదేవిధంగా రైతులు నష్టపోయినప్పుడు వారికి నష్టపరిహారం ఇచ్చే అంశం చట్టంలో లేకపోవడం దురదృష్టమని ఆయన అన్నారు. రైతులను కంపెనీలు మోసం చేస్తున్నప్పుడు, రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నప్పుడు వారిని ఆదు కోవ టానికి అవసరం అయిన సవరణలు ఈ చట్టంలో ప్రతిపాదించాలని మంత్రి సూచించారు. ఈ చట్టానికి సంబంధించి రాష్ట్రాల అధికారాలు తగ్గించ కుండా అదే సమయంలో రైతాంగ ప్రయోజనాల పరిరక్షణల ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ చట్టంలో సవరణలు ఉండాలని మంత్రి అభిప్రాయ పడ్డారు. ఈ ముసాయిదా చట్టంపై ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డితోనూ, శాసనసభలో చర్చిస్తామని తెలిపారు.అదే విధంగా పార్లమెంట్ సభ్యుల ద్వారా పార్లమెంట్ లో గట్టి చర్చ జరిగేలా చూస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా చట్టం తీసుకొని రావాలని రైతు సంఘం నాయకుడు సారంపల్లి మల్లా రెడ్డి అన్నారు. రైతులకు నష్ట పరిహారం నిబంధనలు స్పష్టంగా ఉండాలని, అలాగే శిక్షలు కఠిన గా ఉండేలా చట్టం ఉండాలని ప్రొఫెసర్ కోదండరాం సూచించారు. ఈ చట్టం పై విశ్వ విద్యాలయం సూచించిన సవరణ లు బావున్నాయని వడ్డే శోభనాద్రీ శ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా 2026,ఫిబ్రవరి 11,12 తేదీల్లో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం పది వేల మంది రైతులతో నిర్వహించనున్న మెగా రైతు మేళా కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎన్. గోపి, ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మిన్ భాషా, సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయాల ఉప కులపతి దండా రాజి రెడ్డి, రైతు కమిషన్ సభ్యులు రాములు నాయక్, ఆంధ్ర ప్రదేశ్ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, రైతు నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, పద్మశ్రీ పాల్ రెడ్డి, వ్యవసాయ రంగ నిపుణులు దొంతి నరసింహారెడ్డి, కన్నెగంటి రవి, ఆలిండియా ప్రసాద్ రావు, రామాంజ నేయులు, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, రైతులు,విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం విత్తన విభాగం సంచాలకులు ఎం. నగేష్ కుమార్ చట్టానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఈఈఐ సంచాలకులు జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమం వ్యాఖ్యతగా వ్యవహరించారు. పరిశోధనా సంచాలకులు మరాఠి బలరాం వందన సమర్పణ చేశారు.

## నేటితో ముగియనున్న టెట్ దరఖాస్తు ప్రక్రియ

### ఇప్పటి వరకు 1.98 లక్షల దరఖాస్తులు

### డిసెంబరు 1 వరకు ఎడిట్ సౌకర్యం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కి సంబంధించి దరఖాస్తు ప్రక్రటియ నేటి(శనివారం)తో ముగియనుంది. ఇప్పటి వరకు సుమారు 1.98 లక్షల దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. బిఈడీ, డిఈడీ పూర్తి చేసిన అభ్యర్థులతోపాటు.. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకి కూడా టెట్ తప్పనిసరి చేయడంతో ఇప్పటికే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారు కూడా టెట్-2026కి దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు 20వేల మంది మంది వరకు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఉన్నట్టు తెలుస్తోంది. టెట్-2026కి దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులో తప్పులు ఉంటే ఎడిట్ చేసుకోవడానికి డిసెంబర్ 1 వరకు ఎడిట్ సౌకర్యానికి అవకాశం కల్పించారు. టెట్-2026 నోటిఫికేషన్ వెలువడిన మొదటి రోజు(నవంబర్14) నుంచే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. సోమవారం సాయంత్రం వరకు 1,26,085 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు ప్రకటించగా శుక్రవారం సాయంత్రం వరకు సుమారు 1.98 లక్షల దరఖాస్తులు వచ్చినట్టు తెలుసోతనంది. ఇన్ సర్వీస్ టీచర్లకి కూడా టెట్ తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన నేపథ్యంలో ఇన్‌సర్వీస్ టీచర్లు కూడా టెట్ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. దరఖాస్తులను ఈ నెల 29 వరకు స్వీకరించనున్నారు. టెట్- 2026 పరీక్షలను జనవరి 3 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. ఒక్కో పేపర్‌కి ఫీజు రూ. 750గా నిర్ణయించగా.. రెండు పేపర్లు రాయాలనుకునే వారు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. టెట్-2026 ఫలితాలను ఫిబ్రవరి 10 నుంచి 16 మధ్యలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దరఖాస్తుల్లో సాంకేతిక సమస్యలతోపాటు ఇతర ఏవైనా సందేహాలు, సమస్యల నివారణ కోసం అభ్యర్థులు 7093708883/ 7093708884/ 7093958881 / 7093468882/ 7032901383/ 9000756178 హెల్ప్‌లైన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తూ ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖలు రాశాయి. డిసెంబరు 1 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో సుప్రీంకోర్టు తీర్పుపై చట్టసవరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

## సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 322

**హైదరాబాద్ (బేగంపేట), నవంబరు 28, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 276దరఖాస్తులు అందాయి.వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 100 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 38దరఖాస్తులు,ఇందిరమ్మ ఇండ్ల కోసం 68దరఖాస్తులు,నీటి పారుదల శాఖకు సంబంధించి 70దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.సీఎం ప్రజావాణీ ఇంచార్జి ,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలు పరిష్కరించారు.

## ప్రైవేటు వర్సిటీలపై రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ ఉండాలి

### రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** దేశంలో ఏర్పాటైన ప్రైవేటు యూనివర్సిటీలపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ ఉండాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అన్నారు. ప్రైవేటు వయూనివర్సిటీలపై మూడు రోజుల క్రితం సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటు, డీమ్డ్ టుబీ యూనివర్సిటీల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి అవసరం ఉంటుందని.. ఆ తరువాత నుంచి ఆయా యూనివర్సిటీలపై రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ లేకుండా పోతుందని.. కాబట్టి ఇకపై ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకి అనుమతి ఇవ్వడంతోపాటు.. ఏర్పాటు తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ అనేది ప్రైవేటు యూనివర్సిటీలపై ఉండాలన్నారు. ప్రైవేట్ యూనివర్శిటీల ఏర్పాటు, పరిపాలన, నిధులు, వాటిపై యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) పర్యవేక్షణపై దర్యాప్తు చేపట్టాలని సుప్రీంకోర్టు గురువారం ఆదేశించిన సంగతి తెలిసిందే. అన్ని ప్రైవేట్, ప్రభుత్వేతర, డీమ్డ్ టు బి యూనివర్శిటీల స్థాపనకు దారితీసిన చట్టాలు, నిబంధనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివరాలను అందించాల్సిందిగా జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం కోరింది. ప్రైవేట్ యూనివర్శిటీలు లాభనష్టాలతో సంబంధం లేదు అనే ప్రాతిపదికన పనిచేస్తామనే హామీని నెరవేర్చడానికి తీసుకున్న చర్యలను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు.. ఇటు కేంద్రంతోపాటు రాష్ట్రాలు, యుజిసిని ఆదేశించిని విషయం తెలిసిందే.

## ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

### జాయింట్ లేబర్ కమిషనర్‌కు ఎస్‌డబ్ల్యుయు విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి)లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఎస్‌డబ్ల్యుయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ నేతలు శుక్రవారం సంయుక్త కార్మిక కమీషనర్ సునీత గోపాల్ దాస్‌కి వినతిపత్రం సమర్పించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, అడిషనల్ జనరల్ సెక్రటరీ డి.గోపాల్, జి.కుఫిన్, బి.పర్వతాలు కలిసి హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఆర్‌టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని విజ్ఞాపన పత్రం ఇచ్చినట్టు రాజిరెడ్డి తెలిపారు. ఆర్‌టిసిలో 2019 సమ్మె అనంతరం ఫిబ్రవరి 11, 2019 నాడు అప్పటి నియంత అప్రజాస్వామిక ముఖ్య మంత్రి ఆర్‌టిసిలో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ రెండు సంవత్సరాల పాటు గుర్తింపు సంఘం ఎన్నికలు అవసరం లేదని మౌఖిక ఆదేశాలు ఇచ్చినందున ఎన్నికల ప్రాసెస్‌ను మధ్యలోనే ఆపివేశారు. అప్పటి నుండి ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలకు అనుమతించడం లేదు. అప్పటి నుండి ఆర్టీసీలో కార్మిక సంఘాలకు బదులు కార్మికుల సమస్యలు పరిష్కరించగలిగే మౌళిక స్వభావం లేని సంక్షేమ మండళ్ళను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. 5 సంవత్సరాల నుండి ఎన్నిసార్లు లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి నప్పటికి పట్టించుకోలేదన్నారు. 2018 ఆగస్టు 7న ఆర్టీసీలో గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసినప్పటికి ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపక పోవడం వలన, ఏప్రిల్ 10, 2023 హైకోర్టుకు పోవడంతో హైకోర్టు జూన్ 5, 2023 మూడునెలలలోపు ఎన్నికలు జరపాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. కోర్టు ఆదేశాలు జారీ చేసి రెండున్నర సంవత్సరాలు గడిచినన్నప్పటికి ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపక పోవడాన్ని ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని విమర్శించారు. ఆర్టీసీలో యూనియన్లను అనుమతించకపోవడం వలన ఏప్రిల్ 1, 2021 నుండి రావాల్సిన వేతన సవరణతోపాటు ఏప్రిల్ 1, 2025 నుండి రావాల్సిన రెండవ వేతనం సవరణ జరుగక పోవడం వలన కార్మికులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. చొరవ తీసుకుని ఆర్టీసీలో యూనియన్లకు అనుమతించే విధంగా, హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిపించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె మనోహర్ తెలిపారు.

## వరి, పత్తి రైతుకు కూలీల కొరత

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం పత్తి, వరి తదితర వివిధ పంటల కోతలు, తీతలు జోరందుకోవడంతో కూలీల కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. ప్రధానంగా పత్తి సేకరణకు కూలీలు దొరకడం లేదు. ఒక పక్క వరి కోతలు మరోపక్క పత్తి ఏరడం ఏకకాలంలో మొదలయ్యాయి. దీంతో కూలీలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీనికి తోడు రైతులను వర్షం భయం వెంటాడుతోంది. పత్తి తడిసి దెబ్బతినక ముందే ఏరేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో కూలీలు కొరత ఏర్పడి పొరుగు రాష్ట్రాలకు రైతులు వెళుతున్నారు. కూలీల డిమాండ్ దృష్ట్య ఖర్చులన్ని భరించి కూలీలను తీసుకొస్తున్నారు. బ్రోకర్ల సాయంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యాణా, ఢిల్లీ ప్రాంత కూలీలు ప్రత్యేక వాహనాల్లో జిల్లాకు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. ఇందుకు బ్రోకర్‌కు కమీషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఒక్కో జట్టుకు రూ.4 వేల నుంచి రూ.6 వేల వరకు బ్రోకర్ తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీల కుటుంబాలకు వాహనం కిరాయి రైతే భరించాల్సి వస్తోంది. దూరాన్ని బట్టి రూ.10 వేల నుండి రూ.15 వేలు వాహనానికి కిరాయి ఉంది. ఇక ఉత్తర భారతదేశం నుంచి వచ్చే వారికి ముందస్తు ట్రైన్ టికెట్లు బుక్ చేస్తున్నారు. పిల్లాపాపలతో ఇక్కడికి చేరుకున్న కూలీలకు బస ఏర్పాటు చేయాల్సి వస్తోంది. వారికి గుడారాల ఏర్పాటు, వంట చెరుకులు, కరెంటు, నీటిసౌకర్యాన్ని రైతులే కల్పిస్తున్నారు.

## మభ్యపెట్టి ఓట్లు పొందాక హామీలను ఎగ్గొట్టడమే కాంగ్రెస్ పార్టీ స్వభావం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఎన్నికల్లో బిసి సామాజిక వర్గాన్ని మభ్య పెట్టి, హామీలు ఇచ్చి, ఓట్లు పొంది, హామీలను ఎగ్గొట్టడమే మోసకారి కాంగ్రెస్ పార్టీ పని అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం అంబర్‌పేట్‌లో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహా నికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రిజర్వేషన్స్ 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ఇచ్చిన సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని గుర్తుచేశారు. అయినా బీసీలకు 42 రిజర్వేషన్‌లు ఇస్తామని చెప్పి అమలుకానీ హామీ ఇచ్చి బీసీలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీసీలు 46 శాతం అని లెక్కతేల్చి బీసీల్లో 10 ముస్లింలను కలిపి బీసీలు 56శాతం అని చెప్పి బీసీలకు నమ్మక ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు.



జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో బండారు దత్తాత్రేయ, కె.లక్ష్మణ్

బిజెపి చేపట్టిన కుల గణనలో భాగంగా బీసీల లెక్కలు తేలనున్నాయని, మోడీ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. బీసీని ప్రధాని చేసిన పార్టీ బీజేపీ అని, అనేక రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులను చేసిన పార్టీ బీజేపీ అన్నారు. ఉభయ సభల్లో అత్యధిక శాతం బీసీలు పార్లమెంట్ సభ్యులు ఉన్న పార్టీ బీజేపీ అని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా అత్యధిక శాతం బీసీ ఎమ్మెల్యేలు ఉన్నా పార్టీ కూడా బిజెపినే అందుకే దేశ వ్యాప్తంగా బీసీ సామాజికవర్గం బీజేపీకి అండగా నిలబడిందన్నారు.అందుకే బిహార్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పే దానికి ఉదాహరణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో తెలంగాణ రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రిని చేయని పార్టీ కాంగ్రెస్ పార్టీకి మోదిని విమర్శించే హక్కు లేదన్నారు.బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత జ్యోతిబాపూలే అన్నారు. పూలే ఆశయ సాధన కోసం పని చేస్తున్న బిజెపి వారి వర్ధంతి కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ వారి బాటలో నడుస్తుంది బిజెపి అని, బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తుందని ఆయన అన్నారు.

## జనరల్ స్థానాల్లో బిసిలు పోటీ చేసి సత్తా చాటాలి

### బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ చేసి గెలచి తమ సత్తా చాటాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఛైర్మన్ టి చిరంజీవులు పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించడం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించలేదని ఆయన విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించిన తర్వాతనే ఎన్నికలు కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి, అసెంబ్లీలో బిల్లులు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపి ఆ బిల్లును చట్టంగా రూపొందించడానికి కనీస కార్యాచరణ చేపట్టకుండా, హైకోర్టుకు నిధుల విడుదల సాకుగా చూపించి ఎన్నికలు నిర్వహిస్తామని సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. కనీసం 22 శాతం రిజర్వేషన్ల నైనా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలలో బీసీలకు దక్కవలసిన కనీసం 22 సర్పంచ్ సీట్లు కూడా దక్కకుండా కుట్రపూరితంగా జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలు బీసీలకు రిజర్వేషన్లు అత్యంత తక్కువగా అమలవుతున్నాయని ఆవేద వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో అన్ని జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసి గెలవాలని సూచించారు. ఆ దిశగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీల జనాభా ప్రతి గ్రామంలో 50 పైనే ఉంటుందని బీసీలకు రాజకీయ రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ తమ సత్తా చాటుతూ సర్పంచులుగా గెలవాలని ,ప్రభుత్వానకి గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా టి చిరంజీవులు పిలుపునిచ్చారు.

## ఎంఇడి, ఎంపిఇడి చివరి విడతలో 362 మందికి సీట్ల కేటాయింపు

### డిసెంబర్ 1లోగా కాలేజీల్లో చేరాలి

### సిపిగెట్-2025 కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పీజీ కాలేజీల్లో ఎంఈడీతోపాటు ఎంపిఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన సిపిజిఈటీ-2025లో చివరి విడత సీట్ల కేటాయింపు శుక్రవారం చేశారు. తుది విడతలో 362 మందికి సీట్లను కేటాయించారు. సీటు పొందిన వారు డిసెంబర్ 1లోగా కాలేజీల్లో చేరాలని సిపిగెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సిపిగెట్‌లో అర్హత సాధించిన వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ కమ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఈ నెల 24 వరకు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అర్హులైన వారు ఈ నెల 26, 27 తేదిల్లో వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఈ నెల 27న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. ఫైనల్ ఫేజ్‌లో 945 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా అందులో 362 మందికి సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన వారు డిసెంబర్ 1లోగా ఆయా కాలేజీల్లో చేరాలని కన్వీనర్ పాండురంగారెడ్డి సూచించారు.

## నెలాఖరులోగా యాసంగి పెండింగ్ బోనస్

### రైతులకు బకాయిలుగా రూ.1,160 కోట్లు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** గత యాసంగి సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సన్న వడ్లకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ కానున్నాయి. ఈ నెలాఖరులోగా బకాయి ఉన్న రైతులకు చెల్లిస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. దీనికి సంబంధించి అధికారులు బకాయిలున్న రైతుల వివరాలు తీసుకుని దశల వారీగా పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. కాగా రాష్ట్రంలో గత రబీ సీజనుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సన్న రకం ధాన్యం బోనస్ సొమ్ము అందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. రబీ సీజన్ ముగిసి, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం అమ్మకాలు జరుగుతున్నా పెండింగ్‌లో ఉన్న బోనస్ సొమ్ములు ఇంతవరకూ విడుదల చేయలేదు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున ప్రకటించిన బోనస్ చెల్లింపులో ఆరు నెలలకు పైగా ఆలస్యం జరుగుతోంది. రాష్ట్రంలోని పలువురు రైతుల ఖాతాల్లో ఈ బోనస్ సొమ్ము ఇంకా జమ కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1,160 కోట్ల మేర సన్నరకాల ధాన్యం బోనస్ సొమ్ము పెండింగ్ లో ఉన్నట్లు అంచనా.



గన్‌పార్కులో జరిగిన బిసిల నిరసన ప్రదర్శనలో పాల్గొని నినాదాలు చేస్తున్న ఆర్.కృష్ణయ్య

## బిసిల రిజర్వేషన్‌లపై పార్లమెంట్‌లో ప్రధాని దృష్టికి తీసుకువెళతా

### బిసి జాక్ ఛైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 28, ప్రభాతవార్త:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కేటాయించకుండా, జివొ నెంబరు 46 ద్వారా దగా చేసిందని ఆరోపిస్తూ వందలాది మంది బిసిలు శుక్రవారం గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిసి జాక్ కమిటీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ బిసిల రిజర్వేషన్‌ల విషయంలో వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకువెళ్ళి దక్కేలా కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జివొ నెంబరు 46ను తక్షణమే రద్దు చేసి ఎన్నికలను వాయిదా వేయాలని, 42 శాతం రిజర్వేషన్‌లు వచ్చిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమానికి బిసి నేతలు నీల వెంకటేష్, పగిళ్ల సతీష్ నాయకత్వం వహించగా నాయకులు డాక్టర్ ఆర్.అరుణ్‌కుమార్, వకుళాభరణం కృష్ణమోహన్, గుజ్జ సత్యం, సి.రాజేందర్ ముదిరాజ్, అనంతయ్య, మోడీ రాందేవ్, రాజ్‌కుమార్, కొండ దేవయ్య, నిఖిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం హాల్‌మార్కింగ్‌తో వినియోగదారుల విశ్వాసం పెంపు

### బిఐఎస్ డైరెక్టర్ పివి శ్రీకాంత్

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** బీఐఎస్ నిర్ధారించిన హాల్ మార్కింగ్ ఆభరణాల అమ్మకంతో వినియోగదారుల విశ్వాసం పెరుగుతుందని భారతీయ ప్రమాణాల బ్యూరో డైరెక్టర్ పీవీ శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం మిర్యాల గూడలోని జుయెల్లర్స్ అసోసియేషన్ భవనంలో స్వర్ణకారులు, వ్యాపారులకు హాల్‌మార్కింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది వర్తక దారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీఐఎస్ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. బంగారం, వెండి ఆభరణాల స్వచ్ఛతను నిర్ధారించడానికి హాల్‌మార్కింగ్ కీలకమన్నారు. హాల్‌మార్కింగ్ వల్ల వినియోగదారుల నమ్మకం పెరుగుతుందని, ఈ రంగం మరింత పారదర్శకంగా మారుతుందన్నారు. అనంతరం సైంటిస్ట్ ఇటి సుజాత.. హాల్‌మార్కింగ్ చేసే విధానం, బీఐఎస్ తీసుకొచ్చిన విధానాలు, తాజా నిబంధనలు, వ్యాపారులు వినియోగదారులకు విశ్వాసాన్ని అందించడంలో పోషించాల్సిన పాత్రలపై స్పష్టంగా వివరించారు. వర్తకదారుల అనుమానాలను నివృత్తి చేశారు. వినియోగదారులకు హాల్ మార్కింగ్ చేసిన బంగారు ఆభరణాలు మాత్రమే విక్రయించాలని.. బీఐఎస్ కేర్ యాప్ ద్వారా క్షణాల్లో కొనే ఆభరణాల శుద్ధతను ధ్రువీకరించుకోవచ్చునని తెలిపారు.



## పార్టీపరంగా ఇస్తానన్న 42 శాతం కోటా ఎక్కడ?

### కాంగ్రెస్ మాటలు వట్టి బూటకం

### 30న జరిగే చలో హైదరాబాద్ విజయవంతం చేయండి : జాజుల

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** బీసీలకు 42 శాతం చట్టపరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, పార్టీ పరంగా ఇస్తామన్న 42 కూడా వట్టి బూటకం అని తేలిపోయిందని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం బీసీ జేఏసీ ప్రధాన కార్యాలయంలో ఈనెల 30వ తేదీన చలో హైదరాబాద్ బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు సంబంధించిన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

బీసీలకు చట్టబద్ధంగా ఇస్తామన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోగా, బీసీలను నమ్మించడానికి తమ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం నుండి 60 శాతం వరకు జనరల్ స్థానాల్లో కూడా అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రకటించాయని, కానీ ఆచరణలో అమలు చేయడానికి కనీస కసరత్తు కూడా చేయడం లేదని ఆయన ఆరోపించారు.

బీసీలకు నిజంగానే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గతంలో తెచ్చిన జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా 5300 సర్పంచు స్థానాలను అన్ని జిల్లాలలో, వివిధ గ్రామాలను బీసీ లకు రిజర్వేషన్ చేసిందని, కనీసం ఈ ప్రతిపదిక అయిన బీసీలకు అవకాశం కల్పిస్తామని ఏ పార్టీ ప్రకటించడం లేదని , దీనిని బట్టి చూస్తే రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేయడానికి ప్రకటనలు గుప్పిస్తారు తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని ఆయన అన్నారు. అగ్రకుల రాజకీయ పార్టీల మోసాన్ని బీసీలు గ్రహించి బీసీలకు చట్టబద్ధంగా రావలసిన ఆరువేల గ్రామపంచాయతీలు బీసీల వేనని, జనరల్ కోట అంటే అగ్రకులాలకు రిజర్వేషన్ కాదని, బీసీ రిజర్వేషన్లను గండి కొట్టి బీసీ రిజర్వేషన్లకు రావలసిన సర్పంచ్ స్థానాలను జనరల్‌గా మార్చారని, అందుకే జనరల్ స్థానాలు కూడా బీసీలు కైవసం చేసుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ స్థానాలలో సర్పంచులుగా బీసీలు ఎన్నికల బరిలో నిలబడాలని పిలుపునిచ్చారు. జనరల్ స్థానాలలో నిలబడిన బీసీలను గెలిపించుకునే బాధ్యత బీసీ సమాజం తీసుకుంటుందని, బీసీల రాజ్యాధికారానికి సర్పంచుల సీటే ప్రతిపదిక కావాలని ఆయన కోరారు.

ఎన్నికల షెడ్యూల్ తో సంబం ధం లేకుండా బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని, అందులో భాగంగా ఈనెల 30న చలో హైదరాబాద్ కు పిలుపునిస్తున్నామని ఇందిరా పార్క్ వద్ద ఉదయం 10 గంటలకు బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభ నిర్వహిస్తున్నామని బీసీలంతా హైదరా బాదుకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని జాజుల పిలుపునిచ్చారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకోవాలి

### ఓజేటి జిల్లా కన్వీనర్, సీనియర్ ప్రిన్సిపాల్ బొమ్మలాట శ్యాంసుందర్

సరుబుజ్జిలి, నవంబర్ 28 ప్రభాతవార్త:



మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులంతా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని శ్రీకాకుళం జిల్లా ఓజేటి కన్వీనర్, సీనియర్ ప్రిన్సిపాల్ బొమ్మలాట శ్యాంసుందర్ సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞాన క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం, వృత్తివిద్య అభ్యసిస్తున్న వారికి ఎంతో ఉపయోగకరం అన్నారు. స్థానిక ఇండస్ట్రియల్ ఏరియాలోనూ, ఇమ్మానుయేల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్‌లోనూ, సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల, నరసన్నపేట అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్ విద్యార్థులకు జరుగుతున్న క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కమిటీ సభ్యులు దుగ్గివలస రాంప్రసాద్, జె.రవిబాబుతో కలిసి సందర్శించారు. కంప్యూటర్ వినియోగంపై ప్రాథమిక అవగాహన కల్పించి, ఎమ్మెస్ ఆఫీస్, ఎమ్మెస్ ఎక్సెల్, పవర్ పాయింట్ అంశాలపై అభ్యసనం చేయించినట్లు డైరెక్టర్ పొన్నాడ విజయ్ కుమార్ తెలిపారు. జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి రేగ సురేష్ కుమార్ ఆదేశాల ప్రకారం ప్రిన్సిపాల్ పవన్ మరపట్ల సూచనలతో విద్యార్థులకు కంప్యూటర్ సాఫ్ట్వేర్, హార్డ్వేర్‌లలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అధ్యాపకులు రాంప్రసాద్, కొర్రాయి రవి తెలిపారు. డిసెంబర్ 31 వరకూ జిల్లాలో ఓజేటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ విజ్ఞానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధ్యాపకులు వెల్లడించారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం

### అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

ఆమదాలవలస, నవంబర్ 28 ప్రభాతవార్త



ప్రజా దర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్, సనపల డిల్లేశ్వరరావు, మొదలవలస రమేష్, పొట్నూరు రమేష్, అన్నెపు భాస్కరరావు, గొండు రమణమూర్తి, నాగళ్ళ మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

## నౌపడలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి చేసిన 'బిగ్ హెల్ప్'

సంతబొమ్మాళి, నవంబర్ 28, ప్రభాతవార్త




మండలంలోని నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 15మంది అనాథ, నిరుపేద, ప్రతిభావంత విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ (హైదరాబాద్) వారు స్టడీ మెటీరియల్, గ్రోసరి పంపిణి చేశారు. ఆగస్టు నెలకు గాను 9000 రూపాయల స్టడీ మెటీరియల్, సెప్టెంబర్ నెల గాను 6000రూపాయలు కాస్మోటిక్స్, అక్టోబర్ నెలకు గాను 8000 రూపాయలు దుప్పట్లు, స్టేషనరీ మొదలైన వస్తువులను నౌపడా ప్రాజెక్ట్ చైర్మన్ సివి రాజా చేతుల మీదగా, జోనల్ డైరెక్టర్ జయ కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎం.భాను ప్రకాష్ పంపిణీ చేశారు. ప్రతిఏడాది ఎంపిక చేసిన విద్యార్థికి ఏటా 6000 రూపాయల వస్తువులు ఇవ్వడం జరుగుతుందని, ఈ సందర్భంగా చెప్పారు. . అలాగే సమ్మిటివ్ 1 పరీక్షలో పాఠశాలలో ప్రతి తరగతి నుండి మొదటి 10 స్థానాలు వచ్చిన విద్యార్థులకు గోల్డెన్ స్టార్ అవార్డులు డిసెంబర్ నెల 5న ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. పాఠశాల మౌలిక వసతులు, విద్యార్థుల భవిష్యత్తుకు, బిగ్ హెల్ప్ సహకరిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కమిటీ బిగ్ హెల్ప్ చైర్మన్ ఫౌండర్ షేక్ చాంద్ పాషాకి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.మాధవరావు, జానకిరామ్ అవార్డు డైరెక్టర్ రమేష్ కుమార్, క్రాంతి, సుగుణవతి, మహేంద్ర, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్‌లో శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

### రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్

సీతంపేట, నవంబర్ 28 ప్రభాతవార్త :



10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గిరిజన విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.విజయరామరాజు స్పష్టం చేశారు. శుక్రవారం సీతంపేటలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల బాలుర పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు బోధన విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్.ప్రభాకర రెడ్డి, పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల ఆశలకు జీవం... కూటమి ప్రభుత్వంలో మరో వరం


### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, నవంబర్ 28 ప్రభాతవార్త:



వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని అందులో భాగంగానే సాగునీటి పారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన జీవనాధారమైన వంశధార ప్రాజెక్టు రూపకల్పనలో గత ప్రభుత్వం తప్పిదాలవల రైతులకు సాగునీరు అందకుండా పోతుందని వేలకోట్లు ఖర్చు చేసినప్పటికీ వంశధార రిజర్వాయర్ కు సాగునీరు అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ ప్రాజెక్టు రూపకల్పనలో నేరేడి గ్యారేజ్ అత్యంత కీలకమైందని ఈ బ్యారేజీకి సాంకేతిక పరంగా న్యాయపరంగా అడ్డంకులు తొలగినప్పటికీ ఇంకా కొన్ని అవరోధాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని అధిగమించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. ప్రత్యామ్నాయంగా రిజర్వాయర్లు నింపడానికి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. 2023 సంవత్సరంలో గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసిన పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకపోవడం వలన పూర్తి కాలేదని, చేసిన పనులకు నిధులు కూడా మంజూరు చేయలేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం రూ.176 కోట్ల నిధులు విడుదల చేయడంతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎత్తిపోతల పథకం ద్వారా గొట్టా బ్యారేజీ నుంచి 12 టీఎంసీల నీటిని వంశధార రిజర్వాయర్లలోకి పంపించి వరద సమయాల్లో వృధా నీటిని జాగ్రత్త చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వంశధార కుడి కాలువకు సంబంధించి 2.4 కిలోమీటర్ల వద్ద ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మొదలయ్యాయని అన్నారు. గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించిన పనులు వేగవంతం కాలేదన్నారు. రిజర్వాయర్ నిండితే వంశధార ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువలకు రెండు పంటలకు నీటిని అందుబాటులో ఉంచి ఆయకట్టును స్థిరీకరించవచ్చని అన్నారు. అలానే కూటమి ప్రభుత్వం లక్ష్యం మేరకు వంశధార, నాగావళి నదుల అనుసంధానం పూర్తైతే మరింత భూమి సాగులోకి రావడం ఖాయమని అన్నారు. అలాగే ఉద్దానం తాగునీటి పథకానికి అవసరమైన నీరు అందడంతో జిల్లా ప్రజల చిరకాల సమస్యలు తీరిపోతాయని, అలానే తాగునీటి సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందని మంత్రి అచ్చెన్న స్పష్టం చేశారు. ఈ ప్రాంత అవసరాలు అనుగుణంగా ప్రాజెక్టుల నిర్వహణ, వాటికి అనుగుణంగా అవసరం అయిన నిధులు విడుదలపై ప్రభుత్వాధినేత చంద్రబాబు నాయుడు ఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ వెనుకబడిన ప్రాంతాల రైతాంగానికి మేలు చేసేందుకు ఎక్కువ కృషి చేస్తున్నారని ఇందులో ఎటువంటి సందేహం లేదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదర్శ నగర్‌లో విద్యుత్ స్తంభం ఏర్పాటు




వార్త ప్రభావం

రాజాం, నవంబర్ 28 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ మున్సిపాలిటీలో ఆదర్శ నగర్ కాలనీ మొదటి వీధిలో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయండి అనే శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం ప్రమాదకరంగా విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు విద్యుత్ స్తంభాన్ని సకాలంలో ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు ముమ్మరం

మెళియాపుట్టి, నవంబర్ 28 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో పెద్ద పద్మాపురం రైతు సేవా కేంద్రం పరిధిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు మండల తహసీల్దార్ బి.పాపారావు, మండల వ్యవసాయ అధికారి దాస కర్తుడు, పెద్ద పద్మాపురం గ్రామ రైతు సేవ కేంద్రం వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్ సమక్షంలో అధికారికంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభోత్సవం స్థానిక మండల పరిధిలో ఉన్న పావర మిల్లులకు ధాన్యంలోడ్ పంపించడం జరిగింది. రైతన్నల ధాన్యం లోడ్ల దూర ప్రాంతాలకు తరలించాలంటే అధికంగా నష్టపోతామని అధికారులకు తెలియజేసినప్పటికీ ధాన్యం కొనుగోలుకు దగ్గరగా ఉన్న పావర మిల్లుకు పంపించడం వలన స్థానికంగా ఉన్న మిల్లులకు అవకాశం కల్పించాలని పావర మిల్లు యజమానుల వేత బ్యాంక్ గ్యారంటీలు కట్టించిన ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వంకు పెద్దపద్మాపురం గ్రామ రైతన్నలందరు తరఫున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తక్కువ

కంచిలి, నవంబర్ 28 ప్రభాతవార్త



వరి పంటను ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తే ఖర్చు తక్కువగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి సురేష్ అన్నారు. శుక్రవారం కంచిలి మండలం అంపురం యూనిటీ పరిధిలో అంపురం గ్రామంలో గడ్డం కృష్ణారావు వరి పంటలో 5 ఇంటు 5 పంటకోత ప్రయోగం చేయించారు. తడి దిగుబడి 1450 గ్రాములు వచ్చింది. దీని ద్వారా 30 బస్తాలకు 40 కేజీలు తడిబరువు వస్తుందని అంచనాగా చెప్పారు. పొడి 29 బస్తాలు వస్తుందని రైతులతో అన్నారు. ప్రకృతి వ్యవసాయం రసాయన వ్యవసాయం కంటే ఖర్చు తక్కువగా ఉంటుందని సుమారుగా 4 నుండి 5000 వరకు ఖర్చు తగ్గుతుందని ఎందుకంటే నవధాన్యాలు వేసుకొని కలియ దున్నడం వలన భూమిలో సేంద్రీయ గర్భణము కరిగి ప్రధాన పంటకు కావలసిన పోషకాలను భూమిలో లభ్యమవుతాయని అలాగే రసాన్ని ఎరువులు పురుగులు మందులు వాడనవసరం లేదని దీనికి బదులుగా ఘన ద్రవ జీవామృతములు ఏవైనా తెగుళ్లు పురుగులు వచ్చినట్లయితే పరిసర ప్రాంతాల్లో లభ్యమయ్యే ఆకులు ద్వారా కషాయాలు తయారుచేసి పిచికారి చేయడం వలన ప్రధాన పంటకు ఎటువంటి తెగుళ్లు ఆశించకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యాంకర్ శివానందం కామరాజు, వి ఎస్ ఏ శాంతి, అంపురం యూనిట్ ఐసిఆర్పీలు రైతులు పాల్గొన్నారు.

## రైతన్న శ్రేయస్సు టీడీపీ ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని

ఆమదాలవలస, నవంబర్ 28 ప్రభాతవార్త



రైతన్న శ్రేయస్సు టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తొగరం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపుమేరకు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి రైతులకు చేస్తున్నా సహాయం, వ్యవసాయ మెలకువలు, ఎరువుల వాడకంపై వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పిస్తారని అన్నారు. ఇటీవల రైతుల కోసం అన్నదాతలకు సుఖీభవ నగదు ప్రభుత్వం జమ చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిందని తెలిపారు. నియోజవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రతి గ్రామానికి సీసీ రహదారులు, మురికి కాలువలు, పక్కా ప్రణాళికతో నాణ్యతా ప్రమాణాలతో రహదారుల నిర్మాణాల జరుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి పేదవాడికి ఎన్టీఆర్ భరోసా పథకాన్ని పెంచి లబ్ధిదారులకు అందిస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ప్రతీ గ్రామాల్లో కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఎటువంటి దళారులను మోసపోకుండా నేరుగా అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఎమ్మెల్యే రవికుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు టిడిపి నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వైకాపా నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వారి ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మెట్ట మోహన్రావు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, నవంబర్ 28 ప్రభాతవార్త:



మండలంలోని బూరగాం గ్రామానికి చెందిన రాజా బిస్వాలో అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేపించి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా 96,274 రూపాయిలు చెక్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజా కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఆయన తెలియజేశారు.

## మున్సిపాలిటీలో కోతులు, కుక్కలు నివారించలేరా?

### పాత జాతీయ రహదారిపై గోతులు కూడా పూడ్చలేరా? ..పశువుల సంచారంపై చర్యలు తీసుకోలేరా?.. మున్సిపల్ సమావేశంలో సభ్యుల నిలదీత

ఇచ్ఛాపురం, నవంబర్ 28 ప్రభాతవార్త:





మున్సిపాలిటీలో కోతులు, కుక్కలు స్వైర విహారంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పూర్తిస్థాయిలో నివారించలేకపోతున్నారని కౌన్సిల్ సభ్యులు నిలదీశారు. పశువుల సంచారం అధికంగా ఉందని వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి లు అధికారలను నిలదీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. పాత జాతీయ రహదారిపై గోతులు పూడ్చాలని పదే పదే చెబుతున్నా పట్టించు కోవడం లేదని ప్రశ్నించారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చామని చైర్‌పర్సన్ అన్నారు. 11వ వార్డులో అభివృద్ధి పనుల మంజూరుకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ లేఖ ఇచ్చి 6 నెలలు గడు స్తున్నా చైర్‌పర్సన్, అధికారులు పక్షపాత ధోరణితో ప్రతిపక్ష వార్డులకు పనులు మంజూరుచేయడం లేదని 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి అన్నారు. మున్సిపల్ నిధులతోనే బస్టాండ్‌లో రోడ్లపై గుం తలు పూడ్చాలని కోరారు. కాలువల్లో మట్టి పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. బాహుదానది నుంచి చేపడుతున్న సెంటర్ లైటింగ్ పనులు గోతుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్ బచ్చు జగన్‌లు ఏఈ కిరణ్‌ను నిలదీశారు. పనులు సుడా అధికారులు చేపడుతున్నారని వారికి సమాచారం ఇచ్చామని ఏఈ సమాధా నమిచ్చారు. ఇటీవల వార్తలో ఇదే అంశంపై వచ్చిన కథనాన్ని కౌన్సిలర్ బచ్చు జగన్ ఉటంకించారు. కాంట్రాక్టర్ పేడాడ అప్పలస్వామికి గతంలో ఇచ్చిన పనులే సకాలంలో పూర్తి చేయకపోతే మళ్లీ టెండర్ లో పాల్గొనేందుకు ఎందుకు అవకాశం ఇస్తున్నారని 18వ వార్డు రత్తకన్న వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్ అన్నారు. బిపిఎస్‌పై ప్రచారం నిర్వహించడం లేదని 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది లలిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిఎంఏవై ద్వారా 2.50లక్షల రూపాయల వరకు మున్సిపాలిటీలో హౌసింగ్ రుణం లభిస్తుందని హౌసింగ్ ఏఈ ప్రసాద్ చెప్పారు. బిఎల్‌సిలకు గడువు పెంచాలని, ఎల్.మ్యాక్స్ వద్ద ఇచ్చిన ఇళ్ల స్థలాలకు వేరే చోటా స్థలం మంజూరు చేయాలని కౌన్సిలర్ పల్లంటి మధు కోరారు. డంపింగ్‌యార్డు కోసం మంజూరైన నిధులు ఏమయ్యాయని కౌన్సి లర్ ప్రదీప్‌కుమార్ ప్రశ్నించారు. ఇన్‌చార్జ్ కమిషనర్ యాదం అప్పలస్వామి పాల్గొన్నారు.

## సమ సమాజ అభ్యున్నతికి పాటుపడాలి

జలుమూరు, నవంబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూలులో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా శుక్రవారం జరిపారు. ఆయనకు ప్రధానోపాధ్యాయులు మాధవరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షత, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని, మహిళలు, అణగారిన వర్గాల వారి కోసం, ప్రధానంగా విద్యా వ్యాప్తికి కృషి చేశారని పేర్కొన్నారు. 1848లో భారత దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను నెలకొల్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాదరావు, మెండ రామారావు, కృష్ణ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు అభ్యున్నతే రాష్ట్ర అభ్యున్నతి

### కాగువాడ రైతులతో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, నవంబర్ 28 ప్రభాతవార్త:



మండలంలోని కాగువాడ గ్రామంలో శుక్రవారం జరిగిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని అక్కడి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ అన్నదాతలకు నమస్కారాలు తెలిపారు. వ్యవసాయం రాష్ట్రానికి బలమని, రైతు అభివృద్ధే రాష్ట్ర అభ్యున్నతని ఆయన అన్నారు. రైతును రాజును చేయడం కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య కార్యక్రమాలను సంక్షిప్తంగా వివరించారు. మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమగ్ర అవగాహన సమగ్ర అన్వేషణ

సంతబొమ్మాళి, నవంబర్ 28 ప్రభాతవార్త



రైతుల కోసం ప్రభుత్వం పెట్టిన పథకాల పట్ల సమగ్ర అవగాహన రైతుల నుండి క్రొత్త ఆలోచనలే లక్ష్యంగా రైతన్న మీకోసం కార్యక్ర మం జరుగుతోందని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధి కారి రాళ్లపేట అప్పారావు తెలిపారు. మండలంలోని కాకరాపల్లి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం ఇంటింటి సర్వేలో పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ రైతు సంక్షేమ పథకాల పట్ల రైతులను ప్రత్యక్షంగా కలిసి సమగ్రంగా అవగాహన కలిగించడం మరియు ప్రభుత్వ పరంగా వారు ఆశిస్తున్న సదుపాయా లకు సంబంధించి అవగాహనతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదించను న్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లి జోగారావు, ఏఈఓ గొండు శ్రీధర్, పంచాయితీ కార్యదర్ కోట క్రాంతి, వి.ఏ.ఏ లాభాల గణేష్, ఏహెచ్ఏ మాన్యాన వెంకటరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## అన్నదాత సుఖీభవపై మండల సమావేశంలో వాడివేడిగా చర్చ

ఇచ్ఛాపురం, నవంబర్ 28 ప్రభాతవార్త





అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులందరికీ నిధులు అందడం లేదని కూటమి నాయకులు సిఫార్సు చేసిన వారికే నిధులు జమ అవుతున్నాయని వైఎస్సార్సీపీ సభ్యులు తీవ్రంగా దుయ్యబట్టారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంఎల్‌సి నర్తు రామారావులు పాల్గొన్నారు. తులసిగాంలో 237 మందికి అన్నదాత సుఖీభవ అందలేదని ఇసురు తులసీరాం అన్నారు. ఇదే విషయమై ఈదుపురం సర్పంచ్ నర్తు వరప్రసాద్ కూటమి నాయకులు చెప్పిన లిస్టులకే నిధులు జమ అవుతున్నాయని చెప్పడంతో సమావేశంలో ఉన్న ఏఎంసీ చైర్మన్ మణిప్రకాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పెదిని బాబ్జీలు తమ ప్రభుత్వంలో పక్షపాత ధోరణి లేదని చెప్పడంతో జెడ్పీ చైర్‌పర్సన్‌తో సహా ఇతర సభ్యులు కలుగజేసుకుని తీవ్ర మాటల యుద్ధం జరిగింది. రైతులకు యూరియా ఇవ్వకుండా కూటమి నాయకుల ఇళ్ల వద్ద యూరియా డెలివరీ చేశారని జెడ్పీ చైర్‌పర్సన్, ఈదుపురం సర్పంచ్ ప్రసాద్, కేశుపురం సర్పంచ్ గుజ్జు జోగారావులు వ్యవసాయాధికారి అజయ్‌కుమార్‌ను నిలదీశారు. యూరియా విషయంపై వాడివేడిగా చర్చ జరిగింది. వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, దుక్క ధనలక్ష్మి, ఇతర సభ్యులు తెలుగుదేశం సభ్యులపై ఎదురు దాడికి దిగారు. ఎంపీటీసీ దక్కత ఏకాంబరిదేవి కలుగజేసుకుని కోత దశలో యూరియా అంశం ఎందుకని అన్నారు. యూరియా ఆలస్యంగా పంపిణీ జరిగిన మాట వాస్తవమేనని ఎఎంసి చైర్మన్ మణి ప్రకాష్ అంగీకరించారు. జగన్ ప్రభుత్వ హయాంలో అందరికీ పథకాలు అందాయని ప్రతిపక్షానికి అన్యాయం జరిగి ఉంటే ఎవరైనా ధర్నా చేశారా రోడ్డెక్కారా అని జెడ్పీ చైర్‌పర్సన్ అన్నారు. ఒకానొక దశలో ప్రతిపక్ష సభ్యులకు సమాధానం చెప్పలేక పీఏసీఎస్ చైర్మన్ వాకౌట్ చేసి ఏఎంసీ చైర్మన్‌తో సహా బయటకు వెళ్లగా ఏకాంబరిదేవి కలుగజేసుకుని సమస్యలకు భయపడి పారిపోతే కూటమి ప్రభుత్వం అబాసుపాలవుతుందని అధికారంలో ఉన్నవారే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని చెప్పడంతో మళ్లీ వెనక్కి వచ్చారు. స్మార్ట్ రేషన్‌కార్డులు సరిగా పంపిణీ జరగలేదని సిఎస్‌డిటి సంతోష్‌ను ఏకాంబరి నిలదీశారు. ఐసిడీఎస్ కార్యక్రమాలకు గౌరవ సభ్యులను పిలవకుండా కూటమి నాయకులతోనే సమావేశాలు నిర్వహిస్తున్నారని పీఓ రాజేశ్వరిని సభ్యులు నిలదీయడంతో ఆమె క్షమాపణ చెప్పారు. రాజకీయాలకు పాల్పడకుండా అందరినీ ఆహ్వానించాలని ఏకాంబరిదేవి కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ప్రభాకరరావు, తహశీల్దార్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి పనులు పునరుద్ధరణ చేసి, పూర్తి చేయండి

### అంచనా కమిటీ చైర్మన్‌కు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ విజ్ఞప్తి

వీరఘట్టం, నవంబర్ 28 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లాలోని తోటపల్లి ప్రాజెక్టు పనులు పునరుద్ధరణ చేసి, పూర్తి చేయాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆంధ్ర ప్రదేశ్ శాసనసమితి అంచనా కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావును శుక్రవారం శ్రీకాకుళంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని నాగావళి నదిపై నిర్మించబడిన తొలి ప్రాజెక్టు తోటపల్లి పాత రెగ్యులేటర్ అని, ఈ తోటపల్లి పాత రెగ్యులేటర్ వ్యవస్థను 1908 సంవత్సరంలో నిర్మించారన్నారు. ప్రస్తుతం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో ఎడమ కాలువ ద్వారా 31,602 ఎకరాలు మరియు కుడి కాలువ ద్వారా 7,942 ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ఈ ప్రాజెక్టు ఉద్దేశించబడిందన్నారు. ఈ రెగ్యులేటర్ సంబంధిత ప్రధాన కాలువలు, ఉప కాలువల దెబ్బతిని శిథిలావస్థకు చేరుకున్నాయి. కావున వాటి నందు లైనింగ్ పనులు మరియు (సి.ఎం సిడి పనులు) నిర్మాణాలు చేపట్టుటకు, ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లా తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు నాగావళి ఎడమ, కుడి ప్రధాన కాలువ వ్యవస్థల ఆధునికీకరణ పనులకు రూ.195.34 కోట్లు అంచనా వ్యయంతో పరిపాలనా మంజూరు జారీ చేసిందన్నారు. ఈ పనిని శ్రీ సాయి లక్ష్మీ కనస్ట్రక్షన్, విజయవాడ సంస్థకు శ్రీకాకుళం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ అప్పగించారన్నారు. ముందు ఆమోదించబడిన పనలలో 25శాతం కన్నా తక్కువగా ఉండినవి సురక్షిత దశలో మూసివేయవల్సింది అని ఆదేశించిం దన్నారు. దీని కారణంగా ఈ పని నిలిపి వేయబడిందన్నారు. అదనంగా, ప్రస్తుత ఎస్ఎస్ఆర్ రేట్లు ఒప్పంద రేట్ల కంటే గణనీయంగా పెరగడంతో ఈ పని ఆర్థికపరంగా లాభదాయకం కాకపోవడం వలన కాంట్రాక్టర్ పని పునఃప్రారంభించడానికి ముందుకు రాలేదన్నారు. అందువలన ఆ సంస్థ ప్రభుత్వం వద్ద ఒప్పందం రద్దు చేసి పెండింగ్ బిల్లులు చెల్లించమని విజ్ఞప్తి చేసిందనీ ఆయన గుర్తు చేసారు. ఈ విషయము ప్రస్తుతము ప్రభుత్వ స్థాయిలో పరిశీలనలో ఉందన్నారు. ఇక ప్రస్తుత కాలం సాగునీటి పనులు నిర్వహించడానికి అత్యంత అనుకూలమైనది. తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలోని ప్రజాప్రతి నిధులు, రైతులు, ఆయకట్టుదారులు రాబోయే సాగు కాలంలో పనులు పూర్తవుతాయని ఎంతో ఆశతో ఉన్నారు. తద్వారా వ్యవస్థ చివరి అంచువరకు నిర్దిష్టంగా నీరు అందేలా చేయవచ్చన్నారు. అయితే యు.ఓ నోట్ కారణంగా పనులు నిలిచిపోవడం, రద్దు నిర్ణయం ఇంకా జాప్యం కావడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారనీ విక్రాంత్ అన్నారు. కానీ తరువాతి కాలానికి కూడా ఆలస్యం జరిగితే తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రజల్లో ప్రతికూల ప్రతిస్పందన, ఆందోళనలు చెలరేగే అవకాశం ఉందనీ విక్రాంత్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. పైన పేర్కొన్న అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని, ఆంధ్రప్రదేశ్ శాసన సమితి అంచనా కమిటీ చైర్మన్ వారు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి, పై ప్రాజెక్టు పనుల పునరుద్ధరణ పూర్తి చేయునట్లు తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కోరారు. రైతులు, ఆయకట్టుదారుల జీవనోపాధి మెరుగుదలకు దోహదపడుతుందని విక్రాంత్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9866027578

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1. శ్రీ బొంగు వాసుదేవరావు (లేటు గొనప రాజేశ్వరి గారి భర్త మరియు చట్టరీత్యా వారసుడు), సెగిడి వీధి, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా. 2. శ్రీమతి బొంగు భార్గవి, భర్త : పిన్నింటి రాకేష్ (లేటు గొనప రాజేశ్వరి గారి కుమార్తె మరియు చట్టరీత్యా వారసురాలు), సెగిడి వీధి, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా. 3. శ్రీమతి బొంగు అనూష, భర్త : ఎమ్. సంతోష్ కుమార్ (లేటు గొనప రాజేశ్వరి గారి కుమార్తె మరియు చట్టరీత్యా వారసురాలు), సెగిడి వీధి, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా. 4. శ్రీ బొంగు వాసుదేవరావు (చట్టరీత్యా వారసుడు), తండ్రి : లేటు రాముంజు స్వామి, 13-02-81, మెట్టికవలస, హాంట్కో కాలనీ, ఆమదాలవలస, శ్రీకాకుళం - 532185. 5. శ్రీమతి బొంగు భార్గవి, భర్త : పిన్నింటి రాకేష్ (లేటు గొనప రాజేశ్వరి గారి కుమార్తె మరియు చట్టరీత్యా వారసురాలు), ఇ.నెం.6-2-26, మీ సేవ ప్రక్కన, ఎన్‌హెచ్-5 రోడ్డు, చిన్న బాదం గ్రామం, పలాస మండలం, శ్రీకాకుళం - 532222. 6. శ్రీమతి బొంగు అనూష, భర్త : ఎమ్. సంతోష్ కుమార్ (లేటు గొనప రాజేశ్వరి గారి కుమార్తె మరియు చట్టరీత్యా వారసురాలు), డి.నెం.4-171/1, గాంధీ నగర్, శివాలయం వీధి, పొందూరు గ్రామం మరియు మండలం, శ్రీకాకుళం - 532168. డిమాండ్ నోటీసు తేది: 05-06-2023

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.04.06.2023 నాటికి రూ.37,58,438.63 పై + తేది.05.06.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. ప్రస్తుత బకాయి మొత్తం: తేది.26-11-2025 నాటికి రూ.50,35,000/- + తేది.27.11.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు (ఆస్తి ఐడి : SBINGONPARAJESWARI )

శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలం, నరసన్నపేట సబ్ రిజిస్ట్రార్, బ్లాక్ నెం.7, వార్డు నెం.4, నరసన్నపేట టౌన్, సర్వే నెం.291-1బి లోని గొట్టిపల్లి గ్రామం వద్ద 166.66 చ॥గు॥లు లేదా 139.99 చ॥మీ॥ల విస్తీర్ణంలో నిర్మించిన క్రింది అంతస్తు నందు 945 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు నందు 945 చ॥అ॥ల విస్తీర్ణంతో గల నివాస భవనం యావత్తు ఆస్తి రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.228/2016, తేది.14.12.2016 ప్రకారం లేటు గొనప రాజేశ్వరి, భర్త: శ్రీ బి. వాసుదేవరావు గారికి చెందినది. హద్దులు: తూర్పు : సిసి రోడ్డు, దక్షిణం : సిసి రోడ్డు, పడమర : దిబ్బ కాలెమ్మ గారికి చెందిన ఇంటి ప్రహరీ గోడ, ఉత్తరం : ఉంకిల్లి అరుణ కుమారి గారికి చెందిన ఇంటి ప్రహరీ గోడ.

రిజర్వు ధర : రూ.40,00,000/- ధరావత్తు : రూ.4,00,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 22-12-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:29-11-2025 నుండి 21-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది అరుగంటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:26-11-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి



లక్కవరపుకోట నవంబర్ 28 (ప్రభాత వార్త )

మండలంలోని జమ్మాదేపేట కేంద్రంగా నడపబడుతున్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ యు విజయకుమార్ ఆధ్వర్యంలో సామాజిక తత్వవేత్త గాంధీ కంటే ముందే మహాత్మా పేరుపొందిన సామాజికవేత్త అయిన మహాత్మ జ్యోతిబాపూలే 135 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి మున్సిపల్ విజయ్ కుమార్ పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశం ఆవిర్భవించడా నికి ముందే సమాజంలో జరుగుతున్నటువంటి కొన్ని మూఢనమ్మకాలను వ్యతిరేకించారని ఆయన తెలిపారు ఆయన సమాజానికి చేసిన సేవ చరిత్రలో ఎప్పటికీ అజరామంగా నిలిచిపోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు పోక్సోచట్టం పై అవగాహనా సదస్సు

లక్కవరపుకోట నవంబర్ 28 ప్రభాత వార్త



మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ సమావేశ మందిరంలో శు క్రవారం మండలంలోని అంగన్వాడీ ఆశ వివోఎలకు ఎల్ కోట పి ఎచ్సి డా.బి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలపై లైంగిక వేధిం పులు అలాగే పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్ర నుంచి వచ్చిన ఆర్బిఎస్ కె క్లినికల్ సైకాలజిస్ట్ ఉదయ్కుమార్ సదస్సులో పాల్గొన్న వారికి చిన్నపిల్లలపై లైంగిక వేధింపులు నిరోధించుట గురించి, అలాగే పోక్సో చట్టము గూర్చి మండల్ లెవెల్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. విజయనగరం జిల్లా నుండి ఆర్బిఎస్ కె క్లినికల్ సైకా లాజిస్ట్ ఉదయ కుమార్, సోషల్ వర్కర్ శ్రీనివాస్రావు, మండల విద్యాశాఖాధికారి కూర్మారావు, వైద్యాధికారి బి.అనిల్ కుమార్, హైస్కూల్ హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది జనీఏస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## అంచనా బడ్జెట్ ఆమోదం



మెరకముడిదాం, నవంబర్ 28 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో జెడ్ పరిషత్ అధ్యక్షురాలు కృష్ణవేణి అధ్యక్షతన శుక్రవారం 2025-26కు సంబం ధించిన అంచనా బడ్జెట్ సమావేశం జరిగింది. మండల అభివృద్ధి అధికారి జి.భాస్కరరావు బడ్జెట్ ను ప్రవేశపెట్టగా పరిపాలన అధికారి సుధాకర్ పట్నాయక్ వివరించారు. అంచనా బడ్జెట్ నందు ప్రారంభ నిల్వ రూ.12986359, రాబడులు రూ.919886545, మొత్తం రూ. 932872904గా చూపిం చారు. ఖర్చులు రూ. 919585096, అంచనిల్వ రూ. 13287808ను విధుల బడ్జెట్ గా చూపించి సభ్యులం దరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ బడ్జెట్ సమావేశానికి మండల ఉపాధ్యక్షులు తలచుట్ల హరిబాబు, మండల ఉపాధ్యక్షురాలు పందుల పార్వతి, ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు.

## అగ్ని వీర్ కి ఎంపికైన కొడూరు యువకులు

గరివిడి నవంబర్,28 ప్రభాత వార్త



మండలంలోని కోడూరుకి చెందిన మీసాల వంశీ, తియ్యల కూర్మా రావు అనే ఇద్దరు యువకులు ఇండియన్ అగ్ని వీర్ లో సైనికులుగా ఎంపికయ్యారు. ఇటీవల విశాఖపట్నం నిర్వహించిన అగ్ని వీర్ ఎంపికలో వంశీ,కూర్మారావులు ప్రతిభతో ఎంపికయ్యారు.తమ గ్రామ యువకులు అగ్ని వీర్ కి ఎంపికవడం పట్ల గ్రామ పెద్దలు గేదెల ఆదినారాయణ, గేదెల శంకర రావు హర్షం వ్యక్తం చేసి వారిని అభినందించారు. కాగా వీరికి తర్ఫీదు ఇచ్చిన కొరాడ వేణుకి గ్రామస్తులు అభినందించారు. యువకులు ఇండియన్ అగ్ని వీర్, రక్షణ రంగంలో ఉద్యోగాలు పొందేందుకు యువకులు ముందుకు వెళ్లాలని గ్రామస్తులు యువతకు సూచించారు.

## పేద విద్యార్థులకు ప్రభుత్వ వైద్య విద్య దూరం చేయడం విచారకరం

గరివిడి నవంబర్,28 ప్రభాతవార్త



పేద విద్యార్థులకు ప్రభుత్వ వైద్య విద్య అందకుండా దూరం చేయడం దారుణమని వైకాపా నాయకులు ఆక్షేపించారు. శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ,జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలు కూటమి సర్కారు ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటిసంతకాలు సేకరణ కార్యక్రమం మండలంలోని కొండలక్ష్మీ పురం, కందిపేట, కుమారం గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం పేదలకు వైద్యం,పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయడం విచారకరం న్నారు. మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములు నాయుడు, యువ మహిళా నేత డాక్టర్ బొత్స అనూష యలకల అప్పల నాయుడు, బమ్మిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

గరివిడి నవంబర్,28 ప్రభాతవార్త



ఆటోడ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని గరివిడి ఎస్.ఐ బి.లోకేశ్వరరావు కోరారు. గరివిడి పోలీసు స్టేషన్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకి ఆయన ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతీ డ్రైవర్ నిబంధనలకి అనుగుణంగా ఆటోలు నడపాలని ఆయన సూచించారు. నిబంధనలకి విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పాఠశాలలను సందర్శించిన డైట్ లెక్చరర్ రజిత



నెల్లిమర్ల, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని తమ్మాపురం, ఆల్తిపాలెం, గుసిణి గ్రామాలలోని పాఠశా లలను డైట్ లెక్చరర్ కోటపాటి రజిత పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణ స్థాయిని పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తమ్మాపురం ఎంపీపీ స్కూల్లో పిల్లల యొక్క అభ్యసన కార్యక్రమాల్ని పరిశీలించారు. పిల్లలు గణితం, ఇంగ్లీషు సబ్జెక్టుల్లో సంతృప్తికరంగా ఉన్నారని తెలియజేశారు. గుసిణి ఎంపీపీ స్కూల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని రుచి చూశారు. మధ్యాహ్న భోజన వంటల తీరు పట్ల సంతృప్తి చెందారు. ఈ కార్యక్ర మంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాజిక పోరాటయోధుడు పూలే

రామభద్రపురం, నవంబర్ 28, ప్రభాతవార్త



సామాజిక పోరాట యోధుడు మహాత్మా జ్యోతి రావ్ పూలే అని పాఠశాల సహాయకులు,కరుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పాఠశాలలో హెచ్ ఎమ్ వేణు ఆధ్వర్యంలో సామాజిక సంస్కర్త జ్యోతి రావ్ పూలే వర్ధంతిని విద్యార్థులు నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.జె సి రాజు మాట్లాడుతూ కుల, మత, లింగ వివక్షలకు వ్యతి రేకంగా ఆయన చేసిన పోరాటం చారిత్రాత్మకం అన్నారు. కృష్ణం నాయుడు, రమణ, పాల్గొన్నారు.

## మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలి : జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి

గరుగుబిల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త



రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించా లని, పార్వతీ పురం మన్యం జిల్లా సంయుక్త కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న శ్రీభారతి ఆగ్రో మిల్లును, రావు పల్లిలో రైతు సేవా కేంద్రం ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మిల్లులో జరుగు తున్న ధాన్యం సేకరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. మిల్లుకు ధాన్యం తరలింపు, నిల్వ ఉంచిన ప్రాంతాలు, మరియు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. రైతుల నుంచి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతులకు చెల్లింపులు త్వరగా అందేలా చూడాలన్నారు. ఈ పరిశీలనలో మండల తహసీల్దార్ పాము బాల, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ మండల సమాఖ్యలకు ముగిసిన శిక్షణ



నెల్లిమర్ల, నవంబర్ 28, ప్రభాతవార్త

నెల్లిమర్ల వెలుగు కార్యాలయంలో వెలుగు సమాఖ్య ప్రతినిధులకు వార్షిక ప్రణాళిక తయారీ, విజన్ బిల్డింగ్ అంశాలపై 3 రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో వెలుగు- డిఆర్డిఏ ప్రాజెక్ట్ మేనేజర్ ఏ.చిరంజీవి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు తమ రూపాన్ని కోల్పోకుండా, నిర్దేశ్య కాకుండా బలంగా ఉండాలంటే సుస్థిరాత్మక నిర్మాణం బాగుండాలని అన్నారు. సమాఖ్యలు అందరికి ఆదర్శంగా ఉండాలంటే మనం అనుకున్న గమ్యాన్ని చేరు కోవడానికి మూడు అంశాలపై దృష్టి పెట్టి ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. ఏపిఎంలు విశ్వే శ్వరరావు, సురేష్,వర్మ, అరుణ కుమారి,మోడల్ మండలాల ఏపిఎమ్ లు, సీసీలు, ఎల్సీలు, పాల్గొన్నారు.

## డీఎస్సీ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ నగదు పురస్కారం

బాడంగి, నవంబర్ 28 ప్రభాతవార్త



బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్.దుర్గా ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు బాడంగి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ముఖ్యసభ్యులైన వై.రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ బాడంగి గ్రంథాలయంనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న బాడంగి సర్పంచ్ కండి రమేష్ స్థానిక గ్రంథాలయంలో చదువుకొని డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన మా గ్రంథాలయ విద్యార్థిని విద్యార్థులను ఆయన చింతాద నిర్మలకు మరియు గుంట రాజుకు చిరు సత్కారం చేసి వారిని అభినందించారు తో పాటు వారి ఇరువురికి 3000 రూ.పొప్పున మొత్తం రూ.6000 అందించడంతో పాటు స్వీట్ బాక్స్ కూడా అందించడం జరిగింది. సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటూ ఉద్యోగ సాధన మీ లక్ష్యం ఐతే బాడంగి గ్రంథాలయం ఎప్పుడూ మీ వారధిగా పని చేస్తుందని తెలిపారు.

## పరిశుభ్రత, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి : డి.డి.ఓ. కే.హేమ సుందర్



చీపురుపల్లి నవంబర్, 28 ప్రభాతవార్త

గ్రామాల వారీగా పరిసరాల పరిశుభ్రత, త్రాగునీటి సరఫరా పైన ప్రత్యేక దృష్టి సారించాలని చీపురుపల్లి డిడిఓ కే.హేమ సుందర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం గ్రామ సందర్శనలో భాగంగా చీపురుపల్లి మండ లంలోని దేవరపు పొదిలం గ్రామాన్ని సచివాలయం సిబ్బందితో ఆయన పర్యటించారు. గ్రామంలో అమలు జరుగుతున్న పారిశుధ్యం కార్యక్రమం పైన దృష్టి సారించి పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించాలని సిబ్బంది కి సూచించారు. వాట్సప్ మనమిత్ర ద్వారా ప్రజలు అవసరమైన ప్రభుత్వ సేవలను 9552300009 అనే నెంబరు ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళకుండానే వినియోగించు కోగలరని ప్రజలకు అవగాహన కల్పించారు. సచివాలయ కార్యాలయ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 59 పాఠశాలల్లో జిఎఫ్ఎల్ ఎన్ పరీక్షలు..

చీపురుపల్లి,నవంబర్ 28, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చీపురుపల్లి మండలంలోని 59 ప్రభుత్వ పాఠశాలలో గ్యారెంటీ ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రాం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని డైట్ ఫ్యాకల్టీ కే, అన్నా రావు అన్నారు. శుక్రవారం చీపురుపల్లి మండలం పెదనడపల్లి పాఠశాలను ఆయన సందర్శించి బేస్ లైన్ టెస్టను పరిశీలన జరిపారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల విద్యా ప్రమాణా లను లీప్ యాప్ ద్వారా మదింపు చేయడం ఈ టెస్ట్ ద్వారా జరుగుతుందన్నారు. చీపురుపల్లి మండలంలో 5వ క్లస్టర్ స్కూలుకు సంబంధించి సీఎం పార్టీల సహకారంతో డైట్ విద్యార్థినిలు హరిత షణ్ముఖరావు వెంకటలక్ష్మి రూపానవిని హారతులు జిఎఫ్ఎల్ఎన్ టెస్టులు నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. మండల విద్యాశాఖ అధికారి ఎంభూసు నాయుడు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల వేదికలో నమోదు చేయాలి.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు..



చీపురుపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త..

చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రజల నుండి స్వీకరిస్తున్న సమస్యల దరఖాస్తులను ప్రజా సమస్యల వేదికలో నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లికి నాయుడు అధికారులకు సూచించారు. శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల వినతులను ఆయన స్వీకరించారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల నుండి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయన తీసుకొని అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదుల పైన సంబంధిత శాఖల అధికారులకు సూచనలు జరిపి త్వరితగతను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కూటమి నాయకులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, జనసేన నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగన రామారావు, మాజీ ఎంపీపీ పైల బలరాం, గరివిడి నాయకులు సురేష్, గుర్ల మెరకముడుదాం తదితర మండలాల నాయకులు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

దత్తిరాజేరు, నవంబర్ 28, ప్రభాతవార్త




మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలక వినియోగానికి యువత విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సైలు జయంతి రాజేష్ అన్నారు మాదకద్రవ్యాలపై శు క్రవారం ఉద్యోగస్తులు మరియువిద్యార్థులతో సైకిల్ ర్యాలీ చేపట్టారు కార్యక్రమంలో వివిధ ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి విద్యార్థి దశ జీవితంలో కీలకమని ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు మత్తు పదార్థాలు వినియోగానికి మాదక ద్రవ్యాలు వినియోగానికి అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు గంజాయి తదితర మత్తు పదార్థాలు వినియోగానికి రవాణాకు గాని అమ్మకాలు కొనుగోలు చేస్తే కఠిన శిక్షలు తప్పని అన్నారు విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ లక్ష్యాలు సాధించాలని ఉన్నత స్థితిలో స్థిరపడే పడేందుకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గౌతరాజేశ్వరి టిడిపి నాయకులు బోడ సింగి సత్యనారాయణ వంగ పండు కృష్ణ గేదెల రామసత్యం వైసీపీ నాయకులు మంత్రి అప్పలనాయుడు మహదేవ్ ఫణీంద్ర చిరంజీవి న్యూటన్ స్కూల్ ప్రిన్సిపాల్ బడే ప్రసాద్ పోలీసులుతదితరులు పాల్గొన్నారు .

## నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి.. సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు



చీపురుపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త

సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు కోరారు. శుక్రవారం చీపురుపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. ప్రత్యేకించి మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల, విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ నేరాలు పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఇటువంటి సైబర్ నేరాలకు చిక్కకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేకించి తరహాదారి భద్రత, సమాజంలో జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్ దామోదర్ రావు, పాఠశాల ప్రిన్సిపల్ రాణి శ్రీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజం రావాలి : ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్

పార్వతీపురం,నవంబర్28, ప్రభాతవార్త:



పొగాకు ఉత్పత్తుల వాడకంతో ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పొగాకు రహిత సమాజ నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్లో బాగంగా ఎం.ఆర్.నగరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వైద్య బృందంతో కలిసి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్ప త్తుల వాడకంతో ప్రజారోగ్యం, జీవన ప్రమాణాలు తద్వారా సమాజాన్ని ప్రభావితం చేస్తాయని వీటిని నియంత్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఎఎంఓ సూర్యనారాయణ, ప్రిన్సిపాల్ , సూపర్వైజర్ , ఎన్టిసిపి సోషల్ వర్కర్ భవాని, మెంటల్ హెల్త్ ప్రోగ్రాం సిబ్బంది, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిర్ణయిస్తాం

### ఏఐసీసీ అబ్జర్వర్ దేబాషిష్ పట్నాయక్ (ఎమ్మెల్యే)

సాలూరు నవంబర్ 28 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తూ అలాగే విజయానికి కృషి చేయాలని ఏఐసీసీ అబ్జర్వర్ దేబాషిస్ పట్నాయక్ దిశా నిర్దేశం చేశారు. శు క్రవారం సాలూరు పట్టణంలో ఉన్న అక్యాన వీధి కళ్యాణ మండపంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ సమ న్వయకర్త గేదెల రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అలాగే కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. దీనికి దేబాషిష్ పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గేదెల మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం 175 నియోజకవర్గాలలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. అందులో భాగంగా దేబాషిస్ పట్నాయక్ అలాగే పీసీసి నుంచి పరిశీలకులు శాంతికుమారి పాల్గొన్నారన్నారు. కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలతో జిల్లా అధ్యక్షులుగా ఎవరుంటారో నిర్ణయించడం జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాలినాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడామైదానం అభివృద్ధికి కృషి చేస్తాను..ఎంపీ భరత్..

శృంగవరపుకోట,నవంబర్28,ప్రభాతవార్త




ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం అభివృద్ధి కి నేను పూర్తిగా బాధ్యత తీసు కుంటానని విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్ తెలిపారు. శుక్రవారం ఆయన ఎస్.కోట కళాశాల క్రీడామైదానాన్ని పరిశీ లించారు. ఎంపీ మాట్లాడుతూ మైదానం మొత్తం విస్తీర్ణం ఎంత ఉందో సర్వే చేపట్టాలని అలాగే ఎలాంటి సౌకర్యాలు ఉండాలో తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని ఎంపీ నిధులు నుంచి క్రీడామైదానాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.క్రీడామైదానం అభివృద్ధి కోసం ముందుగా ఎస్.కోటకు చెందిన పలువురు డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఈవిషయాన్ని ఎంపీ భరత్ దృష్టికి తీసుకెళ్లారు.ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, తహశీల్దార్ శ్రీనువాసరావు, పలువురు టీడీపీ నాయకులు,కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కూటమి శ్రేణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



పార్వతీపురం, నవంబర్ 28, ప్రభాతవార్త:

ఉద్యోగుల, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్స్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి పలువురు ఉద్యోగుల, పెన్షనర్స్ నుండి స్వయంగా అర్జీలు స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, జిల్లా ఖజానా అధికారి ఆర్.ఎ.ఎస్. కుమార్, కలెక్టరెట్ ఎఓ చిన్నారావు, కలెక్టరెట్ హెచ్ సెక్షన్ సూపరిండెంట్ విజయలక్ష్మి, అధికారులు, పాల్గొన్నారు.

## గ్రామాల్లో తెదేపా శ్రేణుల్లో కలిసిన పరిశీలకుడు పల్లె అప్పలనాయుడు

రామభద్రపురం, నవంబర్ 28, ప్రభాతవార్త:



రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం మండలంలో అన్ని గ్రామాల్లో విజయం సాధించాలని పార్టీ విజయం కోసం ప్రతీ కార్య కర్త కష్టపడాలని గుర్ల మండలం గూడెం పిఏసియస్ ఛైర్మన్, బొబ్బిలి నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు పల్లె అప్పలనాయుడు పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం స్థానిక మం డల పరిధిలోని జన్నివలస,కొట్టక్కి గ్రామాల్లో స్థానిక నాయకులను,కార్యకర్తలను కలుసుకున్నారు.. కొట్టక్కి పిఏసియస్ ఛైర్మన్ ముల్లు రాంబాబు,జన్నివలస మాజీ సర్పంచ్ పత్తిగుల్ల యోగినాయుడు, నాయకులు వంగ పండు అప్పలనాయుడు,వంగపండు భీంనాయుడు,ఎక్కుడు శ్రీను,ముల్లు తిరుపతి, గౌరినాయుడు పాల్గొన్నారు.

## "డ్రగ్స్"ను నివారిద్దాం... విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేద్దాం

### పోలీస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..హోరెత్తిన గజపతినగరం



గజపతినగరం, నవంబర్ 28 (ప్రభాతవార్త)

డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి పారద్రోలి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, సబ్ ఇన్స్పెక్టర్లు కే.కిరణ్కుమార్ నాయుడు, యు.మహేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు నిర్వహిస్తున్న "అభ్యుదయం సైకిల్ యాత్ర" శు క్రవారం గజపతినగరం చేరుకుంది. సైకిల్ యాత్ర చేస్తున్న పోలీస్ సిబ్బందికి గజపతినగరంలో కే.కిరణ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, ఎస్సైలు కే.కిరణ్ కుమార్ నాయుడు, యు. మహేష్ ,ఎక్సైజ్ ఎస్సై నరేంద్ర కుమార్, తాసిల్దార్ బి.రత్నకుమార్, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీష్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అరుణమ్మ చిత్రపటానికి అంజలి ఘటించిన ప్రముఖులు

### నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం..రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ఆర్పీ బంజ్ దేవ్



మక్కువ నవంబర్ 28 ప్రభాతవార్త

మక్కువ మాజీ సర్పంచ్ కీ.శే.మావుడి వెంకట రావు నాయుడు భార్య, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మావుడి సోదరులు తల్లి మావుడి అరుణమ్మ (89) చిత్రపటానికి మాజీ డిప్యూటీ సీఎం, రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు పీడిక రాజన్నదొర మరియు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ఆర్పీ భంజ్ దేవ్ నివాళులర్పించారు. మావుడి సోదరులతో కలిసి తమ సంతాపాన్ని తెలియజేశారు. సాలూరు వైసీపీ మండల అధ్యక్షుడు డి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు రెడ్డి సురేష్, నియోజకవర్గానికి చెందిన వైసిపి ముఖ్య నాయకులు, నాయకులు, బంధువులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

విజయనగరం-3 (03312) బ్రాంచ్

డి నెం.6-7-40, చిన్న వీధి, విజయనగరం జిల్లా, ఆం.ప్ర-535001.

ఫోన్ : 08922-225920, ఇ-మెయిల్ : ubin0903311@unionbankofindia.bank

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 30.12.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 30.12.2025, మ|| 12.00 గం.ల నుండి సా|| 5.00 గం.ల వరకు**

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తును సమర్పించుటకు ఆఖరి తేది: వేలం ప్రక్రియలో పాల్గొనే ముందుగా ధరావత్తును డిపాజిట్ చేయాలి

1 ఋణగ్రహీత : శ్రీ అవల రాజేష్, S/o అవల రమణ, హెచ్ నెం.21-3-124, ఇప్పిలి స్ట్రీట్, విజయనగరం, ఆం.ప్ర-535 002 & బ్లాక్ నెం.C3, ఫ్లాట్ నెం.G4, గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నెం.335-4, PMAY(U) YSR జగనన్న నగర్, నెల్లిమర్ల, విజయనగరం, ఆం.ప్ర-535 217.

బకాయి మొత్తం: తేది.26.11.2025 నాటికి రూ.5,05,611.81/- (అక్షరాల ఐదు లక్షల ఐదు వేల ఆరు వందల పదకొండు రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ప్రైమరీ సెక్యూరిటీ : షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యువి క్రింద మేజర్ గ్రామ పంచాయితీ యొక్క పరిధి, నెల్లిమర్ల ఏరియా సర్వే నెం.335-4, ఇండస్ట్రీయల్ ఏరియా దగ్గర లొకాలిటీ, నెల్లిమర్ల నగర పంచాయితీ, డి నెం.1-1 దగ్గర మొత్తం విస్తీర్ణం ఎకరా 36.54 సెంట్లులోని భూమి.

షెడ్యూల్-బి : విజయనగరం, నెల్లిమర్ల, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.335-4 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ॥గ॥లు, అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని స్థలం 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥లలోని బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥లలోని విస్తీర్ణం 430 చ॥అ॥లతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్లోని ఫ్లాట్ నెం.G4, బ్లాక్ నెం.C3 లోని ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (C3 బ్లాక్) : ఉత్తరం : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C8, దక్షిణం : సెట్బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C4, పడమర : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C2. గ్రౌండ్ ఫ్లోర్లోని ఫ్లాట్ నెం.G4 యొక్క హద్దులు : ఉత్తరం : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C8, దక్షిణం : ఫ్లాట్ నెం.G3, తూర్పు : కారిడార్ & ఫ్లాట్ నెం.G5, పడమర : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C2.

రిజర్వు ధర: రూ. 4,00,000/- ధరావత్తు: రూ. 40,000/- బిడ్ పెంపుదల: రూ. 4,000/-

2 ఋణగ్రహీత : శ్రీమతి వాసపల్లి కృష్ణవేణి, W/o వి. రాంబాబు, డోర్ నెం.13-7-36, సాలి వీధి కొత్తపేట, విజయనగరం, ఆం.ప్ర-535001 & బ్లాక్ నెం.C2, ఫ్లాట్ నెం.G3, గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నెం.335-4, PMAY(U) YSR జగనన్న నగర్, నెల్లిమర్ల, విజయనగరం, ఆం.ప్ర-535 217.

బకాయి మొత్తం: తేది.26.11.2025 నాటికి రూ.4,77,177.50/- (అక్షరాల నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల నూట డెబ్బై ఏడు రూపాయల యాభై పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ప్రైమరీ సెక్యూరిటీ : షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యువి క్రింద మేజర్ గ్రామ పంచాయితీ యొక్క పరిధి, నెల్లిమర్ల ఏరియా సర్వే నెం.335-4, ఇండస్ట్రీయల్ ఏరియా దగ్గర లొకాలిటీ, నెల్లిమర్ల నగర పంచాయితీ, డి నెం.1-1 దగ్గర మొత్తం విస్తీర్ణం ఎకరా 36.54 సెంట్లులోని భూమి.

షెడ్యూల్-బి : విజయనగరం, నెల్లిమర్ల, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.335-4 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ॥గ॥లు, అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని స్థలం 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥లలోని బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥లలోని విస్తీర్ణం 430 చ॥అ॥లతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్లోని ఫ్లాట్ నెం.G3, బ్లాక్ నెం.C2 లోని ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (C2 బ్లాక్) : ఉత్తరం : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C7, దక్షిణం : సెట్బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C3, పడమర : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C1. గ్రౌండ్ ఫ్లోర్లోని ఫ్లాట్ నెం.G3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.G4, దక్షిణం : మెట్లు, తూర్పు : కారిడార్ & ఫ్లాట్ నెం.G6, పడమర : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C1.

రిజర్వు ధర: రూ. 4,00,000/- ధరావత్తు: రూ. 40,000/- బిడ్ పెంపుదల: రూ. 4,000/-

3 ఋణగ్రహీత : శ్రీమతి మసాలత్తుల లక్ష్మి, W/o ఎమ్. సత్యనారాయణ, హెచ్ నెం.4-8-39/1, సాలిపేట, శాంతి నగర్, విజయనగరం, ఆం.ప్ర-535002 & బ్లాక్ నెం.C3, ఫ్లాట్ నెం.T3, మూడవ అంతస్తు, సర్వే నెం.335-4, PMAY(U) YSR జగనన్న నగర్, నెల్లిమర్ల, విజయనగరం, ఆం.ప్ర-535 217 & డి నెం.4-8-152, విజయనగరం, ఆం.ప్ర-535001.

బకాయి మొత్తం: తేది.26.11.2025 నాటికి రూ.5,06,909.75/- (అక్షరాల ఐదు లక్షల ఆరు వేల తొమ్మిది వందల తొమ్మిది రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ప్రైమరీ సెక్యూరిటీ : షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యువి క్రింద మేజర్ గ్రామ పంచాయితీ యొక్క పరిధి, నెల్లిమర్ల ఏరియా సర్వే నెం.335-4, ఇండస్ట్రీయల్ ఏరియా దగ్గర లొకాలిటీ, నెల్లిమర్ల నగర పంచాయితీ, డి నెం.1-1 దగ్గర మొత్తం విస్తీర్ణం ఎకరా 36.54 సెంట్లులోని భూమి.

షెడ్యూల్-బి : విజయనగరం, నెల్లిమర్ల, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.335-4 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ॥గ॥లు, అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని స్థలం 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥లలోని బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥లలోని విస్తీర్ణం 430 చ॥అ॥లతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.T3, బ్లాక్ నెం.C3 లోని ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (C3 బ్లాక్) : ఉత్తరం : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C8, దక్షిణం : సెట్బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C4, పడమర : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C2. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.T3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.T4, దక్షిణం : మెట్లు, తూర్పు : కారిడార్ & ఫ్లాట్ నెం.T6, పడమర : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర: రూ. 3,87,000/- ధరావత్తు: రూ. 38,700/- బిడ్ పెంపుదల: రూ. 4,000/-

4 ఋణగ్రహీత : శ్రీమతి అలమండ సీతామహాలక్ష్మి, W/o అలమండ ప్రభాకర్ రావు, హెచ్ నెం.8-31-208, గణేష్ కాలనీ, కోట పాలెం, విజయనగరం, ఆం.ప్ర-535001 & బ్లాక్ నెం.C2, ఫ్లాట్ నెం.T3, మూడవ అంతస్తు, సర్వే నెం.335-4, PMAY(U) YSR జగనన్న నగర్, నెల్లిమర్ల, విజయనగరం, ఆం.ప్ర-535 217.

బకాయి మొత్తం: తేది.26.11.2025 నాటికి రూ.5,06,547.91/- (అక్షరాల ఐదు లక్షల ఆరు వేల ఐదు వందల నలభై ఏడు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ప్రైమరీ సెక్యూరిటీ : షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యువి క్రింద మేజర్ గ్రామ పంచాయితీ యొక్క పరిధి, నెల్లిమర్ల ఏరియా సర్వే నెం.335-4, ఇండస్ట్రీయల్ ఏరియా దగ్గర లొకాలిటీ, నెల్లిమర్ల నగర పంచాయితీ, డి నెం.1-1 దగ్గర మొత్తం విస్తీర్ణం ఎకరా 36.54 సెంట్లులోని భూమి.

షెడ్యూల్-బి : విజయనగరం, నెల్లిమర్ల, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.335-4 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ॥గ॥లు, అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని స్థలం 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥లలోని బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥లలోని విస్తీర్ణం 430 చ॥అ॥లతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.T3, బ్లాక్ నెం.C2 లోని ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (C2 బ్లాక్) : ఉత్తరం : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C7, దక్షిణం : సెట్బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C3, పడమర : సెట్బ్యాక్ & బ్లాక్ నెం.C1. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.T3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.T4, దక్షిణం : మెట్లు, తూర్పు : కారిడార్ & ఫ్లాట్ నెం.T6, పడమర : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర: రూ. 3,87,000/- ధరావత్తు: రూ. 38,700/- బిడ్ పెంపుదల: రూ. 4,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.

1) ఆన్లైన్ ఇ-వేలం వెబ్పోర్టల్ / వెబ్సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును.

2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్సైట్ హోమ్పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్ను దయచేసి క్లిక్ చేయండి.

3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 27.11.2025, స్థలం : విజయనగరం

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# పార్టీలకు నప్పే లాంగ్ గౌన్స్

ఫ్యాషన్ ఫ్యాషన్

లాంగ్ గౌన్స్‌లో బోలెడన్ని వెరైటీలు, వాటిలో నప్పే గౌన్ ఎంచుకుంటే లవ్లీ లేడీ మీరే కావచ్చు. ఈవినింగ్ పార్టీల్లో వెలిగిపోవాలంటనే, ఆకర్షణీయమైన ఈవినింగ్ గౌన్స్ ధరించాలి. శాటిన్, నెటెడ్, సెక్విన్, ఎంబ్రాయిడరీ.. ఇలా లాంగ్ గౌన్స్‌లో బోలెడన్ని వెరైటీలు. వాటిలో నప్పే గౌన్ ఎంచుకుంటే లవ్లీ లేడీ మీరే కావచ్చు .

ఈవినింగ్ పార్టీల్లో వెలిగిపోవాలంటే, ఆకర్షణీయమైన ఈవినింగ్ గౌన్స్ ధరించాలి. శాటిన్, నెటెడ్, సెక్విన్, ఎంబ్రాయిడరీ.. ఇలా











# చీరెకట్టుతో'టైమ్స్ స్క్వేర్'కు వన్నె..



చీరకట్టు.. మగువలు ముచ్చటపడే అవుట్ ఫిట్. భారతీయ మహిళలే కాదు.. విదేశీ అతివలూ మనసుపడి దీన్ని ధరిస్తుంటారు. ఆ ఫొటోల్ని సోషల్ మీడియాలో పంచుకుంట మురిసి పోతుంటారు. వివిధ దేశాలకు చెందిన ఇలాంటి శారీ లవర్స్ అందరినీ ఒక్కచోట చేర్చిన కార్యక్రమమే 'శారీ గోస్ గ్లోబల్', న్యూయార్క్ 'టైమ్స్ స్క్వేర్' వద్ద తాజాగా నిర్వహించిన ఈ కార్య క్రమంలో దేశవిదేశీ అతివలు విభిన్న స్టైల్స్‌లో చీర కట్టుకొని మెరిసిపోయారు. కలర్‌ఫుల్ శారీస్‌తో ఆ ప్రదేశానికి కొత్త అందం తెచ్చారు. మరి, ఇదంతా ఎందు కోసం అనడిగితే.. భారతీయ సంప్రదాయ చీరకట్టు ప్రాము ఖ్యాన్ని విశ్వవ్యాప్తం కోసమే అంటారు. నిర్వాహకురాలు డాక్టర్ రీతా షా. పండగైనా, పెళ్లైనా, అది ఎలాంటి ప్రత్యేక సందర్భమైనా.. మనం ఎంచుకునేది చీరకట్టే! ఈ అవుట్‌ఫిట్ తోనే నిండుదనం వస్తుంది కూడా! అందుకే కొందరు విదేశీ భామలూ చీరపై ముచ్చట పడుతుంటారు. భారత్‌ను సందర్శించిన విదేశీ మహిళా ప్రముఖులూ ఏదో ఒక సందర్భంలో చీరకట్టులో మెరవనిదే ఇక్కడ్నుంచి వెనుతిరగరు. ఇతర దేశాలకు చెందిన పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లు యెన్సర్లూ తన శారీ లవ్‌ని ఫన్ని, వీడియోల రూపంలో బయట పెడుతుం టారు. ఇలా భారత్ పుట్టి విశ్వ వ్యాప్తం అయిన ఈ సంప్రదాయ అవుట్‌ఫిట్ ప్రాముఖ్యాన్ని చాటేందుకు తాజాగా నిర్వ హించిన కార్య క్రమమే 'శారీ గోస్ గ్లోబల్' శారీలుక్స్‌లో అదరగొట్టారు! .. న్యూయార్క్‌కు చెందిన దాతృత్వ సంస్థ 'ఉమా గ్లోబల్', 'కాన్సు లేట్ జన రల్ ఆఫ్ ఇండియా ఇన్ న్యూయార్క్' సముయు క్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. అక్కడి టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన ఈ ఈవెంట్లో భారత్, అమెరికా, బంగ్లాదేశ్, యుకె, వెస్టిండీస్, మలేసియా, సింగపూర్, శ్రీలంక, తదితర దేశాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత హస్తకళలు, సంస్కృతీ సంప్రదా యాలు, వారసత్వ సంపదను ప్రతిబింబించేలా రూపొందిం చిన రంగురంగుల చీరల్ని.. విభిన్న శైలులు, స్టైల్స్‌లో ధరించి మెరిసిపోయారు. అలాగే అసోం సంప్రదాయ నృత్యం బిహూ డ్యాన్స్ చేస్తూ ఎంజాయ్ చేశారు. శారీ హకథాన్‌లో పాల్గొంటూ టైమ్స్ స్క్వేర్ చుట్టూ కలియతిరిగారు. ఇక ఈవెంట్ నిర్వాహకురాలు రీతా అసోం సంప్రదాయ చీరకట్టైన మేఖలా చద్దోర్ స్టైల్‌లో శారీ కట్టుకొని సందడి చేశారు.

**మహిళల కోసం.. ఓ వేదిక!** . తాను మాత్రమే ఎదగడం కాదు.. తనతో పాటు నలుగురూ ఎదిగేలా చేయాలన్న మంచి మనస్తత్వం రీతాది. ఆమె తల్లిదండ్రులది అసోం. రీతా పుట్టకముందే వాళ్లు లండన్ వెళ్లి స్థిరపడ్డారు. పిల్లలు పెరిగి పెద్దయ్యే క్రమంలో వారికి భారతీయ విలు వల్నే పాఠాలుగా నేర్పారు. అలాభారత్, ఇక్కడి సంస్కృతీ సంప్రదాయా లపై చిన్నతనం నుంచే మక్కువ పెంచు కున్నారు రీతా. దేశంపై ముక్కువతో శాస్త్రీయ నృత్యం కూడా నేర్చుకున్నారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీలో చదువు పూర్తయ్యాక ఫైనాన్స్, ఆరోగ్య రంగాల్లో పాతికేళ్లకు పైగా పనిచేశారు. పెళ్లయ్యాక న్యూయార్క్‌లో స్థిరపడ్డారామె. 'నా దేశం నాకెంతో ఇచ్చింది. ఎంతో కొంత తిరిగిచ్చే యాలి. అన్న మనస్తత్వం రీతాది. ఈ ఆలోచనతోనే 2016లో 'ఉమా గ్లోబల్' పేరుతో అక్కడే ఓ దాతృత్వ సంస్థను స్థాపిం చారు. □

## సిరి ఉండే చోటు..



**ఉత్తరాయణ పుణ్యకాలం** వచ్చే వరకు వేచి ఉండి తదుపరి తనువు చాలించేందుకు భీష్ముడు అంపశయ్య మీద ఉన్నాడు. అప్పుడు శ్రీకృష్ణుడు ధర్మరాజుతో భీష్ముడు సకల ధర్మాలూ తెలిసిన లోకజ్ఞాని, మహాత్ముడు. రాజ్యపాలన ఎలా చేయాలో ఆయన్ను అడిగి తెలుసుకో అన్నాడు. ధర్మజుడు అలాగేనని వెళ్లి తాతా! శీలం అంటే ఏమిటి? దానికి అంత ప్రాముఖ్యత ఎందుకిస్తారు? అనడిగాడు. ధర్మజా! దీనికి సంబంధించిన త్రేతాయుగం నాటి ఓ ఉదంతం చెబుతాను. విని అర్థం చేసుకో! ప్రహ్లాదుడు మూడు లోకాలనూ జయించి అధిపతి అయ్యాడు. రాజ్యం కోల్పోయిన ఇంద్రుడు మళ్లీ తన పదవి ఎలా సంపాదించుకోవాలో తెలుసుకునేందుకు దేవతల గురువు బృహస్పతిని ఆశ్రయించాడు. అతడు ప్రహ్లాదుడి గురువైన శుక్రాచార్యుణ్ణి అడగమన్నాడు. ఆయనేమో ప్రహ్లాదుణ్ణే అడగమన్నాడు. ఇంద్రుడు బ్రాహ్మణవేషంలో వెళ్లి ప్రహ్లాదుడికి శుశ్రూష చేస్తూ మెప్పు పొందాడు. మహాత్మా ముల్లోకాలనూ జయించి పరిపాలించే శక్తి మీకెలా వచ్చింది. అనడిగాడు. నేనెన్నడూ గర్వించను. సకల లోకాలూ సుఖంగా ఉండాలని తమ తపస్సు ధారపోసే బ్రాహ్మణులను నొప్పించను ఆ సచ్ఛీలతే ఇందుకు కారణం అన్నాడు. అయితే మీ శీలం నాకు ప్రసాదించండి అని బతిమాలాడు. తన శీలం కోరుతున్నాడంటే ఇతడెవరో గొప్ప వాడై ఉంటాడనే అనుమానం వచ్చింది. అయినా అడిగిన వారిని కాదనకుండా తన శీలాన్ని దానం చేశాడు. వెంటనే ప్రహ్లాదుడి దేహం నుంచి శీలం, ధర్మం, సత్యం ఇలా తేజో దైవస్వరూపాలు ఒక్కొక్కటిగా బయటకు రాసాగాయి. చివరిగా పద్మ ముఖంతో మరో రూపం బయటి కొచ్చింది. అందమైన ఆ రూపాన్ని చూస్తూ అమ్మా! నువ్వెవరివి? అనడిగాడు ప్రహ్లాదుడు. అతడికేసి జాలిగా చూస్తూ. నేను సిరిని. నీ శీలాన్ని దేవేంద్రుడికి దానం చేశావు కదా! శీలం ఉన్నచోట ధర్మం, ధర్మం, దగ్గర సత్యం, అది ఉన్నచోట నడవడి, దాని వెంట బలం ఉంటాయి. ఇవన్నీ కలిసి ఉన్నచో సిరిని నేనుంటాను. నీ నుంచి శీలం తొలగిపోగానే ఒకరొకరుగా అందరూ వెళ్లారు. వారితోపాటు నూనె వెళ్లిపోతున్నాను అంటూ సిరి వెళ్లి పోయింది. దేవేంద్రుడికి మళ్లీ అలా రాజ్యం వచ్చింది. కనుక సంపదలు కోరేవారికి శీలంఉండితీరాలి. ఇదే శీల విశిష్టత అంటూ వివరించాడు భీష్మపితామహుడు. □

## సొరకాయ చపాతీలు



పాలక్ చపాతీ, ఆలూ చపాతీ, మేతీ చపాతీ ఇలా చాలా రకాలుగా ఉంటాయిన రుచికరమైన సొరకాయ చపాతీలను చేద్దాం. **కావలసినవి :** సొరకాయ తురుము-రెండు కప్పులు, పచ్చిమిర్చి తరుగు-టీ స్పూన్, గోధుమపిండి- రెండున్నర కప్పులు, గరం మసాలా- అరటీ స్పూన్, ఉప్పు- చిటికెడు, ఇంగువ- చిటికెడు, నూనె- రెండు టేబుల్ స్పూన్‌లు. **తయారీ:** వెడల్పుగా ఉన్న పాత్రలో గోధుమపిండి, సొరకాయ తురుము, తరిగిన పచ్చిమిర్చి, గరం మసాలా పొడి, ఉప్పు, ఇంగువ వేసి కలపాలి. మొదట తేమ సరిపోదనిపించినప్పటికీ సొరకాయలో నీరు వదిలేకొద్దీ సరిపోతుంది. పది నిమిషాల సేపు పక్కన ఉంచితే నీరు బయటకు వస్తుంది. నీరు వదిలిన తర్వాత పిండిని కలిపి చూసుకుని అప్పటికీ పొడిగా అనిపిస్తే కొద్దిగా నీటిని చిలకరించుకుని మిశ్రమం మొత్తాన్ని చపాతీ పిండిలా చేసుకుని వస్త్రాన్ని కప్పి పావు గంట సేపు పక్కన ఉంచాలి. పిండిని పెద్ద నిమ్మకాయంత గోళీలు చేసుకుని చపాతీల్లా వత్తుకుని పెనం వేడి చేసి నూనె వేస్తూ చపాతీని రెండు వైపులా కాల్చాలి. □

## తుమ్మి ఆకు ప్రయోజనం-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆరోగ్య ప్రయోజనాలు :** వర్షాకాలంలో వచ్చే స్టఫలోకాకస్, విబ్రియోకలరా, సాల్మోనెల్లా, క్లెబ్‌సెల్లా, ఈకోలై సుడోమొనాస్ ప్రోటియస్ ఆరియస్ వంటి అనేక ఇన్ఫెక్షన్స్ వస్తుంటాయి. కాబట్టి వీటిని వర్షాకాలంలో పెసరపప్పుతో, చట్నీగా, సలాడ్‌గా, కూరగా తింటే ఇన్ఫెక్షన్స్ తగ్గే అవకాశముంది. తుమ్మ ఆకులు ఘాటైన వాసన కల్గి ఉండడం వల్ల మల బద్ధకాన్ని పోగొట్టే విరేచకారిగా పనిచేస్తుంది. కడుపులోని నులిపురుగుల్ని తొలగిస్తుంది. శరీరంపై ఏర్పడే మంటలు, దద్దుర్లు, దురదల్ని తగ్గిస్తుంది. ఇవి ఆంటిపైరైటిక్‌గా జ్వరాలనుండి, ఆంటిపైరైటిక్‌గా జ్వరాల నుండి, ఆంటిఫంగల్‌గా చర్మవ్యాధుల నుండి, ఇన్‌సెక్టిసైడ్‌గా దోమలకాటు నివారణకి, నులిపురుగుల నిర్మూలనకుపయోగపడతాయి. దీనిలోని ఆంటిఆక్సిడెంట్స్ ఫ్రీరాడికల్స్‌ని న్యూట్రలైజ్ చేసి సెల్యూలార్ హెల్త్‌ని ఇంప్రూవ్ చేసి, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గిస్తుంది. శరీరంలో రోగనిరోధకశక్తిని పెంచి ఇన్ఫెక్షన్స్, శ్వాసకోశ వ్యాధుల్ని తగ్గిస్తుంది. అంతేగాకుండా శరీరం నుండి వ్యర్థాలు తొలగించడంలో ఉపయోగపడుతుంది. వీటి కాషాయాన్ని పక్షవాతం రోగులకిస్తే త్వరగా కోలుకుంటారు. 1-2 స్పూన్‌ల ఆకు రసాన్ని తేలు, పాము, జెర్రి కుట్టిన చోటి వేస్తే విషాన్ని హరిస్తుంది. అంతేగాకుండా 2 స్పూన్ల కషాయాన్ని త్రాగించడం మంచిది. తుమ్మి, ఆకుల కషాయాన్ని నోట్లో కొద్దిసేపు ఉంచుకొని పుక్కిలించి ఉమ్మడం వల్ల నోటిపూత, నోటిపొక్కులు నోరు దుర్వాసన, తగ్గి, దంతాలు, చిగుళ్ల ఆరోగ్యంగా ఉంటాయి. రెండు చుక్కలు ముక్కులో వేసుకుంటే సైనసైటిస్, ముక్కు దిబ్బడ తగ్గుతుంది. చెవిలో వేసుకుంటే టినిటిస్ చెవిలో శబ్దాలు రావడం, చెవుడు తగ్గుతుంది. పుండ్లు గాయాలపై పేస్టు రాసి కట్టుకడితే అవి త్వరగా మానిపోతాయి. జీర్ణకోశ సమస్యలు, అజీర్తి, గ్యాస్ ట్రబుల్, కడుపు నొప్పి, మలబద్ధకం తగ్గుతుంది. అంతేగాకుండా ఆస్తమా, ముక్కు దిబ్బడ, ఎలర్జిక్ బ్రాంకైటిస్ డయాబెటిస్, లివర్ వ్యాధులకి కూడా తుమ్మికూరాకు మంచిది. వీటివల్ల కిడ్నీ, లివర్‌లు, శుభ్రంగా మారడమే గాకుండా రక్తశుద్ధి కల్గుతుంది. తుమ్మి ఆకు పేస్ట్‌లో మిరియాలు/నిమ్మరసం వేసుకొని ఉదయం, సాయంత్రం తిండే బహిష్టులో అధిక రక్తస్రావం కల్గడం, బహిష్టు నొప్పి, బహిష్టు సమస్యలు తగ్గుతాయి. అలాగేగజ్జి, తామర, ఎగ్జిమా, సోరియాసిడ్ వంటి చర్మవ్యాధులకి ఆకుపసరు పూసిన త్వరగా నయమవుతుంది. ఈ బలవర్ధకమైన మొక్క పిల్లల్లో, పెద్దల్లో వచ్చే పొడిదగ్గు, జలుబు, ఆయాసం, ఎడినాయిడ్స్ వ్యాధులకి ఎంతో ఉపయోగకారి అని చెప్పవచ్చు. ఒక స్పూన్ ఆకు చూర్ణంని భోజనానికి ముందు 40 రోజులు తింటే డయాబెటిస్, స్థూలకాయం వంటి మెటాబాలిక్ వ్యాధులు తగ్గుతాయి. ఇది అనేక వ్యాధులకి ఆంటిబయాటిక్‌గా, ఆంటి ఇన్‌ఫమేటరీగా, కూలింగ్ పెజెంట్‌గా, బ్లడ్ ప్యూరిఫైర్‌గా ఉపయోగపడుతుంది. □

## 'శ్రీనివాస మంగాపురం' పోస్టర్ రిలీజ్



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, దివంగత రమేష్ బాబు కుమారుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న కొడుకు, జయ కృష్ణ ఘట్టమనేని హీరోగా గ్రాండ్‌గా లాంచ్ అవుతున్నారు. బ్లాక్‌బస్టర్ చిత్రాల విజనరీ ఫిల్మ్ మేకర్ అజయ్ భూపతి దర్శకత్వంలో జయకృష్ణ వెండితెర అరంగేట్రం చేయబోతు న్నారు. ఈ ప్రతి ష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్ అశ్విని దత్ సమర్పి స్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. టైమ్‌లెస్ కల్ట్ ప్రేమ కథగా ఉండబోతే ఈ సినిమా టైటిల్‌ను అద్భుతమైన ప్రీలుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఆవిష్కరించారు. ఈ చిత్రానికి 'శ్రీనివాస మంగాపురం' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. పోస్టర్ లో హీరో చేతులు, అతని లవర్ చేతులు ఒక రస్టిక్ గన్ పట్టుకుని పట్టుకుని ఉండటం ఆసక్తికరంగా వుంది. ఈ పోస్టర్ సినిమాలో రోమాన్స్, హైస్టేక్ యాక్షన్ ని సూచిస్తుంది. బ్యాక్ డ్రాప్ లో పవిత్రమైన తిరుమల ఆలయం ,ప్రశాంతమైన శేషాచలం కొండలు సినిమా డెప్త్ ని ప్రజెంట్ చేస్తున్నాయి. రెండు జీవితాలు ఒక ప్రయా ణం. రెండు చేతులు ఒక ప్రామిస్. రెండు మనసులు ఒక విధి. ప్రీలుక్ ఇంపాక్ట్ ఫుల్‌గా వుంది. జయకృష్ణ తన పాత్ర కోసం ఇంటెన్స్‌గా సిద్ధమవుతున్నారు, ప్రస్తుతం ఈ చిత్రం కోసం షూటింగ్ చేస్తున్నారు. బాలీవుడ్ నటి రాషా తడాని అతనికి జోడిగా కనిపించనున్నారు. ఈ సినిమాలో టాలీవుడ్‌లోకి అడుగు పెడుతుంది.సూపర్ స్టార్ కృష్ణతో కల్ట్ బ్లాక్ బస్టర్ అగ్ని పర్వతం చిత్రాన్ని నిర్మించి, తరువాత రాజకుమారుడుతో ప్రిన్స్ మహేష్ బాబును తెలుగు సినిమాకు పరిచయం చేసిన అశ్విని దత్, ఇప్పుడు మూడవ తరం స్టార్ జయ కృష్ణ ఘట్టమనేనిని పరిచయం చేస్తూ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ జీ.వి. ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. వరుస బ్లాక్‌బస్టర్ ఆల్బమ్‌లను అందించిన ఆయన సంగీతం ఈ సినిమాకు మెయిన్ హైలెట్ కానుంది. సహాయ నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు.

## మంచి ప్రేమ కథతో 'లవ్ డేస్'



నవీన్, కుసుమ చందక జంటగా ఆన్ క్యాన్ ఎంటర్టైన్మెంట్స్, క్రిసెంట్ సినిమాస్ బ్యానర్ల మీద మాదల వెంకటకృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం 'లవ్ డేస్'. ఏ టాక్సిక్ లవ్ స్టోరీ అనేది ఉప శీర్షిక. ఈ మూవీని సురేష్ లంకలపల్లి తెరకెక్కిస్తు న్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్, గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు సముద్ర ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ కార్య క్రమంలో దర్శకుడు సముద్ర మాట్లా డుతూ.. .. 'గీతాంజలి' 'తొలి ప్రేమ' అందాల రాక్షసి లాంటి అద్భుత మైన ప్రేమ కథల్లా ఈ 'లవ్ డేస్' నిలిచి పోతుంది. 'లవ్ డేస్' పెద్ద విజ యాన్ని సాధించా లని కోరుకుంటు న్నాను.. దర్శకుడు సురేష్ లంకలపల్లి మాట్లా డుతూ.. నిర్మాత వెంకట్ గారి వల్లే ఈ కథ, ఈ సినిమా ఇక్కడి వరకు వచ్చింది. సర్ నన్ను హీరోగా ఎందుకు చేయాలనిఅనుకున్నారో నాకైతే తెలియడం లేదు (నవ్వుతూ). డిసెంబర్ నుంచి మా నిర్మాత కొత్త ప్రాజెక్ట్ప్రారంభించబో తోన్నారు. నిర్మాత మాదల వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. సురేష్ లంకలపల్లి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఈ ప్రయాణంలో అతని డెడికేషన్ నాకు చాలా నచ్చింది. ఆయనతోనే మళ్లీ నెక్స్ట్ సినిమా కూడా చేయబోతోన్నాం...

# తెర

## 'వానర' మంచి పేరు తెస్తుంది



అవినాశ్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా "వానర". ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. "వానర" చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాశ్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న "వానర" సినిమా మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు రాబోతోంది. వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతోంది. ఈ రోజు "వానర" సినిమా టీజర్ ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జానకీరామ్ మాట్లాడుతూ మా "వానర" సినిమా టీజర్ లాంఛ్ కు వచ్చిన హీరో మనోజ్ గారికి థ్యాంక్స్. మంచి టీమ్ ఎఫర్ట్ తో సరికొత్త మైథలాజికల్ రూరల్ డ్రామా మూవీని మీ ముందుకు తీసుకొస్తున్నాం. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ "వానర" సినిమా టీజర్ లాంఛ్ కు గెస్ట్ గా రావడం హ్యాపీగా ఉంది. అవినాశ్ గురించి నాకు తెలుసు. చాలా కష్టపడే తత్వం ఉన్నవాడు. ఫస్ట్ సినిమాకే హీరోగా నటించడంతో పాటు డైరెక్షన్ కూడా చేశాడు. అది అంత సులువు కాదు. ఈ రోజు చిన్న సినిమా పెద్ద సినిమా లేదు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తున్నారు.

## గాయకుడిగా నవీన్ పొలిశెట్టి



అదరగొట్టిన నవీన్ పొలిశెట్టి 2026 సంక్రాంతికి రాబోతున్న సినిమాలలో ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు.' శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. వరుసగా మూడు ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంతో మారి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి మొదటి గీతం 'భీమవరం బల్మా' తాజాగా విడుదలైంది.'భీమవరం బల్మా' గీతావిష్కరణ వేడుక గురువారం సాయంత్రం భీమవరంలోని ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగింది. యువత కోలాహలం నడుమ ఎంతో వైభవంగా జరిగిన ఈ వేడుకలో చిత్ర బృందం సందడి చేసింది. ముఖ్యంగా సంక్రాంతి పండుగను కాస్త ముందుగానే తీసుకొచ్చినట్టుగా ఎద్దుల బండిపై నవీన్ పోలిశెట్టి వేదిక వద్దకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే మీనాక్షితో కలిసి 'భీమవరం బల్మా' పాటకు వేదికపై నవీన్ స్టెప్పులేసి అందరిలో ఉత్సాహం నింపారు.

## అఖండ Roxx వెహికిల్ లాంచ్



గ్రాండ్ గా జరిగిన అఖండ Roxx వెహికిల్ లాంచ్ ఈవెంట్ అఖండ 2లో హీరో నందమూరి బాలకృష్ణ వాహనాన్ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. XDrive అత్యాధునిక ఇంజినీరింగ్‌తో నిర్మించగా, X Studios దానికి అద్భుతమైన సినీమాటిక్ లుక్‌ను అందించింది. పవర్, వారసత్వం, మాస్ ఎనర్జీకి నిదర్శనంగా నిలిచేలా ఈ వాహనం రూపుదిద్దుకుంది. నందమూరి బాలకృష్ణ గారి శక్తివంతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌కు ప్రతిబింబంగా, కథనానికి అనుసంధానమైన డిజైన్‌తో రూపొందించబడింది. ఈ వేడుకకు దర్శకుడు బోయపాటి శ్రీను, ఆయన కోర్ క్రియేటివ్ టీమ్ ప్రత్యేకంగా హాజరయ్యారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈరోజు ఈ వెహికల్ పరిచయ కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. అమర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకు వచ్చిన డైరెక్టర్ బోయపాటి శ్రీను గారికి ధన్యవాదాలు. అఖండ2 లాంటి ప్రతిష్ఠాత్మక సినిమాకి పని చేయడం మా అదృష్టం.

## 'మోగ్లీ 2025'వనవాసం సాంగ్



బబుల్గమ్ తో సక్సెస్ ఫుల్ డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల తన సెకండ్ మూవీ 'మోగ్లీ 2025' తో వస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025 అడవి నేపథ్యంలో యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా. ఈ సినిమా గ్లింప్స్, టీజర్‌ను అద్భుతమైన స్పందన వచ్చింది. ఫస్ట్ సింగిల్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ రోజు, మేకర్స్ సెకండ్ సింగిల్ వనవాసం రిలీజ్ చేశారు.కాల భైరవ స్వరపరిచిన ఈ పాటలో భావోద్వేగం పురాణ చిహ్నాలతో ఇంటెన్స్‌గా కనిపిస్తుంది. రామాయణంలో పవిత్రమైన ప్రదేశంగా నిలిచిన అడవి మోగ్లీ జర్నీకి నేపథ్యంగా నిలిచింది. యుద్ధాన్ని తలపించేలా కాల భైరవ కంపోజిషన్ పవర్ ఫుల్‌గా వుంది. కళ్యాణ్ చక్రవర్తి లిరిక్స్ ఇతిహాస వైభవాన్ని, ఆధునిక ప్రేమసంఘర్షణ కథను అద్భుతంగా మేళవిస్తూ కవితాత్మకంగా రాశారు. శ్రీరాముడు సీతమ్మవారిని రక్షించేందుకు యుద్ధానికి వెళ్లినట్లే.. హీరో కూడా తన ప్రేమను కాపాడేందుకు సిద్ధం అవుతున్నాడనే భావనను భావోద్వేగంతో చిత్రించారు. కాలభైరవ, సోనీ కోమండూరి వోకల్స్ ఫైర్ ని జోడించినట్లుగా, ప్రతి బీట్‌లోని డ్రామా మరింత ఎత్తుకు చేరుతుంది.